
'నా ప్రస్థానంలో ప్రతి మలుపూ జన జీవితంతో ముడిపడి ఉంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 18 సంచిక: 101

బుధవారం 2-7-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'రెండో' సవాల్‌కు సిద్ధం!

బర్మింగ్‌హామ్‌లో నేటి నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు -14లో



పసిడికి కొనుగోళ్ల కళ

ఒకేరోజు రూ.1,200 పెరుగుదల.. ఢిల్లీలో 10 గ్రాముల ధర రూ.98,600 -15లో



ప్రయాణికుల కోసం 'రైల్‌వన్'

ప్రయాణికులకు రిజర్వేషన్, ట్రాకింగ్, ఫుడ్ బుకింగ్ వంటి సౌకర్యాలు అందించేందుకు రైల్‌వన్ యాప్‌ను రైల్వే శాఖ ప్రారంభించింది.
వివరాలు 6లో ▸



మస్క్‌కు ట్రంప్ వార్నింగ్!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మస్క్ మధ్య వివాదం మళ్లీ రాజుకుంది. డోజ్‌ను ఉసిగొల్పు తానంటూ మస్క్‌ను ట్రంప్ హెచ్చరించారు.
వివరాలు 6లో ▸



పక్షులకూ భూతాపం సెగలు

పక్షిజాతులకు మానవ తప్పిదాలు శాపంగా మారుతున్నాయి. భూతాపం వల్ల వాటికి ముప్పు పొంచి ఉందని అధ్యయనం తెలిపింది.
వివరాలు 6లో ▸



థాయ్‌లాండ్ ప్రధాని సస్పెన్షన్

ఫోన్‌కాల్ లీక్ వివాదం నేపథ్యంలో థాయ్‌లాండ్ ప్రధాని పెటోంగ్‌టర్న్‌ను ఆ దేశ రాజ్యాంగ న్యాయస్థానం సస్పెండ్ చేసింది.
వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

సుప్రీంకోర్టులో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు



సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారిగా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. అత్యున్నత న్యాయస్థానంలో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జూన్ 24న సర్క్యులర్ జారీ చేశారు. జూన్ 23 నుంచే రిజర్వేషన్ విధానం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు.
వివరాలు 6లో ▸

మరోసారి భూ సమీకరణ



అమరావతిలో మరోసారి భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ స్కీం–2025 విధి విధానాలను జారీ చేసింది. ఈసారి 11 గ్రామాల్లో 44,676.64 ఎకరాలను సమీకరించనుంది.
వివరాలు 16లో ▸

ఆ 'ఇంద్రజాలికుడు' ఇక లేడు



ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలికుడు, హిప్నోటిస్ట్, రచయిత, సైకాలజిస్ట్ డాక్టర్ భావరాజు వెంకట పట్టాభిరామ్(75) గుండెపోటుతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లో కన్నుమూశారు. బుధవారం మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు.
వివరాలు 3లో ▸

మహా విషాదంలో 40 దాటిన మృతులు



తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు మహా విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘోర దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతూ మంగళవారం రాత్రికి 40 దాటినట్లు సమాచారం.
వివరాలు 3లో ▸

సుపరిపాలన కాదు.. సూపర్ మోసపు పాలన

ఏడాదిలోనే రాష్ట్రాన్ని పతనం అంచులకు చేర్చిన చంద్రబాబు

సూపర్ సిక్స్ సహా 143 హామీలు గాల్లో కలిసిపోయాయి

- తిరోగమనంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు
- ఉద్యోగాలు దేవుడెరుగు.. ఉన్నవే ఊడగొట్టారు.. రోడ్డెక్కిన అన్నదాతలు.. కళ తప్పిన పల్లెలు
- రైతన్నలు, మహిళలు, యువత, చివరకు పిల్లలకూ వెన్నుపోటు
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో దిగజారిన శాంతి భద్రతలు
- యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ..
- అప్పుల్లో కొత్త రికార్డు.. ఏడాదిలో రూ.1.70 లక్షల కోట్ల అప్పులు
- నేటి నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు'.. మండిపడుతున్న ప్రజలు

3లో



అండగా నిలబడాలి

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

యువజన విభాగం ప్రతినిధులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం

- అందరినీ చిరునవ్వుతో పలకరించాలి.. ఏదైనా సమస్య వస్తే తోడుగా నిలబడి పోరాడాలి
- ఎమ్మెల్యే కావడం మీ అందరి లక్ష్యం కావాలి.. అందుకు పార్టీ యువజన విభాగం పదవి తొలి అడుగు
- మీరు ఎదగడం.. మీ చేతుల్లోనే
- మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది
- ఈరోజు నుంచే పని మొదలు పెట్టండి
- ఇది సోషల్ మీడియా యుగం.. మీ ఫోన్ ఒక గన్ లాంటిది
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుడిగా ఎదిగేందుకు అవకాశం..
- కానీ విలువలు, విశ్వసనీయత చాలా ముఖ్యం.. నేను ఏనాడూ ఆ రెండింటినీ విడిచి పెట్టలేదు
- అమ్మతో కలసి ఈ ప్రస్థానం మొదలు పెట్టా.. విలువలకు కట్టుబడే రాజకీయాలు చేశా
- హామీలు ఎగ్గొట్టే విధానాన్ని ఎండగడుతూ ఈ సర్కారును నిద్ర లేపుతున్నాం

2లో



" పార్టీ యువజన విభాగం కార్యాచరణలో ఇది ఆరంభం మాత్రమే. తర్వాత జిల్లాల్లో నా పర్యటన ఉంటుంది. ఇంకా పాదయాత్ర కూడా ఉంటుంది. ఇక ముందు మనం మళ్లీ మళ్లీ కలుస్తాం. ఇది మనం మమేకం కావడంలో తొలి అడుగు.

- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే విచక్షణాధికారం మాకు ఉంది

2లో

సింగయ్య మృతి కేసులో హైకోర్టు కీలక ఉత్తర్వులు.. వైఎస్ జగన్, మిగతా వారిపై తదుపరి చర్యలన్నీ నిలుపుదల

విచారణ రెండు వారాలకు వాయిదా

పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశం

వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన తాత్కాలికంగా వాయిదా

15లో

- చివరి నిమిషం వరకు ఉద్దేశపూర్వకంగా అనుమతి ఇవ్వకుండా నాన్చిన సర్కార్
- జగన్ పర్యటనను ఎలాగైనా అడ్డుకోవాలనే దుర్బుద్ధితో కుట్రలు

స్థానిక ఎన్నికల్లో మా వాటా మాకివ్వాల్సిందే

వాళ్ల పార్టీకి 80%.. వీళ్ల పార్టీకి 15%.. మనకేమో 5 శాతమట..


కూటమి ప్రభుత్వంలో బీజేపీ నేతలకు ప్రాధాన్యం, గుర్తింపు లేవు

బీజేపీతో పొత్తు లేకపోతే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉండేవో తెలుసుకోండి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన సభలో ఆ పార్టీ నేతల నిరసన గళం

కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం దక్కేలా పని చేస్తా: పీవీఎన్ మాధవ్

సాక్షి, అమరావతి: 'ప్రతీసారి వాళ్లది 80 శాతం. ఇంకొకళ్లది 15 శాతం. మనది 5 శాతమే అంటున్నారు. ఏందయ్యా 5 శాతం. బీజేపీతో పొత్తు లేకపోతే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉండేవో ఒకసారి ఊహించుకోండి. పేరుకే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం. అసలు కూటమి పాలనలో బీజేపీ నేతలు, కార్యకర్తలకు ప్రాధాన్యం, గుర్తింపు రెండూ లేవు. ఇప్పటివరకు ఎన్ని నామినేటెడ్ లిస్టులు ఇచ్చినా కొన్ని పోస్టులు కూడా బీజేపీకి ఇవ్వలేదు. ఏడాదిలోపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి ఐదు శాతం సీట్లే ఇస్తామంటే కుదరదు. మా వాటా
మిగతా 12వ పేజీలో ▶


పీవీఎన్ మాధవ్


అశ్వినీ వైష్ణవ్

రూ.లక్ష కోట్లతో పరిశోధనాభివృద్ధి పథకం

కేంద్ర కేబినెట్ ఆమోదం

ప్రైవేట్ పెట్టుబడులే లక్ష్యం

దేశ ప్రగతిరథ వేగం పెరిగేందుకు నూతన ఆవిష్కరణలు ఎంతగానో దోహదపడతాయని భావిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్‌రంగ పెట్టుబడులే లక్ష్యంగా ఏకంగా రూ.లక్ష కోట్ల మూల నిధితో రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ (ఆర్‌డీఐ) పథకానికి కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదముద్ర వేసింది.
6లో

రాజకీయాల్లోకి రౌడీలొచ్చారు



- వాళ్లే నాయకులుగా తయారవుతున్నారు
- నేరస్తులతో రాజకీయం చేయాల్సి వస్తోంది
- వివేకా హత్య విషయంలో నన్నే ఏమార్చారు
- ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

16లో

ఈడ్చి పడేశారు

వైద్యుల దినోత్సవం రోజునే వారి గొంతు నొక్కిన ప్రభుత్వం

శాంతియుత నిరసన చేస్తున్న యువ వైద్యులపై పోలీస్ జులుం


విజయవాడలో యువ వైద్యులను బలవంతంగా ఈడ్చుకెళ్తున్న పోలీసులు

సాక్షి, అమరావతి/లబ్బీపేట (విజయవాడ తూర్పు): జాతీయ వైద్యుల దినోత్సవం రోజునే యువ వైద్యులను చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా అవమానించింది. తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ మెడికల్ కౌన్సిల్ దగ్గర శాంతియుత నిరసన తెలియజేస్తున్న వైద్యులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. విదేశాల్లో వైద్య విద్య చదివిన తమకు మెడికల్ కౌన్సిల్ శాశ్వత రిజిస్ట్రేషన్ చేయకుండా తాత్సారం చేస్తూ, తమ భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తున్నారని యువ వైద్యులు విజయవాడలోని ఆరోగ్య విశ్వవిద్యాలయం వద్ద సోమవారం నుంచి నిరాహార దీక్షకు దిగారు. కాగా 36 గంటల అనంతరం మంగళవారం వీరి దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు తమ పట్ల అమర్యాదగా ప్రవర్తించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ పోరాటం చేస్తున్న తమ గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తామేమీ సంఘ విద్రోహ శక్తులం కాదని, ప్రజలకు సేవ చేయడం కోసం
మిగతా 3వ పేజీలో ▶

తన భోజనంలో వచ్చిన బొద్దింకను చూపిస్తున్న హోం మంత్రి అనిత



గోరుముద్ద కాదు.. బాబు బొద్దింక భోజనం

- వివరాలు 12లో

పాయకరావుపేట బీసీ బాలికల కళాశాల హాస్టల్‌లో మంత్రి అనిత భోజనంలో బొద్దింక

ఇదీ రాష్ట్రంలో విద్యార్థుల భోజనం పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అని మండిపడుతున్న నెటిజన్లు

హోంమంత్రి తిన్న భోజనమే ఇలా ఉంటే లక్షలాది మంది విద్యార్థుల పరిస్థితి ఏమిటంటూ విస్మయం

తాను తినే అన్నంలో వచ్చిన బొద్దింకను చూపిస్తున్న మంత్రి వీడియో వైరల్

విమర్శలు రావడంతో బొద్దింక కాదు.. తల వెంట్రుక అంటూ ఖండించిన అనిత.. హాస్టల్ వార్డెన్ గంగా భవానిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు



ఐపీఎస్ పోస్టుకు సిద్ధార్థ్ కౌశల్ గుడ్‌బై!

3లో

ప్రభుత్వ వేధింపులు, అవమానాలతో వీఆర్‌ఎస్‌కు దరఖాస్తు

- చంద్రబాబు ప్రభుత్వ వేధింపులు, అవమానాలతో విసిగివేసారిపోయిన ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన ఉద్యోగానికి వీడ్కోలు పలుకుతున్నారు. డీజీపీ కార్యాలయంలో ఎస్పీ(అడ్మిన్)గా ఉన్న ఆయన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ కోసం దరఖాస్తు చేశారని పోలీసువర్గాలు వెల్లడించాయి. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

ఇదండీ సంగతి



వాళ్లు 'జగనన్న గోరుముద్ద' పెట్టారు.. మనం 'బాబు బొద్దింక భోజనం' అని పెట్టేద్దాం మేడమ్!!

క్లుప్తంగా...

మీ అంకిత భావానికి అభినందనలు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: డాక్టర్స్ డే (వైద్యుల దినోత్సవం) సందర్భంగా మంగళవారం వైద్యులకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి వైద్యుడి అచంచల సేవ, కరుణ, అంకితభావానికి నా హృదయపూర్వక అభినందనలు. నా తండ్రి, మామ ఇద్దరూ వైద్యులు. వైద్యుల కుటుంబంలో పెరిగిన నేను.. ఈ గొప్ప వృత్తి కోరుకునే నిస్వార్థ నిబద్ధతను వ్యక్తిగతంగా చూశాను. మన సమాజానికి వైద్యం చేసే వారిగా మీ పాత్రకు నేను నిజంగా కృతజ్ఞుడను' అంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బెయిల్

నూజివీడు: కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏలూరు జిల్లా నూజివీడులోని 15వ అదనపు జిల్లా జడ్జి కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చారంటూ పెట్టిన అక్రమ కేసులో వంశీ ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. నాలుగు రోజుల క్రితం వాదనలు ముగిశాయి. మంగళవారం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ 15వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

రెమిటెన్సుల్లో ప్రపంచంలో.. **భారత్ నం.1**

- 2024-25లో రూ.11.6 లక్షల కోట్ల వరద
- దేశంలో ఇప్పటివరకు ఈ మొత్తమే రికార్డు
- రాష్ట్రాల్లో ఆరో స్థానంలో ఆంధ్రప్రదేశ్



డబ్బులు వచ్చిపడుతున్నాయ్!

రూ.11.6 లక్షల కోట్లు.. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని భారతీయులు 2024-25లో మనదేశానికి పంపిన డబ్బులివి. ఇలా అందుకున్న మొత్తం పరంగా ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో నిలిచి ఔరా అనిపించింది. ఈ స్థాయిలో నగదు వెల్లువెత్తడం ఇదే తొలిసారి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మించి రెమిటెన్సులు ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. దేశాల పరంగా చూస్తే అత్యధికంగా యూఎస్ నుంచి రెమిటెన్సుల వరద పారుతోంది.

సాక్షి, స్పెషల్ డెస్క్

విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ మనదేశంలోని తమ వాళ్లకు డబ్బులు పంపే భారతీయులు కోటిన్నరకు పైగానే ఉంటారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ దేశాలలోని స్వదేశీయుల నుంచి భారత్‌కు బట్వాడా అయిన స్థూల నగదు విలువ 135.46 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.11.6 లక్షల కోట్లకుపైనే) చేరుకుందని భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు వచ్చిన మొత్తాల్లో ఇదే అత్యధికమని, మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 14 శాతం ఎక్కువని కూడా ఆర్బీఐ పేర్కొంది. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం.. 2023–24లో ఇలా అత్యధిక మొత్తం అందుకున్న దేశం మనదే.

నిజానికి భారత్ ఒక దశాబ్దానికి పైగానే అన్ని దేశాలన్నిటి కంటే అధిక మొత్తంలో నగదు చెల్లింపులను అందుకుంటోంది. గత ఎనిమిదేళ్లలో భారత్‌కు ఈ నగదు ప్రవాహం రెట్టింపు అయింది. 2016–17లో మన దేశానికి అందిన నగదు మొత్తం 61 బిలియన్ డాలర్లు మాత్రమే. కాగా, గత ఆర్థిక సంవత్సరంలో రెట్టింపునకు పైగా వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలు, యుద్ధ వాతావరణం, ముడి చమురు ధరలు బలహీనంగా ఉన్నప్పటికీ ఎన్నారైలు స్వదేశానికి పంపుతున్న నగదు మొత్తాలు మాత్రం ఏటా పెరుగుతూ ఉండటం గమనార్హం. అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యూకే.. ఏటా భారత్‌కు బట్వాడా అవుతున్న నగదు మొత్తంలో ఈ మూడు దేశాల నుంచే దాదాపు 60 శాతం మనదేశానికి వస్తోంది. ఇదే సమయంలో జీ.సి.సి. (గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్) దేశాల నుంచి వస్తున్న నగదు స్వల్పంగా తగ్గుతోంది.

ఆ మూడు దేశాల నుంచే...

ప్రధానంగా ఇంటి ఖర్చులకే

ప్రపంచ బ్యాంకు డేటా ప్రకారం కూడా ఇండియానే ఎక్కువ నగదును పొందుతున్న దేశంగా ఉంది. 2024లో మెక్సికో 68 బిలియన్ డాలర్ల అంచనా మొత్తంతో రెండవ స్థానంలో, చైనా 48 బిలియన్లతో మూడవ స్థానంలో ఉంది. భారత్‌కు ప్రధానంగా వివిధ దేశాలకు వెళ్లిన స్వదేశీయుల నుంచే నగదు అందుతోంది. ఇలా దేశాలకు బట్వాడా అయ్యే నగదు మొత్తాలను అంతర్జాతీయ ద్రవ్య నిధి రెండు రకాలుగా వర్గీకరించింది. ఒకటి ప్రాథమిక ఆదాయ ఖాతా కింద ఉద్యోగులు తమ సంపాదన నుంచి ఇళ్లకు పంపిస్తున్నవి, రెండు.. ద్వితీయ ఆదాయ ఖాతా కింద వ్యక్తిగత మొత్తాల బదిలీలు (ఉదా: విరాళాలు, నగదు సహాయాలు వగైరా..) భారత్ విషయంలో – నగదు బట్వాడాలు అన్నవి ప్రధానంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ ఉద్యోగులు, కార్మికుల నుండి కుటుంబ నిర్వహణ కోసం అందుతున్నవేనని ఆర్బీఐ 2025 మార్చిలో తన నెలవారీ బులెటిన్‌లో పేర్కొంది.

పెట్టుబడుల కంటే ఎక్కువ!

నగదు బదిలీ ఖర్చులు తక్కువగా ఉండే దేశాలలో భారత్ నేటికీ ఒకటిగా కొనసాగుతోందని ఆర్బీఐ డేటా వెల్లడించింది. 'భారత్‌కు అందుతున్న నగదు మొత్తం భారత్‌కు వస్తున్న స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల కంటే ఎక్కువగా ఉంది. దాంతో బయటి నుంచి వచ్చే నగదు భారత్‌కు ఒక స్థిరమైన వనరు అయింది' అని ఆర్బీఐ సిబ్బంది సర్వే నివేదిక పేర్కొంది. అంతేకాకుండా, ఆ మొత్తాలు భారతదేశ వాణిజ్య లోటు నిధుల భర్తీలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. 2024–25 ఆర్థిక సంవత్సరంలో స్థూల నగదు ప్రవాహం దేశంలోని 287 బిలియన్ల వాణిజ్య లోటులో దాదాపు సగంగా (47 శాతం) ఉంది.

(ఆధారం : ఆర్బీఐ)

భారత్‌లోకి స్థూల నగదు ప్రవాహం (మిలియన్ డాలర్లలో)

2024-25	1,35,593
2023-24	1,18,712
2022-23	1,12,465
2021-22	89,127
2020-21	80,185
2019-20	83,195
2018-19	76,396
2017-18	69,129
2016-17	61,296
2015-16	65,592
2014-15	69,819

ఆర్‌బీఐ లెక్కల ప్రకారం 2023-24లో ఏయే దేశాల నుంచి ఎంత శాతం వచ్చిందంటే..

అమెరికా	27.7
యూఏఈ	19.2
యూకే	10.8
సౌదీ అరేబియా	6.7
సింగపూర్	6.6
ఖతార్	4.1
కువైట్	3.9
కెనడా	3.8

అత్యధికం అమెరికా నుంచే..

ఏయే రాష్ట్రాలకు ఎక్కువ శాతం వచ్చిందంటే..

మహారాష్ట్ర	20.5
కేరళ	19.7
తమిళనాడు	10.4
తెలంగాణ	8.1
కర్ణాటక	7.7
ఆంధ్రప్రదేశ్	4.4

మహా రాష్ట్రకు అత్యధికం

అండగా నిలబడాలి

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి ■ అందరినీ చిరునవ్వుతో పలకరించాలి

ఏదైనా సమస్య వస్తే తోడుగా నిలబడి పోరాడాలి ■ యువజన విభాగం ప్రతినిధులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం



ప్రసంగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: "రాజకీయాల్లో ఎదుగుదలకు యువజన విభాగంలో పదవి కీలకం.. అది తొలి అడుగు.. ఎమ్మెల్యే కావాలన్నదే ఆ పదవుల్లో ఉన్న వారి లక్ష్యం కావాలి...' అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రతినిధులకు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిత్యం ప్రజలతో మమేకం కావడం.. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరించడం.. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలిచి వారితో కలిసి పోరాడడం.. ఈ మూడు లక్షణాలను పార్టీలో ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అప్పుడే రాజకీయాల్లో నిలబడి ఎదుగుతారని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు మంచి అవకాశం ఉంటుందని.. అందుకే చొరవ చూపి వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలని దిశానిర్దేశం చేశారు. 'ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది. అయితే మీరు ఆ మూడు లక్షణాలను పెంపొందించుకోవాలి. ఎప్పటికప్పుడు దాన్ని బేరీజు వేసుకోవాలి. ఆరు నెలల్లో మీరు అది సాధించాలి. మీరు పిలుపునిస్తే కనీసం 2 వేల మంది కదిలి రావాలి..' అని సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన పార్టీ యువజన విభాగం ప్రతినిధుల సమావేశం జరిగింది. పార్టీ యువజన విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో పాటు సీనియర్ నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై యువజన విభాగం ప్రతినిధులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వైఎస్ జగన్ ఏమన్నారంటే..



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుడిగా ఎదిగేందుకు అవకాశం..

పార్టీలో క్రియాశీలకంగా నిర్మాణ కార్యక్రమం సాగుతోంది. ప్రతిపక్షంగా ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ, వారు హామీలు ఎగ్గొట్టే విధానాన్ని ఎండగడుతూ.. ఈ సర్కారును నిద్ర లేపుతున్నాం. ఇందులో చాలా క్రియాశీలకంగా ఉన్నాం. అయితే ఇంకా ఎదగాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీరు నాయకుడి దృష్టిలో పడతారు. అధికారంలో ఉన్నప్పుడు పాలకులకు పదవుల పంపకంపైనే ఎక్కువ దృష్టి ఉంటుంది. కాబట్టి నాయకులపై దృష్టి అందరిపై అంతగా ఉండదు. ఎవరైనా నాయకుడిగా ఎదగాలంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అది సాధ్యం. మన పార్టీ నుంచి ఎన్నికైన వారిలో చాలా మంది కొత్తవారే.

విలువలు, విశ్వసనీయతకే పెద్దపీట

2011లో మన పార్టీని స్థాపించాం. నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చినప్పుడు నా వెనక ఎవరూ లేరు. నేను, అమ్మ.. ఇద్దరం కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాం. మా ఇద్దరితోనే పార్టీ ప్రస్థానం మొదలైంది. అప్పుడు నాతో రావడానికి కొందరు సిద్ధం కాగా.. ఇప్పుడు నా పరిస్థితే అగమ్య గోచరంగా ఉంది. కాబట్టి, నాతో రమ్మని చెప్పను. రాజకీయంగా తెరమరుగైపోతావ్ అంటున్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో నాతో రమ్మని చెప్పలేనన్నాను. దేవుడు దయ తలిచి, పరిస్థితులు చక్కబడ్డప్పుడు, నేను బాగున్నప్పుడు రమ్మని చెప్పా. ఎందుకంటే.. అప్పుడు నేను కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో ఢీ కొడుతున్నా. నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చా, ఎన్ని కష్టాలు వచ్చినా.. ఏరోజూ వాటి విషయంలో రాజీ పడలేదు.



మూడు లక్షణాలు అలవర్చుకోవాలి..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయంగా ఎదుగుతారు. అయితే అందుకు కొన్ని లక్షణాలు అలవర్చుకోవాలి. ఒకటి.. నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ఎప్పుడూ వారికి అందుబాటులో ఉండాలి. చిక్కటి చిరునవ్వుతో చక్కగా పలకరించాలి. అందరితోనూ అలాగే వ్యవహరించాలి. ఇంకా ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వారితో కలిసి పోరాడాలి. ప్రజల తరఫున నిలబడాలి. వారికి తోడుగా ఉండాలి. ఈ మూడు చేయగలిగితే ఎవరైనా నాయకుడిగా ఎదుగుతారు.

అదే మీ లక్ష్యం కావాలి..

నియోజకవర్గ స్థాయి ఇన్‌ఛార్జ్‌లకు చెబుతున్నా. ఈరోజు నుంచి మీరు పని మొదలు పెట్టండి. మీరు పిలుపునిస్తే కనీసం 2 వేల మంది రావాలి. ఇది నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌లకు ఇస్తున్న టార్గెట్. అలా లేకపోతే ఆ దిశగా కృషి చేయాలి. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా ఇది మీ తొలి అడుగు. మీ చివరి అడుగు కనీసం ఎమ్మెల్యే కావడం. ఎదగడం మీ చేతుల్లోనే ఉంది. మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది. కానీ మీరు పై మూడు గుణాలు పెంపొందించుకోవాలి. ఎప్పటికప్పుడు దాన్ని బేరీజు వేసుకోవాలి. ఆరు నెలల్లో దాన్ని సాధించాలి.

ఒంటరిగా మొదలై ఎదిగాం..

ఆ సమయంలో కాంగ్రెస్‌ను వీడి 18 మంది నాతో వస్తామన్నారు. వారందరినీ రాజీనామా చేయమని కోరా. అప్పటి ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి కూడా వస్తానంటే తననూ రాజీనామా చేయమన్నా. అలా 18 మంది ఎమ్మెల్యేలు, ఎంపీ రాజమోహన్‌రెడ్డి అందరం ఉప ఎన్నికలకు వెళ్లాం. అప్పుడు నాకు 14వ లోక్‌సభలో రికార్డు స్థాయిలో అత్యధికంగా ఏకంగా 5.50 లక్షల మెజారిటీ వచ్చింది. పార్లమెంట్‌లో అందరూ మనవైపే చూశారు. దీన్ని జీర్ణించుకోలేని పరిస్థితుల్లో... నాపై కక్ష కట్టారు. సిట్టింగ్ ఎంపీగా ఎం.రాజమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో కంటే ఎక్కువ మెజారిటీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో పార్టీ నుంచి 15 మంది విజయం సాధించారు. ఎక్కడా విలువలు, విశ్వసనీయత తగ్గలేదు.

కాంగ్రెస్ - టీడీపీ కుమ్మక్కు...

నాడు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు చార్జీలు విపరీతంగా పెంచితే ఆ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. దానికి మద్దతు ఇవ్వాలని టీడీపీని కోరినా.. చంద్రబాబు కలిసి రాలేదు. అప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్చి, నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడారు. కాంగ్రెస్, టీడీపీ రెండూ కుమ్మక్కయ్యాయి. దాంతో ఆ ప్రభుత్వం గట్టెక్కింది. అలా ఆ రెండు పార్టీలు విలువలు లేని రాజకీయం చేశాయి.

టీడీపీకి దేవుడు మొట్టికాయ..

రాష్ట్ర విభజన తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే.. మన పార్టీ నుంచి 67 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు గెలిచారు. అయితే వారిలో 23 మంది ఎమ్మెల్యేలను, ముగ్గురు ఎంపీలను లాక్కున్నారు. అలా అనైతిక రాజకీయాలు చేశారు. కానీ ఆ తరువాత ఏం జరిగింది? 2019లో జరిగిన ఎన్నికల్లో మన పార్టీకి అఖండ విజయం దక్కింది. అదే టీడీపీకి ఆ ఎన్నికల్లో దేవుడు మొట్టికాయ వేశాడు. ఆ ఎన్నికల్లో టీడీపీకి సరిగ్గా 23 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లు మాత్రమే వచ్చాయి. అంటే అంతకుముందు మన పార్టీ నుంచి ఎంత మందినైతే అనైతికంగా లాక్కున్నారో, ఆ ఎన్నికల్లో ఆ పార్టీకి సరిగ్గా అన్నే సీట్లు వచ్చాయి.

కార్యాచరణ ఇలా ఉండాలి..

దీనికి తగ్గట్టుగానే గ్రామ, మండల, మున్సిపాలిటీ, వార్డు కమిటీలు ఏర్పాటు కావాలి. వాటిలో సమర్థులను నియమించండి. ఎదగడానికి సిద్ధంగా ఉన్నవారిని పార్టీలోకి తీసుకురండి. అసంఘటితంగా ఉన్నవారిని సంఘటితం చేయాలి. అలా మీరు పక్కా ప్రణాళికతో పని చేస్తే, చొరవ చూపితే, కృషి చేస్తే రాజకీయంగా బాగా ఎదుగుతారు. అప్పుడు మీరు ఒక్క పిలుపునిస్తే జనం కదిలి వస్తారు. ఇక పార్టీ జిల్లా అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షుడిగా మీరు పిలుపునిస్తే కనీసం 5 వేల మంది రావాలి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోతే వెంటనే కమిటీల మీద దృష్టి పెట్టండి. వాటిని ఏర్పాటు చేయండి. వాటి పనితీరు ఎప్పటికప్పుడు బేరీజు వేయండి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న యూత్ అధ్యక్షులకు చేదోడు వాదోడుగా ఉంటూ, సలహాలు ఇస్తూ వారిని చేయి పట్టుకుని నడిపించండి. తద్వారా మీరు ఎదుగుతారు. అప్పుడు మీరు పిలుపునిస్తే ఐదు వేలు కాదు.. 20 వేల మంది కదిలి వస్తారు. ఇక పార్టీ జోన్ విభాగం అధ్యక్షుడిగా మీరు పిలుపునిస్తే 10 వేల మంది రావాలి. అలా లేకపోతే, ఆ స్థాయికి ఎదగడం కోసం పక్కాగా ప్లాన్‌తో పని చేయండి. పార్టీలో కింది శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ముందుకు నడిపించడం మీ కార్యాచరణ కావాలి. అలా మీరు రాజకీయంగా ఎదిగాక, మీరు పిలుపునిస్తే పది వేలు కాదు.. ఏకంగా 40 వేల మంది వస్తారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్..

ఈ ప్రక్రియ అంతా సజావుగా సాగడం కోసం పార్టీలో కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమిస్తున్నాం. వారు మీకు అండగా ఉంటారు. యువ ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన యువ నాయకులను ఆ పదవుల్లో నియమిస్తాం. ఆర్గనైజేషన్ తెలిసిన వారు మీకు తోడుగా ఉంటారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులు పెడతారు. అలా కేసులు పెట్టినా ఎదుర్కొనేలా.. పార్టీ మీకు అండగా, తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చేందుకు ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన యంగ్ అభ్యర్థులను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా తీసుకొస్తున్నాం. వారు పార్టీ జోన్లకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పని చేస్తారు.

జిల్లాల్లో పర్యటనలు.. పాదయాత్ర!

పార్టీ యువజన విభాగం కార్యాచరణలో ఇది ఆరంభం మాత్రమే. తర్వాత జిల్లాల్లో నా పర్యటన ఉంటుంది. ఇంకా పాదయాత్ర కూడా ఉంటుంది. ఇక ముందు మనం మళ్లీ మళ్లీ కలుస్తాం. ఇది మనం మమేకం కావడంలో తొలి అడుగు. మీ జిల్లాల్లో మీతో కలిసి ఎక్కువగా ప్రయాణించే పరిస్థితులు ఉంటాయి. మన పరిచయాలు ముందు ముందు మరింత పెరుగుతాయి.

ఆ విభాగాలు బలంగా ఉండాలి..

పార్టీలో సంస్థాగతంగా యువజన, మహిళ, విద్యార్థి, రైతు విభాగాలు చాలా బలంగా ఉండాలి. అలాగే ఎస్సీ, బీసీ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలి. అప్పుడు పార్టీ మరింత బలపడుతుంది. మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇవన్నీ పక్కాగా ఏర్పాటు చేసుకోవాలి. అలా అన్ని వ్యవస్థలు దృఢంగా ఏర్పడితే పార్టీ మరింత బలపడుతుంది. ఇంకా ఎదుగుతుంది.

మీ ఫోన్.. మీ ఆయుధం

ఆర్గనైజేషన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో భాగస్వామ్యం కావాలి. ఇది సోషల్ మీడియా యుగం. కాబట్టి మీ ఫోన్ ఒక గన్ లాంటిది. అంటే అది ఒక ఆయుధం అన్నమాట. సోషల్ మీడియా ఎక్కౌంట్, యూట్యూబ్, ఎక్స్ పోస్టులు.. ఇలా అన్ని మాధ్యమాల్లో మీరు చురుకుగా ఉండాలి. గ్రామస్థాయి వరకు భాగస్వామ్యం కావాలి. మీకు ఎక్కడైనా అన్యాయం జరిగితే, దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే, పార్టీలో మా వరకు తెలియడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులందరికీ ఈ మెసేజ్ వెళ్లాలి. ఎవరికి, ఎక్కడ, ఏ అన్యాయం జరిగినా పార్టీ మొత్తం తోడుగా నిలబడే కార్యక్రమం జరగాలి. ఇదీ విజన్. ఇందులో భాగస్వాములు కావాలి. ఇది మీ అందరికీ తెలియాలి.

మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే విచక్షణాధికారం మాకు ఉంది

వైఎస్ జగన్, మిగతావారిపై తదుపరి చర్యలన్నీ నిలుపుదల

సింగయ్య మృతి కేసులో హైకోర్టు కీలక ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు సింగయ్య మృతి కేసులో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మరణానికి బాధ్యులుగా చేస్తూ... కారులో ప్రయాణిస్తున్న మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజనీ తదితరులపై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు నమోదు చేసిన కేసులో తదుపరి చర్యలన్నింటినీ నిలిపేసింది. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాదనల సందర్భంగా కౌంటర్ దాఖలుకు తాము సమయం కోరుతుండగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వ్యతిరేకించారు. తమ వాదనలను పూర్తిగా వినిపించలేదని, అలాంటప్పుడు స్టే ఇవ్వడం సరికాదంటూ తీవ్ర స్వరంతో మాట్లాడారు. దీంతో క్వాష్ పిటిషన్‌లలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే విచక్షణాధికారం ఈ కోర్టుకు ఉందని జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి తేల్చిచెప్పారు. సింగయ్య మృతికి సంబంధించి నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ వైఎస్ జగన్, వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనీ, జగన్ పీఏ నాగేశ్వరరెడ్డి హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం తేలేవరకు తదుపరి చర్యలన్నీ నిలిపేయాలని కోరారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మంగళవారం జస్టిస్ శ్రీనివాసరెడ్డి మరోసారి విచారణ జరిపారు.

సింగయ్య ప్రమాదవశాత్తు కారు కిందపడ్డారని సాక్షులు చెబుతున్నారు..

వైఎస్ జగన్ తరఫున సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్య శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ సింగయ్య గుర్తు తెలియని వాహనం కిందపడి మృతి చెందారని తొలుత మీడియాకు చెప్పిన జిల్లా ఎస్పీ, తర్వాత మాట మార్చారని పేర్కొన్నారు. అనంతరం బీఎన్‌ఎస్ సెక్షన్ 106ను సెక్షన్ 105కు మార్చారని తెలిపారు. కోర్టు తమకు రక్షణ కల్పించిన మాట వాస్తవమేనని, అయితే తప్పుడు ఉద్దేశాలతో పెట్టిన కేసు నిలవడానికి ఎంతమాత్రం వీల్లేదని పేర్కొన్నారు. వైఎస్ జగన్ ప్రయాణించిన కారు కిందపడే సింగయ్య మృతి చెందారంటూ ఆ కారును సీజ్ చేశారన్నారు. ఆయనను అవమానించడానికే ఇలా చేశారని.. పోలీసుల అత్యుత్సాహానికి, నిష్పాక్షికంగా దర్యాప్తు చేయడం లేదనడానికి, రాజకీయ కక్షకు ఇదో పరాకాష్ఠ అని తెలిపారు. కేసులో సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాన్ని పరిశీలించాలంటూ దానిని చదివి వినిపించారు. సింగయ్యే ప్రమాదవశాత్తు కారు కింద పడ్డారని తెలిపారు. ఈ మేరకు వీడియోలు ఉన్నాయన్నారు. అతడు కారు కిందపడిన వెంటనే పార్టీ కార్యకర్తలు పక్కకు తీసుకొచ్చి అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారని, 40 నిమిషాలు బతికే ఉన్నారని వివరించారు.

సోషల్ మీడియా నుంచి డౌన్‌లోడ్ చేసినట్లు దర్యాప్తు అధికారే చెబుతున్నారు..

సింగయ్యపైకి కారు ఎక్కించినట్లు పోలీసులు ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సెక్షన్‌ను జత చేశారని సుబ్రహ్మణ్య శ్రీరామ్ తెలిపారు. నిర్లక్ష్యంగా కారు నడిపారంటూ మొదట కేసు పెట్టి, దానిని మార్చి కల్పబుల్ హోమిసైడ్ కింద కేసు పెట్టారన్నారు. సింగయ్య ప్రమాదవశాత్తు కారు కిందపడ్డారని సాక్షులు చెబుతుంటే, పోలీసులు మాత్రం కారులో ఉన్న వైఎస్ జగన్ తదితరులపై బీఎన్‌ఎస్ సెక్షన్ 105 కింద కేసు పెట్టారని.. ఈ సెక్షన్ కింద కేసు ఎంతమాత్రం చెల్లదని వివరించారు. ఘటనాస్థలంలో లేనివారిని కూడా సాక్షులుగా పేర్కొంటూ వారి వాంగ్మూలాల ఆధారంగా కేసు పెట్టారని కోర్టు దృష్టికి తెచ్చారు. విశ్వసనీయ సమాచారం అంటూ పోలీసులు వాస్తవాలను మరుగున పెడుతున్నారన్నారు. ఇది రాజకీయ దురుద్దేశాలను స్పష్టం చేస్తోందన్నారు. సింగయ్య కారు కింద పడిన వీడియోను సోషల్ మీడియా నుంచి డౌన్‌లోడ్ చేసుకున్నట్లు దర్యాప్తు అధికారి చెబుతున్నారని, ఈ రోజుల్లో కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా ఏ వీడియోనైనా సృష్టించడం చాలా తేలిక అని వివరించారు. వైఎస్ జగన్ తదితరులు కారును వేగంగా నడపాలని డ్రైవర్‌ను తొందర పెట్టారంటూ పోలీసులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

జగన్ భద్రతను ప్రభుత్వం గాలికొదిలేసింది

న్యాయమూర్తి స్పందిస్తూ... కోర్టు ఇప్పటికే పిటిషనర్లకు రక్షణ కల్పించింది కదా? అత్యవసరంగా విచారణ జరపాల్సిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. ఏజీ కౌంటర్ దాఖలుకు గడువు కోరుతున్నారని గుర్తుచేశారు. దీనికి శ్రీరామ్ ప్రతిస్పందిస్తూ, వైఎస్ జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్షతో వ్యవహరిస్తోందని, ఉద్దేశపూర్వకంగా భద్రతను పట్టించుకోవడం లేదని, దీంతో ఆయన పర్యటనల సందర్భంగా దురదృష్టకర ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. పొదిలి, గుంటూరు మిర్చి యార్డు, అనంతపురం జిల్లాలో జరిగిన ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చాటుతున్నాయన్నారు. ప్రజలను నియంత్రించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని, లేదంటే సింగయ్య కారు కింద పడేవారు కాదన్నారు. ఈ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరిగిందన్నారు.

అత్యవసర విచారణ అవసరం లేదు

విచారణ మొదలుకాగానే ఏజీ స్పందిస్తూ, మరిన్ని ఆధారాలను కోర్టు ముందు ఉంచుతామని, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని, రెండు వారాల గడువు ఇవ్వాలని, లేకపోతే వారం అయినా గడువు ఇవ్వాలని కోరారు. పిటిషనర్లకు హైకోర్టు ఇప్పటికే రక్షణ కల్పించిందని, అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి... పిటిషనర్లు వైఎస్ జగన్, వైవీ సుబ్బారెడ్డి తదితరులపై కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


వైద్య విద్యార్థులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ఈడ్చిపడేశారు

▶ మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో సీట్ దక్కక కష్టపడి విదేశాల్లో వైద్య విద్య చదివామన్నారు. వైద్యుల దినోత్సవం అని కూడా చూడకుండా అదే రోజున తమను పోలీసు వాహనాల్లోకి ఈడ్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వైద్య శాఖమంత్రి సత్యకుమార్‌ యాదవ్‌తో పాటు, ఇతర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోయారు.

వైద్య విద్యార్థుల అరెస్టును ఖండిస్తున్నాం..

వైద్య విద్యార్థులపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'చంద్రబాబు ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింది. విద్యార్థులకు పర్మినెంట్‌ రిజిస్ట్రేషన్‌ చేయడంలో ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏముంది? రూ.కోట్లు ఖర్చు చేసి తమ పిల్లలను విదేశాల్లో డాక్టర్లుగా చదివించుకోవడం నేరమా? తమకు వెంటనే రిజిస్ట్రేషన్‌ చేయాలంటూ వారు డిమాండ్‌ చేయడం, శాంతియుతంగా నిరసన తెలపడం తప్పా? బాధ్యతగా వ్యవహరించాల్సిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వారికి వార్నింగ్‌ ఇవ్వడమేంటి? దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను' అని పేర్కొన్నారు.

వైవీ విక్రాంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

- సీఐడీ ఎల్‌వోసీ అమలుపై స్టే
- కౌంటర్‌ దాఖలు చేయాలని సీఐడీకి ఆదేశం

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ సీనియర్‌ నేత, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు వైవీ విక్రాంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై మంగళగిరి సీఐడీ ఎస్పీ జారీ చేసిన లుక్‌ ఔట్‌ సర్క్యులర్‌ (ఎల్‌ఓసీ) అమలుపై హైకోర్టు స్టే విధించింది. ఈ కేసులో పూర్తి వివరాలతో కౌంటర్‌ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్‌ కొనకంటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ సీ పోర్ట్‌ వాటాల బదిలీల వ్యవహారంలో కర్నాటి వెంకటేశ్వర రావు ఫిర్యాదు మేరకు సీఐడీ గతేడాది డిసెంబర్‌లో విక్రాంత్‌ రెడ్డిపై కేసు నమోదు చేసింది. ఈ కేసులో హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్‌ కూడా మంజూరు చేసింది. అయినప్పటికీ విక్రాంత్‌రెడ్డిపై సీఐడీ ఎస్పీ ఎల్‌ఓసీ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎస్పీ చర్యలను సవాలు చేస్తూ విక్రాంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్‌ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్‌ శ్రీనివాసరెడ్డి మంగళవారం విచారణ జరిపారు. విక్రాంత్‌ రెడ్డి తరఫున న్యాయవాది యర్రంరెడ్డి నాగిరెడ్డి వాదనలు వినిపించారు. దర్యాప్తునకు సహకరిస్తున్నా కూడా సీఐడీ ఎస్పీ పిటిషనర్‌పై ఎల్‌ఓసీ జారీ చేశారని నాగిరెడ్డి తెలిపారు. స్వేచ్ఛగా సంచరించే హక్కును ఈ ఎల్‌వోసీ కాలరాస్తోందన్నారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా ఎల్‌ఓసీ జారీ చేశారన్నారు. ఎల్‌ఓసీ అన్నది అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే జారీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు చాలా స్పష్టంగా ఉన్నాయన్నారు.

సుపరిపాలన కాదు.. 'సూపర్‌' మోసపు పాలన

చంద్రబాబు సర్కారు ఏడాది పాలన అంతా కక్షపూరిత చర్యలు, సూపర్‌ సిక్స్‌ సహా 143 ఎన్నికల హామీలను ఎగ్గొట్టడమే లక్ష్యంగా సాగింది.. హామీలిచ్చి ఐదు కోట్ల మంది ప్రజలను వంచించారు.. ప్రశ్నిస్తే రెడ్‌ బుక్‌ రాజ్యాంగంతో బెదిరిస్తున్నారు.. అక్రమ కేసులు బనాయిస్తున్నారు.. పిల్లలకు ఫీజులు లేవు.. యువతకు ఉద్యోగాలు లేవు.. నిరుద్యోగులకు భృతి లేదు.. ఇదా సుపరిపాలన?

ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. చంద్రబాబు ఒక్క సంవత్సరంలోనే రూ.1.70 లక్షల కోట్ల మేర అప్పులు చేశారు... ఇది సుపరిపాలనా?

ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాల్సిన విద్య, వైద్య రంగాలతోపాటు వ్యవసాయాన్ని నీరుగార్చి కోలుకోకుండా చేశారు.. పేదలు అనారోగ్యం పాలైతే ఆరోగ్యశ్రీ అందక అప్పుల పాలవుతున్నారు.. రైతన్నల పరిస్థితి దుర్భరంగా ఉంది.. పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ఇన్‌పుట్‌ సబ్సిడీ లేదు..పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు.. కనీసం బకాయిలు కూడా చెల్లించకపోవడంతో అన్నదాతలు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు... ఇదా సుపరిపాలన?

గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఊరిలో విప్లవాత్మక మార్పులకు చిహ్నంగా నిలిచిన గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్‌ క్లినిక్స్, డిజిటల్‌ లైబ్రరీలు, ఇంగ్లీషు మీడియం స్కూళ్లు, వలంటీర్‌ వ్యవస్థలు కూటమి సర్కారు కుట్రపూరిత నిర్ణయాలకు నిర్దాక్షిణ్యంగా బలైపోయాయి.. ఇది సుపరిపాలనా?

సాక్షి, అమరావతి



రాష్ట్రంలో ప్రతి ఇంటినీ, ప్రతి వ్యక్తినీ మోసం చేసిన చంద్రబాబు సర్కారు సుపరిపాలనలో తొలి అడుగు అంటూ నేటి నుంచి ఇంటింటి ప్రచారానికి సిద్ధం కావడంపై ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. బాబు ఏడాది పాలనంతా మోసం, దగా, కుట్రలతోనే సాగిందని.. కూటమి ఎమ్మెల్యేలు ఏ మొఖం పెట్టుకుని తమ ఇళ్లకు వస్తారని ప్రజలు నిలదీస్తున్నారు. సూపర్‌ సిక్స్‌ సహా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించి సుపరిపాలన అందించామని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడుతున్నారు. ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా.. వైఎస్‌ జగన్‌ హయాంలో పండుగలా అమలైన సంక్షేమ పథకాలను రద్దు చేసిన సీఎం చంద్రబాబు పేదల పొట్టగొట్టారు. రెడ్‌బుక్‌ రాజ్యాంగంతో పోలీసు వ్యవస్థను ఉండవల్లిలోని తన ఇంట్లో బంధించి శాంతి భద్రతలను దిగజార్చారు. మద్యం దుకాణాలను పచ్చ ముఠాలకు అప్పగించారు. గనులు, ఇసుకతో సహా అన్ని సహజ వనరుల దోపిడీకి తెరతీశారు. ఏడాదిలోనే రాష్ట్రాన్ని అధ్వానంగా మార్చిన చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టేందుకు సుపరిపాలనకు తొలి అడుగు అంటూ డైవర్షన్‌ నాటకం మొదలుపెట్టారు. సుపరిపాలనలో తొలి అడుగు వేయకపోగా అధఃపాతాళానికి వేల అడుగులు వేసి రాష్ట్రాన్ని నాశనం చేశారని ప్రజలు మండిపడుతున్నారు.

'సూపర్‌' మోసాలు.. హామీలు బుట్టదాఖలు

అధికారంలోకి వచ్చేందుకు అలవికాని హామీలు గుప్పించి ప్రజలను మభ్యపెట్టిన చంద్రబాబు పీఠమెక్కాక వాటన్నింటినీ బుట్టదాఖలు చేశారు. సూపర్‌ సిక్స్‌ హామీలంటూ నమ్మించి దగా చేశారు. 2023లో రాజమహేంద్రవరం మహానాడులో ప్రకటించిన 'సూపర్‌ సిక్స్‌' హామీలైన యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు భృతి, రైతులకు అన్నదాతా సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు, ఆడబిడ్డ నిధి కింద 19 నుంచి 59 ఏళ్ల వయసున్న ప్రతి మహిళకు ఏడాదికి రూ.18 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. తల్లికి వందనం కింద రూ.15 వేలను ఒక ఏడాది ఎగ్గొట్టి ఇటీవలే తూతూమంత్రంగా విదిలించి చేతులు దులుపుకొన్నారు. ఒక్క సిలిండర్‌ ఇచ్చి సూపర్‌ సిక్స్‌ను సమాధి చేశారు. 'సంపద సృష్టించాక సంక్షేమం అమలు చేస్తాం'' అని ఒకసారి.. 'హామీలన్నీ అమలు చేసేశాం.. చేయలేదని ఎవరైనా అంటే వారి నాలుక మందం అనుకోవాలి...' అంటూ చంద్రబాబు బుకాయిస్తూ, బెదిరిస్తూ ప్రజలను వంచిస్తున్నారు. ఎన్నికలకు ముందు హామీల బాధ్యత తనదేనని చెప్పిన పవన్‌ కళ్యాణ్‌ ఇప్పుడు నోరు మెదపకుండా మౌనముద్ర దాల్చారు.

నిర్వీర్యమైన విద్య, వైద్యం, వ్యవసాయం



వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను కార్పొరేట్‌ స్థాయిలో అభివృద్ధి చేసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒకేసారి 17 కొత్త మెడికల్‌ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టి తొలి ఏడాది ఐదు చోట్ల 750 ఎంబీబీఎస్‌ సీట్లను అందుబాటులోకి తెచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం వాటిని కుట్రపూరితంగా అడ్డుకుని ప్రైవేటీకరణ పేరుతో తమ సన్నిహితులకు కట్టబెట్టేందుకు అడుగులు వేస్తోంది. రైతు భరోసా, ఉచిత పంటల బీమా లాంటి పథకాలను ఎగరగొట్టి అన్నదాతలను నడిరోడ్డు మీద నిలబెట్టింది. రెండు నెలలుగా కనీసం ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో అన్నదాతలు ఈ సర్కారుపై మండిపడుతూ రోడ్డెక్కి ధర్నాలకు దిగుతున్నారు. టీడీపీ కూటమి సర్కారు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.

యువతకు వెన్నుపోటు..

వైఎస్‌ జగన్‌ ప్రభుత్వం అధికారంలో ఉండగా జాబ్‌ క్యాలెండర్‌ ప్రకటించి 6.38 లక్షల ఉద్యోగాలను, గ్రామ–వార్డు సచివాలయాల ద్వారా 1.34 లక్షల ఉద్యోగాలను సృష్టించింది. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు జాబ్‌ క్యాలెండర్‌ ఇప్పటికీ విడుదల చేయలేదు. ఏడాదిలో ఏపీపీఎస్సీ నుంచి ఒక్క నోటిఫికేషన్‌ కూడా రాలేదు. గ్రూప్‌–2 పోస్టులను గ్రూప్‌–1లో కలపడం, డీఎస్సీలో 50 శాతం అర్హత మార్కుల నిబంధనతో 3 లక్షల మంది అభ్యర్థులకు అవకాశాలను దూరం చేశారు. పైగా కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న వాటినే ఊడగొడుతున్నారు.

మాఫియా ముఠాలతో సహజ వనరుల లూటీ



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శక ఇసుక విధానం ద్వారా ఖజానాకు ఏటా రూ.750 కోట్ల ఆదాయం జమ చేయగా.. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో పచ్చముఠాల జేబులు నింపుతూ రూ.వేల కోట్ల ఇసుకను దోచేస్తోంది. సిలికా, క్వార్ట్జ్, గ్రానైట్‌ సహా అన్ని గనులను వ్యవస్థీకృతంగా దోచుకుంటూ రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతున్నారు. విశాఖలో రూ.2 వేల కోట్ల భూమిని లులూ సంస్థకు, రూ.3 వేల కోట్ల భూమిని ఉర్సా సంస్థకు అప్పనంగా అప్పగించే కుట్ర జరుగుతోంది. ఈ సంస్థలు చంద్రబాబు సన్నిహితులవని ఆరోపణలు ఉన్నాయి. ఈ దోపిడీతో రాష్ట్రం అవినీతికి కేరాఫ్‌ అడ్రస్‌గా మారిపోయింది.

రెడ్‌ బుక్‌తో టెర్రర్‌.. దిగజారిన శాంతి భద్రతలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. కక్ష పూరితంగా కేసులు, అరెస్టులు, దౌర్జన్యాలతో టీడీపీ నేతలు చెలరేగిపోతున్నారు. ఏడాదిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై 2,466 అక్రమ కేసులు పెట్టి 500 మందిని జైలుకు పంపారు. సోషల్‌ మీడియా కార్యకర్తలపై 440 కేసులు, జర్నలిస్టులపై 63 కేసులు బనాయించి ప్రశ్నించే స్వరాన్ని రెడ్‌ బుక్‌ రాజ్యాంగంతో నొక్కేస్తున్నారు. 390 హత్యలు, 766 హత్యాయత్నాలు, 198 లైంగిక దాడులతో రాష్ట్రం భయానక స్థితిలో ఉంది. చంద్రబాబు ఈ టెర్రర్‌ రాజ్యానికి సారథిగా మారారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అప్పుల్లో సరికొత్త రికార్డు..



ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. అప్పులతో రాష్ట్రాన్ని శ్రీలంక మాదిరిగా మారుస్తున్నారని వైఎస్‌ జగన్‌ ప్రభుత్వంపై విషం చిమ్మిన చంద్రబాబు ఒక్క సంవత్సరంలోనే రూ.1.70 లక్షల కోట్ల మేర అప్పులు చేశారు. బడ్జెట్‌ పరిధిలోనే రూ.1.20 లక్షల కోట్ల అప్పులు తేగా బడ్జెట్‌ బయట రూ.50 వేల కోట్ల అప్పులు తెచ్చారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే అప్పులు తేవడంలో కొత్త రికార్డు సృష్టించారు.

డైవర్షన్‌ పాలిటిక్స్‌... మభ్యపెట్టే కుతంత్రం

చంద్రబాబు తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు డైవర్షన్‌ పాలిటిక్స్‌కు తెరతీశారు. మదనపల్లె ఆర్డీవో కార్యాలయ అగ్నిప్రమాదం, ప్రకాశం బ్యారేజీపై కుట్ర, తిరుమల లడ్డూ వివాదం లాంటి అంశాలతో వైఎస్సార్‌సీపీపై దుష్ప్రచారం చేశారు. తన నిర్వాకాల కారణంగా విజయవాడ వరదల్లో 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోతే ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుట్ర ఆరోపణలతో ప్రజలను గందరగోళంలోకి నెట్టే యత్నం చేశారు. పవన్‌ కళ్యాణ్‌ సనాతన ధర్మం, సీజ్‌ ది షిప్‌ నాటకాలతో ఈ డైవర్షన్‌కు ఊతమిస్తున్నారు.

రద్దుల రాజ్యం... కమీషన్ల పర్వం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తెచ్చిన వలంటీర్ల వ్యవస్థను రద్దు చేసిన కూటమి సర్కారు 2.60 లక్షల మందిని రోడ్డున పడేసింది. వలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని చెప్పి మొత్తంగా ఆ వ్యవస్థనే ఎత్తివేసింది. ఎండీయూ వ్యవస్థ రద్దుతో 9,280 మంది ఆపరేటర్లు ఉపాధి కోల్పోయారు. జ్యుడీషియల్‌ ప్రివ్యూ, రివర్స్‌ టెండరింగ్‌ వ్యవస్థలను రద్దు చేసి టెండర్లను సన్నిహితులకు కట్టబెట్టారు. మొబిలైజేషన్‌ అడ్వాన్స్‌ విధానంతో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నారు. సంక్షేమ పథకాలను రద్దు చేసి పేదలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు. ఇలా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దెబ్బతీసింది.

మహా విషాదంలో 40 దాటిన మృతులు

- సిగాచి పరిశ్రమలో రెండోరోజూ కొనసాగిన సహాయక చర్యలు
- శిథిలాలు తొలగించే కొద్దీ బయట పడుతున్న మృతదేహాలు

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి/రామచంద్రాపురం: తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు మహా విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘోర దుర్ఘటనలో మృతుల సంఖ్య మంగళవారం రాత్రికి 40 దాటినట్లు సమాచారం. వీరిలో 15 మంది వివరాలు తెలిశాయి. పలువురు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మరో 16 మంది ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. శిథిలాలు తొలగించే కొద్దీ మృతదేహాలు బయటకు వస్తున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నట్లు భావిస్తుండగా, ఇందులో 58 మంది ప్రాణాలతో బయటపడినట్లు గుర్తించారు. అలాగే ప్రమాదంలో 36 మంది మాత్రమే మరణించారని ప్రకటించారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి ఏకంగా 36 మృతదేహాలు రావడంతో మార్చురీ గదిలో శవాల గుట్ట తయారైంది. మృతదేహాలు ఛిద్రం కావడంతో బంధువులకు అప్పగించేందుకు డీఎన్‌ఏ పరీక్షలు చేయడం అనివార్యమైంది. 'ఈ ఘటనలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి రూ.కోటి నష్టపరిహారం ఇప్పించాలని ఆదేశించా. తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడినవారికి రూ.5 లక్షలు ఇప్పించాలని సూచించా..' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. పేలుడు సంభవించి 24 గంటలైనా పరిశ్రమ యాజమాన్యం రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సిగాచీ పరిశ్రమ యజమాన్యంపై బీడీఎల్‌ పోలీస్‌ స్టేషన్‌లో బీఎన్‌ఎస్‌ 105, 110, 117 సెక్షన్ల కింద కేసు నమోదైంది.


రోదిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

ప్రేమ వివాహం చేసుకున్న రెండు నెలలకే..

ఎమ్మెస్సీ చదివిన ఏపీలోని కడప జిల్లా జమ్మలమడుగు పెనికలపాడుకు చెందిన నిఖిల్‌రెడ్డి, ఎన్టీఆర్‌ జిల్లా మాలపల్లికి చెందిన రామాల శ్రీరమ్య.. ఇక్కడే పని చేస్తూ పేలుడులో మృత్యుఒడికి చేరారు. వీరిద్దరూ రెండు నెలల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరానికి చెందిన మర్రపు ప్రవీణ్‌కుమార్‌ (46) డీజీఎంగా విధులు నిర్వహిస్తూ ఈ ఘటనలో మృతి చెందారు. తన కుమారుడు వెంకటేశ్‌ ఆచూకీ తెలియడం లేదని శ్రీకాకుళం జిల్లాకు చెందిన అతని తండ్రి చిన్నారావు కనిపించిన వారందరినీ అడుగుతున్నారు. తన సోదరుడు దాసరి సునీల్‌ కుమార్‌ కనిపించడం లేదని ప్రకాశం జిల్లా వాసి దాసరి సంపత్‌ కన్నీటిపర్యంతమయ్యారు.

ఐపీఎస్‌ పోస్టుకు సిద్ధార్థ్‌ కౌశల్‌ గుడ్‌బై..!

ప్రభుత్వ వేధింపులు, అవమానాలతో వీఆర్‌ఎస్‌కు దరఖాస్తు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వ రెడ్‌బుక్‌ వేధింపులు ఐపీఎస్‌ అధికారులనూ హడలెత్తిస్తున్నాయి. ప్రభుత్వ వేధింపులు, అవమానాలతో విసిగివేసారిపోయిన ఐపీఎస్‌ అధికారి సిద్ధార్థ్‌ కౌశల్‌ తన ఉద్యోగానికి వీడ్కోలు పలుకుతున్నారు. డీజీపీ కార్యాలయంలో ఎస్పీ(అడ్మిన్‌)గా ఉన్న ఆయన ఇప్పటికే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ(వీఆర్‌ఎస్‌) కోసం దరఖాస్తు చేశారని పోలీసువర్గాలు వెల్లడించాయి. సిద్ధార్థ కౌశల్‌ దాదాపు నెల రోజులుగా విధులకు హాజరుకావడం లేదు. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్‌ జిల్లాల్లో ఎస్పీగా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గత ఏడాది చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఐపీఎస్‌ అధికారులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఏకంగా 24 మంది ఐపీఎస్‌ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా వేధించింది. అదనపు ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులు ఏకంగా 119 మందికి పోస్టింగులు ఇవ్వకుండా పక్కనపెట్టింది. డీజీ స్థాయి అధికారులు పీఎస్‌ఆర్‌ ఆంజనేయులు, పీవీ సునీల్‌ కుమార్, అదనపు డీజీ సంజయ్, ఐజీ టి.కాంతి రాణా, డీఐజీ విశాల్‌ గున్నీలపై అక్రమ కేసులు నమోదు చేసి సస్పెండ్‌ చేసింది. వెయిటింగ్‌లో ఉంచిన 24 మంది ఐపీఎస్‌ అధికారుల్లో కొందరికి చాలా నెలల తరువాత ప్రాధాన్యం లేని పోస్టుల్లో నియమించింది. ఐజీ కొల్లి రఘురామరెడ్డి, ఎస్పీలు రవి శంకర్‌ రెడ్డి, రిషాంత్‌ రెడ్డి, జాషువాలకు ఇప్పటికీ పోస్టింగులు ఇవ్వనే లేదు. ఇక రెడ్‌ బుక్‌ కుట్రలకు వత్తాసు పలకలేక ఐజీ వినీత్‌ బ్రిజ్‌లాల్‌ కేంద్ర సర్వీసులకు వెళ్లిపోవడం పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో తాజాగా సిద్ధార్థ్‌ కౌశల్‌ స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేయడం గమనార్హం. పోలీసు శాఖలో పరిస్థితి చక్కబడుతుందని భావించినా ఆ సూచనలు ఏవీ కనిపించడం లేదని ఆయన నిర్ధారణకు వచ్చినట్టు సమాచారం. వీఆర్‌ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఢిల్లీలో కార్పొరేట్‌ కంపెనీలో చేరాలని భావిస్తున్నట్టు సమాచారం.




కర్నూలులోని బుధవారపేట రేషన్‌దుకాణం వద్ద లబ్ధిదారుల ఎదురుచూపులు


విశాఖ నగరంలోని కొత్తపాలెంలో రేషన్‌ డిపో వద్ద నిత్యావసరాల కోసం వేచి ఉన్న లబ్ధిదారులు


తిరుపతి రైల్వే కాలనీలోని చౌకదుకాణం వద్ద క్యూకట్టిన లబ్ధిదారులు



ఏలూరులో రేషన్‌ బియ్యం తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్న వృద్ధునికి సహాయపడుతున్న యువకుడు


విశాఖలోని కేఆర్‌ఎం కాలనీ వర్షంలో ఇబ్బంది పడుతూ రేషన్‌ సరుకులు తీసుకెళ్తున్న లబ్ధిదారులు


నడవలేని స్థితిలో ఉండి తప్పని పరిస్థితుల్లో రేషన్‌ తీసుకునేందుకు విజయవాడలోని కబేళాలో రేషన్‌దుకాణానికి వచ్చిన వృద్ధుడు

ఆ 'ఇంద్రజాలికుడు' ఇక లేడు

గుండెపోటుతో బీవీ పట్టాభిరామ్‌ కన్నుమూత



హైదరాబాద్‌: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలికుడు, హిప్నాటిస్ట్, రచయిత, సైకాలజిస్ట్‌ డాక్టర్‌ భావరాజు వెంకట పట్టాభిరామ్‌ (75) గుండెపోటుతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయనకు భార్య జయ, అమెరికాలో సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్‌గా స్థిరపడిన కుమారుడు ప్రశాంత్‌ ఉన్నారు. పట్టాభిరామ్‌కు ఐదేళ్ల క్రితం గుండె సర్జరీ జరిగిందని.. అప్పటి నుంచి ఆరోగ్యం సరిగ్గా ఉండట్లేదని బంధువులు తెలిపారు. దీనికితోడు కిడ్నీలు పాడవడంతో మూడేళ్లుగా ఆయన వారానికి మూడుసార్లు డయాలసిస్‌ చేయించుకుంటున్నారని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం జనరల్‌ చెకప్‌ కోసం బంజారాహిల్స్‌లోని ఒమేగా ఆస్పత్రిలో ఉండగా హార్ట్‌ స్ట్రోక్‌ వచ్చి రాత్రి 10 గంటల సమయంలో ఆయన కన్నుమూశారని పేర్కొన్నారు. 15 రోజుల క్రితమే అమెరికా నుంచి కుమారుడు ప్రశాంత్‌ తన భార్య నీలిమ, పిల్లలు అభిరామ్, సరయుతో కలిసి హైదరాబాద్‌ వచ్చి సోమవారం ఉదయమే తిరిగి అమెరికా బయలుదేరారు. ఆయన విమానం దిగకముందే తండ్రి మరణవార్త తెలియడంతో తిరిగి హైదరాబాద్‌కు రానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు ఆయన పార్థివదేహాన్ని ఖైరతాబాద్‌లోని ఆనంద్‌నగర్‌ కాలనీలో ఉన్న స్వగృహానికి తీసుకొచ్చి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కాగా, బీవీ పట్టాభిరామ్‌ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. భావరాజు సత్యనారాయణ, వెంకాయమ్మ దంపతుల 15 మంది పిల్లల్లో 8వ సంతానంగా 1950 ఫిబ్రవరి 12న ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో పట్టాభిరామ్‌ జన్మించారు.

బీవీ పట్టాభిరామ్‌ మృతికి వైఎస్‌ జగన్‌ సంతాపం

సాక్షి, అమరావతి: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, హిప్నాటిస్ట్, మెజీషియన్‌ డాక్టర్‌ బీవీ పట్టాభిరామ్‌ మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం తెలిపారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, ఇంద్రజాలికుడిగా, రచయితగా ఆయన ప్రసిద్ధి చెందారని, తెలుగు, ఇంగ్లిష్, కన్నడ, తమిళ భాషల్లో పట్టాభిరామ్‌ రాసిన పుస్తకాలు బాగా ప్రాచుర్యం పొందాయని పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల కోసం తెలుగు రాష్ట్రాల్లో వేలాది పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌ క్లాసులు, వర్క్‌షాపులు, సెమినార్లను నిర్వహించి వారి జీవితాలపై ప్రభావం చూపారని కొనియాడారు. పట్టాభిరామ్‌ మృతితో విద్యా, వ్యక్తిత్వ వికాస రంగాల్లో తీవ్ర లోటు ఏర్పడిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. పట్టాభిరామ్‌ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అదేవిధంగా వైఎస్‌ జగన్‌ 'ఎక్స్‌' ఖాతాలోనూ పోస్టు చేశారు.



“మూర్ఖులతో సహవాసం చేయకపోవడం, జ్ఞానులతో సహవాసం చేయడం, గౌరవానికి అర్హులైన వారిని గౌరవించడం – ఇదే అత్యున్నతమైన మంగళం.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 2 జూలై 2025

ఘోర విషాదం

ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడ పాశమైలారంలో ఊహకందని ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది. సోమవారం అక్కడి సిగాచి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలోని రియాక్టర్ పేలి, క్షణాల్లో మంటలు వ్యాపించి పెద్ద సంఖ్యలో కార్మికులూ, ఉద్యోగులూ మరణించటం అందరినీ కలచివేసింది. పేలుడు సమయంలో వంద మందికి పైగా పనిచేస్తుండటం, కొద్దిమంది మాత్రమే సురక్షితంగా తప్పించుకోగలగటం, పలువురి ఆచూకీ లేకపోవటం గమనిస్తే కీడు శంకించాల్సి వస్తోంది. మొదట్లో 13 మంది మరణించినట్టు వెల్లడైనా గంటలు గడుస్తున్నకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. పేలుడు ధాటికి సెకన్ల వ్యవధిలో కుప్పకూలిన రెండు మూడంతస్తుల భవనాలకు సంబంధించిన శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇంతవరకూ 45 మంది మరణించారని ప్రకటించినా ఈ సంఖ్య మరింత పెరగవచ్చన్నది సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నవారి అంచనా. శిథిలాల కింద కొందరైనా సజీవంగా ఉండొచ్చని చెబుతున్నారు. శరీరాలు ఛిద్రమై చాలా మృతదేహాలు గుర్తుపట్టడానికి వీల్లేనంతగా మారటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. డీఎన్ఏ పరీక్షలు జరిగితే తప్ప మరణించినవారిని నిర్ధారించటం సాధ్యం కాదంటున్నారు. ఈ ఫ్యాక్టరీలో రెండు తెలుగు రాష్ట్రాల వారితో పాటు బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారు కూడా పనిచేస్తున్నారు.

భారీ యెత్తున పరిశ్రమలు రావాలని, యువతకు ముమ్మరంగా ఉద్యోగావకాశాలు లభించాలని పాలకులు ఉవ్విళ్లూరుతున్నారు. మాకు ఏ రాష్ట్రమూ పోటీకాదు... ప్రపంచ దేశాలతోనే మా పోటీ అంటూ ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. మంచిదే. పరిశ్రమలు వస్తే, ఉత్పాదకత పెరిగితే, వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తే కొనుగోలు శక్తి పెరుగుతుంది. వృద్ధి రేటు పైపైకి ఎగబాకుతుంది. రాష్ట్రం సంపద్వంతం అవుతుంది. కానీ ఇదే స్థాయిలో భద్రతా ప్రమాణాలపై దృష్టి పెడుతున్నారా? ఆ అంశంలో దృష్టి కేంద్రీకరించే విభాగాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయా? వాటిపై సరైన పర్యవేక్షణ ఉంటున్నదా? అసలు ఆ విభాగాల్లో తగినంత మంది సిబ్బంది ఉంటున్నారా? వీటన్నిటికీ లేదన్న సమాధానమే వస్తోంది. ఒక్క హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్న పరిశ్రమల్లోనే గత అయిదేళ్లలో వేయికి పైగా ప్రమాదాలు సంభవించాయని గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఏటా సగటున 200 ప్రమాదాలు! ఈ ప్రమాదాల్లో 1,500 మంది ప్రాణాలు కోల్పోయారని అంటున్నారు. గత 30 నెలల్లోనే 10 భారీ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటిల్లో అధిక భాగం పాశమైలారం, పటాన్‌చెరు ప్రాంతాల్లో జరగటం గమనించదగ్గ అంశం. ఈ ప్రమాదాల్లో ఆస్తి నష్టం గురించి చెప్పనవసరం లేదు. అధునాతన సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నాయి. వంద మంది చేసే పనిని అంతకన్నా చాలా తక్కువ వ్యవధిలో పది మంది సునాయాసంగా చేయగలిగేంతగా యాంత్రీకరణ జరిగింది. యాజమాన్యాలకు లాభాలు కూడా ఆ స్థాయిలోనే వస్తున్నాయి. కానీ సగటు కార్మికుడి భద్రత మాత్రం గాల్లో దీపంగా మారుతోంది. అయినా ఈ ఫ్యాక్టరీల్లో భద్రత భేషుగ్గా ఉందంటూ ధ్రువీకరణ పత్రాలు వస్తున్నాయి. సిగాచికి భద్రతా ప్రమాణాల్లో, వృత్తిగత ఆరోగ్య అంశాల్లో ఐఎస్‌ఓ సర్టిఫికెట్ కూడా వచ్చింది. అలాంటి చోట ప్రమాదం జరిగిందంటే ఎవర్ని నిందించాలి?

విఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మనిషి తన పట్లా, తన భద్రత పట్లా పట్టింపుతో ఉండటమే సకల సాంకేతికతల పరమార్థం కావాలని ఆకాంక్షించారు. కానీ లాభాల వేటలో ఇవేమీ పట్టడం లేదని ప్రమాదాల పరంపర చెబుతోంది. తరచుగా చోటు చేసుకుంటున్న చాలా పేలుళ్లు డ్రయ్యర్లు, రియాక్టర్లకు సంబంధించినవే కావటం గమనించదగ్గది. ఇప్పుడు ప్రమాదం జరిగిన సిగాచిలో గత డిసెంబర్‌లో తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు బాగున్నాయని అధికార గణం తేల్చింది. అదే చోట ఇప్పుడు ఇంత పెద్ద ప్రమాదం చోటుచేసుకున్నదంటే ఆ తనిఖీలు ప్రామాణికంగా లేవన్న సందేహం కలుగుతుంది. జరిగే ప్రమాదాలపై వెంటవెంటనే దర్యాప్తు, నిపుణుల ద్వారా అందుకు దారితీసిన లోటుపాట్ల నిర్ధారణ, బాధ్యుల్ని త్వరగా శిక్షించటం వంటివి జరిగితే తప్ప ఈ ప్రమాదాలు ఆగేలా కనబడటం లేదు. ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడతారు సరే... అక్కడి కార్మికులనడిగి ప్రాణాంతక సమస్యలేమిటో తెలుసుకోవద్దా? తనిఖీలకెళ్లే అధికారుల జవాబుదారీతనాన్ని తేల్చి, ప్రమాదం జరిగిన పక్షంలో యాజమాన్యాలతోపాటు వారిని కూడా బాధ్యుల్ని చేసేలా చట్ట సవరణ జరిగితేనే, భారీ జరిమానాలు విధిస్తేనే పరిస్థితులు మెరుగుపడతాయి.

తెలంగాణలో దాదాపు 22,000 ఫ్యాక్టరీలుండగా వీటిల్లో 8 లక్షల మందికి పైగా పని చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీల్లో అత్యంత ప్రమాదకరమైనవి చాలానే ఉన్నాయి. వీటన్నిటిలో సగటు కార్మికుడి శ్రేయస్సుపై యాజమాన్యాలు దృష్టి పెట్టడం లేదని తరచు ఆరోపణలొస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 163 ప్రమాదాలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాదకరమైన ప్రక్రియల్లో పాలుపంచుకుంటున్న వారికి ఎక్కడెక్కడ ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయో, ఏం చేస్తే వాటి నివారణ సాధ్యమయ్యేదో చెప్పే నిరంతర శిక్షణ జరుగుతోందా? ఆ రంగంలో జరిగే మార్పులపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్నారా? భద్రత ఆడిట్ మాటేమిటి? లాభార్జన తప్ప దేనిపైనా శ్రద్ధ లేని యాజమాన్యాలు కార్మికుల ప్రాణాలతో, ఆ ప్రాంత ప్రజల ప్రాణాలతో, పర్యావరణంతో చెలగాటం ఆడుతున్నట్టే. కఠిన చర్యలకు ఉపక్రమిస్తే తప్ప ఇలాంటివారు దారికి రారు.

యుగళ గీతానికి వేళ కాదు!

విశ్లేషణ



గౌతమ్ బంబావలే

భారత్–చైనా మధ్య సంబంధాలలో ఇటీవలి కాలంలో మళ్ళీ చెప్పుకోతగ్గ కదలిక మొదలైంది. చైనా ఉప విదేశాంగ మంత్రి సన్ వేడాంగ్ జూన్ 12–13 తేదీల్లో న్యూఢిల్లీ సందర్శించి భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో చర్చలు జరిపారు. కైలాస్ మానస సరోవర్ యాత్ర తిరిగి ఆరంభించవచ్చుననే ప్రకటన ఆ చర్చల ఫలితంగానే వెలువడింది (జూన్ 30న యాత్ర మొదలైంది). వాస్తవాధీన రేఖ వద్ద 2020 వేసవిలో ఏర్పడిన ప్రతిష్టంభన నేపథ్యంలో ఆ యాత్రను నిలిపివేశారు.

షాంఘై సహకార సంస్థ (ఎస్.సి.ఒ.) సమావేశాలలో పాల్గొనేందుకు భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈమధ్య ఒకరి వెనుక ఒకరు చైనా వెళ్ళి వచ్చారు. భారత్ నాయకులు చైనాలోని తమ సహచరులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. దాంతో, అత్యధిక జనాభా కలిగిన ఈ రెండు దేశాల మధ్య ఒడిదుడుకులతో కూడిన సంబంధాలు తిరిగి గాడిన పడుతున్నాయనే అభిప్రాయం బలం పుంజుకుంది.

డ్రాగన్–ఏనుగు మళ్ళీ కలసి నృత్యం చేస్తున్నట్లుగా భారతీయ సమాచార సాధనాలు వివిధ కథనాలను వండివార్చాయి. చైనా నుంచి చౌకగా, సులభంగా దిగుమతులు చేసుకోవచ్చని భారతీయ పరిశ్రమల్లో ఆశలు చిగురించాయి. వీటికి తోడు, భారత్ ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్, చైనా నుంచి మరిన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాకకు అనుకూలంగా మాట్లాడటంతో, అంతా బ్రహ్మాండంగా ఉండబోతోందనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.

ప్రేమానురాగాలు దేవుడెరుగు!

కానీ, వాస్తవాధీన రేఖ దగ్గర యథాతథ స్థితిని మార్చే ఉద్దేశంతో తూర్పు లద్దాఖ్‌కు బీజింగ్ సేనలను పంపిందనే సంగతిని మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఈ ప్రాంతంలో చైనాయే పెద్దన్న అనే విషయాన్ని భారత్ గ్రహించడం మంచిదని అది చెప్పదలచుకుంది. కనుక, రెండు దేశాల మధ్య సంబంధాలు ఇటీవల దిగజారడానికి చైనాయే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. నిజం చెప్పాలంటే, పరిస్థితులను చక్కదిద్దేందుకు సయోధ్య ప్రయత్నాలను ప్రారంభించవలసిన బాధ్యత కూడా బీజింగ్ పైనే ఉంది. ''ఎవరు ముడి వేశారో వారే దానిని విప్పాలి'' అని చైనాలో ఒక నానుడి కూడా ఉంది.

తూర్పు లద్దాఖ్‌లో సేనలు సిగపట్లకు దిగడం లేదుకానీ, అక్కడ మోహరించిన సైనికుల సంఖ్య తగ్గలేదని కూడా గ్రహించాలి. సంబంధాల మెరుగుదలకు, వాస్తవాధీన రేఖ దగ్గర కొన్ని చర్యలనైతే తీసుకున్నారుగానీ, వాతావరణం పూర్తిగా 2020 మునుపటి స్థితికి చేరుకుందని పక్కాగా చెప్పలేం.

ఇటువంటి పరిస్థితుల్లో, డ్రాగన్–ఏనుగు గదిలో తమ తమ ప్రదేశాలకు పరిమితమై ఉన్నాయనీ, పరస్పరం కదలికలను జాగ్రత్తగా గమనించుకుంటున్నాయనీ చెప్పడమే శ్రేయస్కరం అవుతుంది. ఆ రెండూ యుగళ గీతం పాడుకొనే మాట దేవుడెరుగు, కనీసం సరైన జోడీగా పరస్పరం గుర్తించుకోవడం లేదని తెలుసుకోవాలి. పైగా, రెండింటి మధ్య ప్రేమానురాగాలు కూడా ఏమీ లేవు.



షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సమావేశాల సందర్భంగా భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి దోంగ్ జాన్

ఆడించినట్లు ఆడాలా?

ఢిల్లీ–బీజింగ్ మధ్య సంబంధాల్లో ఆర్థిక పార్శ్వాన్ని కూడా పరిశీలించినట్లయితే పరిస్థితి మరింత కళ్ళకు కడుతుంది. అంకుర దశలో ఉన్న మన ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమకు రేర్ ఎర్త్ మాగ్నెట్లు చాలా అవసరం. చైనా వాటి ఎగుమతులను గత మూడు నెలలుగా నిలిపివేసింది. ప్రధానంగా అమెరికాను లక్ష్యంగా పెట్టుకునే రేర్ ఎర్త్ ఎగుమతుల నియంత్రణలను చైనా రూపొందించుకుంది. కానీ, అమెరికాతో అది ఈమధ్య ఒక అంగీకారానికి వచ్చింది. కానీ, భారత్‌కు బయలుదేరవలసిన నౌకలకు ఇంతవరకు అనుమతి ఇవ్వలేదు. ఇది భారత ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలను సంక్షోభం అంచునకు నెడుతోంది.

అలాగే, భారత్‌కు ఎగుమతి చేసే ప్రత్యేకమైన ఎరువులను కూడా అది ఒక ఆయుధంగా మలచుకుంటున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. సొరంగాలను తవ్వడానికి ఉపయోగించే యంత్ర పరికరాల సరఫరాను చైనా కస్టమ్స్ అధికారులు ఏడాదికి పైనుంచి అడ్డుకుంటున్నారు. భారత్ పట్ల చైనా ఎటువంటి వైఖరిని అవలంబిస్తున్నదీ దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. తనను అగ్ర రాజ్యంగా గుర్తించాలనీ, భారత్ తాను చెప్పినట్లు ఆడాలనీ చైనా కోరుకుంటోంది. చైనా నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సడలించాలని భారత ఆర్థిక మంత్రిత్వ శాఖలోని అధికారులు కోరుతున్నారు. అయితే, చైనా అసలు అభిమతాన్ని వారు నామమాత్రంగానే గుర్తిస్తున్నారు. గట్టిగా నిరసన తెలిపేందుకు వెనుకాడుతున్నారు.

అయినా, 2020 జూన్‌లో గల్వాన్‌లో ఘర్షణ చోటుచేసుకున్న వెంటనే, దేశీయ మార్కెట్ల నుంచి అనేక చైనా యాప్‌లను భారత్ నిషేధించింది. హువాయ్ వంటి చైనా సంస్థలను మన దేశంలో 5జీ ప్రయోగాలలోగానీ, దాన్ని ప్రవేశపెట్టడంలోగానీ పాలుపంచుకోనివ్వలేదు. అవన్నీ అద్భుతమైన చర్యలే. వాటిని వెనక్కి తీసుకునేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

అంతొద్దు, కొంత చాలు!

మరి పరిస్థితుల పునరుద్ధరణకు ప్రస్తుతం వేస్తున్న అడుగులను ఎలా మదింపు చేయాలి? మునుపటి పరిస్థితులు పూర్తిగా నెలకొనకపోయినా, తూర్పు లద్దాఖ్‌లో సైనిక దళాల స్థితిగతుల్లో కొంత మార్పు కనిపిస్తోంది. మొత్తంమీద, సంబంధాల దిద్దుబాటుకు, పునర్నిర్మాణానికి పూనుకోవడం సరైన చర్యే. భారత ప్రభుత్వం సరైన దిశలోనే ఆచితూచి అడుగులు వేస్తోంది. పొరుగునున్న చైనాతో సంబంధాలు నెరపక తప్పదు. నిస్సందేహంగా వాటిని గాడిలో పెట్టాల్సిందే. అయితే, ఈ ప్రక్రియలో మనం మితిమీరిన ఉత్సాహం చూపవలసిన అవసరం లేదు. పరస్పర ప్రయోజనాలే అడుగు ముందుకు వేసేందుకు గీటురాయి కావాలి. సంబంధాలను పునర్నిర్మించడానికి పరస్పర గౌరవం అత్యంత అవసరం.

చైనాతో సమీప భవిష్యత్తులో సంబంధాలు సజావుగా సాగుతాయని మన దేశంలోని పరిశ్రమలు ఆశించకపోవడం వాటికే మంచిది. అది ఆచరణ సాధ్యంకాని పని. అటువంటి ఫలితాన్ని ఇప్పుడే ఆశించడం అవాస్తవికం అవుతుంది. చైనా ఇవ్వడానికి నిరాకరిస్తున్న వస్తువులలో కొన్నింటిని సొంతంగానే తయారు చేసుకునేందుకు భారత్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. అందుకు రేర్ మాగ్నెట్లతోనే శ్రీకారం చుట్టాలి. ఈ ఉత్పత్తికి అవసరమైనవన్నీ భారత్‌లోనే తయారైతే సరఫరాకు ఢోఖా ఉండదు. అలా చూసుకుంటే, ఇటీవలి కాలంలోలాగా మనం తెల్ల మొహం వేయాల్సిన పని ఉండదు.

'మేడ్ ఇన్ ఇండియా'ను మనం మరింత ఆశావహ దృక్పథంతో, దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్ళడం అవసరం. అదే నిజమైన రోజున, చైనా మనల్ని విమర్శించడం, ఒత్తిడి తేవడం మానుకుంటుంది. కనుక, భారత్–చైనా అనతికాలంలోనే చెట్టపట్టాలేసుకుని తిరుగుతాయని ఆశ పెట్టుకోవడం మానండి. నిజం చెప్పాలంటే, అవి రెండూ ఒకదాని చుట్టూ ఒకటి తిరుగుతూ రెండవదాని ఆలోచనలు, కుట్రలను కనిపెట్టే పనిలో ఉన్నాయి.

వ్యాసకర్త చైనాలో భారత మాజీ రాయబారి; పుణె ఇంటర్నేషనల్ సెంటర్ ట్రస్టీ ('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)



◆ మనం నిస్సందేహంగా చైనాతో సంబంధాలను గాడిలో పెట్టుకోవాల్సిందే. కాకపోతే, అందుకు మితిమీరిన ఉత్సాహాన్ని చూపాల్సిన అవసరం లేదు.

◆ ముడి వేసినవారే దానిని విప్పాలనే నానుడి ననుసరించి సంబంధాలను పునర్నిర్మించే బాధ్యత చైనా భుజస్కంధాలపైనే ఉంది.

◆ చైనా ఇవ్వడానికి నిరాకరిస్తున్న వస్తువులలో కొన్నింటిని సొంతంగానే తయారు చేసుకునేందుకు భారత్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. అలా చేసుకుంటే, మనం తెల్ల మొహం వేయాల్సిన పని ఉండదు.

సోషల్ మీడియా

దేశాలకు మిన్న



గత దశాబ్దంలో ఈ కంపెనీల మదింపు (వాల్యుయేషన్) ఇంతకు పెరిగింది (ట్రిలియన్ డాలర్లలో): ఎన్విడియా– 3.85; మైక్రోసాఫ్ట్– 3.34; యాపిల్– 2.34; అమెజాన్– 2.13; ఆల్ఫాబెట్– 1.79; మెటా –1.62; టెస్లా– 0.99. మొత్తం పెరుగుదల: 16 ట్రిలియన్ డాలర్లు.

– జాన్ ఎల్రిచ్‌మాన్, స్టాక్స్ నిపుణుడు

మార్చే శక్తి



మీరు డబ్బు, అధికారం గురించి పట్టించుకునేట్టయితే కృత్రిమ మేధను గట్టిగా పట్టించుకోండి. ఎందుకంటే, సమీప భవిష్యత్‌లో ఆ రెండింటిలో మార్పునకు పెద్ద వనరు ఏఐ కానుంది.

– పాల్ గ్రాహమ్, కంప్యూటర్ శాస్త్రవేత్త

ఆడుకుంటున్నాం!



ఆంత్రపాలజీ (మానవ విజ్ఞాన శాస్త్రం) మానవ ప్రవర్తన గురించి బోధిస్తుంది. ఇతర జాతులు తమ మెదళ్లను గొప్పగా వాడుకుంటుండగా, మనం (ఆఫ్రికన్లు) మాత్రం కండలు పెంచుతూ కొత్త కొత్త డ్యాన్స్ రూపాలు, స్టెప్పులు కనిపెడుతున్నాం.

– ఒన్యేకా నువేల్యూ, నైజీరియా రచయిత

రెండు దారులు



ఇండియా ఒకవైపు వేగంగా దక్షిణ కొరియా అవుతుండగా, పాకిస్తాన్ మరోవైపున ఉత్తర కొరియా అవుతోంది.

– వసీమ్ అల్తాఫ్, పాక్ రచయిత

చిన్న మంచి...



ఢిల్లీ మెట్రో ఉద్యోగిని పొరపాటున మా నాన్న మెట్రో కార్డులో రూ.500కు బదులుగా 1,000 రీచార్జ్ చేసింది. మా నాన్న వెళ్లి ఆ 500 తిరిగిచ్చారు. డబ్బులు తిరిగివ్వడానికి అట్లా ఒకరు రావడం పట్ల ఆశ్చర్యానికి లోనవుతూనే ఆమె ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పిందో! లేదంటే ఆమె చెల్లించాల్సి వచ్చేది.

– రిచా సింగ్, స్ట్రాటెజీ కన్సల్టెంట్

ఇన్‌బాక్స్

మళ్లీ పాత పాటే

పసుపు బోర్డు కార్యాలయాన్ని నిజామాబాదులో ప్రారంభిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నక్సలైట్లు తక్షణమే హింసను వీడి లొంగిపోవాలనీ, జన జీవన స్రవంతిలోకి రావాలనీ మళ్లీ పాతపాటే పాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలేసే వరకూ వారితో చర్చలు ఉండబోవని స్పష్టం చేశారు. లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్నారు. 2026 నాటికి నక్సలిజం లేకుండా చేస్తామని మళ్ళీ ప్రకటించారు. నక్సలైట్లకు మద్దతుగా మాట్లాడేవారు బాధిత కుటుంబాల పరిస్థితి తెలుసుకోవాలని హితవు పలికారు. గిరిజన బిడ్డలను, పోలీసులను చంపినప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదనీ, కానీ ఇప్పుడు చర్చల కోసం చాలామంది పిలుపునిస్తున్నారనీ అమిత్ షా నిజామాబాద్‌లో మాట్లాడినట్లు పత్రికల్లో చూశాను.

మేము శాంతి చర్చల కమిటీ ఏర్పాటు చేసినప్పుడు ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వాళ్ళం కాదనీ, ఏ ఒక్కరి సిద్ధాంతాలనూ, ఎత్తుగడలనూ బలపరచడం లేదనీ చాలా స్పష్టంగా చెప్పాము. చనిపోతున్న వారిలో ఆదివాసీలు ఉన్నారు, పోలీసులు ఉన్నారు, అదే విధంగా మావోయిస్టులూ ఉన్నారు. కాబట్టి ఇరు పక్షాలవారూ సాయుధ ఘర్షణను విరమించి శాంతి చర్చలు జరపాలని కోరాం. దీనికి మావోయిస్టు పార్టీ వారు స్పందించి తాము చర్చలకు సిద్ధమనీ, ఆయుధాలు వాడమనీ, చర్చలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలనీ కోరారు. అంటే సీజ్ ఫైర్ పాటిస్తామని వారు మాట ఇచ్చారన్నమాట. అంటే అమిత్ షా చెప్పినట్లు వారు హింసను వీడుతామని చెప్పినట్లే కదా! ఎప్పుడైతే వారు ఆయుధాలు వాడమని మాట ఇచ్చారో ఆ మాటను గౌరవించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉండాల్సింది. కానీ ఆ పని చేయకుండా కేంద్రం వేలాదిమంది సైనికులు, పోలీసులతో కూంబింగ్ కొనసాగించి ఇటు పోలీసులు, అటు నక్సలైట్లే కాక సాధారణ అమాయక ఆదివాసీల మరణానికీ కారణమయ్యింది.

మేము చెప్పదలుచుకున్న విషయమేమంటే ఒకరిని చంపి ఎప్పటికీ శాంతిని సాధించలేము. ఈ హింస మరింత హింసకు దారితీస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి.

– జస్టిస్ చంద్రకుమార్
శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు । 8978385151

పశుబలం తప్ప ఏం మిగిలింది?

అభిప్రాయం



టంకశాల అశోక్

ప్రపంచంలో కెల్లా గొప్ప ప్రజాస్వామ్యమని చెప్పుకునే అమెరికాకు పశుబలం తప్ప ఏం మిగిలింది? ప్రజాస్వామ్యం అనే మాటకు అంతర్జాతీయంగా వచ్చే మొదటి అర్థం, అంతర్జాతీయ చట్టాలను, నియమ నిబంధనలను, అంతర్జాతీయ వ్యవస్థలను గౌరవించటం. ఇతర దేశాలతో గల సంబంధాలలో ప్రజాస్వామికంగా వ్యవహరించటం. ఆ విధంగా ప్రపంచానికి ప్రజాస్వామిక ఆదర్శంగా నిలవాలి. కానీ అమెరికా వీటన్నిటినీ బాహాటంగా ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ ధోరణి క్రమంగా పెరుగుతున్నది. అందుకు కారణం తన ఏకధ్రువ ఆధిపత్యానికి సవాళ్లు ఎదురవుతుండటం.

ఈ చర్చను ప్రస్తుతానికి ఇరాన్ అంశంతోనే మొదలుపెట్టి చూద్దాము. ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య కాల్పుల విరమణ జరగటమే కాదు, అసలు యుద్ధమే ముగిసిపోయిందన్నట్లు అధ్యక్షుడు ట్రంప్ ఘనంగా ప్రకటించిన తర్వాత, జూన్ 28న అన్న మాటలను గమనించండి – 'యుద్ధంలో నాశనమైన ఇరాన్ అధినేత ఖొమైనీ, యుద్ధంలో తామే గెలిచామని మూర్ఖంగా ప్రకటిస్తున్నారు. మూడు అణు కేంద్రాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. యుద్ధ సమయంలో దాక్కున్న ఆయన అమెరికా, ఇజ్రాయెల్ సేనల చేతిలో నీచమైన చావు చావకుండా నేనే కాపాడాను. టెహ్రాన్ దిశగా భారీ సంఖ్యలో వెళుతుండిన ఇజ్రాయిల్ విమానాలను తిప్పించాను. ఆ దాడి జరిగితే అక్కడ వేలాదిమంది చనిపోయేవారు. అయినప్పటికీ ఇరాన్ అధినేత నాకు కృతజ్ఞతలు చెప్పలేదు. పైగా తామే గెలిచామంటున్నారు. ఇరాన్ అణు పరిశోధనలు తిరిగి ప్రారంభిస్తే మళ్ళీ బాంబులు వేయిస్తా. ఇరాన్‌పై ఆంక్షలను సడలించాలనుకున్నాను గాని ఇక ఆ పని చేయను.'

కేవలం ఈ మాటలను విశ్లేషిస్తే చాలు అతి గొప్ప ప్రజాస్వామ్య దేశం అంతర్జాతీయ చట్టాలను, నియమ నిబంధనలను, అంతర్జాతీయ వ్యవస్థలను ఏ విధంగా గౌరవిస్తున్నదో తెలిసేందుకు. ప్రజాస్వామికంగా పెద్దమనిషి తరహాలో వ్యవహరించేందుకు ట్రంప్‌కు ఏమీ లేదు. బాంబులు తప్ప, పశుబలం తప్ప. విషయాన్ని సూటిగా మరొకమారు చెప్పుకోవాలంటే కళ్లెదుట కనిపిస్తున్నవి కొన్ని ఉన్నాయి. అణువ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ)లో స్వచ్ఛందంగా భాగస్వామి అయిన ఇరాన్‌కు ఆ సంస్థ నిబంధనల ప్రకారం శాంతియుత ప్రయోజనాల కోసం అణు ఇంధన శుద్ధికి పూర్తి హక్కు ఉంది. వారు ఆ ప్రకారం కట్టుబడటమే కాక, మారణాయుధాల తయారీ ఇస్లాం బోధనలకు విరుద్ధం కనుక ఆ పని చేయబోమంటూ ఫత్వా సైతం జారీ చేసుకున్నారు. వారు నిబంధనలను ఉల్లంఘించలేదని అణుశక్తి పర్యవేక్షణ సంస్థ (ఐఏఈఏ) స్వయంగా చెప్తున్నది. కాదు, కొద్ది వారాలలోనే బాంబులు తయారు చేయనున్నారు అంటూ ఇజ్రాయిల్ అనే శత్రుదేశం పాతికేళ్లుగా ఆరోపిస్తూ వస్తున్నది. అమెరికా దానికి వత్తాసు పలుకుతోంది.



◆ అణువ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ)లో స్వచ్ఛందంగా భాగస్వామి అయిన ఇరాన్‌కు ఆ సంస్థ నిబంధనల ప్రకారం శాంతియుత ప్రయోజనాల కోసం అణు ఇంధన శుద్ధికి పూర్తి హక్కు ఉంది. అయినా అమెరికా దాడి చేసింది.

ఇజ్రాయిల్ కుప్పలుగా తయారు చేసుకున్న అణ్వస్త్రాలను గురించి అమెరికా సహా నాటో కూటమి దేశాలు ఎన్నడూ పొరపాటున అయినా పల్లెత్తు మాట అనడం లేదు. ఒక యూఎన్‌ఓ సభ్య దేశం మరొక యూఎన్‌ఓ సభ్య దేశంపై అసత్యపు ఆరోపణలతో, సైనిక దాడి జరుపుతున్నా వ్యతిరేకించకపోవడం ప్రజాస్వామ్యమా? చివరికి తానే రంగంలోకి దిగి బాంబుదాడులు జరపడం ఏమిటి? కొన్ని యూరోపియన్ ప్రజాస్వామిక రాజ్యాలు అందుకు సహకరించటమేమిటి? ఇజ్రాయెల్ తన ఆత్మరక్షణ కోసం ఇదంతా చేస్తున్నది అంటున్న వారు, ఇరాన్ వల్ల ఏర్పడిన ముప్పు ఏమిటో, ఇరాన్ అణ్వాయుధాల తయారీ స్థాయికి వెళ్లిందన్న ఆరోపణలకు ఆధారాలేమిటో, తామందరూ సభ్యులైన యూఎన్‌ఓ అనే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడైనా చర్చించారా?

వారు ఆ పని చేయలేదు, చేయరు కూడా. అమెరికన్ సామ్రాజ్యవాదం ఎల్లప్పుడూ నమ్ముకున్నది అంతిమంగా బల ప్రయోగాన్నే. ప్రస్తుత సందర్భం ఒక ఉదాహరణ మాత్రమే. ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఇందుకు అనేక దృష్టాంతాలు ఉన్నాయి. ఏ ప్రజాస్వామిక వ్యవస్థలతోనూ నిమిత్తం లేకుండా, కేవలం అసత్య ఆరోపణలతో ఈ చర్యలకు పాల్పడే అధికారం వారికి ఎక్కడి నుంచి వచ్చిందసలు? కనిపిస్తున్నదే, పశుబలం నుంచి వచ్చింది. ఆ బలానికి మూలాధారం సామ్రాజ్యవాద ప్రయోజనాలు. ఎటునుంచి, ఎటువంటి ఎదురు లేకుండా, ఏ అంతర్జాతీయ ప్రజాస్వామ్య వ్యవస్థలతో నిమిత్తం లేకుండా, మంచైనా, చెడైనా ఏకఛత్రాధిపత్యంగా సాగాలనే దురహంకారం. ప్రస్తుత యుద్ధ సందర్భంలో మొదటి నుంచి చివరి వరకు, పైన పేర్కొన్న ట్రంప్ మాటలతో సహా కనిపించేది అదే.


యుద్ధంతో తక్షణ సంబంధం గల విషయాలు ఇవి కాగా, మౌలిక స్థాయి సంబంధాలు కలవాటిని చూద్దాం. మూలం ఎక్కడుంది? పాలస్తీనాను స్వతంత్ర దేశంగా ఏర్పడకుండా ఇజ్రాయిల్, అమెరికాలు మొదటి నుంచి అడ్డుకుంటుండడంలో ఉంది.

అంతర్జాతీయ ప్రజాస్వామిక సంస్థలకు అమెరికా చేస్తున్న హాని గురించి పలు దృష్టాంతాలు ప్రస్తావనకు వస్తున్నాయి. పారిస్ పర్యావరణ పరిరక్షణ నిర్ణయాల నుంచి, అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ నుంచి ఉపసంహరించుకోవటాలు, అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్‌పై దాడి, పనామా కాలువను, గ్రీన్‌ల్యాండ్‌ను, కెనడాను ఆక్రమించుకోగలమని బెదిరింపులు, అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థ (స్విఫ్ట్)తో పాటు డాలర్ శక్తిని ఆధారం చేసుకుంటూ తమకు నచ్చని దేశాలపై ఆంక్షలు, వందల కోట్ల డాలర్లను తమ బ్యాంకులలో స్తంభింప చేయటం, తమ నియంత్రణలోకి తీసుకొని మరెవరికో ఇవ్వటం వంటివన్నీ ప్రజాస్వామ్యమా? మొదట చెప్పుకున్నట్లు వీటికి ఆధారం అంతర్జాతీయ ప్రజాస్వామిక సంస్థల నియమ నిబంధనలు కాదు. వారికి మిగిలిన ఆధారం పశుబలం మాత్రమే.

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

బాధించడమే లోకం తీరు!

లోకం నోరు చాలా పెద్దదే కాక బలమైనది కూడా. ఎంత మాట మాట్లాడటానికి కూడా వెరవదు. రాజును గురించి మాట్లాడుతున్నామా లేక ఆ రాజు దగ్గర పనిచేసే సేవకుడిని గురించి మాట్లాడుతున్నామా అన్న ఆలోచన లోకానికి ఉండదు. వాళ్ళిద్దరి మధ్య తేడా ఉన్నట్లుగా అది గుర్తించదు. లోకానికి అందరూ సమానమే! కనుక ఎవరి గురించైనా ఎంత మాటైనప్పటికీ ఏ భయమూ లేకుండా అనేసి, అక్కడితో తన పని అయిపోయినట్లుగా చేతులు దులుపుకుని నిలబడి, ఆ తరువాత ఏమి జరుగుతుందో చూస్తూ ఉంటుంది.



లోకం మాటలు నచ్చనపుడు, ఆ లోకం నోరు నొక్కాలని చేసే ప్రయత్నాలు ఎవరికీ సఫలం కావు. లోకం నోరు ఎక్కడి నుండి ఎక్కడికి వ్యాపించి ఉన్నదో కనిపెట్టగలిగినవాడు ఈ లోకంలో లేడు. అది తెలిసినవాడు కనుకనే శ్రీరాముడంతటి ప్రభువు కూడా లోకం నోరు నొక్కే ప్రయత్నం చేయలేదు. సీతమ్మపై వేసిన నిందకు ఆధారం చూపమని లోకాన్ని నిలదియ్య లేదు. అది వృథా పని అని తెలిసి శ్రీరాముడు అలా చేయలేదు. దానికి బదులుగా, లోకం తన నుండి ఏమి ఆశిస్తున్నదో ఊహించి, ఆ పనిని, అది అన్యాయమని అనిపించినప్పటికీ, భరించలేని బాధకు గురిచేసినప్పటికీ, చేశాడు శ్రీరాముడు అని లక్ష్మణుడి చేత సీతమ్మకు చెప్పించాడు తిక్కన మహాకవి 'నిర్వచనోత్తర రామాయణం'లోని ఈ కింది పద్యంలో.

ఏనిం కేమని చెప్పుదున్ రఘుకులాధీశున్ జగంబెల్ల నీ
కై నిందింపగ జాల నొచ్చి యిది మిథ్యావాద మైనన్ సమా
ధానం బేర్పడ జేయకున్న నిజవృత్తం బెంతయున్ దూషితం
బై నీచత్వము రాక తక్కదని యూహాపోహ సంవేదియై.

'నేనింక ఏమని చెప్పను తల్లీ! లోకమంతా నిందించడంతో కలత చెందారు శ్రీరాములవారు! అదంతా అబద్ధమనీ, అందులో ఎంతమాత్రమూ నిజం లేదన్నది తెలుస్తున్నప్పటికీ, లోకుల నిందకు సరైన సమాధానం చెప్పేదిగా అనిపించే ప్రతిక్రియను వెంటనే చేయకపోతే, అది చాలా నీచమైన పరిస్థితులకు దారి తీస్తుందని ఊహించి, లోకం తీరుకు కలత చెంది' ఇలా చేయమన్నారని సీతమ్మకు సంగతిని వివరించి చెప్పి, అడవిలో విడిచి వెళుతూ దుఃఖించాడు లక్ష్మణుడు.

– భట్టు వెంకటరావు

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం; తిథి: శు.సప్తమి ప.1.15 వరకు, తదుపరి అష్టమి; నక్షత్రం: ఉత్తర ప.1.04 వరకు, తదుపరి హస్త; వర్జ్యం: రా.10.13 నుండి 11.57 వరకు; దుర్ముహూర్తం: ఉ.11.39 నుండి 12.31 వరకు; అమృత ఘడియలు: లేవు; రాహుకాలం: ప.12.00 నుండి 1.30 వరకు; యమగండం: ఉ.7.30 నుండి 9.00 వరకు; సూర్యోదయం: 5.32, సూర్యాస్తమయం: 6.34

ఇసుకాసురులపై పెల్లుబికిన రైతుల ఆగ్రహం

- పెన్నానది నుంచి ఇసుక తరలిస్తున్న టీడీపీ నాయకులు
- అడ్డుకున్న నిదనవాడ రైతులు.. వారిపై దౌర్జన్యానికి దిగిన అక్రమార్కులు
- చర్యలు తీసుకోవాలంటూ అక్కడే రైతుల వంటావార్పు



టిప్పర్లను అడ్డగించి, వంటావార్పు చేస్తున్న రైతులు

శింగనమల: అనంతపురం జిల్లా శింగనమల మండలం నిదనవాడ సమీపంలోని పెన్నా నది నుంచి టీడీపీ నాయకులు యథేచ్ఛగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అనుమతులు పొందినది ఒక చోట అయితే, పెన్నానదిలో నచ్చిన చోట ఇసుక తరలిస్తున్నారు. దీనివల్ల భూగర్భజలాలు అడుగంటి బోరుబావులు ఎండిపోతాయన్న ఆందోళనతో మంగళవారం నిదనవాడ గ్రామ రైతులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. దీంతో ఇసుకాసురులు రైతులపై దౌర్జన్యానికి దిగారు. గత నెలలోనే పెన్నా నది కింది భాగాన ఇసుక తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. దీంతో అక్కడి నుంచి మరో చోటకు మకాం మార్చారు. గ్రామ పైభాగాన ఎర్రమట్టితో నదిలోకి రోడ్డు వేసుకొని పెద్దవడుగూరు మండలం చిత్రచేడు వైపు తరలింపు మొదలు పెట్టారు. మంగళవారం విషయం తెలుసుకున్న నిదనవాడ రైతులు దాదాపు 200 మంది పెన్నా నదిలోకి వెళ్లి ఇసుక అక్రమ తరలింపును అడ్డుకున్నారు. ఇసుక తరలిస్తామని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ అక్రమార్కులు బెదిరించారు. దీంతో రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే శ్రావణిశ్రీతో పాటు పోలీసులు, రెవెన్యూ అధికారులు, మీడియా దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు వచ్చేవరకు వాహనాలను బయటకు వెళ్లనిచ్చేది లేదంటూ అక్కడే వంటా వార్పునకు దిగారు. తహసీల్దార్ శేషారెడ్డి, సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్ అక్కడికి చేరుకుని.. ఇసుక తరలింపును నిలిపివేశారు. అనుమతి ఉన్న చోట నుంచే రవాణా చేసుకోవాలని, అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రైతులతో తహసీల్దార్ మాట్లాడుతూ.. అధికారులు బదిలీల్లో ఉన్నారని, వారు వచ్చిన తరువాత హద్దులు చూపిస్తామని పేర్కొన్నారు.

అధికార అండతోనే అక్రమార్కుల అరాచకం..

'ఇసుకాసురులు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. అధికారం అండతో యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారు. భూగర్భజలాలు తగ్గిపోయి తీవ్రంగా నష్టపోతామని, ఇసుక తరలించవద్దని వేడుకుంటున్నా కనికరం చూపడం లేదు. వాహనాలను అడ్డగించి, రెవెన్యూ అధికారులు, పోలీసులకు పట్టించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లాం. అయినా అక్రమార్కులపై చర్యలు లేవు. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో ఎలాంటి చర్యలూ తీసుకోవట్లేదు. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటేనే ఇది పునరావృతం కాకుండా ఉంటుంది' అని రైతులు అంటున్నారు.

ఎయిమ్స్‌లో ర్యాగింగ్ కలకలం

మంగళగిరి: ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్–మంగళగిరి) కాలేజీలో ర్యాగింగ్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎంబీబీఎస్ మూడో సంవత్సరానికి చెందిన విద్యార్థులు తమ తోటి విద్యార్థిని ర్యాగింగ్ చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న ఎయిమ్స్ అధికారులు.. ర్యాగింగ్‌కు పాల్పడిన 15 మందిని సస్పెండ్ చేశారు. గత నెల 23వ తేదీన ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిలో డీన్ శాంతకుమార్ దాస్ కుమారుడు కూడా ఉన్నట్లు సమాచారం. ఎయిమ్స్ అధికార ప్రతినిధి వంశీకృష్ణ మాట్లాడుతూ.. ర్యాగింగ్‌కు గురైన విద్యార్థికి తగిన చికిత్స అందించి.. కుటుంబసభ్యుల ద్వారా ఇంటికి పంపించామని చెప్పారు. 15 మంది విద్యార్థులను సస్పెండ్ చేశామన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పిన్నెల్లి సోదరులపై ఎలాంటి చర్యలూ తీసుకోవద్దు

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీలో అంతర్గత ఆధిపత్య పోరులో భాగంగా జరిగిన ఆ పార్టీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల హత్య కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిలకు హైకోర్టు ఊరటనిచ్చింది. తదుపరి విచారణ వరకు వారిపై ఎలాంటి కఠిన చర్యలేవీ తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యంలో ఫిర్యాదుదారుడిని ప్రతివాదిగా చేరేందుకు అనుమతించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అంతర్గత కలహాలతోనే జంట హత్యలు...

ఈ వ్యాజ్యంపై జస్టిస్ శ్రీనివాసరెడ్డి మంగళవారం విచారణ జరిపారు. పిన్నెల్లి సోదరుల తరఫున సీనియర్ న్యాయవాది ఓ.మనోహర్‌రెడ్డి, న్యాయవాది ఎస్.రామ్‌లక్ష్మణ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల హత్యతో పిటిషనర్లకు ఎలాంటి సంబంధం లేదని, ఆ పార్టీ అంతర్గత కలహాల కారణంగానే ఆ హత్యలు జరిగాయన్నారు. ఇదే విషయాన్ని జిల్లా ఎస్పీ కూడా చెప్పారన్నారు. హత్య జరిగిన ఘటనా స్థలంలో పిటిషనర్లు లేరన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలను ఆయన కోర్టు ముందుంచారు. అందువల్ల అరెస్ట్ నుంచి పిటిషనర్లకు రక్షణ కల్పించాలని కోరారు. పోలీసుల తరఫున రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ, దర్యాప్తు కొనసాగుతోందని, ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దన్నారు.

గన్నవరంలో ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

ఎయిర్‌పోర్ట్ (గన్నవరం): బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన ఇండిగో విమానం మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. బెంగళూరు నుంచి 222 మంది ప్రయాణికులతో ఇండిగో సంస్థకు చెందిన ఎయిర్‌బస్ ఎ321 విమానం సాయంత్రం 6.25 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరింది. అయితే విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిసరాలకు చేరుకున్న తర్వాత కొద్దిసేపు గాలిలో చక్కర్లు కొట్టింది. అయినప్పటికీ ల్యాండింగ్‌కు పరిస్థితులు అనుకూలించక పోవడంతో గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించారు. ఏటీసీ సూచనల మేరకు ఇక్కడ అత్యవసర ల్యాండింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేయడంతో రాత్రి 8 గంటలకు విమానం సురక్షితంగా దిగింది. రాత్రి 9.50 గంటలకు ఇదే విమానం తిరిగి హైదరాబాద్ బయలుదేరింది.

బెయిల్‌పై జర్నలిస్ట్ కృష్ణంరాజు విడుదల

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : సీనియర్ పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజు మంగళవారం బెయిల్‌పై విడుదలయ్యారు. రాజధాని అమరావతిపై వ్యాఖ్యలు చేశారని గుంటూరు జిల్లాలో తుళ్లూరు పోలీసులు నమోదు చేసిన కేసులో కృష్ణంరాజు గుంటూరు జిల్లా కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు. ఈ మేరకు కృష్ణంరాజుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసిన విషయం విదితమే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.ఎ2.217/2024 — తేది:30.06.2025

ఫారము -7

(విభాగం 19(1) మరియు నియమము 25(1) మేరకు) (భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013(నెం: 30/2013)

డిక్లరేషను

ఈ క్రింద షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలము చేవూరు గ్రామము లోవున్న భూముల విస్తీర్ణము ఎ.358.641 సెంట్లు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, మంగళగిరి వారు గుడ్లూరు మండలము చేవూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించుచున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల అక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్ లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టరు వారు తృప్తిచెందియున్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు భూసేకరణ కు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసియున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

డిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం ఎ.358.641 సెంట్లు గల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, మంగళగిరి వారు గుడ్లూరు మండలము చేవూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లావారు ప్రకటించుచున్నారు. సదరు భూములకు సంబంధించిన ప్లానును శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు వారి కార్యాలయములో ఉంచబడినది. దానిని కార్యాలయ పనివేళలలో, పనిదినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూల్

జిల్లా : శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా — మండలము : గుడ్లూరు — గ్రామము : చేవూరు

క్రమ సంఖ్య	సర్వే నెం. & సబ్ డివిజన్ నెం.	మొత్తం విస్తీర్ణం	భూమి వర్గీకరణ	LA కోసం సేకరించిన విస్తీర్ణం	రైతుపేరు మరియు చిరునామా	సరిహద్దులు				చెట్లు, బావులు కట్టడముల వివరాలు
					పట్టాదారు/అనుభవదారు	దక్షిణం	ఉత్తరం	తూర్పు	పశ్చిమం	
1	2	3	4	5	6	7	8	9	10	11
1	13	1.68	పట్టా	0.190	ఇతరులు	12	399	11	14	
2	279	2.99	పట్టా	0.820	నూతలపాటి కోటపనాయుడు (కొండయ్య)	281	341	280	278	
					మోదేపల్లి హరిబాబు (చిన కొండయ్య)	281	341	280	278	
3	280	3.84	పట్టా	0.170	పమిడి పద్మజ (కోటేశ్వరరావు)	281	340	339	279	
4			పట్టా		నూతలపాటి రవి (అంకయ్య)	281	340	339	279	
5			పట్టా		నూతలపాటి రమాదేవి (కొండపనాయుడు)	281	340	339	279	
6			పట్టా		నూతలపాటి ఆయమ్మ (వెంకయ్య)	281	340	339	279	
7			పట్టా		చప్పు గోపాలరాజా (పెద వెంకయ్య)	281	340	339	279	
8	319	1.70	పట్టా	0.090	ఇతరులు	318	320	352	316	
9	320	1.73	పట్టా	0.270	నక్కల వెంకటేశ్వర్లు (వెంకయ్య)	319	321	352	322	
10			పట్టా		నలగర్ల సరోజనమ్మ (వెంకటేశ్వర్లు)	319	321	352	322	
11	333	8.56	పట్టా	0.020	ఇతరులు	321	334	352	332	
12	340	6.40	పట్టా	0.930	తల్లిపల్లి మరియమ్మ (వెంకటేశ్వర్లు)	280	348	338	342	
13			పట్టా		రాయని పిచ్చయ్య (ఓబయ్య)	280	348	338	342	
14			పట్టా		రాయని కోటేశ్వరి (సుబ్బారావు)	280	348	338	342	
15			పట్టా		ఇతరులు	280	348	338	342	
16	341	1.69	ఇనామ్	0.020	ఇతరులు	279	343	342	272	
17	343	1.19	పట్టా	0.010	ఇతరులు	341	344	347	271	
18	346	1.85	పట్టా	0.470	ఇతరులు	347	549	351	345	
19	347	2.58	పట్టా	0.490	చేవూరు దేవయ్య (తోటయ్య)	348	344	350	343	
20					గోనుగుంట రమణమ్మ (కృష్ణయ్య)	348	344	350	343	
21					దేవర్ల అంకమ్మ (పరమేశ్వర రావు)	348	344	350	343	
22					పున్నేపల్లి సుందర రావు (కొండయ్య)	348	344	350	343	
23					ఇతరులు	348	344	350	343	
24	349	3.12	పట్టా	0.820	ఇతరులు	340	347	350	348	
25	370	3.07	పట్టా	0.110	ఇతరులు	371	369	374	352	
26	371	3.21	పట్టా	0.150	నక్కల శేషయ్య (సుబ్బారావు)	372	370	374	373	
27					ఇతరులు	372	370	374	373	
28	373	0.62	పట్టా	0.400	ఇతరులు	374	370	372	352	
29	384	5.53	పట్టా	0.620	ఇతరులు	385	375	388	383	
30	388	7.69	పట్టా	0.280	నక్కల శ్రీనివాసులు (వెంకయ్య)	397	375	390	386	
31					నక్కల శ్రీనివాసులు రమణయ్య	397	375	390	386	
32					ఇతరులు	397	375	390	386	
33	396	2.17	పట్టా	0.030	ఇతరులు	397	395	405	388	
34	397-2	5.86	పట్టా	0.080	ఇతరులు	399	396	398	387	
35	397-3	1.62	పట్టా	0.290	రాయని సింగమ్మ (బక్కయ్య)	399	396	398	387	
36			పట్టా		నక్కల శ్రీనివాసులు (వెంకయ్య)	399	396	398	387	
37			పట్టా		మల్లాల మంగయ్య (రాముయ్య)	399	396	398	387	
38			పట్టా		ఇతరులు	399	396	398	387	
39	397-4	0.56	పట్టా	0.130	ఇతరులు	399	396	398	387	
40	403-1	3.00	చుక్కల భూమి	0.180	ఇతరులు	404	415	వ్యవసాయ	409	
41	424	2.29	పట్టా	0.240	దాసరి శ్రీనివాసులు (తిరుపాలు)	375	426	423	425	
42	426	3.22	పట్టా	0.020	నక్కల శేషయ్య (యలమందయ్య)	424	427	423	425	
43					నక్కల చిరంజీవి (రమణయ్య)	424	427	423	425	
44	430	2.46	పట్టా	0.130	దాసరి రమణమ్మ (తిరుపాలు)	425	431	429	374	
45			పట్టా		నక్కల శేషయ్య (యలమానియా)	425	431	429	374	
46			పట్టా		కాప్పలూరి అనురాధ (శ్రీనివాసులు)	425	431	429	374	
47	494	8.00	అసైన్డ్	0.130	ఇతరులు	495	510	490	498	
48	509	5.72	అసైన్డ్	0.110	ఇతరులు	498	510	494	508	
49	513	14.08	అసైన్డ్	0.120	ఇతరులు	514	సముద్రకోట	512	519	
50	515	13.10	అసైన్డ్	0.050	ఇతరులు	510	514	517	516	
51	540	6.08	అసైన్డ్	0.700	ఇతరులు	543	539	538	541	
52	550	1.63	పట్టా	0.010	ఇతరులు	345	551	549	553	
53	554	1.12	అసైన్డ్	0.140	ఇతరులు	667	869	553	555	
54	559	1.67	పట్టా	0.110	యడవల్లి మాలకొండయ్య (వెంకయ్య)	560	558	553	561	
55					మోచేపల్లి సతీష్ కుమార్ (చెంచయ్య)	560	558	553	561	
56					ఇతరులు	560	558	553	561	
57	560	4.22	పట్టా	0.050	చేవూరి యారోబు (వెంకట సుబ్బయ్య)	270	559	553	561	
58					మోచేపల్లి రామచంద్రయ్య (వెంకయ్య)	270	559	553	561	
59					అక్కిలగుంట రాగమ్మ (బాలయ్య)	270	559	553	561	
60					మోచేపల్లి సతీష్ కుమార్ చెంచయ్య	270	559	553	561	
61					ఇతరులు	270	559	553	561	
62	563	6.94	పట్టా	0.250	ఇతరులు	562	564	557	565	
63	565	0.94	అసైన్డ్	0.150	ఇతరులు	573	566	563	572	
64	570	3.96	చుక్కల భూమి	0.090	ఇతరులు	571	569	566	853	
65	571	1.23	పట్టా	0.990	ఉప్పుటూరి లక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	576	572	574	852	
66	572	1.92	పట్టా	0.440	గోచిపటాల మోష (రామయ్య)	574	570	565	570	
67			పట్టా		చేబ్రోలు యానాది నాయుడు (రామయ్య)	574	570	565	570	
68			పట్టా		చేబ్రోలు శ్రీనివాసులు (తాతయ్య)	574	570	565	570	
69			పట్టా		చేబ్రోలు మల్లిక (శ్రీ రాములు)	574	570	565	570	
70			పట్టా		చేబ్రోలు వెంకటేశ్వర్లు (రామయ్య)	574	570	565	570	
71			పట్టా		చేబ్రోలు కృష్ణయ్య (రామయ్య)	574	570	565	570	
72	574	1.81	పట్టా	1.680	గుమ్మడిదల విజయ (కొండలరావు)	575	572	573	576	
73			పట్టా		ఉప్పుటూరి లక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	575	572	573	576	
74			పట్టా		ఇతరులు	575	572	573	576	
75	575-1	0.36	పట్టా	0.360	గొడపేరు ఆనందరావు (దేమయ్య)	233	574	234	576	
76			పట్టా		ఇతరులు	233	574	234	576	
77	575-2	0.06	పట్టా	0.060	గొడపేరు ఆనందరావు (దేమయ్య)	233	574	234	576	
78	576	2.18	పట్టా	2.180	గుమ్మడిల విజయ (కొండలరావు)	580	571	574	577	
79			పట్టా		ఉప్పుటూరి లక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	580	571	574	577	
80			పట్టా		ఇతరులు	580	571	574	577	
81	583	6.40	పట్టా	3.900	యల్లంటి వెంకటేశ్వర్లు (చిన కొండయ్య)	601	585	582	584	
82			పట్టా		పినిడి వీరబాబు (సోమనాయుడు)	601	585	582	584	
83			పట్టా		పినిడి శ్రీహరి బాబు (బ్రహ్మయ్య)	601	585	582	584	
84			పట్టా		ఇతరులు	601	585	582	584	
85	585	19.52	చుక్కల భూమి	0.410	ఇతరులు	583	593	850	584	
86	586	6.00	అసైన్డ్	4.000	శింగమనేని వెంకట సుజాత (గోపాల కృష్ణమూర్తి)	582	850	849	583	
87			అసైన్డ్		మాలేపాటి రమణారావు (వెంకట నరసయ్య)	582	850	849	583	
88			అసైన్డ్		ఇతరులు	582	850	849	583	
89	587	5.65	పట్టా	0.010	మాతనబోయిన వెంకట ప్రసాద్ (వెంకట సుబ్బయ్య)	867	589	532	872	
90	595	13.73	చుక్కల భూమి	0.090	ఇతరులు	596	594	585	600	
91	604	2.01	చుక్కల భూమి	2.010	ఇతరులు	605	603	605	603	
92	613	3.36	పట్టా	3.360	షేక్ షఫీ అహ్మద్ (హాజీ బాషా)	614/ఏ	923	614/బి	924	
93			పట్టా		షేక్ ఖాజా రహంతుల్లా (జమాల్ సాహెబ్)	614/ఏ	923	614/బి	924	
94			పట్టా		షేక్ జాకియా (ఏజాస్ అహ్మద్)	614/ఏ	923	614/బి	924	
95			పట్టా		షేక్ జబ్బుల్ షఫీ (అజీజ్ బాషా)	614/ఏ	923	614/బి	924	
96	614-A	2.84	చుక్కల భూమి	2.840	ఇతరులు	926	737/బి	607	614/ఏ	
97	619	10.56	చుక్కల భూమి	3.300	బొడ్డు జయలక్ష్మి (హరి బాబు)	615	904	620	615	
98			చుక్కల భూమి	2.800	సొర్ల చెన్నమ్మ (వెంకటేశ్వర్లు)	615	904	620	615	
99			చుక్కల భూమి	2.600	పల్లి యానాదమ్మ (రమణయ్య)	615	904	620	615	
100			చుక్కల భూమి	1.860	ఇతరులు	615	904	620	615	
101	621	3.57	పట్టా	1.190	తుమ్మల చిన మాలకొండయ్య (నారయ్య)	906	934	622	935	
102			పట్టా	2.380	ఇతరులు	906	934	622	935	
103	622	2.00	పట్టా	0.580	వేజ్ల శ్రీనివాసరావు (వెంకటేశ్వర రాజు)	905	934	648	621	
104			పట్టా	0.580	వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వర రాజు)	905	934	648	621	
105			పట్టా	0.090	తుమ్మల చిన మాలకొండయ్య (నారయ్య)	905	934	648	621	
106			పట్టా	0.750	ఇతరులు	905	934	648	621	
107	623	2.03	పట్టా	1.520	వనపాల వెంకటేశ్వర్లు (కృష్ణం రాజు)	624	648	626	622	
108			పట్టా	0.510	వెజెల్లా సత్యవతి	624	648	626	622	
109	624	0.83	పట్టా	0.550	పల్లే పార్వతమ్మ (చంద్రయ్య)	911	623	625	908	
110			పట్టా	0.280	వెజెల్లా సత్యవతి	911	623	625	908	
111	625	1.97	పట్టా	1.970	వనపల వెంకటేశ్వర్లు (కృష్ణం రాజు)	911	627	626	624	
112	626	2.61	పట్టా	0.120	కటకం తిరుపతిరావు (వెంకటేసు)	911	627	628	625	
113			పట్టా	0.120	కటకం వెంకట్రావు (వెంకటేసు)	911	627	628	625	
114			పట్టా	0.480	నల్లపుల మమత (వెంకట సుబ్బయ్య)	911	627	628	625	
115			పట్టా	0.230	కటకం లీలాకుమారి (లక్ష్మయ్య)	911	627	628	625	
116			పట్టా	1.660	వనపాల రాఘవరాజు (కృష్ణంరాజు)	911	627	628	625	
117	627	2.01	పట్టా	1.010	కట్టా సుబ్బమ్మ (వెంకయ్య)	648	623	648	625	
118			పట్టా	1.000	పల్లే ఆదిలక్ష్మి (వెంకటయ్య)	648	623	648	625	
119	628	4.04	పట్టా	1.800	దురుబోయిన కమలమ్మ(యానాది)	912	627	637	626	
120			పట్టా	0.510	ఎంబేటి సైమాపతి(రాములు)	912	627	637	626	
121			పట్టా	0.610	ఇతరులు	912	627	637	626	
122			పట్టా	1.120	షేక్ రసూల్ (అబ్దుల్ సత్తార్)	912	627	637	626	
123	629	3.82	పట్టా	1.000	నిమ్మకాయల కొండయ్య (సోమయ్య)	912	637	630	628	

(మిగతా 7వ పేజీలో...)

పక్షులకూ భూతాపం సెగలు

500కు పైగా పక్షి జాతులకు పొంచి ఉన్న ప్రమాదం

- వచ్చే వందేళ్లలో మరెన్నో కనుమరుగు
- కఠోర వాస్తవాలను వెల్లడించిన అధ్యయనం

ఆచార వ్యవహారాలు, సంస్కృతికి పట్టు గొమ్మల్లాంటి పల్లెటూర్లలో ఉదయం వెచ్చటి సూర్య కిరణ కాంతులు ఎంతటి హాయి గొల్పుతాయో అక్కడి పక్షుల కిలకిలారావాలు అంతకంటే ఎక్కువగా మనల్ని మైమరపింపజేస్తాయి. ఎలాంటి బాదరబందీలేకుండా స్వేచ్ఛగా విహరించే అలాంటి పక్షిజాతులకు ఇప్పుడు మానవ తప్పిదాలు శాపంగా మారుతున్నాయి. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగం, ఇష్టారీతిన సాగుతున్న మానవ కార్యకలాపాలు, పరిశ్రమల కాలుష్యం, అడవుల నరికివేత తదితరాలతో భూగోళం మండిపోతోంది. భూతాపోన్నతి ఏటికేడు పైకి పోతోంది తప్ప కిందకు దిగిరావట్లేదు. ఈ వాతావరణ మార్పుల దుష్ప్రభావాలు ఇప్పుడు పక్షులపై పడ్డాయి. అన్నెంపున్నెం ఎరుగని పక్షులను వాతావరణమార్పుల మాటున పరోక్షంగా మానవుడు చేజేతులా చంపేస్తున్నాడన్న కఠోర వాస్తవాలు తాజాగా వెలుగుచూశాయి. వాతావరణ మార్పుల కారణంగా 500కుపైగా పక్షిజాతులు త్వరగా అంతరించిపోయే ప్రమాదపుటంచునకు చేరుతున్నాయని తాజా అధ్యయనం ఒకటి కుండబద్దలు కొట్టింది. ఇంగ్లండ్‌లోని బెర్క్‌షైర్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ పరిశోధకులు చేసిన అధ్యయనం ప్రకారం అడవుల నరికివేత కారణంగా తమ సహజ ఆవాసాలను కోల్పోతున్న వందలాది పక్షిజాతులు వచ్చే వందేళ్లలో కనుమరుగవడం ఖాయమని పరిశోధకులు తేల్చిచెప్పారు.

మూడు రెట్లు పెరిగిన ముప్పు

గతంలోనూ వ్యాధులు ప్రబలడం, సహజావరణంలో ఆహారం, అస్తిత్వం కోసం పోటీ, కొత్త ప్రాంతాలకు వలసలు.. ఇలా పలు కారణాల కారణంగా కొన్ని పక్షిజాతులు అంతర్ధానమయ్యాయి. అయితే 1500 సంవత్సరం నుంచి చూస్తే నాడు అంతరించిపోయిన పక్షిజాతుల కంటే ఇప్పుడు వాతావరణ మార్పులు, అడవుల నరికివేత కారణాలతో అంతర్ధానమవుతున్న పక్షిజాతుల సంఖ్య మూడు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత పరిశోధనా తాలూకు వివరాలు 'నేచర్ ఎకోలజీ అండ్ ఎవల్యూషన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఒంటి మెడ గొడుగు పక్షి, హెల్మెటెడ్ హార్న్‌బిల్ వంటి ప్రఖ్యాత పక్షిజాతులు సైతం అంతరించిపోయే ప్రమాదముంది. '' ఇప్పటికే పరిస్థితి చేయిదాటి పోయిందనే చెప్పాలి. అడవుల నరికివేత, వేటను ఆపడంతోపాటు వాతావరణ మార్పులకు



అడ్డుకట్టవేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. ఇప్పుడు మరింతగా శ్రమించాల్సి ఉంది. ప్రత్యేకంగా ఈ జాతి పక్షులను పెంచి వీటి సంతతిని వృద్ధి చేయాలి. బ్రీడింగ్ విధానాలను అమలుచేయాలి'' అని పరిశోధనలో కీలక రచయిత కెర్రీ స్టీవార్ట్ వ్యాఖ్యానించారు.

విస్తృతస్థాయిలో పరిశోధన

వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావం ఏఏ జాతి పక్షులపై అత్యధికంగా ఉందనేది నిర్ధారించుకునేందుకు పరిశోధకులు పెద్ద కసరత్తే చేశారు. అంతరించిపోయే ప్రమాదమున్న శిలీంధ్రాలు,



మొక్కలు, జంతువులు, పక్షుల జాబితాను తెప్పించి అందులోని 10,000కుపైగా పక్షిజాతులపై సమగ్రస్థాయిలో అధ్యయనం చేశారు. ముఖ్యంగా వాతావరణ మార్పు ప్రభావాలకు లోనయ్యే పెద్ద రెక్కల పక్షులపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. పెద్ద రెక్కల పక్షులు ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్నాయి. ఈ పక్షులుండే అటవీ ప్రాంతాలు సైతం గనుల తవ్వకం, నూతన పరిశ్రమల ఏర్పాటు వంటి కారణాలతో కనుమరు గవుతున్నాయి. '' ఆధునిక ప్రపంచంలో పక్షిజాతుల అంతర్ధానం అనేది మరో అతిపెద్ద ముప్పు. అరుదైన, అంతర్ధానమవుతున్న పక్షిజాతుల సంరక్షణ ఇప్పుడు తక్షణావసరం'' అని స్టీవార్ట్ అన్నారు. '' అడవి బాగుండాలంటే పక్షులు ఉండాలి. పక్షులు అడవికి ఎంతో మేలుచేస్తాయి. వందల వేల రకాల చెట్ల పళ్లను తిని గింజలను విస్తారంగా పడేస్తాయి. తద్వారా అడవి అంతటా అన్ని రకాల మొక్కలు పుట్టుకొస్తాయి. రోజు లెక్కలేనన్ని కీటకాలను తిని పురుగుల అతి బెడదను నివారిస్తాయి. ఆకుల్ని, పూతను తిని చెట్లను నాశనంచేసే చిన్న కీటకాలను పక్షులు వేటాడి ఆయా ప్రాంతాల్లో చెట్లను పరోక్షంగా కాపాడతాయి. చిన్న పక్షులు చెట్ల పరపరాగ సంపర్కానికీ దోహదపడి పూత, కాతకు కారణమవుతాయి. అడవిలో ఆహారచక్రం సవ్యంగా ముందుకు సాగాలన్నా పక్షులు ఉండాల్సిందే. ఇంతటి కీలకమైన వందలాది పక్షిజాతులు కనుమరుగైతే జరిగే జీవావరణ నష్టాన్ని పూడ్చడం అసాధ్యం. అందుకే తక్షణం అడవుల అనవసర నరికివేతకు స్వస్తి పలకాలి. వేటగాళ్ల ఆగడాలను అడ్డుకోవాలి. అరుదైన పక్షులను ప్రత్యేకంగా పెంచి వాటి సంతతిని వృద్ధి చెందించాలి'' అని పరిశోధనలో మరో సీనియర్ రచయిత్రి, ప్రొఫెసర్ మాన్యులా గోంజాల్వెజ్ సారెజ్ చెప్పారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

లక్ష కోట్లతో పరిశోధనాభివృద్ధి పథకం

- ఆర్‌డీఐ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం
- ప్రైవేట్‌రంగం నుంచి పెట్టుబడులే లక్ష్యం

న్యూఢిల్లీ: దేశ ప్రగతిరథ వేగం పెరిగేందుకు నూతన ఆవిష్కరణలు ఎంతగానో దోహదపడతాయని భావిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్‌రంగ పెట్టుబడులే లక్ష్యంగా ఏకంగా రూ.1 లక్ష కోట్ల మూల నిధితో రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్(ఆర్‌డీఐ) పథకానికి కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదముద్ర వేసింది. దేశ ఆర్థిక భద్రత, వ్యూహాత్మక అవసరాలు, మరింత స్వావలంబన ధ్యేయంగా పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి విస్తృత స్థాయిలో నిధుల కేటాయింపునకు ప్రధాని మోదీ సారథ్యంలోని కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. ఈ వివరాలను సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఢిల్లీలో మీడియాతో చెప్పారు. ఆర్‌డీఐ రంగంలో ప్రైవేట్ సంస్థలకు తక్కువ వడ్డీకి లేదా వడ్డీరహిత రుణాలను మంజూరుచేయడం, రీఫైనాన్సింగ్ సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. రుణాలు పొందడంలో ప్రైవేట్ సంస్థలు ఎదుర్కొంటున్న ప్రతిబంధకాలను తొలగిస్తూ వ్యూహాత్మక రంగాల్లో నూతన ఆవిష్కరణలు, కొత్త సాంకేతికతలను జోడించడం, పోటీతత్వాన్ని పెంచేలా పథకాన్ని రూపొందించామని మంత్రి చెప్పారు. కీలక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేలా చేపట్టబోయే నూతన ప్రాజెక్టులకు సాయపడటం, అవసరమైన అధునాతన సాంకేతికత అందిపుచ్చుకోవడంలో దోహదపడటం, అందుకు కావాల్సిన రుణాల మంజూరు వేగవంతం చేయడం వంటివి ఈ పథకంలో కీలకమైన అంశాలని మంత్రి వివరించారు. ఆర్‌డీఐ పథకం అమలు, తీరుతెన్నులు, సమీక్ష బాధ్య తలను ప్రధాని మోదీ నేతృత్వంలోని అనుసంధాన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ (ఏఎన్ ఆర్‌ఎఫ్) పాలక మండలి తీసుకుంటుంది. ఈ పథకం మార్గదర్శకాలు, రంగాల వారీగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, ఆయా ప్రాజెక్టులకు ఫండ్ మేనేజర్‌లుగా ఏఏ సంస్థలు వ్యవహరిస్తాయనే అంశాలపై కేబినెట్ కార్యదర్శి సారథ్యంలోని భిన్న మంత్రిత్వశాఖ కార్యదర్శుల బృందం నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ పథకానికి నోడల్ విభాగంగా శాస్త్ర, సాంకేతిక శాఖ వ్యవహరిస్తుంది.

ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకానికి రూ.1 లక్ష కోట్లు

ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకానికి రూ.1.07 లక్షల కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. భవిష్యనిధి సంస్థ అయిన ఈపీఎఫ్‌ఓ సారథ్యంలో కొనసాగే సామాజిక భద్రతా స్కీమ్‌ల ద్వారా వచ్చే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రూ.1.07 లక్షల కోట్లతో పథకాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. తొలిసారిగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు రెండు విడతల్లో గరిష్టంగా రూ.15,000 వరకు అదనపు భత్యం ఇస్తారు. వీళ్లకు రెండేళ్లపాటు సంస్థ నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. మరోవైపు, తమిళనాడులో 87వ నంబర్ జాతీయ రహదారిలో భాగంగా పరమ కుడి–రామనాథపురం మధ్యలో నాలుగు వరసల రోడ్డు నిర్మాణం కోసం కేంద్ర కేబినెట్ రూ.1,853 కోట్లు కేటాయించింది. ఈ మార్గంలో ట్రాఫిక్ విపరీతంగా పెరగడంతో 46.7 కిలోమీటర్ల పొడవునా రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు.

వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన!

వ్యవసాయం, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలంటున్న అమెరికా



వాషింగ్టన్: భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9వ తేదీలోగా ఇరుదేశాల వాణిజ్య ఒప్పందం కుదరాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే డెడ్‌లైన్ విధించారు. గడువులోగా అది సాధ్యమయ్యే అవకాశం లేదని సమాచారం. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే అమెరికా ఉత్పత్తులపై ఇండియాలో, ఇండియా ఉత్పత్తులపై అమెరికాలో భారీగా సుంకాలు అమల్లోకి రానున్నాయి. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో ట్రంప్ ఇండియా ఉత్పత్తులపై సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. సంప్రదింపుల అనంతరం సుంకాల అమలును జూలై 9 దాకా వాయిదా వేశారు. ఆలోగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇరుదేశాల చాలా రోజులుగా వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమకు సంబంధించి అమెరికా చేస్తున్న కొన్ని డిమాండ్లను భారత్ అంగీకరించడం లేదు. తాము ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు భారీగా తగ్గించాలని అమెరికా కోరుతుండడం భారత్‌కు ఇబ్బందికరంగా మారింది. ఒకవేళ తగ్గిస్తే ఇండియాలో కోట్లాది మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే చర్చల్లో పీటముడి పడినట్లు చెబుతున్నారు. చర్చల్లో భారత్ తరఫున రాజేశ్ అగర్వాల్ పాల్గొంటున్నారు. ప్రతిష్టంభనకు తెరదించడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. భారత్‌పై తమ వైఖరిని అమెరికా మరోసారి వెల్లడించింది. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారత్ తమకు అత్యంత కీలక వ్యూహాత్మక భాగస్వామి అని మంగళవారం పేర్కొంది. న్యూఢిల్లీ–వాషింగ్టన్ మధ్య వాణిజ్య చర్చలు ముగింపు దశకు వచ్చాయని వెల్లడించింది. వాణిజ్య ఒప్పందాన్ని త్వరలో బహిరంగంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు స్పష్టంచేసింది.

మస్క్‌కు ట్రంప్ వార్నింగ్..!

దోజ్‌ను ఉసిగొల్పుతా!

- అదే నిన్ను కబళించేస్తుంది
- 'బిగ్ బిల్లు'పై మళ్లీ వాగ్యుద్ధం
- సబ్సిడీలతో భారీగా లాభపడ్డావ్
- దుకాణం మూసి సొంతింటికెళ్తావ్
- అమెరికా నుంచి త్వరలో ఉద్వాసన!
- టెస్లా చీఫ్‌పై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు
- సబ్సిడీలు ఎత్తేయాలంటూ మస్క్ సవాలు
- ఆయన నోట మళ్లీ 'కొత్త పార్టీ' పాట



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మధ్య మళ్లీ వివాదం రాజుకుంది. 'బిగ్, బ్యూటిఫుల్ బిల్'తో వారి మధ్య అప్పట్లో సాగిన వాగ్యుద్ధం మరోసారి తీవ్ర రూపు దాలుస్తోంది. బిల్లును వ్యతిరేకిస్తున్న మస్క్‌పై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చరిత్రలో ఎవరికీ దక్కని విధంగా ఆయన సబ్సిడీలు పొందారని ఆక్షేపించారు. సబ్సిడీలే లేకపోతే రాకెట్ ప్రయోగాలు, ఉపగ్రహాలు, ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తి వంటివేవీ ఉండేవి కాదన్నారు. దుకాణం మూసేసి, ఇంటికి (దక్షిణాఫ్రికా) వెళ్లాల్సి వస్తుందంటూ ఎద్దేవా చేశారు. ''బిగ్ బిల్లు మన దేశ చాలా సంపదను ఆదా చేస్తుంది. బహుశా డోజ్ దీని గురించి బాగా ఆలోచించాలి. మస్క్ పొందుతున్న ప్రభుత్వ సబ్సిడీలు, కాంట్రాక్టులను పరిశీలించాలి'' అని తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ''మస్క్ నన్ను అధ్యక్షునిగా ఆమోదించడానికి చాలా ముందునుంచే ఎలక్ట్రిక్ వాహనాల సబ్సిడీని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నా. ఈ అంశం నా ప్రచారంలో ప్రధానంగా ఉంటూ వస్తోంది. ఎలక్ట్రిక్ కార్లకు నేనేమీ వ్యతిరేకం కాదు. అవి మంచివే. కానీ అంతా వాటినే వాడాలని మాత్రం ఎవరూ బలవంతం చేయకూడదు'' అని వ్యాఖ్యానించారు. అనంతరం ఫ్లోరిడా వెళ్లేముందు వైట్‌హౌస్ ఆవరణలో ఈ అంశంపై మరోసారి మీడియాతో మాట్లాడారు. ''మస్క్‌కు బాగా అసంతృప్తి ఉంది. కానీ ఒక్కటి మాత్రం చెప్పదలచా. ఆయన మరెంతో నష్టపోవాల్సి రావచ్చు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన డోజ్‌ను మస్క్‌పైకి ఉసిగొల్పాల్సి రావచ్చు. బహుశా అదే ఆయన్ను కబళించే రాకాసిగా మారవచ్చు!'' అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. దీనిపై మస్క్ స్పందిస్తూ, తనకిస్తున్న సబ్సిడీలను ఎత్తేయాలంటూ ట్రంప్‌కు సవాలు విసిరారు. ఆ తర్వాత ఈ అంశంపై మీడియాతో ట్రంప్ స్పందించారు. మస్క్‌ను అమెరికా నుంచి తిప్పి పంపించే యోచన ఉందా అని ప్రశ్నించగా ''నాకు తెలియదు. దీనిపై దృష్టి సారించి చూడాలి'' అని బదులిచ్చారు. డోజ్‌కు ఇటీవలి దాకా సారథ్యం వహించింది మస్క్ కావడం విశేషం. ఆయన 1971లో దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాలో జన్మించారు. అమెరికాలో ఏళ్ల తరబడి నివసించిన అనంతరం 2002లో ఆ దేశ పౌరసత్వం పొందారు.

కొత్త పార్టీ దేశావసరం: మస్క్

బిగ్, బ్యూటిఫుల్ బిల్‌పై మస్క్ నెల రోజులుగా ట్రంప్‌తో విభేదిస్తున్నారు. తుది ఓటింగ్‌కు ముందు సోమవారం కాంగ్రెస్‌లో ట్రంప్ చర్చించిన సందర్భంగా మస్క్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాన్ని రుణ బానిసత్వపు బిల్లుగా అభివర్ణించారు. ''ఈ బిల్లు వల్ల జాతీయ రుణం మరో 3 లక్షల కోట్ల డాలర్లకు పైగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో నిజంగా ప్రజల గురించి ఆలోచించే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడానికి బహుశా సమయం ఆసన్నమైంది'' అని మస్క్ ఎక్స్‌లో పోస్టు చేశారు. బిల్లును విమర్శించడంతోనే ఆగలేదు. హౌస్ ఫ్రీడమ్ కాకస్ చైర్మన్ ప్రతినిధి ఆండీ హారిస్‌తో సహా ప్రముఖ రిపబ్లికన్ చట్టసభ సభ్యులపైనా విమర్శలు గుప్పించారు. 'చరిత్రలో అతిపెద్ద రుణ పరిమితి పెరుగుదలతో రుణ బానిసత్వ బిల్లుకు మీరు ఓటు వేసి.. మిమ్మల్ని మీరు ఫ్రీడమ్ కాకస్ అని ఎలా పిలుచుకుంటారు?' అని మస్క్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఖర్చులను తగ్గించాలంటూ మొన్నటిదాకా ప్రచారం చేసి, ఇప్పుడిలా దేశ చరిత్రలోనే అతిపెద్ద రుణ పెరుగుదల బిల్లుకు ఓటేసిన ప్రతి కాంగ్రెస్ సభ్యుడూ సిగ్గుతో తల దించుకోవాలని వ్యాఖ్యానించారు. మస్క్ పోస్టును సోషల్ మీడియాలో ఏకంగా 2.6 కోట్ల మందికి పైగా చూడటం విశేషం. బిల్లు ఆమోదం పొందితే కొత్త పార్టీ పెడతానంటూ ఆ తర్వాత కొద్ది గంటలకే మస్క్ మరో పోస్ట్ పెట్టారు. 'ఈ పిచ్చి బిల్లు రిపబ్లికన్ పార్టీకి ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అది ఆమోదం పొందితే ఆ మర్నాడే 'అమెరికా పార్టీ' ఏర్పడుతుంది. డెమొక్రాట్–రిపబ్లికన్ పార్టీలకు ప్రత్యామ్నాయం ఇప్పుడు దేశానికెంతో అవసరం. రాబోయే పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది' అని పేర్కొన్నారు. ఆ పోస్టును ఏకంగా 3.2 కోట్ల మంది వీక్షించారు. ఇప్పటికే ప్రతినిధుల సభ ఆమోదం పొందిన 'బిగ్' బిల్లుపై మూడు రోజులుగా సెనేట్‌లో తీవ్రస్థాయి చర్చ జరుగుతోంది. మంగళవారం ఇది ఆమోదం పొందింది. దీనితో విద్యుత్ వాహనాలకు ప్రస్తుతం అందుతున్న భారీ సబ్సిడీలు పూర్తిగా అటకెక్కుతాయి. మస్క్ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా, అంతరిక్ష ప్రయోగాల సంస్థ స్పేస్‌ఎక్స్ ప్రభుత్వం నుంచి భారీ కాంట్రాక్టులు, సబ్సిడీలు పొందుతున్న విషయం తెలిసిందే.

బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు సెనేట్ ఆమోదం

50-50 ఓట్లు పడటంతో అనుకూలంగా ఓటేసి బిల్లును గెలిపించిన ఉపాధ్యక్షుడు

వాషింగ్టన్: తీవ్ర ఉత్కంఠ నడుమ ఎట్టకేలకు ట్రంప్ ప్రతిపాదిత ప్రతిష్టాత్మక ' వన్ బిగ్ బ్యూటిఫుల్' బిల్లుకు సెనేట్‌లో మోక్షం లభించింది. గంటల తరబడి జరిగిన చర్చ తర్వాత మొదలెట్టిన ఓటింగ్‌లో ఎట్టకేలకు బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదముద్ర వేసింది. తొలుత బిల్లుకు అనుకూలంగా 50, వ్యతిరేకంగా 50 ఓట్లు పడ్డాయి. దీంతో టై–బ్రేక్ అయింది. బిల్లుకు అనుకూలంగా దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓటేయడంతో 51–50 అత్యంత స్వల్ప మెజారిటీతో బిల్లు నెగ్గింది. దీంతో ట్రంప్ పంతం నెగ్గినట్లయింది. పన్ను విరామం, వ్యయ కోతలతోపాటు అమెరికా నుంచి అక్రమ వలసదారులను వెనక్కి పంపే కార్యక్రమానికి నిధుల కేటాయించేందుకు అధ్యక్షుడు ట్రంప్ ఈ 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'ను తీసుకురావడం తెల్సిందే. అయితే ఈ బిల్లును సొంత రిపబ్లికన్ పార్టీలోని ముగ్గురు సెనేటర్లు వ్యతిరేకించడం గమనార్హం. విపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనేటర్లతో పాటు రిపబ్లికన్ సెనేటర్లు థోమ్ టిలీస్(నార్త్ కరోలినా), సుసాన్ కొలీన్స్(మెయిన్), రాండ్ పాల్(కెంటకీ)లు ఈ బిల్లును వ్యతిరేకించారు. సెనేట్‌లో ఆమోదం పొందిన ఈ బిల్లును ఇప్పుడు ప్రతినిధుల సభకు ఆమోదం కోసం పంపిస్తారు.

థాయ్‌లాండ్ ప్రధాని సస్పెన్షన్



పెటోంగ్‌టర్న్ షినవత్రా

ఉత్తర్వులు జారీ చేసిన రాజ్యాంగ న్యాయస్థానం

- కాంబోడియా ప్రధానితో ఫోన్‌కాల్‌పై వివాదం
- వివరణ ఇచ్చేందుకు షినవత్రాకు 15 రోజుల గడువు

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పెటోంగ్‌టర్న్ షినవత్రా(38)ను ఆ దేశ రాజ్యాంగ న్యాయస్థానం సస్పెండ్ చేసింది. కాంబోడియాతో సరిహద్దు వివాదం, ఆ దేశ సెనేట్ అధ్యక్షుడు హున్ సెన్‌తో ఫోన్ కాల్ వివరాలు లీకై పెనుదుమారం రేపడం తెల్సిందే. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన న్యాయస్థానం నైతిక నియమాలను ఉల్లంఘించారని పేర్కొంటూ మంగళవారం ప్రధాని షినవత్రాను తక్షణమే సస్పెండ్ చేసింది. ఆమె తన వాదనకు రుజువులు చూపేందుకు పక్షం రోజుల గడువిస్తున్నట్లు తెలిపింది. 7–2 ఓట్ల తేడాతో ఈ మేరకు తీర్పు వెలువరించింది. థాయ్‌లాండ్, కాంబోడియా సరిహద్దుల్లో మే 28వ తేదీన జరిగిన ఘర్షణల్లో కాంబోడియా సైనికుడొకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయమై షినవత్రా, హున్ సెన్‌లు ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. హున్ సేన్‌కు నచ్చజెప్పేందుకు ప్రయత్నించడంతోపాటు ప్రాంతీయ ఆర్మీ కమాండర్‌పై అనవసర వ్యాఖ్యలు చేసినట్లుగా ఉన్న వీరి సంభాషణల రికార్డు లీకై, అలజడి రేగింది. ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. అనంతర పరిణామాల్లో అధికార సంకీర్ణం నుంచి ఒక పార్టీ వైదొలగింది. రాజ్యాంగ న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో ఉపప్రధానిగా ఉన్న సూర్య జుంగ్రుంగ్రుయాంగ్కిట్ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశముంది. రాజు మహా వజ్రాలంగ్‌కోర్న్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టారు. మారిన సమీకరణల నేపథ్యంలో భుమ్‌జైతి పార్టీకి చెందిన అనుతిన్ చర్న్‌విరకుల్ ఉపప్రధాని అవుతారు. సస్పెన్షన్‌కు గురైన ప్రధాని షినవత్రా అదనంగా నిర్వహించే సాంస్కృతిక శాఖ మంత్రిగా కొనసాగుతారా లేదా స్పష్టం కాలేదు. షినవత్రాపై దేశ అవినీతి వ్యతిరేక విభాగం కూడా దర్యాప్తు జరుపుతోంది. అవి రుజువైతే ఆమె ప్రధాని పదవి కోల్పోయే అవకాశాలూ ఉన్నాయి. థాయ్‌లాండ్‌కు అతి పిన్న వయస్సులోనే ప్రధాని పగ్గాలు చేపట్టిన నేతగా ఆమె రికార్డు సృష్టించడం తెల్సిందే.

అన్నార్తులపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులు...

గాజాలో 74 మంది దుర్మరణం

ఆహార కేంద్రాలపై కాల్పుల్లో 23 మంది ● వైమానిక దాడుల్లో మరో 30 మంది

డెయిర్ అల్ బలాహ్: గాజాలో అన్నార్తులపై ఇజ్రాయెల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆహార కేంద్రాలపై ఇజ్రాయెల్ సైనికుల కాల్పులు, వైమానిక దాడుల్లో ఏకంగా 74 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. సముద్రతీర అల్–బకా కేఫ్‌పై సోమవారం జరిగిన వైమానిక దాడుల్లో 30 మంది మరణించారు. జీహెచ్‌ఎఫ్ ఆహార కేంద్రంపై జరిపిన కాల్పుల్లో 23 మంది మరణించారు. గాజాలో జరిగిన మరో రెండు దాడుల్లో 15 మంది మరణించారని షిఫా ఆసుపత్రి తెలిపింది. జవైదా పట్టణ సమీపంలో ఓ భవనంపై దాడిలో ఆరుగురు మరణించినట్టు అల్ అక్సా ఆసుపత్రి తెలిపింది. అల్ బకా కేఫ్ పరిసరాలు దాడుల ధాటికి భూకంపం వచ్చినట్టుగా కంపించినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 20 నెలలుగా యుద్ధం కొనసాగుతున్న సమయంలోనూ కార్యకలాపాలు కొనసాగించిన అతికొద్ది కేఫ్‌లలో ఇది ఒకటి. ఇంటర్నెట్ సదుపాయం ఉండటంతో ఫోన్ చార్జింగ్ కోసం స్థానికులు ఎక్కువగా వస్తుంటారు. నేలపై రక్తసిక్తమైన, వికృతమైన మృతదేహాలు, గాయపడిన వారిని దుప్పట్లలో మోసుకెళ్తున్న దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు ఉన్నట్టు తెలుస్తోంది.

ఆహారం కేంద్రం నుంచి వస్తుండగా...

ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో ఖాన్ యూనిస్‌లోని గాజా హ్యుమానిటేరియన్ ఫండ్ (జీహెచ్‌ఎఫ్) ఆధ్వర్యంలో నడుస్తున్న సహాయ కేంద్రం నుంచి తిరిగి వస్తున్న అన్నార్తులపై కాల్పులు జరిగినట్టు ప్రత్యక్ష సాక్షులు వివరించారు. ''సైనికులతో కూడిన యుద్ధ ట్యాంకులు, వాహనాలు మావైపు దూసుకొచ్చాయి. ఇష్టానికి కాల్పులకు దిగాయి'' అని వెల్లడించారు. పిల్లలతో సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారని, వారి పరిస్థితి తెలియడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ ఉదంతాన్ని సమీక్షిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది.

సుప్రీంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారిగా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. అత్యున్నత న్యాయస్థానంలో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జూన్ 24న సర్క్యులర్ జారీ చేశారు. జూన్ 23 నుంచే రిజర్వేషన్ విధానం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. ఈ మేరకు మోడల్ రిజర్వేషన్ రోస్టర్, రిజిస్టర్‌ను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. దీని ప్రకారం.. సుప్రీంకోర్టులో పదోన్నతుల్లో ఎస్సీ ఉద్యోగులకు 15 శాతం, ఎస్టీ ఉద్యోగులకు 7.5 శాతం కోటా కల్పిస్తారు. రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు, జూనియర్ కోర్టు అసిస్టెంట్లు, చాంబర్ అటెండెంట్లు ఈ రిజర్వేషన్లకు అర్హులు. న్యాయమూర్తులకు ఇవి వర్తించవు. రిజర్వేషన్ విధానంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ స్పందించారు. ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. సుప్రీంకోర్టునూ అమల్లోకి తీసుకురావడం సరైన నిర్ణయమని అభిప్రాయడ్డారు. సుప్రీంకోర్టులో రెండో దళిత ప్రధాన న్యాయమూర్తిగా ఆయన రికార్డుకెక్కిన సంగతి తెలిసిందే. దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం పెంచడానికి ఈ రిజర్వేషన్లు దోహదపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

'రైల్‌వన్' షురూ

- యాప్ ప్రారంభించిన రైల్వే మంత్రి వైష్ణవ్
- రిజర్వేషన్, ఫుడ్ బుకింగ్ మరింత సులభం

సాక్షి, న్యూఢిల్లీ: ప్రయాణికులకు అన్ని సేవలను సులువుగా అందుబాటులో ఉండేందుకు రూపొందించిన రైల్‌వన్ యాప్‌ను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు. ఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో మంగళవారం రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ 40వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమం ఇందుకు వేదికైంది. రిజర్వేషన్, ప్లాట్‌ఫాం టికెట్లు, లైవ్ ట్రెయిన్ స్టేటస్, ఫిర్యాదులు, ఫుడ్ బుకింగ్, కూలీల బుకింగ్, ట్యాక్సీ బుకింగ్ వంటి సౌకర్యాలన్నిటినీ దీని ద్వారా అందుకోవచ్చు. ఈ యాప్‌లో అన్ రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫాం టికెట్లను 3% డిస్కౌంట్‌తో పొందే అవకాశం ఉంది. సింగిల్ సైన్–ఆన్ చేసేలా ఎం–పిన్, బయోమెట్రిక్‌తో లాగిన్ సౌలభ్యం సైతం ఉంది. ఎంక్వైరీ చేయాలనుకునే వారు సైతం గెస్ట్ లాగిన్‌లోకి వెళ్లి ఫోన్ నంబర్, ఓటీపీతో వివరాలు తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఆండ్రాయిడ్ ప్లేస్టోర్, ఐవోఎస్ యాప్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటుంది. ఇప్పటికే ఉన్న ఐఆర్‌సీటీసీ ఖాతాల ద్వారా కూడా రైల్‌వన్‌లోకి లాగిన్ కావచ్చు. ఇందులో రిజర్వ్‌డ్ టికెట్లు ఐఆర్‌సీటీసీ సర్వర్ ద్వారానే బుక్ అవుతాయి. ఇతర ప్రైవేట్ యాప్‌లు కూడా దీన్లో భాగస్వామిగా ఉన్నాయి.

ఎయిరిండియాపై దావా

యూకే బాధిత కుటుంబాల నిర్ణయం

అహ్మదాబాద్: ఎయిరిండియా, విమానాల తయారీ సంస్థ బోయింగ్‌పై పరిహారం కోసం దావా వేయాలని అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన బ్రిటన్‌వాసుల కుటుంబాలు నిర్ణయించుకున్నాయి. అవి తమతో చర్చలు జరుపుతున్నట్లు యూకేకు చెందిన న్యాయ సంస్థ కీస్టోన్ లా వెల్లడించింది. ''ఈ విషయంలో ఆర్థిక పరిష్కారం కోసం ఎయిరిండియా ప్రధాన విమానయాన బీమా సంస్థ టాటాఏఐజీ తీసుకున్న చర్యలను, అంతర్జాతీయ చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం తదితరాలను సమీక్షిస్తున్నాం'' అని పేర్కొంది. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన క్షణాల వ్యవధిలోనే మెడికల్ కాలేజీ క్యాంపస్‌పై కూలడం, దాంతో అందులోని 241 మందితో పాటు హాస్టల్లో ఉన్న 34 మంది మరణించడం తెలిసిందే. మృతుల్లో 52 మంది యూకేకు చెందినవారు. బాధితుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందనుంది. అదనంగా టాటా గ్రూప్ కూడా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించింది. అంతేగాక తక్షణ ఆర్థిక అవసరాల నిమిత్తం ఒక్కొక్కరికి మరో రూ.25 లక్షల అదనపు పరిహారం కూడా అందించింది.

శివకాశిలో బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

ఎనిమిది మంది మృతి

సాక్షి, చెన్నై: తమిళనాడులో దారుణం జరిగింది. బాణసంచా ఫ్యాక్టరీలో మంగళవారం ఉదయం జరిగిన పేలుడులో ఎనిమిది మంది మృతి చెందగా పలువురు గాయపడ్డారు. విరుదునగర్ జిల్లాలో శివకాశి సమీపంలో ఉన్న చిన్న కమాన్‌పట్టి గ్రామంలో ఈ దారుణం జరిగింది. పేలుడు కారణంగా భారీ మంటలు చెలరేగాయి. ఫ్యాక్టరీ పూర్తిగా బుగ్గిపాలైంది. ఆ ప్రదేశమంతటా దట్టమైన పొగ లేచింది. లోపలి నుంచి చాలాసేపు టపాసుల పేలుళ్లు వినిపించాయి. ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడగా మరో ముగ్గురు చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. ఇంకో నలుగురు వివిధ ఆస్పత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారు. అగ్నిమాపక, అత్యవసర సేవల విభాగాలు చాలాసేపు ప్రయత్నించి మంటలను ఆర్పాయి. ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి రూ.4 లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు.

హిమాచల్‌లో కుంభవృష్టి

ఐదుగురు మృతి, 16 మంది గల్లంతు

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో సోమవారం రాత్రి నుంచి కుండపోతగా కురుస్తున్న వాన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆకస్మికంగా సంభవించిన వరదల్లో ఐదుగురు చనిపోగా, మరో ఐదుగురు గాయాల పాలయ్యారు. మరో 16 మంది గల్లంతయ్యారు. 24 గంటల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 225.38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పదకొండు చోట్ల కుండపోత వాన, నాలుగు చోట్ల ఆకస్మిక వరదలు సంభవించగా, ఒక చోట భారీగా కొండచరియలు విరిగిపడ్డాయని అధికారులు తెలిపారు.

సత్తెనపల్లిలో వింత దూడ జననం



పల్నాడు జిల్లాలో మంగళవారం జన్యుపరమైన కారణాలతో వింత దూడ జన్మించింది. వైద్యులు శస్త్ర చికిత్స చేసి దూడను బయటకు తీశారు. సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లికి చెందిన రైతు కొం దూరి సాంబయ్య తన గేదె ఈనే అవకాశం ఉండడంతో పశువైద్యశాలకు తీసుకు వచ్చాడు. రాజుపాలెం ఏడీఏహెచ్ డాక్టర్ జి వీరయ్య, డాక్టర్ బి.అనిల్‌కుమార్, డాక్టర్ ఎం.పుల్లారెడ్డి, అంబులెన్స్ సిబ్బంది కలిసి గేదెకు శస్త్ర చికిత్స చేశారు. ఎనిమిది కాళ్లు, మూడు చెవులు, రెండు శరీర భాగాలు, ఒక తలతో దూడ జన్మించింది.

– సత్తెనపల్లి

విష్ణు స్పన్‌పైప్స్ అధినేత 'మంతెన' కన్నుమూత



నాగరాజు (ఫైల్)

నాదెండ్ల: ప్రముఖ వ్యాపారవేత్త, గణపవరం విష్ణు స్పన్ పైప్స్ అధినేత మంతెన నాగరాజు (66) మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన పదిరోజులుగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి ఆస్పత్రిలోనే తుదిశ్వాస విడిచారు. ఆయన 1995 నుంచి పల్నాడు జిల్లా గణపవరం గ్రామంలో విష్ణు స్పన్ పైప్స్ పేరిట సిమెంట్ పైపుల తయారీ కంపెనీ నెలకొల్పి, బెంగుళూరు, తిరుపతి, కాజ వద్ద పైపుల తయారీ కంపెనీలు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన స్వస్థలం బాపట్ల జిల్లా కర్లపూడి కాగా, చిలకలూరిపేటలో స్థిరపడ్డారు. బుధవారం అంత్యక్రియలు జరగనున్నాయి.

ఐచ్ఛిక సెలవుపై విద్యాశాఖ స్పష్టత ఇవ్వాలి: ఆప్టా

సాక్షి, అమరావతి: విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు ఉండే ఐదు ఐచ్ఛిక సెలవులు ఎలా వాడుకోవాలో పాఠశాల విద్యాశాఖ స్పష్టతనివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణపతిరావు, ప్రకాష్‌రావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో మండల స్థాయిలో సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు సంయుక్తంగా నిర్ణయం తీసుకొనేవారన్నారు. కానీ గతనెల 26న రథయాత్ర రోజు ఉపాధ్యాయులు ఐచ్ఛిక సెలవు విషయంలో జిల్లా విద్యాధికారుల జోక్యంతో గందరగోళం తలెత్తిందన్నారు.

విద్యుత్ ఉత్పత్తి పెంచండి

అధికారులకు సీఎస్ ఆదేశం

సాక్షి, అమరావతి: సీలేరు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంతో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తిని పెంచాలని విద్యుత్ సంస్థల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. జూలై నుంచి సెప్టెంబర్ వరకూ రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు.సోలార్ విద్యుత్ తగ్గుతున్న దృష్ట్యా జల, బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని సీఎస్ సూచించారు. వర్షా కాలంలో వచ్చే ఇన్‌ఫ్లోస్‌ను ఉపయోగించుకుని విద్యుత్ ఉత్పత్తి మరింత పెంచుకోవాలని సూచించారు. బొగ్గు నిల్వలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఓవర్ హాలింగ్ ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండదని సీఎస్ తెలిపారు.

బనకచర్లపై కేంద్ర నిర్ణయం చంద్రబాబుకు చెంపపెట్టు

- హార్సిలీహిల్స్‌ను రామ్‌దేవ్ బాబాకు ఇవ్వడం సరికాదు
- సీపీఐ నేతలు రామకృష్ణ, నారాయణ

సాక్షి, న్యూఢిల్లీ: పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కిపంపడం సీఎం చంద్రబాబు ఏకపక్ష నిర్ణయాలకు చెంపపెట్టు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. కాంట్రాక్టర్ల కనుసన్నల్లో ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. బనకచర్లను పక్కనపెట్టి.. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. హార్సిలీ హిల్స్‌ను రామ్‌దేవ్ బాబాకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందన్నారు. రామ్‌దేవ్ బాబాను రాష్ట్రంలోకి రానివ్వబోమని నారాయణ స్పష్టం చేశారు.

(...5వ పేజీ తరువాయి)

124			పట్టా	1.000	నిమ్మకాయల రమణయ్య(సోమయ్య)	912	637	630	628	
125			పట్టా	0.340	ఎండేటి హైమావతి (రాములు)	912	637	630	628	
126			పట్టా	1.470	ఇతరులు	912	637	630	628	
127	630	2.87	పట్టా	0.960	నిమ్మకాయల కొండయ్య (సోమయ్య)	912	637	630	629	
128			పట్టా	0.960	నిమ్మకాయల రమణయ్య (సోమయ్య)	912	637	630	629	
129			పట్టా	0.960	ఇతరులు	912	637	630	629	
130	633-1	3.93	పట్టా	1.965	దేవనబోయిన శ్రీనివాసులు (బంగారు)	914	637	631	630	
131			పట్టా	1.965	దేవనబోయిన హరికృష్ణ (బంగారు)	914	637	631	630	
132	633-2	1.02	పట్టా	0.510	దేవనబోయిన శ్రీనివాసులు (బంగారు)	914	637	631	630	
133			పట్టా	0.510	దేవనబోయిన హరికృష్ణ (బంగారు)	914	637	631	630	
134	635	2.09	పట్టా	1.045	దేవనబోయిన శ్రీనివాసులు (బంగారు)	637	636	616	634	
135			పట్టా	1.045	దేవనబోయిన హరికృష్ణ (బంగారు)	637	636	616	634	
136	636	3.06	పట్టా	3.060	చెట్టుపల్లి పుల్లయ్య (పరసయ్య)	635	920	615	634	
137	638	2.64	పట్టా	1.110	మానమతివ లేలమ్మ (పోతయ్య)	919	642	639	647	
138			పట్టా	0.830	బిష్టు వినయ కుమారి (శ్రీనివాసులు)	919	642	639	647	
139			పట్టా	0.700	మారుబోయిన కమలమ్మ (యూహాన్)	919	642	639	647	
140	639-1	1.20	పట్టా	0.400	లింగబత్తిన్న కొండమ్మ (మాలకొండయ్య)	638	922	920	641	
141			పట్టా	0.400	ఇతరులు	638	922	920	641	
142			పట్టా	0.400	నన్నెబోయిన కమలమ్మ (మాలకొండయ్య)	638	922	920	641	
143	639-2	1.56	పట్టా	0.120	కట్టా వెంకయ్య (యూహాన్)	638	922	920	641	
144			పట్టా	0.590	చేగుడి బ్రహ్మయ్య (రామాంజులు)	638	922	920	641	
145			పట్టా	0.130	గడ్డగుంట మాలకొండయ్య (చిన మాలకొండయ్య)	638	922	920	641	
146			పట్టా	0.650	దన్నాసి రాములమ్మ (సుబ్బారావు)	638	922	920	641	
147			పట్టా	0.070	లింగబత్తిన్న కొండమ్మ (మాలకొండయ్య)	638	922	920	641	
148	640	0.70	పట్టా	0.240	పమ్మెన సుబ్బారావు (వెంకటస్వామి)	639	730	732	641	
149			పట్టా	0.460	మాలపాటి నాగమల్లేశ్వరి (రమణారావు)	639	730	732	641	
150	641	1.46	పట్టా	0.490	చిట్టబత్తిన్న వీరబాబు (కొండయ్య)	642	730	640	728	
151	641		పట్టా	0.120	మాచేన వరలక్ష్మమ్మ (సుబ్బారావు)	642	730	640	728	
152	641		పట్టా	0.860	ఇతరులు	642	730	640	728	
153	642	1.16	ఇనామ్	0.820	గడ్డగుంట మాలకొండయ్య (చిన మాలకొండయ్య)	639	643	641	647	
154			ఇనామ్	0.080	ఇతరులు	639	643	641	647	
155			ఇనామ్	0.030	కట్టా వెంకయ్య (యూహాన్)	639	643	641	647	
156			ఇనామ్	0.170	కట్టా వెంకయ్య (యూహాన్	639	643	641	647	
157			ఇనామ్	0.080	కట్టా వెంకయ్య (యూహాన్)	639	643	641	647	
158	643-1	0.08	పట్టా	0.080	వెల్లాల సత్యవతి (సాంబమూర్తిరాజు)	642	644	641	647	
159	643-2	0.65	ఇనామ్	0.650	వెల్లాల సత్యవతి (సాంబమూర్తిరాజు)	642	644	641	647	
160	644	0.96	పట్టా	0.960	దేవనబోయిన శంకరయ్య (పుల్లయ్య)	643	645	646	647	
161	645	1.32	పట్టా	0.060	కటకం తిరుపతిరావు (వెంకటేసు)	644	647	646	647	
162			పట్టా	0.050	కటకం వెంకట్రావు (వెంకటేసు)	644	647	646	647	
163			పట్టా	0.300	పత్రి ఆంథైయా (యేసయ్య)	644	647	646	647	
164			పట్టా	0.110	కటకం లీలాకుమారి (లక్ష్మయ్య)	644	647	646	647	
165			పట్టా	0.800	ఇతరులు	644	647	646	647	
166	646	0.93	పట్టా	0.930	దేవనబోయిన సుబ్బారావు (వెంకయ్య)	728	647	726	645	
167	648-1	17.85	పట్టా	1.090	పొనుగోటి గోవిందు (చెంచయ్య)	634	649	709	627	
168			పట్టా	0.780	పొనుగోటి సిద్ధయ్య (చెంచయ్య)	634	649	709	627	
169			పట్టా	0.780	పొనుగోటి బ్రహ్మయ్య (చెంచయ్య)	634	649	709	627	
170			పట్టా	1.020	పొనుగోటి శివరామయ్య (చెంచయ్య)	634	649	709	627	
171			పట్టా	1.490	పొనుగోటి చిన బ్రహ్మయ్య (చెంచయ్య)	634	649	709	627	
172			పట్టా	0.680	నల్లపుల శ్రీనివాసులు (వెంకటేశ్వర్లు)	634	649	709	627	
173			పట్టా	0.200	వనపాల శ్రీనివాసరాజు (రామకృష్ణం రాజు)	634	649	709	627	
174			పట్టా	7.200	ఎండీ లక్ష్మరాజు వెంకటరామ మూర్తి	634	649	709	627	
175			పట్టా	3.940	ఇతరులు	634	649	709	627	
176			పట్టా	0.670	ఎండీ లక్ష్మంరాజు వెంకటరామ మూర్తి	634	649	709	627	
177	648-2	2.57	పట్టా	1.230	నల్లపుల కోటేశ్వరరావు (వెంకయ్య)	634	649	709	627	
178			పట్టా	1.230	నల్లపుల సూర్యనారాయణ (వెంకయ్య)	634	649	709	627	
179			పట్టా	0.110	నల్లపుల వెంకయ్య (సింగయ్య)	634	649	709	627	
180	649	9.95	పట్టా	0.330	పొనుగోటి చెంచయ్య (యరకొండయ్య)	648	650	708	932	
181			పట్టా	1.770	దేవనబోయిన సుబ్బారావు (వెంకయ్య)	648	650	708	932	
182			పట్టా	1.600	నిమ్మకాయల కొండయ్య (సోమయ్య)	648	650	708	932	
183			పట్టా	0.560	నల్లపుల కోటిలింగం (వెంకట సుబ్బయ్య)	648	650	708	932	
184			పట్టా	0.500	నల్లపుల రమేష్ (మునుస్వామి)	648	650	708	932	
185			పట్టా	0.500	నల్లపుల శ్రీనివాసులు (మునిస్వామి)	648	650	708	932	
186			పట్టా	0.600	నిమ్మకాయల పోలిరైతమ్మ (శ్రీను)	648	650	708	932	
187			పట్టా	1.000	బి.వై. హరిబాబు (యలమందయ్య)	648	650	708	932	
188			పట్టా	1.110	చెముకుల శివ కోటయ్య (కోటేశ్వరరావు)	648	650	708	932	
189			పట్టా	0.340	పత్రే అరుణ (అంజయ్య)	648	650	708	932	
190			పట్టా	0.640	ఇతరులు	648	650	708	932	
191			పట్టా	1.000	నిమ్మకాయల కొండయ్య (సోమయ్య)	648	650	708	932	
192	653	4.38	పట్టా	0.400	గడ్డగుంట రమణయ్య (రాగయ్య)	650	654	705	652	
193			పట్టా	0.340	గడ్డగుంట వెంకయ్య (పెదమాలకొండయ్య)	650	654	705	652	
194			పట్టా	0.330	గడ్డగుంట వెంకటేశ్వర్లు (పెదమాలకొండయ్య)	650	654	705	652	
195			పట్టా	0.530	కొట్టుబోయిన రాములమ్మ (వెంకట సుబ్బయ్య)	650	664	705	652	
196				0.500	కుట్టుబోయిన అలివేలమ్మ (వెంకట రమణయ్య)	650	664	705	652	
197			పట్టా	0.500	కుట్టుబోయిన అంకయ్య (రాగయ్య)	650	664	705	652	
198			పట్టా	0.200	పోకం శేషమ్మ (రమణయ్య)	650	664	705	652	
199			పట్టా	1.480	ఇతరులు	650	654	705	652	
200			పట్టా	0.100	పోకం సరోజనమ్మ (బసవయ్య)	650	654	705	652	
201	654	2.92	పట్టా	0.240	నల్లపుల వెంకయ్య (వెంకటసుబ్బయ్య)	653	659	655	652	
202			పట్టా	0.380	గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య)	653	659	655	652	
203			పట్టా	0.720	ఇతరులు	653	659	655	652	
204			పట్టా	0.720	మునుసూరి తిరుపతిరావు (రామస్వామి)	653	659	655	652	
205			పట్టా	0.860	ఇతరులు	653	659	655	652	
206	655	0.93	పట్టా	0.470	గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య)	653	659	656	654	
207			పట్టా	0.460	ఇతరులు	653	659	656	654	
208	656-1	0.07	పట్టా	0.070	కుట్టుబోయిన వెంకయ్య (రాఘవులు)	653	658	657	655	
209	656-2	0.06	పట్టా	0.030	గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య)	653	658	657	655	
210			పట్టా	0.030	గడ్డగుంట మాలకొండయ్య (రాగయ్య)	653	658	657	655	
211	656-3	0.10	పట్టా	0.050	గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య)	653	658	657	655	
212			పట్టా	0.050	ఇతరులు	653	658	657	655	
213	656-4	0.16	పట్టా	0.080	గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య)	653	658	657	655	
214			పట్టా	0.080	గడ్డగుంట మాలకొండయ్య (రాగయ్య)	653	658	657	655	
215	656-5	0.05	పట్టా	0.050	మానం వెంకటేశ్వర్లు (పోతయ్య)	653	658	657	655	
216	658	0.50	పట్టా	0.250	మానం వెంకటేశ్వర్లు (పోతయ్య)	656	661	657	659	
217			పట్టా	0.250	ఇతరులు	656	661	657	659	
218	663-1	0.34	పట్టా	0.030	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
219			పట్టా	0.040	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
220			పట్టా	0.270	ఇతరులు	664	662	669	657	
221	663-2	0.12	పట్టా	0.020	నల్లపుల లక్ష్మమ్మ (పెదరామయ్య)	664	662	669	657	
222			పట్టా	0.010	నల్లపుల యర్రయ్య (వెంకటసుబ్బయ్య)	664	662	669	657	
223			పట్టా	0.090	ఇతరులు	664	662	669	657	
224	663-3	0.21	పట్టా	0.100	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
225			పట్టా	0.110	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
226	663-4	0.21	పట్టా	0.110	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
227			పట్టా	0.100	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
228	663-5	0.06	పట్టా	0.060	ఇతరులు	664	662	669	657	
229	663-6	0.07	పట్టా	0.030	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
230			పట్టా	0.040	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
231	663-7	0.06	పట్టా	0.030	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
232			పట్టా	0.030	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
233	663-8	0.08	పట్టా	0.040	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
234			పట్టా	0.040	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
235	663-9	0.11	పట్టా	0.060	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
236			పట్టా	0.050	కాకు శ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
237	663-10	0.23	పట్టా	0.110	కాకు వెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
238			పట్టా	0.120	కాకు శ్రీనివాసులు (కామయ్య)	668	664	668	666	
239	665	0.41	పట్టా	0.150	కాకు వెంకయ్య (కొండయ్య)	668	664	668	666	
240			పట్టా	0.160	కాకు శ్రీనివాసులు (కామయ్య)	668	664	668	666	
241			పట్టా	0.100	ఇతరులు	668	664	668	666	
242	668-1	0.18	పట్టా	0.180	కుట్టుబోయిన అంకయ్య (రాగయ్య)	705	669	704	666	
243	668-2	0.17	పట్టా	0.050	కుట్టుబోయిన అంకయ్య (రాగయ్య)	705	669	704	666	
244			పట్టా	0.120	మద్దిబోయిన కోటేశ్వరరావు (కోటయ్య)	705	669	704	666	
245	668-3	0.21	పట్టా	0.040	మద్దిబోయిన కోటేశ్వరరావు (కోటయ్య)	705	669	704	666	
246			పట్టా	0.170	మద్దిబోయిన సింగయ్య S/o వీర స్వామి	705	669	704	666	
247	668-4	0.10	పట్టా	0.100	ఇతరులు	705	669	704	666	
248	668-5	0.38	పట్టా	0.380	ఇతరులు	705	669	704	666	
249	668-6	0.08	పట్టా	0.080	ఇతరులు	705	669	704	666	
250	668-7	0.10	పట్టా	0.100	కుట్టుబోయిన రాములమ్మ (వెంకట సుబ్బయ్య)	705	669	704	666	
251	668-8	0.21	పట్టా	0.100	కుట్టుబోయిన రాములమ్మ (వెంకట సుబ్బయ్య)	705	669	704	666	
252				0.110	ఇతరులు	705	669	704	666	
253	668-9	0.24	పట్టా	0.240	నల్లపుల వెంకయ్య (చిన రాగయ్య)	705	669	704	666	
254	668-10	0.14	పట్టా	0.140	ఇతరులు	705	669	704	666	
255	669	0.26	పట్టా	0.260	ఇతరులు	668	670	704	664	
256	673	0.22	పట్టా	0.220	వనపాల వెంకట్ రాజు (పిచ్చిరాజు)	685	674	685	670	
257	674-1	1.72	పట్టా	1.720	వనపాల వెంకట్ రాజు (పిచ్చిరాజు)	685	675	677	672	
258	674-2	1.68	పట్టా	1.680	వనపాల శ్రీనివాసులు (వెంకంరాజు)	685	675	677	672	
259	675	3.23	పట్టా	3.230	ఇతరులు	674	676	677	672	
260	679-1	1.40	పట్టా	0.450	నల్లపుల యర్రయ్య	681/బి	677	681/ఎ	678	
261			పట్టా	0.300	నల్లపుల శ్రీనివాసులు	681	676	681/బి	678	
262			పట్టా	0.180	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	681	676	681/బి	678	
263			పట్టా	0.470	ఇతరులు	681	676	681/బి	678	
264	679-2	0.57	పట్టా	0.410	నల్లపుల రమ (తిరుపతి)	681	676	681/బి	678	
266			పట్టా	0.160	ఇతరులు	681	676	681/బి	678	
266	680	0.78	పట్టా	0.050	నల్లపుల యర్రయ్య (వెంకట సుబ్బయ్య)	681/ఎ	772/బి	733	681/ఎ	
267			పట్టా	0.400	ఇతరులు	681/ఎ	772/బి	733	681/ఎ	

(మిగతా 8వ పేజీలో...)

(...7వ పేజీ తరువాయి)

268	681/B	0.42	పట్టా	0.210	కొల్లి లింగయ్య (నాగులు)	681/ఎ	679	681/ఎ	682
269			పట్టా	0.210	కొల్లి ఆదినారాయణ (లింగయ్య)	681/ఎ	679	681/ఎ	682
270	685-1	0.52	పట్టా	0.520	ఇతరులు	686	674	684	704
271	685-2	1.88	పట్టా	0.330	వనపాల వెంకమ్మరాజు (పిచ్చిరాజు)	686	674	684	704
272			పట్టా	0.210	గడ్డగుంట మాలకొండయ్య (చిన మాలకొండయ్య)	686	674	684	704
273			పట్టా	1.340	ఇతరులు	686	674	684	704
274	686-1	0.62	పట్టా	0.620	మేకల శ్రీదేవి	686	674	684	704
275	686-2	1.78	పట్టా	0.700	నిమరాయుల హజరతమ్మ	686	674	684	704
276			పట్టా	1.080	ఇతరులు	686	674	684	704
277	689	0.29	పట్టా	0.160	స్వర్ణ వెంచమ్మ (కొండయ్య)	690	694	688	693
278			పట్టా	0.130	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	690	694	688	693
279	690-1	0.67	పట్టా	0.670	స్వర్ణ వెంచమ్మ (కొండయ్య)	719	689	720	691
280	690-2	0.24	పట్టా	0.240	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	719	689	720	691
281	690-3	0.20	పట్టా	0.200	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	719	689	720	691
282	690-4	0.13	పట్టా	0.130	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	719	689	720	691
283	692-1	0.66	పట్టా	0.660	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	691	693	693	697
284	692-2	0.26	పట్టా	0.260	ఏిమ్మకాయల సుశీలమ్మ (రమణయ్య)	691	693	693	697
285	698	0.58	పట్టా	0.400	నిమ్మకాయల శిరీష (రవికుమార్)	691	699	693	717
286			పట్టా	0.150	నల్లపుల వెంకటేశ్వర్లు (సోమయ్య)	691	699	693	717
287			పట్టా	0.030	ఇతరులు	691	699	693	717
288	716	4.10	పట్టా	2.050	చవల శివకుమారి (శివప్రసాద్)	713	715	718	714
289			పట్టా	1.025	బొల్లాపల్లి మనోజ్ కుమార్ (మాలకొండయ్య)	713	715	718	714
290			పట్టా	1.025	బొల్లాపల్లి శ్రీలక్ష్మి (రమణయ్య)	713	715	718	714
291	721	3.64	పట్టా	0.330	నల్లపుల వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	722	684	682	720
292			పట్టా	0.200	నల్లపుల యానాదులు (వెంకట రామయ్య)	722	684	682	720
293			పట్టా	0.070	ఇతరులు	722	684	682	720
294			పట్టా	0.990	ఇతరులు	722	684	682	720
295	724-1	0.75	పట్టా	0.660	ఇతరులు	723	647	722	725
296	724-2	2.48	పట్టా	0.080	షరీ మురాజ్ (కొండయ్య)	723	647	722	725
297			పట్టా	0.410	ఇతరులు	723	647	722	725
298			పట్టా	0.300	దేవబోయిన పుష్పమ్మ (సుబ్బయ్య)	723	647	722	725
299			పట్టా	0.260	మరుబోయిన కమలమ్మ (యానాది)	723	647	722	725
300			పట్టా	0.370	ఇతరులు	723	647	722	725
301	724-3	0.36	పట్టా	0.360	గడ్డగుంట వెంకయ్య (పెద్ద మాల కొండయ్య	723	647	722	725
302	725	2.74	పట్టా	0.500	షరీ యానమమ్మ (రమణయ్య)	726	724	723	725
303			పట్టా	0.520	నమ్మాని జయమ్మ (శ్రీరామాచారి)	726	724	723	725
304			పట్టా	0.290	ఇతరులు	726	724	723	725
305	726-1	0.61	పట్టా	0.250	దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	727	647	725	728
306			పట్టా	0.150	కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు)	727	647	725	728
307			పట్టా	0.210	పొంతం శేషమ్మ (రమణయ్య)	727	647	725	728
308	726-2	0.86	పట్టా	0.320	ఇతరులు	727	647	725	728
309			పట్టా	0.070	కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు)	727	647	725	728
310	726-3	1.60	పట్టా	0.270	దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	727	647	725	728
311			పట్టా	0.100	దేవబోయిన సుబ్బారావు (వెంకయ్య)	727	647	725	728
312			పట్టా	0.280	ఇతరులు	727	647	725	728
313			పట్టా	0.370	కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు)	727	647	725	728
314			పట్టా	0.100	ఇతరులు	727	647	725	728
315	727	0.11	ఇనామ్	0.060	ఇతరులు	727	647	725	728
316	729	0.23	ఇనామ్	0.230	వేజెళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు)	730	728	728	641
317	730-1	1.03	పట్టా	0.250	కామంచి నిర్మల (సుబ్బారావు)	731	728	723	641
318			పట్టా	0.260	దేవబోయిన శంకరయ్య (పున్నయ్య)	731	728	723	641
319			పట్టా	0.510	ఇతరులు	731	728	723	641
320	730-2	0.32	పట్టా	0.040	దేవబోయిన శంకరయ్య (పున్నయ్య)	731	728	723	641
321			పట్టా	0.240	ఇతరులు	731	728	723	641
322	730-3	0.27	పట్టా	0.270	ఇతరులు	731	728	723	641
323	731-1	0.42	పట్టా	0.420	మాలపాటి నాగమల్లేశ్వరి (రమణారావు)	732	730	733/బి	640
324	731-2	0.31	పట్టా	0.210	కామంచి నిర్మల (సుబ్బారావు)	732	730	733/బి	640
325			పట్టా	0.100	ఇతరులు	732	730	733/బి	640
326	731-3	0.97	పట్టా	0.240	మద్దెన సుబ్బారావు (వెంకట స్వామి)	732	730	733/బి	640
327			పట్టా	0.180	ఇతరులు	732	730	733/బి	640
328	732-1	1.14	పట్టా	0.041	ఇతరులు	922	731	733/బి	640
329			పట్టా	1.100	గడ్డగుంట సుశీల (గడ్డగుంట)	922	731	733/బి	640
330	732-2	0.72	పట్టా	0.460	పర్వినేని మహేష్ కుమార్ (పర్వినేని)	922	731	733/బి	640
331	732-3	0.81	పట్టా	0.100	పర్వినేని మహేష్ కుమార్ (పర్వినేని)	922	731	733/బి	640
332	734	0.17	పట్టా	0.170	లింగాలత్తిన కొండమ్మ (మాలకొండయ్య)	923	737/ఎ	735	733/బి
333	735	0.26	పట్టా	0.260	స్వర్ణ కోటేశ్వరరావు (కట్టయ్య)	923	737/ఎ	737/బి	733/బి
334	[illegible]	0.28	పట్టా	0.140	స్వర్ణ చిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి
335			పట్టా	0.110	చిట్టా బత్తిన వీరబాబు (కొండయ్య)	735	738	737/బి	733/బి
336			పట్టా	0.030	ఇతరులు	735	738	737/బి	733/బి
337	734	0.38	పట్టా	0.120	స్వర్ణ చిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి
338			పట్టా	0.190	చిట్టా బత్తిన వీరబాబు (కొండయ్య)	735	738	737/బి	733/బి
339			పట్టా	0.040	ఇతరులు	735	738	737/బి	733/బి
340	737-3	0.12	పట్టా	0.120	స్వర్ణ చిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి
341	737-4	0.19	పట్టా	0.190	స్వర్ణ చిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి
342	737-5	0.22	పట్టా	0.220	స్వర్ణ చిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి
343	739	0.09	ఇనామ్	0.090	వేజెళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు)	738	741	737/బి	738
344	747-1	1.53	పట్టా	0.710	ధన్యాసి మాలకొండయ్య (చెంచు రామయ్య)	736	733/ఎ	748	681/ఎ
345			పట్టా	0.710	ఇతరులు	736	733/ఎ	748	681/ఎ
346			పట్టా	0.110	ఇతరులు	736	733/ఎ	748	681/ఎ
347	747-2	0.15	పట్టా	0.150	ఇతరులు	736	733/ఎ	748	681/ఎ
348	751	1.36	పట్టా	0.200	వానపాల వెంకట్రామరాజు (పిచ్చి రాజు)	752	750	752	748
349			పట్టా	0.360	వేజెళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు)	752	750	752	748
350			పట్టా	0.200	వేజెళ్ల శ్రీనివాసరాజు (వెంకటేశ్వరరాజు)	752	750	752	748
351			పట్టా	0.200	వానపాల సంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు)	752	750	752	748
352			పట్టా	0.200	వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు)	752	750	752	748
353			పట్టా	0.200	ఇతరులు	752	750	752	748
354	761	3.16	పట్టా	0.330	వానపాల వెంకట్రామరాజు (పిచ్చి రాజు)	752	750	753	748
355			పట్టా	0.280	వేజెళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు)	752	182	753	750
356			పట్టా	0.500	వానపాల సంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు)	752	182	753	750
357			పట్టా	0.370	నల్లాపుల ప్రేమలమ్మ (వెంకటస్వామి)	752	182	753	750
358			పట్టా	0.270	వేజెళ్ల శ్రీనివాసరాజు (వెంకటేశ్వరరాజు)	752	182	753	750
359			పట్టా	0.750	ఇతరులు	752	182	753	750
360			పట్టా	0.660	వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు)	752	182	753	750
361	771-A	0.56	పట్టా	0.560	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	772/ఎ	773/ఎ	772/బి	772/ఎ
362	773-A	4.04	పట్టా	0.750	నల్లపుల వెంకటేశ్వర్లు	772/ఎ	952	772/బి	775
363			పట్టా	0.500	వానపాల వెంకట్రామరాజు (పిచ్చి రాజు)	772/ఎ	952	772/బి	775
364			పట్టా	1.010	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	772/ఎ	952	772/బి	775
366			పట్టా	0.500	జంగాల రమణమ్మ (పుల్లయ్య)	772/ఎ	952	772/బి	775
366			పట్టా	0.770	ఇతరులు	772/ఎ	952	772/బి	775
367			పట్టా	0.510	చలివేంద్రి అర్జునరావు (ఉన్న మునెయ్య)	772/ఎ	952	772/బి	775
368	806	3.88	చుక్కల భూమి	2.930	ఇతరులు	804	894	807	805
369			చుక్కల భూమి	0.950	పొంతం సరోజనమ్మ	804	894	807	805
370	807	4.18	పట్టా	1.000	తుమ్మల పెదమల కొండయ్య (రామయ్య)	809	892	817	893
371			పట్టా	1.390	పొంతం పెద సుబ్బయ్య (పోలయ్య)	809	892	817	893
372			పట్టా	0.400	బొందు హరిబాబు (నారాయణ)	809	892	817	893
373			పట్టా	0.040	ఇతరులు	809	892	817	893
374			పట్టా	1.350	పొంతం సరోజనమ్మ (చిన సుబ్బయ్య)	809	892	817	893
375	808	0.94	చుక్కల భూమి	0.500	నల్లాపుల సుబ్బాయమ్మ (కోటయ్య)	809	817	809	807
376			చుక్కల భూమి	0.440	ఇతరులు	809	817	809	807
377	811	0.94	పట్టా	0.500	నల్లాపుల తిరుపతిరావు (వెంకయ్య)	791	812	789	810
378			పట్టా	0.440	షరీ తిరుమలశెట్టి కోటేశ్వరి (చంద్రయ్య)	791	812	789	810
379	813	0.81	పట్టా	0.330	గొల్లపోలు వెంకటేశ్వర్లు (అంకయ్య)	812	814	786	817
380			పట్టా	0.480	నల్లాపుల లక్ష్మి లావణ్య (వేణు)	812	814	786	817
381	815	1.45	పట్టా	1.000	నల్లాపుల వెంకట సుబ్బయ్య (వెంకట స్వామి)	814	821	947	816
382			పట్టా	0.450	వి యలమందయ్య (జాలయ్య)	814	821	947	816
383	816	1.35	పట్టా	0.450	తుమ్మల పెదమల కొండయ్య (రామయ్య)	814	821	815	817
384			పట్టా	0.900	ఇతరులు	814	821	815	817
385	817	5.04	చుక్కల భూమి	4.250	ఇతరులు	812	819	816	808
386			చుక్కల భూమి	0.590	యేపూరి కొండమ్మ (తిరుపాలు)	812	819	816	808
387			చుక్కల భూమి	0.200	కట్టా వెంకయ్య (యానాది)	812	819	816	808
388	818	5.52	పట్టా	1.000	కట్టా వెంకయ్య (యానాది)	817	825	819	892
389			పట్టా	0.560	సవలం కోటమ్మ (చిన్నయ్య)	817	825	819	892
390			పట్టా	0.165	సవలం శివరామయ్య (శేషయ్య)	817	825	819	892
391			పట్టా	0.165	సవలం సిద్దయ్య (శేషయ్య)	817	825	819	892
392			పట్టా	1.170	కట్టా వీరయ్య (నారాయణ)	817	825	819	892
393			పట్టా	1.170	కట్టా శేషయ్య (నారాయణ)	817	825	819	892
394			పట్టా	1.180	కట్టా బాలయ్య (నారయ్య)	817	825	819	892
395			పట్టా	0.110	ఇతరులు	817	825	819	892
396	819	2.15	పట్టా	0.720	కట్టా వెంకయ్య (యానాది)	817	824	820	818
397			పట్టా	0.620	కుట్టుబోయిన వెంకటేశ్వర్లు (రత్తయ్య)	817	824	820	818
398			పట్టా	0.100	దేవరాల సుభాషిణి (శ్రీనివాసులు)	817	824	820	818
399			పట్టా	0.710	కట్టా శేషయ్య (నారాయణ)	817	824	820	818
400	820	2.46	పట్టా	0.150	నల్లాపుల వెంకటేశ్వర్లు (కోటేశ్వరరావు)	821	822	822	819
401			పట్టా	0.190	నల్లాపుల హరికృష్ణ (కోటేశ్వరరావు)	821	822	822	819
402			పట్టా	0.820	కాకు వెంకయ్య (కలగయ్య)	821	822	822	819
403			పట్టా	0.930	షేక్ రసూల్ (అబ్దుల్ సత్తార్)	821	822	822	819
404			పట్టా	0.370	కుట్టుబోయిన అన్నపూర్ణ (పాల్తెళ్ల ప్రసాద్)	821	822	822	819
405	822	4.40	పట్టా	0.960	మట్టుబోయిన అలివేలమ్మ (వెంకట రమణ)	821	824	823	820

(మిగతా 12వ పేజీలో...)

బీవీ పట్టాభిరామ్ మృతి తీరని లోటు

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్

హైదరాబాద్, సాక్షి: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలికుడు, మానసిక వైద్యుడు డాక్టర్ భావరాజు వెంకట పట్టాభిరామ్ మృతి తీరని లోటు అని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. ఆయన తమ కుటుంబానికి ఎంతో దగ్గరి వారని తెలిపారు. హిప్నాటిజం, మెస్మరిజంతో వైద్యులకు దీటుగా చికిత్స అందించారని కొనియాడారు. బాగా ప్రాక్టీస్ ఉన్న సీనియర్ వైద్యుడి వద్దకు ఎంత మంది రోగులు వచ్చేవారో.. డాక్టర్ బీవీ పట్టాభిరామ్ వద్దకు కూడా అంత మంది చికిత్సకు వచ్చే వారని చెప్పారు. అలాంటి వ్యక్తి మరణం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మద్యానికి బానిసైన కొడుకుని కడతేర్చిన తండ్రి



మృతుడు వెంకటనారాయణ

షేర్‌మహ్మద్‌పేట(జగ్గయ్యపేట): మద్యానికి బానిసగా మారి నిత్యం నరకం చూపిస్తున్న కుమారుడిని కన్న తండ్రే కొట్టి చంపాడు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన గోళ్ల కృష్ణ, నాగేంద్రకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమారుడు గోళ్ల వెంకటనారాయణ (35)కు రావికంపాడు గ్రామానికి చెందిన కృష్ణవేణితో 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. లారీ డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకటనారాయణ మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్యతో గొడవపడి కొడుతుండటంతో భరించలేక 5 ఏళ్ల క్రితం పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి వెంకటనారాయణ తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. తరచూ మద్యం తాగి తల్లిదండ్రులను కూడా కొడుతున్నాడు. సోమవారం రాత్రి తాగి వచ్చి గొడవపడి తండ్రి కృష్ణ గుండె మీద కాలితో తన్నాడు. అతను కిందపడిపోవడంతో అడ్డువెళ్లిన తల్లి నాగేంద్రను కూడా కొట్టాడు. దీంతో తండ్రి ఆవేశంతో వెంకటనారాయణ తలపై చెక్కతో కొట్టడంతో బలమైన గాయమై చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'పోలవరం-బనకచర్ల' ఆలోచన అర్థరహితం

పర్యావరణ వేత్త, ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): ఏపీలో నిర్మాణంలో ఉన్న పలు ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే మరో భారీ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలనుకోవడం అర్థరహితమని ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.బయ్యపు రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన గుంటూరులో జరిగిన ఓ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థిక, సాంకేతిక, సామాజిక, పర్యావరణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, నీటిపారుదల నిపుణులతో సంప్రదించకుండా హడావుడిగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు ప్రతిపాదనలను రూపొందించి కేంద్రానికి పంపడం అవివేకమన్నారు. భారీ బడ్జెట్‌తో కూడుకున్న ఇటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 50 ఏళ్లు పడుతుందన్నారు. నేటి రూ.82 వేల కోట్ల అంచనా వ్యయం ఆనాటికి రూ.8లక్షల కోట్లకు చేరిన ఆశ్చర్యం లేదన్నారు. పోలవరం నుంచి రోజుకు రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీలు తరలించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని, అయితే ఆచరణలో సగటున ఏడాదికి 30 రోజుల కన్నా వరద నీటి లభ్యత ఉండదన్నారు. బొల్లాపల్లి వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో రెండు కొండల మధ్య రిజర్వాయర్ నిర్మించాలని భావిస్తున్నారని, ఈ కొండల రాతి పొరల్లో పగుళ్ళు ఉంటే గనక నిల్వచేసిన 150 టీఎంసీల నీరు లీకయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. రాజకీయ, ఆర్థిక లబ్ధి కోసం ఓవైపు రాజధాని పేరుతో రెండు, మూడు పంటలు పండే లక్ష ఎకరాల భూమిని సమీకరించడం, మరోవైపు కరేడు, ఉలవపాడు ప్రాంతాలలో మామిడి పండ్లు పండే 8 వేల ఎకరాల సారవంతమైన భూమిని సోలార్ విద్యుత్ కోసం సేకరించ తలపెట్టడం రాష్ట్రానికి ప్రమాదకరమన్నారు.

విద్యార్థినులతో అయ్యోరు అనుచిత ప్రవర్తన

- దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు, గ్రామస్తులు

ఉదయగిరి/వరికుంటపాడు: విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాఠశాలలో తల్లిదండ్రులు, గ్రామస్తులు కలిసి దేహశుద్ధి చేసిన ఘటన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం తూర్పు బోయమడుగులో మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసులు, ఉపాధ్యాయులు తెలిపిన సమాచారం మేరకు.. తూర్పుబోయమడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వెంగయ్య ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా ఏడాదిన్నర నుంచి విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది ఆయన కొంతమంది బాలికలతో అనుచితంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు ఎంఈఓకి ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన అధికారులు భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూస్తామని గ్రామస్తులకు సర్ది చెప్పారు. వేసవి సెలవుల్లో ఎస్టీ కాలనీకి చెందిన ఓ బాలికను సదరు ఉపాధ్యాయుడు ప్రలోభ పెట్టి తనతో నెల్లూరుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆ టీచర్ తమ ఊరుకు వద్దని, వస్తే దేహశుద్ధి చేస్తామని గ్రామస్తులు బహిరంగంగా హెచ్చరించారు. విషయం తెలుసుకున్న వెంగయ్య పాఠశాల పునఃప్రారంభం తర్వాత జూన్ 30వ తేదీ వరకు మెడికల్ లీవ్ పెట్టారు. సెలవు పూర్తికావడంతో మంగళవారం పాఠశాలకు వచ్చారు. ఇది తెలుసుకున్న గ్రామస్తులు పాఠశాలకు వెళ్లి టీచర్‌ను నిలదీశారు. ఈ క్రమంలో వాగ్వాదం జరిగింది. దాడి చేసేందుకు ప్రయత్నించగా, వెంగయ్య ప్రహరీ దూకి పరారయ్యాడు. దీంతో వారు అక్కడ ఉన్న కారును ధ్వంసం చేశారు. ఇదిలా ఉండగా.. వెంగయ్యపై గతంలోనూ విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. సీతారామపురం మండలం అయ్యవారిపల్లి హైస్కూల్‌లో పని చేసే సమయంలో తొమ్మిదో తరగతి బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. అనంతరం ఉన్నతాధికారులు అతన్ని సస్పెండ్ చేశారు. అంతకు ముందు వింజమూరు మండలం చింతలపాళెంలో ప్రాథమికోన్నత పాఠశాలలో, కలిగిరి మండలం బొట్టువారిపాళెం ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సమయాల్లో కూడా బాలికలతో అనుచితంగా ప్రవర్తించిన ఘటనలు ఉన్నాయి. ఆరు నెలల కిందట ఉదయగిరి సబ్ ట్రెజరర్ తమ పెండింగ్ బిల్లులు చేసే నిమిత్తం లంచం అడగడంతో ఏసీబీకి పట్టించిన ఉదంతమూ లేకపోలేదు.

మనవడే కాలయముడు!

- ఆస్తి కోసం నాయనమ్మపై పెట్రోల్ పోసి తగలబెట్టిన వైనం

జి.కొండూరు: ఆస్తి కోసం నాయనమ్మను మనవడే అత్యంత కిరాతకంగా హతమార్చిన ఘటన ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరులో మంగళవారం జరిగింది. వివరాలు.. చెవుటూరుకు చెందిన ఉమ్మడి చలపతిరావు, హైమావతి (65) దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వీరికి గ్రామంలోనే 1.30 ఎకరాల వ్యవసాయ భూమి, 30 సెంట్ల ఇంటి స్థలం ఉంది. ఈ ఆస్తి పంపకం విషయంలో పెద్ద కుమారుడు శివసచ్చీంద్ర కుమార్ పన్నెండేళ్లుగా వీరితో గొడవ పడుతున్నాడు. శివ సచ్చీంద్రకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచాన పడ్డాడు. అప్పటి నుంచి అతని కుమారుడు వేణుగోపాలరావు తాతయ్య, నాయనమ్మలను ఆస్తి విషయమై వేధించడం మొదలుపెట్టాడు. చంపేస్తానంటూ వారిని బెదిరించేవాడు. ఈ నేపథ్యంలో హైమావతి మంగళవారం ఉదయం పశువులు మేపేందుకని చెవుటూరు శివారులోని పొలం వద్దకు వెళ్లింది. ఆమెను అనుసరిస్తూ వెళ్లిన వేణుగోపాలరావు.. అదను చూసి హైమావతిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె స్పృహ తప్పి పడిపోవడంతో.. బాటిల్‌లో వెంట తీసుకెళ్లిన పెట్రోలు పోసి నిప్పంటించి పరారయ్యాడు. ఆ తర్వాత అటుగా వెళ్లిన స్థానికులు.. హైమావతి మంటల్లో కాలిపోవడాన్ని గుర్తించి జి.కొండూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై సతీశ్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

మాజీ ఎంపీ నందిగం సురేశ్ బెయిల్‌పై విడుదల

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్ మంగళవారం గుంటూరు జిల్లా కారాగారం నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. గుంటూరు జిల్లా న్యాయస్థానం సోమవారం బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తపై దాడి చేశారంటూ పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులో నందిగం సురేశ్ గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన్ను మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరిఫాతిమా పరామర్శించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ తన ఆరోగ్య పరిస్థితి సరిగాలేకున్నా జైల్లోనే ఉంచారని, మరణం వరకు జగనన్నతో ఉంటానని, జగన్ మనిషిగా చనిపోవాలని కోరుకుంటున్నానని చెప్పారు.

పవన్ కళ్యాణ్‌తో సహా పలువురిపై కేసుల నమోదు?

సాక్షి, చెన్నై: తమిళనాడులోని మదురైలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు తమిళనాడుకు చెందిన బీజేపీ నాయకులపై కేసు నమోదైనట్లు సమాచారం. మదురై వేదికగా బీజేపీ, హిందూ సంఘాల నేతృత్వంలో జూన్‌లో మురుగన్ భక్తుల మహానాడు జరిగింది. ఈ కార్యక్రమానికి మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం పలు ఆంక్షలు విధించింది. అయితే ఈ మహానాడును రాజకీయ వేదికగా మార్చేశారని, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా నాయకులు ప్రసంగించారని, కోర్టు ఆంక్షలు ధిక్కరించారని పలు సామాజిక తమిళ సంఘాలు, ద్రవిడ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అదే సమయంలో పలువురు పోలీసులను ఆశ్రయించారు. ఈ మహానాడుకు హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు బీజేపీ తమిళనాడు మాజీ అధ్యక్షుడు అన్నామలై తదితరులపై ఫిర్యాదులు చేశారు. దీంతో మహానాడుకు హాజరైన వారిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు మంగళవారం సాయంత్రం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు హల్‌చల్ చేశాయి.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
బుధవారం । 2 । జూలై । 2025



దుర్గమ్మ సేవలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పోకల వంశీ నాగేంద్ర మాధవ్ కుటుంబ సమేతంగా మంగళవారం దుర్గమ్మను దర్శించుకున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 515.20 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం నుంచి 58,750 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



పీఆర్ కోసం ఆందోళన

లబ్బీపేట(విజయవాడతూర్పు): విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ మంగళవారం హెల్త్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆందోళనకు దిగారు.

న్యూస్‌రీల్

4 వరకు హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత



కోడూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హంసలదీవి సాగరతీరం బీచ్ గేట్లను మూసివేసినట్లు ఇన్‌చార్జి ఫారెస్ట్ ఆఫీసర్ మోహిని విజయలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అల్పపీడన ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉండడంతో పాటు ఈదురుగాలులు తీవ్ర కూడా పెరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల నాలుగో తేదీ వరకు బీచ్ గేట్లను మూసివేస్తామని వివరించారు. పర్యాటకులు సహకరించి ఈ మూడు రోజుల పాటు బీచ్‌కు రాకుండా ఉండాలని కోరారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచే బీచ్ గేట్లకు అటవీ అధికారులు తాళాలు వేశారు.

త్వరలో ఎ.కొండూరుకు కృష్ణా జలాలు



తిరువూరు: మరో 45 రోజుల్లో ఎ.కొండూరు మండలానికి కృష్ణా నదీజలాలను సరఫరా చేస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎ.కొండూరులో జల్‌జీవన్ మిషన్ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత తాగు నీరందించే లక్ష్యంతో జల్ జీవన్‌మిషన్ అమలవుతోందన్నారు. కిడ్నీబాధిత తండాలకు కృష్ణా నదీ జలాలు ఇచ్చే ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే ప్రధాన పైపులైను పనులు పూర్తయ్యాయని వివరించారు. అనంతరం కంభంపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పరిశీలించారు.

డెంగీపై విస్తృత అవగాహన కల్పించాలి



లబ్బీపేట(విజయవాడతూర్పు): వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగీ నివారణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా డీఎం హెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం డెంగీ డే సందర్భంగా వ్యాధిపై అవగాహన కల్పించే రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను డాక్టర్ మాచర్ల సుహాసిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెలరోజులు యాంటీ డెంగీ, యాంటీ మలేరియా మాసంగా పాటిస్తామని తెలిపారు. డెంగీ, మలేరియా ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయా వ్యాధులపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా ఈ నెల రోజులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతి బాబు, డీపీఎంఓ డాక్టర్ నవీన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

గూడూ పోయే.. దారీ కరువాయె

రోడ్డు విస్తరణ పేరుతో అడ్డంగా ఉన్నాయంటూ పక్కా ఇళ్లను హడావిడిగా కూల్చేశారు. పరిహారం ఇస్తామని చెప్పారు. - ఇది 2016 నాటి మాట

మరోవైపు కమీషన్లకు ఆశపడి ముందస్తు అంచనాలు, వర్క్ ఆర్డర్లు లేకుండా పనులను మొదలు పెట్టారు. కానీ కాంట్రాక్టర్ కిలోమీటర్ దారికి రూ.కోటి కొట్టేయాలనుకుని ప్రతిపాదన పంపాడు. దీన్ని ప్రభుత్వం తిరస్కరించడంతో పనులను మధ్యలోనే ఆపేశాడు. - ఇది ప్రస్తుత పరిస్థితి



వెల్వడంలో అధ్వానంగా మారిన మైలవరం-నూజివీడు రోడ్డు



ఈ ఫొటోలోని వృద్ధ దంపతుల పేర్లు చనుమోలు సత్యనారాయణ, స్వామ్రాజ్యం. వీరికి వెల్వడం గ్రామంలో సర్వే నంబరు 498/1లో ఇల్లు ఉంది. అయితే 2016లో మైలవరం – నూజివీడు ఆర్అండ్‌బీ రహదారి విస్తరణలో భాగంగా వీరి ఇంటిని అధికారులు కూల్చారు. అప్పటి నుంచి వీరికి ఎటువంటి పరిహారం ఇవ్వలేదు. దీనిపై అధికారులను సంప్రదించగా ఇళ్లు కూల్చిన స్థలంలో రోడ్డు వేయలేదని, పరిహారం ఇవ్వాల్సిన పనిలేదని చెప్పినట్లు బాధితులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ మంత్రి లోకేశ్ ఫ్లెక్సీని గ్రామంలో కట్టారు.

- రహదారి విస్తరణ పేరుతో హడావిడిగా ఇళ్లను కూల్చేసిన అధికారులు
- మధ్యలోనే పనులు ఆపేసిన కాంట్రాక్టర్
- అర్ధంతరంగా నిలిచిన మైలవరం–నూజివీడు రహదారి పనులు
- రహదారి బాగు చేయాలంటూ మంత్రి లోకేశ్ ఫొటోతో వెలిసిన ఫ్లెక్సీలు
- రోడ్డెక్కి వినూత్న నిరసన తెలిపిన ఎన్టీఆర్ జిల్లా వెల్వడం గ్రామస్తులు

జి.కొండూరు: 'లోకేశ్.. మా ఊరి దారి సమస్య పరిష్కరించండి' అంటూ మంత్రి నారా లోకేశ్ ఫొటోలతో మైలవరం మండలం వెల్వడం గ్రామస్తులు ఫ్లెక్సీలతో మంగళవారం రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. పదేళ్ల క్రితం మైలవరం నుంచి నూజివీడు వెళ్లే రహదారిని విస్తరించే క్రమంలో వెల్వడంలో కొన్ని సర్వే నంబర్లు నోటిపై చేశారు. రోడ్డు అభివృద్ధి పనులను నాలుగు నెలల కిందట హడావిడిగా చేపట్టారు.



లోకేష్ ఫ్లెక్సీతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

దారి పొడవునా వెట్ మిక్స్ వేశారు. అయితే రోడ్డు విస్తరణ అర్ధంతరంగా నిలిచిపోయింది. ఎండొస్తే దుమ్ము, వానొస్తే రహదారిపై గోతుల్లో చేరిన నీటితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం కనిపించలేదు. దీంతో గ్రామస్తులంతా దారిపొడవునా నారా లోకేశ్ ఫొటోలతో ఫ్లెక్సీలు కట్టారు. ఇదిలా ఉంటే 2016 రహదారి విస్తరణలో గ్రామంలో కొందరి ఇళ్లను కూల్చేశారు. కానీ వారందరికీ పరిహారం అందలేదు. దీంతో వారు సైతం లోకేశ్ ఫొటోలతో ఫ్లెక్సీలు వేయించి వినూత్న నిరసనకు దిగారు.

కాంట్రాక్టర్ అత్యాశ.. మొదటికి వచ్చిన సమస్య

మైలవరం–నూజివీడు ఆర్అండ్‌బీ రోడ్డు అభివృద్ధిలో భాగంగా వెల్వడం అయ్యప్ప స్వామి గుడి నుంచి ఐదు కిలోమీటర్ల మేర తారు రోడ్డును అంచనాలు, వర్క్ ఆర్డర్లు లేకుండా పూర్తిగా తొలగించి రహదారి నిర్మాణానికి నాలుగు నెలల క్రితం పనులు ప్రారంభించారు. తారు రోడ్డును పూర్తిగా తొలగించడానికి ఆర్అండ్‌బీ అధికారులు సైతం అడ్డుచెప్పినా సదరు కాంట్రాక్టరు తనకు స్థానికంగా రాజకీయ అండ ఉందనే ధోరణికి పోయాడు. తారురోడ్డును తవ్వి వెట్‌మిక్స్ వేసిన తర్వాత నిధుల మంజూరుకు ప్రభుత్వం నుంచి అనుమతి కోరారు. కిలోమీటరుకు రూ.కోటి వరకు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు పంపాడు. వీటిని ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలుస్తోంది. దీంతో కాంట్రాక్టరు మూటాముల్లె సర్దుకొని వెళ్లిపోయినట్లు చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రహదారిపై నిత్యం రాకపోకలు సాగుతుండటంతో వెట్‌మిక్స్ కదిలి రోడ్డు ఛిద్రంగా మారింది. దారిపొడవునా గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలం కావడంతో ఆ గుంతల్లో నీరు చేరి చిన్న కొలనుల్లా తలపిస్తున్నాయి.

నా ఇంటిని కూల్చి పరిహారం ఇవ్వలేదు



రోడ్డు విస్తరణ పేరుతో వెల్వడంలో ఉన్న నా ఇంటిని కూల్చి పరిహారం ఇవ్వలేదు. ఇప్పుడు అడిగితే మీ స్థలం రోడ్డు విస్తరణకు అవసరం లేదని చెబుతున్నారు. అలాంటప్పుడు మా ఇంటిని ఎందుకు కూల్చారు? అధికారులు సమాధానం చెప్పాలి.
– అడ్డగిరి జమలయ్య (గ్రామస్తుడు, వెల్వడం)

రోడ్డును వెంటనే బాగు చేయాలి



నాలుగు నెలల క్రితం రోడ్డు తవ్వి వెట్‌మిక్స్ వేసి వదిలేశారు. ఎండొచ్చినప్పుడు దుమ్ము, వానొస్తే రోడ్డుపై గుంతలలో నీరు చేరి నరకయాతన అనుభవిస్తున్నాం. రోడ్డు బురదమయంగా మారి అడుగు బయట పెట్టలేకపోతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలి.
– శివదానం శివకృష్ణ (గ్రామస్తుడు, వెల్వడం)

ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం



రేమల్లెలో కాలువ పూడికతీత పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ రాజ్ ప్రియాసింగ్ నేతృత్వంలోని బృందం మంగళవారం పరిశీలించింది. తొలుత రేమల్లె గ్రామంలో పర్యటించిన కేంద్ర బృందం సభ్యులు పండ్లతోటల సాగు, బంద్రీ చెరువు పూడికతీత, పశువుల షెడ్ల నిర్మాణం, డిస్ట్రిబ్యూటరీ చానల్ పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మామిడి మొక్కలు పెంచుతున్న రైతు సంగీతరావుతో మాట్లాడారు. సాగు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మడిచర్ల గ్రామంలో పంట కుంట, బీటీ రోడ్డు, రజక చెరువులో పూడిక తీత, పశువుల షెడ్డు నిర్మాణం, మ్యాజిక్ సోక్ పిట్ పనులను కేంద్ర బృంద సభ్యులు పరిశీలించారు. పీఎంఏవై–జీ పథకం కింద గ్రామంలో చేపట్టిన గృహ నిర్మాణాలను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద కానుమోలు నుంచి రంగయ్య అప్పారావు పేట, రామశేషాపురం గ్రామాల మీదగా రామన్నగూడెం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సీఈఓ కన్నమ్మ నాయుడు, డ్వామా పీడీ శివ ప్రసాద్ యాదవ్, డీఆర్‌డీఏ పీడీ హరహరినాథ్, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీఓ జోగేశ్వరరావు, ఏపీఓ అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర కీలకం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- డాక్టర్స్ డే సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు సత్కారం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ సూచించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు వైద్యులను మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమన్నారు. నిరంతరం ప్రజాసేవపై చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసే వైద్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎంతో ప్రయాస పడి వైద్య విద్యను అభ్యసించి వ్యక్తిగత, కుటుంబ పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచటానికి కృషి చేస్తున్న వైద్యులపై ప్రజలు, నాయకుల ధోరణిలో మార్పు రావాలన్నారు. ఆఖరి క్షణం వరకు రోగుల ప్రాణాలు కాపాడేందుకు శ్రమించే వైద్యులపై దాడులు సరికాదని పేర్కొన్నారు.

విశిష్ట సేవలందించిన వైద్యులకు సత్కారం

జాతీయ డాక్టర్స్ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల్లో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన పది మంది వైద్యులను



మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా సత్కారం పొందుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

మంత్రి సత్య కుమార్ యాదవ్ సత్కరించారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ పద్మశ్రీవాత్సవ, ప్రస్తుత డీఎంఈ, శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ డి.ఎస్.వి.ఎల్.నరసింహం, జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ ఎ.అశ్విని కుమార్, కార్డియాలజిస్టులు డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ పి.భాస్కరనాయుడు, డాక్టర్ జి.భవానీప్రసాద్, న్యూరోసర్జన్ డాక్టర్ కె.సత్యవరప్రసాద్, డాక్టర్ ఎం.కృష్ణనాయక్, డాక్టర్ ఆర్.మురళీబాబూరావు, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ టి.భారతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి, హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికా రెడ్డి, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, డీఎంఈ అకడమిక్ డాక్టర్ జి.రఘునందనరావు, మానసిక వైద్యుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుకు విపత్తు

- కృష్ణా జిల్లాలో 1.64 లక్షల హెక్టార్లలో వరిసాగు
- 1.02 లక్షల క్వింటాళ్ల వరి వంగడాలు అవసరం
- ప్రభుత్వం సరఫరా చేసింది 11,650 క్వింటాళ్లే..
- విత్తనాల కోసం రైతులకు తప్పని ఇబ్బందులు
- గత ప్రభుత్వంలో 40 శాతానికి పైగా విత్తనాల పంపిణీ



చల్లపల్లిలో ఓ షాపు వద్ద లోడు రాగానే విత్తనాల కోసం ఎగబడిన రైతులు

అవనిగడ్డ: ఖరీఫ్ సాగు ప్రారంభంలోనే కూటమి ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతోంది. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 40 శాతానికి పైగా విత్తనాలను రైతులకు వారి గ్రామాల్లోనే అందించి ఆదుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పదిశాతం విత్తనాలు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకొంది. దీంతో కృష్ణాజిల్లా రైతులు వరి వంగడాల కోసం పడరాని పాట్లు పడుతున్నారు.

అరకొరగా విత్తనాలు

కృష్ణాజిల్లాలో ఈ ఖరీఫ్‌లో 1.64 లక్షల హెక్టార్లలో రైతులు వరిసాగు చేస్తారని అధికారులు అంచనా వేశారు. ఎక్కువగా ఎంటీయూ 1061, బీపీటీ 5204 రకాలను రైతులు సాగుచేస్తారు. గతేడాది ఎంటీయూ 1262, 1318 రకాలను పలుచోట్ల సాగుచేయగా కొనేందుకు మిల్లర్లు ముందుకు రాలేదు. ఈ సంవత్సరం రైతులు ఆ రకాల జోలికెళ్లడం లేదు. సాధారణంగా ఎకరాకు 25 నుంచి 30 కిలోల విత్తనాలు అవసరం. ఈ సీజన్‌లో 1.02 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా ప్రభుత్వం 10,650 క్వింటాళ్లు మాత్రమే సరఫరా చేసింది. దీంతో విత్తనాల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వచ్చిన లోడులు వచ్చినట్టు అయిపోతున్నాయి. రైతులు పనులు మానుకుని గంటల తరబడి ఎదురు చూసినా కొన్ని చోట్ల విత్తనాలు దొరకడం గగనంగా మారింది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 40 నుంచి 45 శాతం విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేసింది. అవసరమైతే డిమాండ్‌ను బట్టి మరో ఐదు శాతం విత్తనాలు సరఫరా చేసింది. ఈ ప్రభుత్వం పదిశాతం మాత్రమే సరఫరా చేయడంతో రైతులు విత్తనాలు కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం కూడా విత్తనాల కోసం రైతులకు ఇబ్బందులు తప్పలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలే అయిందని రైతులు తమకు తామే సర్దిచెప్పుకొన్నారు. ఈ సంవత్సరం కూడా అదే పరిస్థితి కొనసాగడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పుడే ఇలా ఉంటే..

కృష్ణాజిల్లాలోని బందరు, కేఈబీ కెనాల్‌కు ఇటీవల సాగునీరు విడుదల చేశారు. గతంలో బోర్ల కింద అక్కడక్కడా రైతులు నారుమళ్లు పోసుకున్నారు. పంట కాలువకు సాగునీరు విడుదల చేయడంతో ఇప్పుడే నారుమళ్లు పోసుకునే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఆదిలోనే విత్తనాలకు ఈ విధంగా డిమాండ్ ఉంటే సాగు పనులు ముమ్మరం చేస్తే పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 65 శాతం మంది కౌలు రైతులున్నారు. ఏటా పంట చేతికందగానే 85 శాతం కౌలు రైతులు విత్తనాలకు తీయకుండానే ధాన్యం విక్రయిస్తారు. వీరంతా ప్రస్తుతం ఎక్కడో ఒకచోట విత్తనాలు కొనుగోలు చేసి సాగుచేయాల్సిందే. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే రానున్న రోజుల్లో ఇంకెలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సరిపడా విత్తనాలు ఇవ్వాలి



గత ప్రభుత్వం సబ్సిడీపై అవసరమైనన్ని వరివిత్తనాలు సరఫరా చేసేది. ఇప్పుడు చాలా తక్కువ వచ్చాయని చెబుతున్నారు. బయట షాపుల్లో రేటు ఎక్కువ. కల్తీ విత్తనాలు వచ్చే ప్రమాదముంది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాల సరఫరా పెంచాలి.
– చిరివేళ్లే యానాదిరావు, పిట్టల్లంక

తనిఖీలు చేస్తున్నాం



అవనిగడ్డ సబ్ డివిజన్‌కు బీపీటీ 5204 రకం 515 క్వింటాళ్లు, ఎంటీయూ 1061 రకం 154 క్వింటాళ్లు, 1318 రకం 110 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయి. ప్రస్తుతం వీటిని రైతులుకు సబ్సిడీపై అందిస్తున్నాం. ప్రైవేటు విత్తన షాపులను తనిఖీ చేస్తున్నాం. ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం.
– జయప్రద, ఏడీఏ, అవనిగడ్డ

అద్విక.. అంతా మాయ!

- ట్రేడింగ్ కంపెనీలో తవ్వేకొద్దీ అన్ని అక్రమాలే
- పోలీసులకు ఇప్పటికే 76 మందికిపైగా బాధితుల ఫిర్యాదు
- రూ.350 కోట్ల మేర మోసపోయిన ప్రముఖులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: అత్యాశ కొంపముంచింది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చుకోవచ్చని అద్విక ట్రేడింగ్ కంపెనీ విసిరిన వలలో పెద్ద చేపలు చిక్కి విలవిల్లాడుతున్నాయి. ఆ కంపెనీ బోర్డు తిప్పేసిన వ్యవహారంలో తవ్వేకొద్దీ అక్రమాలే వెలుగు చూస్తున్నాయి. నల్లధనం భారీగా ఉండి, పెట్టుబడి పెట్టగల వారినే లక్ష్యంగా చేసుకొని అద్విక ట్రేడింగ్ కంపెనీ నిర్వాహకులు వల విసిరారు. తక్కువ సమయంలోనే ఎక్కువ మొత్తం డబ్బులు సేకరించి ఆపై బోర్డు తిప్పేశారు. డబ్బును విజయవాడ నుంచి హవాలా రూపంలో దుబాయ్‌కి చేర్చి అక్కడి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే సంస్థ ఎండీని అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నిస్తుంటే విస్తుపోయే నిజాలు వెలుగు చూస్తున్నట్లు సమాచారం. వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు ఖాళీ చేసిన విషయం తెలుసుకుని పోలీసులు సైతం కంగుతిన్నారని తెలుస్తోంది. అద్విక ట్రేడింగ్ కంపెనీ పలు డొల్ల కంపెనీలను సృష్టించి బోర్డు తిప్పేసినట్లు గుర్తించారు.

పలు జిల్లాల్లో బాధితులు

అద్విక ట్రేడింగ్ కంపెనీ మోసాలకు సంబంధించి పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో 76 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. రూ.18 కోట్ల మేర డిపాజిట్లు చేసినట్లు పేర్కొన్నారు. వారికి తిరిగి ఇన్‌సెంటివ్ కింద రూ.6 కోట్లు ఇచ్చినట్లు గుర్తించారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పెద్ద ఎత్తున బాధితులు ఉన్నారు. ప్రధానంగా వైద్యులు, రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రముఖులు ఉన్నారని సమాచారం. కొంత మంది బినామీ పేర్లతో పెట్టుబడులు పెట్టారు. వారితో పాటు ఓ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి రూ.83 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు సమాచారం. అద్విక ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడులు పెట్టి నిండా మునిగిన చాలా మంది బయటికి చెప్పుకోలేక తేలు కుట్టిన దొంగల్లా కుమిలిపోతున్నారని సమాచారం.

ఏజెంట్ల గుర్తింపు పైనే దృష్టి

ప్రస్తుతం పోలీసులు విచారణను వేగవంతం చేస్తున్నారు. ముందుగా ఎంత మంది పెట్టుబడులు పెట్టారు? ఎంత మొత్తం నష్టపోయారు? అందులో వారు ఇన్‌సెంటివ్‌గా ఎంత మొత్తం తిరిగి తీసుకొన్నారు? వంటి వివరాలు సేకరిస్తున్నారు. బాధితులు ఎంత మొత్తం మేర నష్టపోయారో లెక్క తేల్చే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా కంపెనీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షించిన 45 మంది ఏజెంట్లను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఒక్కొక్క ప్రధాన ఏజెంట్ తన కింద 15 నుంచి 200 మంది ఏజెంట్లను నియమించుకొన్నట్లు గుర్తించారు. ప్రతి ఏజెంట్ ఎంత మొత్తం వసూలు చేశారు? తిరిగి ఎంత మొత్తం ఇన్‌సెంటివ్ రూపంలో తిరిగి చెల్లించారు? వంటి వివరాలతో ప్రతి ఏజెంట్ సేకరించిన డిపాజిట్ల వివరాలు ఎక్సెల్ షీట్‌లో పోలీసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రాథమికంగా 1600 మంది బాధితులు ఉన్నట్లు పోలీసులు అంచనా వేశారు. వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. మొత్తం మీద బాధితులంతా రూ.350 కోట్లపైగా డిపాజిట్లు చెల్లించి, నిండా మునిగినట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కంపెనీల్లో నిర్వహించిన సోదాల్లో పోలీసులు కొంత మేర సమాచారం సేకరించారు. ఆ సమాచారం ఆధారంగా ప్రత్యేక పోలీసు బృందాలు ఆదిత్య బ్యాంకు ఖాతాలతో పాటు, పలువురు ఏజెంట్ల ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు తెలుస్తోంది. కంపెనీ డైరెక్టర్లను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారని సమాచారం.

వంతెన నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష

చిలకలపూడి(మచిలీపట్నం): పెనమలూరు మండలం పోరంకిలో బందరు కాలువపై వంతెన నిర్మాణానికి సంబంధించి అధికారులతో కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ సమీక్షించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ బాలాజీ బందరులోని తన క్యాంప్ కార్యాలయంలో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోరంకి వద్ద బందరు కాలువపై వంతెన నిర్మాణం గురించి సమీక్షించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై ఆయన చర్చించారు. బందరు కాలువ కట్టపై ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, భూసేకరణ, పరిహారం, నిర్మాణానికి పట్టే సమయం తదితర అంశాలపై అధికారులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డీఓ బి.ఎస్.హేలా షారోన్, ఇరిగేషన్ ఎస్ఈ మోహన్ రావు, రహదారులు భవనాలు ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్, కంకిపాడు తహసిల్దార్ గోపాలకృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పంటల బీమాపై ఎస్‌బీఐ ప్రచారం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ వారం రోజుల పాటు నిర్వహించేందుకు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. వారం రోజుల కార్యక్రమంలో రైతులకు పంట బీమా ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన నమోదును ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. వాతావరణ ప్రేరిత ప్రమాదాల నుంచి రైతులను రక్షించడంలో పంట బీమా ప్రాముఖ్యతను గుర్తించి, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ జూలై 1 నుంచి 7 వరకు వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అసోం, తమిళనాడుతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ నవీన్‌చంద్ర తెలిపారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు మోక్షిత్



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): జాతీయస్థాయి ఫెన్సింగ్(కత్తిసాము) పోటీలకు కొండపల్లి డీఏవీ పాఠశాల 3వ తరగతి విద్యార్థి గింజల మోక్షిత్ కార్తికేయ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మన్‌మోహన్ మంగళవారం తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల అండర్-10 ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలో రజత పతకం సాధించాడు. ప్రతిభ కనబరచిన కార్తికేయను రాష్ట్ర సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసింది. ఈనెల 5 నుంచి 8వరకు మహారాష్ట్ర నాసిక్‌లో జరుగబోయే జాతీయ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ పోటీలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు. మోక్షిత్ కార్తికేయను ప్రిన్సిపాల్‌తో పాటు పీటీ మాధవరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

కార్మికుల సత్తా చాటుదాం

- 9న సమ్మెను విజయవంతం చేద్దాం
- రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, ప్రజా సంఘాలు పిలుపు



దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరిగే సమ్మెను విజయవంతం చేసి, కార్మిక వర్గ సత్తా చాటుదామని రాష్ట్ర కార్మిక ఉద్యోగ ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 10గంటల పని విధానాన్ని, అధిక గంటల పని విధానాన్ని, రాత్రి సమయంలో మహిళలు పని చేసే విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ సమ్మెను చేపడుతున్నట్లు సంఘాలు ప్రకటించాయి. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఏఐటీసీ రాష్ట్ర అధ్యక్షుడు రాంపల్లి రవీంద్రనాథ్ అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాల, రైతుల, వ్యవసాయ కూలీ చేతివృత్తులు, మహిళా, యువజన, విద్యార్థి రాష్ట్ర నాయకుల సమావేశం జరిగింది.

'ఉపాధి'లో సంస్కరణలు అవసరం..

ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన మార్కెట్ విధానాన్ని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాలు రద్దు చేయాలని, రైతులకు అన్ని వేదాల సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, రోజుకు రూ.800 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్లకు వ్యతిరేకంగా, బీజేపీ దాని అనుబంధ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం సత్తా చాటేందుకు జూలై 9న జరిగే సమ్మెలో కార్మిక, ఉద్యోగ, ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వర రావు, శ్రామిక మహిళా నాయకులు వెంకట సుబ్బారావమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు వై.కేశవరావు, పి.జమలయ్య, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి పాల్గొన్నారు.

ప్రేమ చిగురించిన చోటే.. ప్రాణమూ పోయింది

- పాశమైలారం ఫార్మా ప్రమాదంలో కాబోయే దంపతులు దుర్మరణం
- మృతుల్లో అబ్బాయిది వైఎస్సార్ కడప జిల్లా పెనికలపాడు
- యువతిది ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం పుత్రేల



అగ్ని ప్రమాదంలో మృతి చెందిన నిఖిల్, రమ్య(ఫైల్)

ముద్దనూరు/పుత్రేల(విస్సన్నపేట): ఆ రెండు మనసులను పనిచేసే ప్రాంతమే పరిచయం చేసింది.. ప్రేమను చిగురించేలా చేసింది. పెళ్లిపీటల కోసం సిద్ధ పరచింది. మరో రెండు నెలల్లో ఒక్కటి చేయాలని చూసింది. కానీ ఇంతలోనే మృత్యువు ఆ ఇద్దరినీ కబళించింది. ఆ పనిచేసే ప్రాంతంలోనే పాశాన్ని విసిరింది. అనుకోని విపత్తు వారి ఆశలను ఆహుతి చేసింది. ఎన్నో ఆకాంక్షలతో కొత్త జీవితాన్ని ఆరంభించాలనుకున్న ఆ జంట.. ఇంట పెను విషాదాన్ని నింపింది. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఫార్మా పరిశ్రమలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన యువతీ, యువకులు ప్రాణాలు కోల్పోయారు.

వివరాల్లోకి వెళితే.. వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన నిఖిల్ కుమార్‌రెడ్డి(25), ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం పుత్రేలకు చెందిన రామాల. శ్రీరమ్య ఫార్మా పరిశ్రమలో ఉద్యోగులు. ఇక్కడే వారి మధ్య పరిచయం ఏర్పడింది. ఇరువురూ తమ పెద్దలను ఒప్పించారు. మరో రెండునెలల్లోనే పెళ్లిపీటలు ఎక్కాల్సిన తరుణంలో విషాదం వెంటాడింది. సోమవారం ఇద్దరూ పరిశ్రమలో విధుల్లో ఉన్నారు. ఒక్కసారిగా పేలుడు సంభవించింది. దీంతో వారిద్దరూ మృతి చెందారు. ఈ ఘటనతో పెనికలపాడు, పుత్రేల గ్రామాల్లో మంగళవారం తీవ్ర విషాదం అలముకుంది.

రెండునెలల్లో పెళ్లి చేద్దామనుకున్నాం...

రామాల నారయ్య, పద్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె జ్యోత్స్న బీటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తోంది. చిన్న కుమార్తె శ్రీరమ్య తిరుపతి పద్మావతి యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తి చేసి ఆరు నెలల క్రితమే సిగాచి ఫార్మా కంపెనీలో ఉద్యోగంలో చేరింది. ఇంతలో ఘోర విపత్తులో చిన్న కుమార్తె ప్రాణాలు కోల్పోవడాన్ని తలచుకుంటూ తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. నిఖిల్ రెడ్డి కుటుంబంతో మాట్లాడి ఆషాఢం వెళ్లిన తర్వాత పెళ్లి చేద్దామనుకున్నామని తీరా ఈ విషాద సంఘటనలో ఇరువురు చనిపోయారని మృతురాలి తల్లి పద్మ కన్నీరు మున్నీరుగా విలపించింది.

పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించాలి

డీసీజీ సమావేశంలో ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యమివ్వాల్సిందేనని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. పరిశ్రమల భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా క్రై గ్రూప్ (డీసీజీ) సమావేశం జరిగింది.

మాక్‌డ్రిల్స్ నిర్వహించండి..

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా కర్మాగారాలు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్యం తదితర శాఖలను సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని తొమ్మిది మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. వాటిల్లో గ్యాస్ లీకేజ్, అగ్ని ప్రమాదాలు వంటివి జరగకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెలా లెవెల్-1 మాక్‌డ్రిల్స్, ఆర్నెల్లకోసారి లెవెల్-2 మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రమం తప్పకుండా తప్పనిసరిగా సేఫ్టీ ఆడిట్ నివేదికలు పంపాలన్నారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి చోళ మండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ సంస్థ రూపొందించిన ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ముసాయిదాపై భాగస్వామ్య పక్షాలు సలహాలు, సూచనలు చేయాలని.. వాటిని పరిగణనలోకి తీసుకొని తుది ప్రణాళికను ఖరారు చేస్తామన్నారు. పరిశ్రమల్లో భద్రతా చర్యలపై విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వ ఐటీఐల్లోని 240 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కర్మాగారాల డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు తదితరులు హాజరయ్యారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400కోట్లు

తక్షణం విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ డిమాండ్



మాట్లాడుతున్న బందెల నాసర్ జీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపడిన ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ దాసరి భవన్ నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బందెల నాసర్ జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ పేరిట రూ.6400 కోట్లు బకాయిపెట్టిందన్నారు. టీడీపీ యువగళం పాదయాత్రలోనూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తూతూ మంత్రంగా కేవలం రూ.600కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకొందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కానందున యాజమాన్యాలు వేధిస్తున్నాయని, విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉన్నాయని, విద్యార్థులు ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

నాలుగో తేదీ నుంచి ధర్నాలు..

బకాయిలు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 4 నుంచి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. 11న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్, శరత్, అమర్నాథ్, ప్రణీత్, డేవిడ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సారె సంబరం



అమ్మవారికి సారె సమర్పించిన భక్త బృందాలు

దుర్గగుడికి తరలివస్తున్న భక్తబృందాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఆషాఢ మాసోత్సవాలను పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తున్నారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఇంద్రకీలాద్రికి తరలివస్తున్న భక్త బృందాలతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రధాన ఆలయంలోని మూలవిరాట్‌ను దర్శించుకుని తమ కుటుంబం పిల్లాపాపలతో సంతోషంగా ఉండేలా దీవించమని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తికి తాము సారెగా తీసుకువచ్చిన చీరలు, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, మిఠాయిలను సమర్పిస్తున్నారు. సారె తీసుకువచ్చిన భక్త బృందాలకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందిస్తున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్త బృందాలు సారెను అమ్మవారి ప్రసాదంగా భక్తులకు అందిస్తూ సంతోషాలను పంచుకుంటున్నారు. అమ్మవారికి సారె సమర్పించేందుకు విచ్చేసిన భక్త బృందాలకు దేవస్థానం ఉచిత ప్రసాదంతో పాటు అన్న ప్రసాదాలను అందజేస్తోంది. అమ్మవారికి సారె సమర్పించేందుకు విచ్చేసే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఈవో శీనానాయక్ అన్ని విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితరాల ద్వారా పొందిన రుణాలను తప్పనిసరిగా జీవనోపాధి కార్యకలాపాలకు ఉపయోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు. సంపద సృష్టికి రుణాలు వాడుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన వార్షిక రుణ-జీవనోపాధి ప్రణాళిక నుంచి సూక్ష్మ రుణ ప్రణాళిక - జీవనోపాధులపై సమావేశం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలు పొందే రుణాలపై పర్యవేక్షణ చేసి.. ఆ రుణాలను కుటుంబాల ఆర్థిక సాధికారతకు ఉపయోగపడేలా చేయిపట్టి నడిపించాలని అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

రూ.1,266 కోట్లతో కార్యాచరణ..

జిల్లాలో 16 మండల సమాఖ్యలు, 767 గ్రామ సమాఖ్యలు, 24,880 స్వయం సహాయక సంఘాలు, 2,47,611మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. 2024-25లో 1,93,691మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ. 1,147.59 కోట్ల మేర రుణ మద్దతు లభించిందన్నారు. 2025-26కు సంబంధించి స్వయం సహాయక సంఘాల సభ్యుల వ్యక్తిగత జీవనోపాధి అవసరాలు ఆధారంగా దాదాపు రూ.1,266 కోట్ల వార్షిక రుణ-జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు. కుటుంబ స్థాయి సర్వే ఆధారంగా ఈ వార్షిక రుణ ప్రణాళికకు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

సెప్టెంబర్ 30 వరకు ప్రచారం..

ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎల్‌డీఎం కె.ప్రియాంక వివరించారు. బ్యాంక్ లింకేజీపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, యూఎల్‌బీల్లో కనీసం ఒక శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన వంశీ న్యాయ పోరాటం

బెయిల్ మంజూరు.. నేడు విడుదలయ్యే అవకాశం



వంశీమోహన్ (ఫైల్)

గన్నవరం: గన్నవరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ న్యాయ పోరాటం ఫలించింది. వివిధ కేసుల్లో గత 138 రోజులుగా అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్న ఆయనకు నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో జైలు నుంచి బయటకు రావడానికి మార్గం సుగమమైంది.

రెడ్‌బుక్ కక్షతో..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో వల్లభనేని వంశీమోహన్‌పై ఇబ్బడిముబ్బడిగా కేసులు నమోదు చేసింది. రెండున్నరేళ్ల క్రితం గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై జరిగిన దాడి కేసు పునర్ విచారణ పేరుతో వంశీమోహన్‌ను 71వ నిందితుడిగా చేర్చింది. ఈ కేసు ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారని తప్పుడు కేసు పెట్టి.. ఈ ఏడాది ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం టీడీపీ పెద్దల సూచనల మేరకు ఆయనపై గన్నవరం, ఆత్కూరు, వీరవల్లి, హనుమాన్‌జంక్షన్ పీఎస్‌ల్లో పదికి పైగా అక్రమ కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో గత ఐదు నెలలుగా విజయవాడ జిల్లా జైలులో ఆయన రిమాండ్‌లో కొనసాగుతున్నారు.

ఆరోగ్యం క్షీణించినా..

గణనీయంగా బరువు తగ్గిపోవడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలతో ఆయన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో పాటు వైఎస్సార్ సీపీ ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వం కరుణించలేదు. ప్రభుత్వం తరఫున ఆయనకు సరైనా వైద్య సేవలు కూడా అందించలేదు. చివరికి హైకోర్టు జోక్యంతో ఆయుష్ ఆస్పత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తనపై కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై న్యాయ పోరాటం సాగిస్తూ వచ్చిన ఆయనకు తొమ్మిది కేసుల్లో కోర్టుల నుంచి ఉపశమనం లభించింది. చివరికి బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీపై 2019లో నమోదైన కేసులో కూడా నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయనకు భారీ ఊరట లభించింది. జైలు నుంచి ఆయన బుధవారం విడుదలయ్యే అవకాశం ఉందని వంశీమోహన్ తరఫు న్యాయవాదులు పేర్కొంటున్నారు. వంశీమోహన్‌కు బెయిల్ రావడం పట్ల నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొండచిలువ హతం



మైలవరం: మైలవరం మండలం జంగాలపల్లి గ్రామంలో పాడుబడిన బావి వద్ద పేరుకుపోయిన చెత్తలో ఉన్న కొండచిలువను గమనించిన గ్రామస్తులు మంగళవారం కర్రలు, కత్తులతో హతమార్చారు. గ్రామానికి చెందిన రైతు వేల్పులకొండ ప్రసాద్‌కు పాము కన్పించడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి కేకలు పెట్టడంతో యువకులు పరుగున వెళ్లి దానిని హతమార్చారు. కొండ చిలువ సుమారు 10 అడుగుల పొడవు, 15కిలోలు బరువు ఉందని యువకులు తెలిపారు. కాగా జంగాలపల్లి గ్రామం నుంచి బయటికి రావాలంటే దారి మార్గం సరిగా ఉండకపోగా, కొద్దిపాటి వర్షానికి రహదారికి గండ్లు పడి కనీసం నడవడానికి కూడా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యం పట్ల అధికారులు అస్సలు పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం గృహావసరాలకు బావి నీటిని వాడుకుంటూ ఉంటారని, అదే విధంగా అక్కడే పిల్లలు ఆడుకుంటూ ఉంటారని గ్రామస్తులు తెలిపారు. బావి పాడైపోయి ఉండటంతో గ్రామస్తులు చెత్తా చెదారం తీసుకువచ్చి అక్కడే పడేస్తున్నారని దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ప్రమాదకరమైన పాములు తిరుగుతూ భయానక వాతావరణం నెలకొంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగునకు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కల్వర్టు గోడను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

10 మంది ప్రయాణికులకు గాయాలు

కట్టంగూర్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ హైవేపై కల్వర్టు గోడను ఢీకొట్టడంతో 10మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సోమవారం అర్ధరాత్రి 30 మంది ప్రయాణికులతో విజయవాడ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. మంగళవారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ శివారులోకి రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో బస్సు అదుపుతప్పి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై గల కల్వర్టు గోడను ఢీకొట్టింది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే ప్రయాణికులు బస్సులో నుంచి కిందకు దిగేందుకు ప్రయత్నించగా డోర్ లాక్ కావడంతో బయటకు వెళ్లలేకపోయారు. సమాచారం తెలుసుకున్న కట్టంగూర్ 108 సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని బస్సు అత్యవసర డోర్‌ను పగులగొట్టి ప్రయాణికులను బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సత్యవతి, లక్ష్మి, గణపతిరెడ్డితో పాటు మరో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనాల్లో నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం



గుడివాడరూరల్: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్‌ఐ మహబూబ్ షరీఫ్ మంగళవారం తెలిపారు. గుడివాడ రైల్వే స్టేషన్ పరిధిలోని దోసపాడు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మరణించినట్లు తెలిపారు. మృతుని వయస్సు 60ఏళ్లు ఉంటుందని, బ్లూబై కంపెనీ తెలుపు, నీలం రంగు గడులు గల చొక్కా(రెడీమేడ్ షర్ట్), తెలుపు, నలుపు, నీలం రంగు గడుల లుంగి ధరించి ఉన్నాడన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9440627570, 9866221412లో సంప్రదించాలని రైల్వే ఎస్‌ఐ కోరారు.

బీవీ పట్టాభిరామ్ మృతిపై సంతాపం



విజయవాడ కల్చరల్: సాహితీవేత్త, బహు గ్రంథ కర్త, ఇంద్రజాలికుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మృతి సాహితీ ప్రపంచానికి తీరనిలోటని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ పేర్కొంది. వ్యక్తిగా, వికాస నిపుణుడిగా వేలాది మందికి దిశానిర్దేశం చేశారని మంగళవారం ఓ ప్రకటనలో కొనియాడింది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీకి సలహాలు, సూచనలు ఇచ్చేవారని గుర్తు చేసింది. నగరానికి చెందిన సాంస్కృతిక కళా సంస్థలు సంతాపం ప్రకటించాయి.

పొంచి ఉన్న ప్రమాదం..!

- తెరుచుకున్న మ్యాన్‌హోల్స్, గుంతలతో బెంబేలు
- స్పందించని అధికారులు
- చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి



శారదా కళాశాల సమీపంలో కల్వర్టులో ఇరుకున్న వాహనం



వర్షం కురిస్తే జమ్మిచెట్టు సెంటర్ ఇలా..(ఫైల్)

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): స్థానిక మొగల్రాజపురంలోని ప్రధాన రహదారుల్లోని కొన్ని ప్రాంతాలు ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. సాధారణ రోజుల్లో రహదారులపై గుంతలు, మ్యాన్‌హోల్స్ కనిపిస్తూ ఉంటాయి కాబట్టి వాటికి సమీపంలోకి వాహనదారులు, పాదచారులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. వర్షం వచ్చినప్పుడు రోడ్డు మొత్తం వర్షం నీటితో నిండి ఉండటంతో ఈ ప్రమాదకర పరిస్థితులు వాహనదారులకు పాదచారులకు కనిపించని పరిస్థితి. ఈ సమయంలో వాహనదారులు, పాదచారులు ఏమాత్రం అజ్రాగత్తగా ఉన్నా ప్రమాదం జరగడం ఖాయం. ఆ ప్రమాదకర పరిస్థితులు ఉన్న పలు ప్రాంతాలు..

- స్థానిక ఏఎస్.రామారావు రోడ్డులోని శారదా కళాశాల సమీపంలో కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. కల్వర్టులో చివర ప్రాంతంలో సిమెంట్ రాయి లేకపోవడంతో డ్రెయిన్‌కు కల్వర్టుకు మధ్య కొంచెం ఖాళీ ఏర్పడింది. సరిగ్గా ఈ ప్రాంతానికి సమీపంలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఉండటం ఫ్రీ లెఫ్ట్‌కు వెళదామని వాహనదారులు ఇటుగా వస్తుంటారు. ఇదే విధంగా గతంలో ఆటోడ్రైవర్ వేగంగా రావడంతో ఆటో గుంతలో పడింది. డ్రైవరుతో పాటుగా ఆటోలో ఉన్న ప్రయాణికులకు స్వల్పంగా గాయాలయ్యాయి. తాజాగా గూడ్స్ వ్యాన్‌ముందు టైరు ఈ గుంతలో పడింది. అతి కష్టం మీద గూడ్స్ వ్యాన్ టైరును బయటకు తీశారు. వర్షం వచ్చినప్పుడు ఈ రోడ్డు మొత్తం పైన ఫొటోల్లో చూపిన విధంగా నీటితో నిండి ఉంటుంది. ఈ సమయంలో ఇటుగా వచ్చిన ద్విచక్రవాహనదారులు, పాదచారులు వస్తే ఈ గుంతలో ఇరుక్కుపోవడం ఖాయం. సమీపంలోనే కళాశాల ఉండటంతో సాయంత్రం వేళ విద్యార్థులు ఈ ప్రాంతంలోనే నిలబడి తల్లిదండ్రుల కోసం వేచి ఉంటారు.
- ఇక జమ్మిచెట్టు సెంటర్ సమీపంలోనూ ఇలాంటి ప్రమాదకర పరిస్థితులే నెలకున్నాయి. ఈ రోడ్డులో ఉన్న మురుగునీటి కాలువపై ఐరన్ మెష్‌ను ఏర్పాటు చేశారు. ఈ మెష్‌లో కొంత భాగం అక్కడక్కడ ధ్వంసం కావడంతో వాటిని తొలగించారు. వర్షం వచ్చినప్పుడు ఈ ప్రాంతం మొత్తం వాన నీటితో నిండిపోతుంది. పాదచారులు, వాహనదారులు ఎవరైనా రోడ్డు మార్జిన్‌లో నుంచి వెళదామని ఈ ప్రాంతానికి అతి సమీపంలో నుంచే రాకపోకలు సాగిస్తున్నారు.
- మధు చౌక్‌లో ఎస్‌బీఐ ఏటీఎం, బ్యాంక్ ఎదురుగా ఉన్న డ్రెయిన్ కూడా రోడ్డునకు సమాంతరంగా ఉంది. వర్షం వచ్చినప్పుడు వాననీటితో నిండిపోతుంది.
- పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డులో నిర్మించిన మురుగునీటి కాలువ కూడా రోడ్డునకు సమాంతరంగా ఉంది. వర్షం వచ్చినప్పుడు ఈ రోడ్డులో కూడా వర్షం నీటితో నిండి డ్రెయిన్ ఉందనే విషయం తెలియదు. కొత్త వారు ఎవరైనా ఇటుగా వస్తే ప్రమాదం జరగడం ఖాయం.
- ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది సంయుక్తంగా డ్రైవ్ నిర్వహించి ఇలాంటి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల దగ్గర మరమ్మతులు చేయాలి. తాత్కాలికంగా ప్రమాదకర ప్రాంతం అని తెలిసేలా సూచిక బోర్డులైనా ఏర్పాటు చేయాలి.

తక్షణమే మరమ్మతులు చేయాలి..

ప్రధాన రహదారుల్లో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను గురించి కార్పొరేషన్ అధికారులు తక్షణమే మరమ్మతులు చేయాలి. వర్షాకాలం కావడంతో తరచూ వర్షాలు పడుతున్నాయి. రహదారులు చెరువులను తలపించేలా మారుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే ముందుగానే స్పందించి మరమ్మతులు చేయాలి.

–కె.కోటేశ్వరరావు, స్థానికుడు, మొగల్రాజపురం



జమ్మిచెట్టు సెంటర్‌లో ఐరన్ మెష్ లేని డ్రైనం

నేడు 'రీ కాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' సదస్సు



మాట్లాడుతున్న దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ రీ కాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో పేరుతో బుధవారం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రతినిధుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురునానక్‌కాలనీలోని ఎన్ఏసీ కళ్యాణ మండపంలో జరిగే ఈ సదస్సులో రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొంటారన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే నినాదంతో చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో జిల్లాలోని రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మేయర్, డెప్యూటీ మేయర్‌లు, ఫ్లోర్ లీడర్‌లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, డివిజన్ల అధ్యక్షులు, వివిధ పార్టీ హోదాలో ఉన్న నాయకులు తప్పకుండా హాజరు కావాలని దేవినేని అవినాష్ పిలుపునిచ్చారు.

5 నుంచి కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ

కృష్ణలంక(విజయవాడతూర్పు): నగరంలోని రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబీ విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ఈ నెల 5వ తేదీ నుంచి కంప్యూటర్ కోర్సుల్లో కొత్త బ్యాచ్‌లకు శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ విభాగం ఇన్‌చార్జి టి.క్రాంతికిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఎస్.ఆఫీస్, ట్యాలీ, డీటీపీ, ఫొటోషాప్, సీ లాంగ్వేజ్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నామని, రెండు నెలల పాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఎంబీ విజ్ఞాన కేంద్రం కార్యాలయం లేదా 90145 41958, 94900 98042 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

లోక కల్యాణార్థం హోమాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): వారాహి నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై మంగళవారం విశేష హోమాలను నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాలలో ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. లోక కల్యాణార్థం యాగశాలలో పంచ వారాహి మంత్రాలతో అమ్మవారికి జప, తర్పణ, హోమాలను నిర్వహించారు. వారాహి అమ్మవారిని పూజించడం వల్ల ప్రతికూలత, చెడు దృష్టి, అనారోగ్యం, ప్రమాదాలు, చెడు కర్మల నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. ఇంద్రకీలాద్రిపై వారాహి నవరాత్రులను పురస్కరించుకొని ప్రతి రోజు ఉదయం పంచ వారాహి మంత్రాలతో పూజా కార్యక్రమాలను ఏకాంత సేవలుగా నిర్వహిస్తున్నట్లు అర్చకులు పేర్కొన్నారు.

క్షయ రోగులు పౌష్టికాహారం తీసుకోవాలి



లబ్బీపేట(విజయవాడతూర్పు): క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నియంత్రించవచ్చునని జిల్లా టీబీ అధికారి డాక్టర్ భానునాయక్ అన్నారు. రాణిగారితోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భానునాయక్ మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటే తెమడ పరీక్షలు, ఛాతి ఎక్స్‌రే తీయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రతి నెల రూ.1000 పోషణ భత్యం ఇస్తామని చెప్పారు. టీబీ మందులు, టెస్టులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలి



పటమట(విజయవాడతూర్పు): విద్యార్థులు సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలని, నేటి ప్రపంచంలో సాంకేతికతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొసిరెడ్డి వీర్రాజు అన్నారు. జూన్ 29న విశాఖపటణంలోని గీతం వర్సిటీలో గూగుల్ డెవలపర్స్ స్టూడెంట్ క్లబ్, హ్యాకథాన్ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబర్చారన్నారు. ఈ మేరకు మంగళవారం బెంజిసర్కిల్ వద్ద ఉన్న కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న తేజశ్రీ, భాస్కరరెడ్డి, లోకేష్ హ్యాకథాన్‌లో సేఫ్ గార్డియన్ అనే ప్రాజెక్టును ప్రదర్శించి, నగదు బహుమతి గెలుచుకున్నారన్నారు. అనంతరం విద్యార్థులను సన్మానించారు. కళాశాల చైర్మన్ శేషారెడ్డి, సెక్రటరీ సుగుణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నరేంద్ర వర్మ, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.4.49 లక్షల వితరణ



మధురానగర్(విజయవాడసెంట్రల్): స్వయంభూ మాచవరం దాసాంజనేయదేవాలయం అభివృద్ధికి దాత తుమ్మల వెంకట రాజేష్, భవ్యకృష్ణ దంపతులు రూ.4,49,850లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మందిరంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగస్వాములం కావాలనే సదుద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పాతూరు లోకేశ్వరి మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన స్వయంభూ దాసాంజనేయ స్వామివారి దేవాలయంలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. మందిర అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకుడు సుబ్బయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు దాతలకు అందజేశారు. కార్యక్రమంలో గణేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విలీన సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ గోవిందు సురేంద్ర, డాక్టర్ కొల్లేటి రమేష్

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న విలీన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ గోవిందు సురేంద్ర, డాక్టర్ కొల్లేటి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఎయిడెడ్ కళాశాల నుంచి ప్రభుత్వ కళాశాలలకు సుమారు 2,000 మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రభుత్వ కళాశాలలోకి విలీనం చేశారన్నారు. అయితే వీరికి ఇంతవరకూ సర్వీస్ నిబంధనలు రూపొందించకుండా ఎటువంటి ప్రయోజనాలను, ప్రమోషన్లను కల్పించకుండా కేవలం బోధన, బోధనేతర పనులకు మాత్రమే అధికారులు ఉపయోగిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కళాశాల విద్యాశాఖలోని అధికారులు విలీనం అయిన సిబ్బంది విధులలో అడుగడుగునా జోక్యం చేసుకొంటూ నిత్యం వేధింపులు, అవమానాలతో వారిని ఇబ్బంది పెడుతున్నారన్నారు. వీరి విలీనంపై పైఅధికారులకు అవాస్తవాలు చెప్తూఉండటంతో సిబ్బంది భద్రత లేని బతుకుతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో విలీనమైనప్పటి నుంచే ప్రభుత్వ కళాశాలలకు నాక్ గ్రేడ్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లలో కొంత మెరుగైన పురోగతి వచ్చి ప్రభుత్వ కళాశాలలు బలోపేతమయ్యాయన్నారు. గత ప్రభుత్వం కల్పించిన విలీన విధానంలోని నాలుగో ఆప్షన్ ద్వారా కొంతమంది తిరిగి ఎయిడెడ్ సర్వీస్‌లోకి వెళ్లారు. కొందరు ప్రభుత్వ సర్వీస్ లోనే కొనసాగుతామని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. అయినా వీరిని బలవంతంగా, ఎలాగైనా ఎయిడెడ్‌కు పంపించేయాలని భావిస్తున్న కళాశాల విద్యాశాఖలోని కొందరు అధికారుల ఎత్తుగడలకు, కుట్రలకు బలైపోతున్న విలీన సిబ్బందికి సమాన సర్వీస్ ఇచ్చి, వీరిని ప్రభుత్వంలోనే కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలీన సిబ్బంది సమస్యలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారించి సమస్యలను పరిష్కరించి విలీన సిబ్బందికి బదిలీలు, ఇతర విధులలో సమాన అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

సమ్మె విరమించి విధుల్లో చేరండి



పటమట(విజయవాడతూర్పు): సమ్మె విరమించి విధుల్లో చేరాలని వీఎంసీ కార్మికులకు కమిషనర్ ధ్యానచంద్ర చెప్పారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ఆయన సమ్మెలో ఉన్న కార్మిక సంఘ నాయకులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీని నియమించిందని, ఈ కమిటీ ప్రస్తుతం ఉన్న కార్మికుల సమస్యలను తెలియపరుస్తారని, వారు ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని తెస్తారన్నారు. వర్కర్లందరూ సమ్మెను విరమించి తిరిగి విధుల్లో చేరాలని కమిషనర్ చెప్పారు. సమావేశంలో చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, పర్యవేక్షణ ఇంజినీర్(ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, పలు సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

విజయవాడ బ్రాండ్ ఇమేజ్ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పటమట(విజయవాడతూర్పు): రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ నగరానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాలతో ఏర్పాటైన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. వీఎంసీ ప్రధాన కార్యలయంలోని కమిషనర్ ఛాంబర్లో జరిగిన ఈ సమావేశంలో ప్రజల ద్వారా నగరానికి టైటిల్ ఎంపిక చేసే పోటీలు నిర్వహించాలని అందుకు మరో కమిటీ అవసరమని తీర్మానించారు. ఈ నూతన కమిటీకి చైర్మన్‌గా వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, సభ్యులుగా ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, ఏపీ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు సభ్యులుగా ఉంటారని, ఈ కమిటీ నిర్ణయాన్ని కలెక్టర్‌కు నివేదిస్తామని కమిషనర్ అన్నారు. విజయవాడ ఖ్యాతిని పెంచే బ్రాండ్ ఇమేజ్ టైటిల్‌ను వినూత్న పద్ధతిలో పర్యాటకం, ఆధ్యాత్మికం, నదులను దృష్టిలో పెట్టుకొని మరో టాప్ 10తో నివేదిక సమర్పించాలని చెప్పారు. తదుపరి సమావేశానికి టాప్ 10లో 5 సెలెక్ట్ చేసి, కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలన్నారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ ఏ శ్రీశిల్ప, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ నటరాజన్ షణ్ముగం, ఏపీ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి, ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ భాస్కరరావు, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్స్ కేవీ రమణరావు, మోహన్ పాల్గొన్నారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది



సత్కారం పొందిన సీనియర్ వైద్యులతో ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు, డాక్టర్లు

లబ్బీపేట(విజయవాడతూర్పు): సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రజలకే సేవ చేసే భాగ్యం వైద్యులకే ఉందని ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య కళాశాల ప్రాంగణంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి.ఈశ్వర్, డాక్టర్ కోడే ప్రభాదేవి, డాక్టర్ టీజే ప్రసన్నకుమార్‌లను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రాణాపాయంలో ఉన్నవారికి తక్షణమే అందించే వైద్యంతో వారికి పునర్జన్మను ప్రసాదించేది వైద్యులేనన్నారు. అందుకు వైద్యో నారాయణహరి అంటారని చెప్పారు. వైద్యులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సీనియర్ వైద్యుల సేవలను యువ వైద్యులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు కళాశాల, ఆస్పత్రులతో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ అమ్మన, డాక్టర్ వీఎస్ వరప్రసాద్‌లతో పాటు పలువురు బోధనా వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సీఏ డే వేడుకలు



రక్తదానం చేస్తున్న సీఏలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సకాలంలో పన్నులు చెల్లించేలా చేస్తూ చార్టర్డ్ అకౌంటెంట్‌లు వారు జీవనోపాధిని పొందడమే కాకుండా దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) విజయవాడ బ్రాంచ్ చైర్మన్ కంచమరెడ్డి నారాయణ అన్నారు. సీఏ ఫౌండేషన్ డే సందర్భంగా స్థానిక ఐసీఏఐ భవన్‌లో సీఏ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించిన అనంతరం నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వానికి సకాలంలో సక్రమంగా పన్నులు చెల్లించేలా చేయడంలో సీఏల పాత్ర చాలా కీలకమని చెప్పారు. ప్రస్తుతం సీఏ కోర్సు పూర్తి చేసిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు.

42 మంది రక్తదానం..

జీఎస్టీ విధానమే కాకుండా కొత్తగా పరిశ్రమల స్థాపన, ప్రస్తుతం వ్యాపారాలు పెరగడంతో సీఏల అవసరం చాలా ఉందని చెప్పారు. అందువల్ల యువత చాలా మంది సీఏ కోర్సు పూర్తి చేయడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. సీఏ ఫౌండేషన్ డే సందర్భంగా నిర్వహించిన పాదయాత్ర, క్లీన్ అండ్ గ్రీన్, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాల్లో అధిక సంఖ్యలో ఐసీఏఐ సభ్యులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. 42 మంది ఐసీఏఐ సభ్యులు రక్తదానం చేశారు. ఐసీఏఐ విజయవాడ బ్రాంచ్ వైస్ చైర్మన్ జయంత్ ఉప్పులూరి, కార్యదర్శి మనీష్ కుమార్ జైన్, కోశాధికారి వి.వీరపవన్‌కుమార్, సికాసా చైర్మన్ టి.వినీలా, ఎంసీ సభ్యులు దామా వేణు, అజయ్ చౌదరి బొర్రాతో పాటుగా ఐసీఏఐ విజయవాడ బ్రాంచ్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, సీఏ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మహిళపై దాడి

కృష్ణలంక(విజయవాడతూర్పు): మహిళపై ఓ వ్యక్తి దాడి చేసి గాయపరిచిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు గుంటూరుకు చెందిన ఓ మహిళ, తనకు పరిచయస్తుడైన వ్యక్తితో మంగళవారం మధ్యాహ్నం విజయవాడ బస్టాండ్‌కు చేరుకుంది. బస్టాండ్‌లో ఇద్దరి మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఆమె చేతిలో ఉన్న సెల్‌ఫోన్ ఆమె ముక్కుకు తగిలి గాయమై రక్తస్రావమైంది. సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స అందించారు. వెంటనే కృష్ణలంక పోలీసులు బస్టాండ్‌కు చేరుకుని వాగ్వాదంపై ఆరా తీసి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై బాధితురాలు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

వైభవంగా కల్యాణోత్సవం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): షష్ఠిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని నటరాజ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఆలయ ఈవో శీనానాయక్, పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి జైలుశిక్ష

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన నలుగురికి న్యాయస్థానం వారం రోజులు జైలు శిక్ష విధించింది. మూడో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే నలుగురిని గుర్తించారు. వారిని ఏడో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్(రైల్వేకోర్టు)లో ప్రవేశ పెట్టగా న్యాయమూర్తి ఆర్‌వీఎస్ శర్మ ఏడు రోజుల జైలు శిక్ష విధించారు. నగరంలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

● గార్డెనింగ్ గాలికొదిలేశారు !



విజయవాడ కృష్ణలంక హైవే నుంచి ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్‌కు వెళ్లే మార్గంలో కాలువ వంతెనపై మొక్కల గార్డెనింగ్‌ను అధికార యంత్రాంగం గాలికొదిలేసింది. గత ప్రభుత్వంలో కాలువకు ఇరువైపులా మొక్కలతో సుందరీకరణ చేసి ఎంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. కానీ ప్రస్తుతం మొక్కలు ఎండిపోయి కళావిహీనంగా ఉండటంతో పాటు చెత్త చెదారం అక్కడ పడవేస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

10న శ్రీపాద శ్రీవల్లభ గురు బలసిద్ధివ్రతం



విజయవాడకల్చరల్: వేదా చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికమీద ఉదయం 8 గంటలకు 10న శ్రీపాద శ్రీవల్లభ గురు బలసిద్ధివ్రతం జరుగుతుందని కార్యక్రమ పర్యవేక్షకుడు వేముల హజరత్తయ్య గుప్తా తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని నరసింహానివాస్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సమస్తజాతక దోష పరిహారార్థం, సమస్త కార్యసిద్ధికి, లోక శాంతికి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేద ట్రస్ట్ నిర్వాహకురాలు యడ్లపాటి శిరీష రాణి మాట్లాడుతూ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమారాచార్య పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేదపండితులు హాజరవుతారని తెలిపారు. వివరాలకు పేర్ల నమోదుకు 96181 93027 నంబరులో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో వేదాట్రస్ట్ నిర్వాహకుడు సారథిశేషసాయి పాల్గొన్నారు. బ్రోచర్‌ను అతిథులు ఆవిష్కరించారు.

(...8వ పేజీ తరువాయి)

406			పట్టా	0.850	నల్లావుల వెంకటేశ్వర్లు (కోటేశ్వరరావు)	821	824	823	820	
407			పట్టా	0.980	నల్లావుల హరికృష్ణ (కోటేశ్వరరావు)	821	824	823	820	
408			పట్టా	0.460	కాకు వెంకయ్య (కలగయ్య)	821	824	823	820	
409			పట్టా	0.380	షేక్ అబ్దుల్ సత్తార్ (గౌస్ మొహిద్దీన్)	821	824	823	820	
410			పట్టా	0.400	దేవరాల సుభాషిణి (శ్రీనివాసులు)	821	824	823	820	
411			పట్టా	0.130	కుట్టుబోయిన అన్నపూర్ణ (పొట్టెల్ల ప్రసాద్)	821	824	823	820	
412			పట్టా	0.060	ఇతరులు	821	824	823	820	
413			పట్టా	0.180	షేక్ అబ్దుల్ సత్తార్ (గౌస్ మొహిద్దీన్)	888	839	837	842	
414	840	10.08	పట్టా	7.980	నల్లవులసూర్యనారాయణ (వెంకయ్య)	888	839	837	842	
415			పట్టా		ఐత్తుల విజయకుమార్ (నరసయ్య)	888	839	837	842	
416			పట్టా		మానం వెంకటేశ్వర్లు (పోతయ్య)	888	839	837	842	
417			పట్టా		మనం మల్లికార్జున (పోతాయ)	888	839	837	842	
418			పట్టా		నల్లవులసూర్యనారాయణ (వెంకయ్య)	888	839	837	842	
419			పట్టా		ఐత్తుల విజయకుమార్ (నరసయ్య)	888	839	837	842	
420			పట్టా		నిక్కిదల సాయిప్రియ (వీర స్వామి)	888	839	837	842	
421			పట్టా		ఇతరులు	888	839	837	842	
422	851	5.44	పట్టా	0.190	ఇతరులు	849	854	852	850	
423	853	11.70	పట్టా	0.390	ఇతరులు	852	858	859	854	
424	869	10.06	పట్టా	0.540	ఇతరులు	555	568	541	567	
425	892	3.27	పట్టా	3.270	ఇతరులు	555	568	541	567	
426	904	1.76	చుక్కల భూమి	1.760	ఇతరులు	619	615	620	619	
427	905	1.03	పట్టా	1.030	వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	908	622	624	906	
428	906	4.20	చుక్కల భూమి	2.760	వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	907	621	905	616	
429			చుక్కల భూమి	1.120	కర్లపూడి యానాది రాజు	907	621	905	616	
430			చుక్కల భూమి	0.320	మెట్టి కోటేశ్వర రావు	907	621	905	616	
431	907	4.05	చుక్కల భూమి	3.860	కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు)	909	906	908	616	
432			చుక్కల భూమి	0.040	వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	909	906	908	616	
433			చుక్కల భూమి	0.150	వేజ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	909	906	908	616	
434	908	8.90	పట్టా	6.570	కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు)	909	905	911	907	
435			పట్టా	0.530	వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	909	905	911	907	
436			పట్టా	1.150	వేజ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	909	905	911	907	
437			పట్టా	0.650	పత్రి పార్వతమ్మ	909	905	911	907	
438	909	6.58	పట్టా	6.580	వేజ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	615	908	910	616	
439	910	5.26	పట్టా	5.260	వేజ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	913	911	912	909	
440	911	7.18	పట్టా	3.350	కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు)	912	624	626	908	
441			పట్టా	2.600	వేజ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	912	624	626	908	
442			పట్టా	1.230	ఇతరులు	912	624	626	908	
443	912	3.86	పట్టా	3.860	వేజ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	913	911	629	910	
444	916	4.58	పట్టా	1.530	చిమ్మిరి కోటేశ్వరరావు (చిమ్మిరి)	913	911	–	910	
445			పట్టా	1.520	చిమ్మిరి హరిబాబు (చిమ్మిరి)	913	633	917	915	
446			పట్టా	1.530	చప్పిడి బ్రహ్మయ్య (చప్పిడి)	913	633	917	915	
447	917	5.24	చుక్కల భూమి	1.750	చిమిరి కోటేశ్వర రావు	913	633	917	915	
448			చుక్కల భూమి	1.750	చిమిరి హరి బాబు	918	916	913	913	
449			చుక్కల భూమి	1.740	చపిడి బ్రహ్మయ్య	918	916	913	913	
450	918	8.76	చుక్కల భూమి	3.050	చిమ్మిరి కోటేశ్వరరావు (చిమ్మిరి)	913	917	617	618	
451			చుక్కల భూమి	3.050	చిమ్మిరి హరిబాబు (చిమ్మిరి)	913	917	617	618	
452			చుక్కల భూమి	2.560	చప్పిడి బ్రహ్మయ్య (చప్పిడి)	913	917	617	618	
453	920	15.72	అస్సైండ్	0.090	పత్రే చీకటిమ్మ (వెంకయ్య)	615	639	922	634	
454			అస్సైండ్	0.170	పత్రే చీకటిమ్మ (వెంకయ్య)	615	639	922	634	
455			అస్సైండ్	0.200	పత్రే చీకటిమ్మ (వెంకయ్య)	615	639	922	634	
456			అస్సైండ్	0.520	పత్రే చీకటిమ్మ (వెంకయ్య)	615	639	922	634	
457			అస్సైండ్	11.790	ఇతరులు	615	639	922	634	
458			అస్సైండ్	0.300	బొంధు వెంకయ్య (పున్నయ్య)	615	639	922	634	
459			అస్సైండ్	0.190	కటకం సుబ్బమ్మ (వెంకటరావు)	615	639	922	634	
460			అస్సైండ్	0.200	చేగుడి కొండమ్మ (బ్రహ్మయ్య)	615	639	922	634	
461			అస్సైండ్	0.250	దేవనబోయిన అన్నపూర్ణమ్మ (బంగారయ్య)	615	639	922	634	
462			అస్సైండ్	1.140	పత్రే సుశీల (వెంకటరమణయ్య)	615	639	922	634	
463			అస్సైండ్	0.280	పత్రే కొండమ్మ (మస్తాన్)	615	639	922	634	
464			అస్సైండ్	0.540	సెట్టిపల్లి లక్ష్మి (వేమారావు)	615	639	922	634	
465			అస్సైండ్	0.050	పత్రే కొండమ్మ (మస్తాన్)	615	639	922	634	
466	921	4.42	పత్రం భూమి	4.420	ఇతరులు	[illegible]	922	925	615	
467	922	5.12	పత్రం భూమి	5.120	ఇతరులు	921	733/బి	924	920	
468	923	0.64	పత్రం భూమి	0.640	ఇతరులు	921	923	924	920	
469	929	4.65	పట్టా	0.890	మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	616	931	933	616	
470			పట్టా	2.610	మాలేపాటి రమణారావు (వెంకట నరసయ్య)	616	931	933	616	
471			పట్టా	0.250	మాదేన సుబ్బారావు (వెంకటస్వామి)	616	931	933	616	
472			పట్టా	1.000	మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	616	931	933	616	
473	932	6.07	పట్టా	1.510	స్వర్ణ తిరుపతమ్మ (తాతయ్య)	934	931	649	933	
474			పట్టా	0.510	స్వర్ణ వెంకటేశ్వర్లు (మాలకొండయ్య)	934	931	649	933	
475			పట్టా	1.010	పత్రే నారాయణమ్మ (చంద్రయ్య)	934	931	649	933	
476			పట్టా	1.010	పత్రే రంగయ్య (రోసయ్య)	934	931	649	933	

స్థానిక ఎన్నికల్లో మా వాటా మాకివ్వాల్సిందే

▶ మొదటి పేజీ తరువాయి

మాకు ఇవ్వాల్సిందే..' అంటూ టీడీపీ తీరును పలువురు బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుపట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఎన్నికైనట్లు ప్రకటించే కార్యక్రమాన్ని మంగళవారం విజయవాడలోని ఒక ఫంక్షన్ హాలులో నిర్వహించారు. పీవీఎన్ మాధవ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకుడిగా వ్యవహరించిన కర్ణాటకకు చెందిన ఎంపీ పీసీ మోహన్ అధికారికంగా ప్రకటించి, ధ్రువీకరణపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తమ పార్టీ నేతలు, కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను ఏకరువుపెట్టారు. తొలుత ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ 'కూటమిలో మన పార్టీకి సరైన స్థానం కల్పించలేదనేది వాస్తవం. నామినేటెడ్ పదవుల భర్తీ కోసం ఎన్ని లిస్టులు ఇచ్చినా బీజేపీకి కొన్ని పోస్టులు కూడా ఇవ్వలేదు' అని ధ్వజమెత్తారు. బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ 'బీజేపీకి ఉన్నది ఐదు శాతమే అంటున్నారు. ఏం దయ్యా ఐదు శాతం. రెడిక్యులెస్' అంటూ తీవ్రంగా స్పందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి ఐదు శాతం సీట్లు ఇస్తామంటే కుదరదని ఆయన స్పష్టం చేశారు. కూటమితో కలిసి ఉండాలని, అయితే, బీజేపీ వాటాను తప్పకుండా పొందాల్సిందేనని చెప్పారు. బీజేపీలో ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు 15 నుంచి 20 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నారని, వారికి


మాధవ్‌ను సత్కరిస్తున్న బీజేపీ నేతలు

న్యాయం చేయకపోవడం సరికాదని పేర్కొన్నారు. 'బీజేపీ కనుక కూటమిలో కలవకపోతే రాష్ట్రంలో పరిస్థితులు ఏవిధంగా ఉండేవో తెలుసుకోవాలి..' అంటూ పరోక్షంగా టీడీపీ నేతలను హెచ్చరించారు.

ఒక చేతిలో బీజేపీ జెండా...

ఇంకో చేతిలో ఎన్డీఏ అజెండా: మాధవ్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల సహకారంతో రాష్ట్రంలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న పార్టీలను సమన్వయం చేసుకుంటూ 'ఒక చేతిలో బీజేపీ జెండా, ఇంకో చేతిలో ఎన్డీఏ అజెండా' అన్నట్టు ముందుకు సాగుతానని చెప్పారు. ప్రతి నాయకుడికి, కార్యకర్తకు గౌరవం దక్కేలా, గర్వపడేలా పని చేస్తానని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సమయంలో తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందన్నారు. జాతీయ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్రం సహకారంతోనే రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు.

మా కుటుంబం, బీజేపీ వేర్వేరు కాదు

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ తొలి అధ్యక్షుడిగా నా తండ్రి పని చేశారు. మా కుటుంబం, బీజేపీ వేర్వేరు కాదన్నట్లు మా తండ్రి వ్యవహరించారు. మా అక్కల పేర్లు కూడా ముఖర్జీ, ఉపాధ్యాయ అని వచ్చేలా పెట్టారు. తొలి పుస్తెను పార్టీకి కట్టాను. ఆ తర్వాత నీకు కట్టాను అని మా నాన్న అమ్మకు చెప్పారంట. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన నాపై నమ్మకంతో పార్టీ జాతీయ నాయకత్వం అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తా' అని మాధవ్ చెప్పారు. ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రెండేళ్ల తన పదవీకాలంలో ప్రోత్సహించిన, విభేదించిన నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు అని చెప్పారు. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ మాధవ్ ఆయన తండ్రిని ఆదర్శంగా తీసుకుని కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ ముందుకు సాగాలని సూచించారు. మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పలువురు బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సజ్జలపై ఎల్లో మీడియా దుష్ప్రచారం దారుణం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండిపాటు

సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరాధార ఆరోపణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఎల్లో మీడియాకు అలవాటుగా మారిందని వైఎస్సార్‌సీపీ మండిపడింది. పార్టీని దెబ్బతీసే దురుద్దేశంతో నాయకులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి కుట్రలు చేయడం సర్వసాధారణంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఆంధ్రజ్యోతి, ఈటీవీ సహా ఇతర ఎల్లో మీడియాలో ప్రచురించిన, ప్రసారమైన వార్తా కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. కార్యాలయానికి వచ్చే సందర్శకులకు అనుచరుడిగా ముద్రవేసి, వారిపై వచ్చిన ఆరోపణలపై విచారణ లేకుండా, నిర్ధారించుకోకుండా, కనీస ఆధారాలు లేకుండా సజ్జల రామకృష్ణారెడ్డికి ఆపాదిస్తూ నిర్లజ్జగా వార్తా కథనాలు ప్రసారం చేయడం అత్యంత దారుణం. ఆ వార్తల్లో పేర్కొన్న ప్రేమ్‌చంద్ అనే వ్యక్తితో కానీ, అతనిపై వచ్చిన ఆరోపణలతో కానీ సజ్జల రామకృష్ణారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నాం. పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించేలా తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలకు వెనుకాడమని తెలియజేస్తున్నాం' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేసింది.

477			పట్టా	1.010	స్వర్ణ రమణమ్మ (సూర్య ప్రకాశరావు)	934	931	649	933	
478			పట్టా	1.010	పత్రే అంకయ్య (రోషయ్య)	934	931	649	933	
479	933	7.75	పట్టా	3.980	మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	934	931	932	929	
480			పట్టా	1.770	మాదేన సుబ్బారావు (వెంకటస్వామి)	934	931	932	929	
481			పట్టా	2.000	బొంకం మాలకొండయ్య (పెద్ద సుబ్బయ్య)	934	931	932	929	
482	934-1	3.05	పట్టా	1.050	మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	621	932	648	933	
483			పట్టా	0.350	పత్రే నారాయణమ్మ (చంద్రయ్య)	621	932	648	933	
484			పట్టా	0.350	పత్రే రంగయ్య (రోసయ్య)	621	932	648	933	
485			పట్టా	0.350	పత్రే అంజయ్య (చంద్రయ్య)	621	932	648	933	
486			పట్టా	0.630	యద్దల నరసమ్మ (కొండయ్య)	621	932	648	933	
487			పట్టా	0.320	దేగ శ్రీనివాసులు	621	932	648	933	
488	934-2	2.40	పట్టా	0.500	దేగ శ్రీనివాసులు	621	932	648	933	
489			పట్టా	0.440	మర్రిబోయిన బాలకోటయ్య (కోటేశ్వరరావు)	621	932	648	933	
490			పట్టా	0.100	మర్రిబోయిన బాలకోటయ్య (కోటేశ్వరరావు)	621	932	648	933	
491			పట్టా	0.470	కాకు వెంకటస్వామి (కొండయ్య)	621	932	648	933	
492			పట్టా	0.470	కాకు జాలమ్మ (అయన్న)	621	932	648	933	
493			పట్టా	0.210	కాకు వెంకటస్వామి (కొండయ్య)	621	932	648	933	
494			పట్టా	0.210	కాకు జాలమ్మ(అయన్న)	621	932	648	933	
495	935	2.05	చుక్కల భూమి	1.010	పత్రే వేణుగోపాలరావు (పున్నయ్య)	621	934	621	616	
496			పట్టా	1.040	ఇతరులు	621	934	621	616	
497	936	11.08	పట్టా	0.720	ధామిశెట్టి సుభాషిణి (శ్రీనివాసరావు)	838	937	834	847	
498			పట్టా		వాకా పద్మావతి (భాస్కర్ రెడ్డి)	838	937	834	847	
499			పట్టా		వాకా భాస్కర్ రెడ్డి (కృష్ణా రెడ్డి)	838	937	834	847	
500	943	2.32	చుక్కల భూమి	2.320	ఇతరులు	838	937	834	847	
501	947	8.02	చుక్కల భూమి	0.240	సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
502			చుక్కల భూమి	0.280	చేగుడి కోటిలింగమ్మ (గోవిందు)	948	946	949	821	
503			చుక్కల భూమి	0.200	సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
504			చుక్కల భూమి	0.260	మర్రిబోయిన కోటేశ్వరరావు (వీరస్వామి)	948	946	949	821	
505			చుక్కల భూమి	0.260	మర్రిబోయిన సుబ్బమ్మ	948	946	949	821	
506			చుక్కల భూమి	0.260	మర్రిబోయిన వెంకమ్మ (వీరాస్వామి)	948	946	949	821	
507			చుక్కల భూమి	5.790	ఇతరులు	948	946	949	821	
508			చుక్కల భూమి	0.400	సెట్టిపల్లి లక్ష్మి (వేమారావు)	948	946	949	821	
509			చుక్కల భూమి	0.240	సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
510			చుక్కల భూమి	0.090	సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
511	955	8.85	చుక్కల భూమి	5.300	ఇతరులు	954	951	879	953	
512			చుక్కల భూమి	1.000	పత్రి వరలక్ష్మమ్మ (ముసలయ్య)	954	951	879	953	
513			చుక్కల భూమి	2.550	ముక్కు నరసమ్మ (సుబ్బారావు)	954	951	879	953	
మొత్తం				358.641						

2018 భూసేకరణ, పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పునస్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము చేవూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, యినుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/- ఓ. ఆనంద్
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

అబద్ధపు వాంగ్మూలంతో అక్రమ కేసు

సిట్ అధికారులకు స్పష్టం చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి


జిల్లా జైలు వద్ద చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

సాక్షి, అమరావతి/గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): ఆర్మ్‌డ్ రిజర్వ్(ఏఆర్) కానిస్టేబుల్ గిరిని వేధించి, బెదిరించి అబద్ధపు వాంగ్మూలం ఇప్పించి అక్రమ కేసుతో తనను ఇబ్బంది పెడుతున్నారని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సిట్ అధికారుల ఎదుట స్పష్టం చేశారు. పోలీసు శాఖ ఉద్యోగితో అబద్ధపు వాంగ్మూలం ఇప్పించి, దాని ఆధారంగా తనను విచారిస్తే తానేం సమాధానాలు చెప్పగలనని ఆయన ఎదురు ప్రశ్నించారు. మద్యం అక్రమ కేసులో నిందితులు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడును సిట్ అధికారులు మంగళవారం విచారించారు. వారిద్దరిని మంగళవారం ఉదయం విజయవాడలోని జిల్లా జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించిన అనంతరం సిట్ కార్యాలయానికి తరలించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిట్ అధికారులు వారిని విచారించారు. ఈ సందర్భంగా మద్యం అక్రమ కేసు కుట్రను చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సమర్థంగా తిప్పికొట్టినట్టు సమాచారం. క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న తాను పార్టీ వ్యవహారాల నిమిత్తం చంద్రగిరి, తాడేపల్లి, ఒంగోలు తదితర ప్రాంతాలకు వెళ్లడాన్ని వక్రీకరిస్తూ సిట్ అధికారులు అభియోగాలు నమోదు చేశారని ఆయన స్పష్టంచేశారు. ఎన్నికల ముందు ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ.8.30కోట్ల నగదుతో తనకు ఏమాత్రం సంబంధం లేదన్నారు. ఆ నగదును తమ వ్యాపార వ్యవహారాల కోసం తీసుకువెళుతున్నానని ప్రద్యుమ్న అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి పూర్తి ఆధారాలతో సహా అప్పుడే చూపించారు కదా? అని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సిట్ అధికారులకు గుర్తుచేశారు. ఆ కేసు విషయంలో ఎవరినీ విచారణకు పిలవొద్దని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. దాదాపు ఆరు గంటల విచారణ అనంతరం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులను సిట్ అధికారులు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించి, అనంతరం తిరిగి జైలుకు తరలించారు. వారిద్దరిని సిట్ అధికారులు బుధ, గురువారాల్లో కూడా విచారించనున్నారు.

నాపై తప్పుడు కేసు పెట్టారు.. అన్యాయంగా జైలుకు పంపారు

'నాపై తప్పుడు కేసు పెట్టారు. అన్యాయంగా జైలుకు పంపారు. ఇక్కడ రాజమౌళి, సుకుమార్ వంటి గొప్పగొప్ప దర్శకులు ఉన్నారు. మంచి నటులు కూడా ఉన్నారు. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది. తప్పుడు కేసులు పెట్టిన ప్రతి ఒక్కరిని దేవుడు శిక్షిస్తాడు. నేచర్ ఈజ్ సుప్రీం. ప్రతి తప్పుడు కేసుకు కాలమే సమాధానం చెబుతుంది' అని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. మద్యం అక్రమ కేసులో విచారణ కోసం ఆయనను మంగళవారం ఉదయం జిల్లా జైలు నుంచి సిట్ కార్యాలయానికి తరలించారు. ఆ సమయంలో జైలు నుంచి బయటకు వస్తూ చెవిరెడ్డి మీడియాను చూసి భావోద్వేగానికి గురయ్యారు. తనపై అన్యాయంగా తప్పుడు కేసు బనాయించారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. 'గాడ్ ఈజ్ సుప్రీం. నాపై పెట్టిన కేసులన్నీ తప్పుడువే.' అని చెవిరెడ్డి చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగానే పోలీసులు వాహనంలోకి ఎక్కించి తీసుకెళ్లారు.

మోహిత్‌రెడ్డిని సాక్షిగానే విచారించాలన్న కోర్టు

సాక్షి, అమరావతి: మద్యం అక్రమ కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద సాక్ష్యం కోసమే విచారణకు పిలిచినందున ఆ మేరకు నిబంధనలను పాటించాలని సిట్ అధికారులను న్యాయస్థానం ఆదేశించిందని ఆయన తరఫు న్యాయవాది ఎం.వాణి తెలిపారు. సాక్ష్యం కోసమే విచారణకు పిలిచినప్పటికీ ఆయన్ను సిట్ అధికారులు అరెస్టు చేసే అవకాశం ఉందని తాము ఏసీబీ న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ న్యాయవాది సమక్షంలోనే మోహిత్ రెడ్డిని విచారించాలని, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179లో పేర్కొన్న నిబంధనలు, విధి విధానాలను పాటించాలని సిట్ అధికారులను ఆదేశించినట్టు ఆమె తెలిపారు. సాక్ష్యం నమోదు కోసమే ఆ సెక్షన్ ఉద్దేశించిందని న్యాయస్థానం పేర్కొందన్నారు. ఈ కేసులో సిట్ అధికారుల ఎదుట హాజరయ్యేందుకు మోహిత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆమె మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'గోరుముద్ద' కాదు.. బాబు బొద్దింక భోజనం

సాక్షి, అనకాపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పెడుతున్నది గోరుముద్ద కాదని, బాబు బొద్దింకల భోజనమని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. సాక్షాత్తూ హోం మంత్రి సందర్శించిన వసతి గృహంలో ఆమె తిన్న అన్నంలోనే బొద్దింక రావడం ఇందుకు నిదర్శనమని నెట్టింట విరుచుకుపడుతున్నారు. వసతి గృహాల తనిఖీల్లో భాగంగా తన సొంత నియోజకవర్గంలోనిపాయకరావుపేట బీసీ బాలికల గురుకుల కళాశాల హాస్టల్‌ను హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం సందర్శించారు. విద్యార్థులతోపాటు కూర్చొని భోజనం పెట్టమన్నారు. ఆమె తినే భోజనం ప్లేటులో బొద్దింక ప్రత్యక్షమైంది. దీంతో అనిత ఒక్కసారిగా షాక్ అయ్యారు. తేరుకుని గురుకుల హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తినే ఆహారంలోనే ఇలా బొద్దింకలు వస్తున్నాయంటే ఇంకా బాలికలకు ఏం పెడుతున్నారంటూ అధికారులపై నిప్పులు చెరిగారు. 'ఏంటి భోజనం ఇలా ఉంటుందా? ప్రభుత్వ వసతి గృహాల్లో ఇంత నిర్లక్ష్యమా?' అంటూ మీడియా ముందు కొన్ని డైలాగులు కొట్టారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని అక్కడి సిబ్బందిని హెచ్చరించారు. ఈ క్రమంలో వసతి గృహంలో సరైన వసతులు లేవని, ఆహార మెనూ సరిగ్గా అమలు కావడం లేదని విద్యార్థులు అనితకు ఫిర్యాదు చేశారు.

బొద్దింక కాదు తలవెంట్రుక..

తన వీడియో వైరలై తీవ్ర విమర్శలు రావడంతో నక్కపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనిత మీడియా సమావేశం పెట్టి.. తాను తిన్న భోజనంలో బొద్దింక రాలేదని, చిన్న తల వెంట్రుక వచ్చిందని ఖండించారు. కానీ అది బొద్దింక అంటూ వైఎస్సార్‌సీపీ వారు ప్రచారం చేస్తున్నారంటూ బుకాయించారు.

హాస్టల్ వార్డెన్‌పై సస్పెన్షన్ వేటు..

పాయకరావుపేట బీసీ గురుకుల ఉమెన్స్ కళాశాల హాస్టల్లో వార్డెన్ గంగా భవాని తన విధుల పట్ల నిర్లక్ష్యం, భోజనంలో నాణ్యత కొరవడడం, విధులు సరిగ్గా నిర్వహించకపోవడం వంటి కారణాలతో మంగళవారం ఆమెను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ విజయ కృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

హోంమంత్రి వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



అతను ఇంద్రజాలం చేశాడు. మాటలతో మనసుకు వైద్యం చేశాడు. యువతకు వ్యక్తిత్వ వికాసం తెలియజేశాడు. కళ్ళకు గంతలు కట్టుకుని స్కూటర్ నడిపి సంచలనం సృష్టించాడు. బి.వి. పట్టాభిరామ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సోమవారం రాత్రి కన్నుమూసిన ఆయన స్మృతికి నివాళిగా ఈ కథనం.

నివాళి

ఆయన చిరంజీవి

ఇంత హఠాత్తుగా పట్టాభిరామ్ వెళ్లిపోవటం నాకింకా నమ్మబుద్ధి కావటం లేదు. నాకన్నా వయస్సులో ఒక ఏడాది చిన్న. అయితే అతని ఆలోచనలు చాలా పెద్దవి.

ఎంతో బోళామనిషి. మనసులో ఏదీ దాచుకునేవాడు కాదు. దాచుకోవాలని ప్రయత్నించినా తెలిసిపోయేది. నవ్వు వస్తే హాయిగా నవ్వేసేవాడు. కోపం వచ్చినా అంతే. ఏదొచ్చినా పట్టలేం.

అది ఒక విలక్షణమైన, విశిష్ఠమైన మనస్తత్వం. ఇద్దరం సమవయస్కులం కావటం వల్ల చాలా తరచుగా కలుసుకోవటం, సాయంత్రాలు సరదాగా కాలక్షేపం చేయటం, మనసు విప్పి మాట్లాడుకోవటం... తరచుగా జరుగుతుండేది.

ఓ శ్రేయోభిలాషి ఎలా ఉంటాడంటే పట్టాభిరామ్ లాగా ఉంటాడని చెప్పవచ్చు.

ఒకసారి ఇద్దరం కర్నూల్‌లో పుల్లారెడ్డి కాలేజీలో ఒక కార్యక్రమానికి వెళ్లాం. అక్కడ ప్లే గ్రౌండ్ లో ఒక పక్కన నిలబడి సిగరెట్ కాల్చుకుంటున్నాను. పట్టాభిరామ్ గబగబా నా దగ్గరకు వచ్చి చెవిలో మెల్లగా చెప్పాడు:

''ఇక్కడ సిగరెట్ తాగొద్దు. దాన్ని వెంటనే దాచేసెయ్.''

నేను ఆశ్చర్యపోతూ అడిగాను:''మనిషి మనిషి గా బతకాలని చెబుతున్నాం కదా. నా కిష్టమైంది నేను చేస్తే తప్పేంటి?''

పట్టాభిరామ్ ఇంకాస్త దగ్గరకు వచ్చి అనునయంగా చెప్పాడు:''గ్రౌండ్‌లో స్టూడెంట్స్ చూస్తున్నారు. తమకి ఎలాంటి అలవాట్లు ఉండొచ్చో, ఉండకూడదో బోధిస్తూ మార్గదర్శనం చేసే మార్గదర్శి ఇలా ధూమపానం చేస్తున్నాడేంటి – అనుకోరా?'' నేను వెంటనే సిగరెట్ పడేశాను. పట్టాభిరామ్‌లో నాకొక నిజమైన శ్రేయోభిలాషి కనిపించాడు.

• • •

మేం ముప్పయ్యేళ్ల వయసులో ఉండగా పట్టాభిరామ్ తరచుగా ఏవో గమ్మత్తైన మేజిక్‌లు చేస్తుండేవాడు. నలుగురం చేరితే చాలు. అలాంటి సందర్భాలు ఏ కాలేజి ఆవరణలోనో, కార్యాలయం ఆవరణలోనో జరిగితే అమ్మాయిలందరూ గబ గబా చేరిపోయేవారు. మిత్రులం ఈర్ష్య పడేవాళ్లం.

నేను పట్టాభిరామ్‌తో సన్నిహితంగా మెలిగేకొద్దీ నాకొక విషయం అర్థమవుతూ వచ్చింది. పట్టాభిరామ్‌లో తాను ఎక్కడ ఉన్నా ప్రస్ఫుటంగా, ప్రముఖంగా తన ఉనికిని కాపాడుకుంటూ ఉంటాడు. తన రంగంలో తాను నంబర్ వన్ గా ఉండాలి అనే పట్టుదల ఉండేది. ఎలాంటి పట్టుదల! సైకాలజీలో ఎం.ఏ. చేశాడు. రెండు దశాబ్దాల వ్యవధి లో రెండు పిహెచ్.డిలు చేశాడు.

తను ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తున్నప్పుడు మేజిక్‌లు చేస్తూ నలుగురినీ ఆకట్టుకుంటూ ఉండేవాడు. క్రమంగా మేజిక్‌లకు ఆకర్షణ తగ్గుతుందనుకున్నప్పుడు హిప్నాటిజంలో ప్రవేశించాడు. హిప్నటిజం అప్పట్లో యువతను విపరీతంగా ఆకర్షించింది. చాలా మంది అతని దగ్గర హిప్నాటిజం నేర్చుకోవాలని ఉవ్విళ్లూరుతుండేవాళ్లు.

అలా హిప్నాటిజంతో బాగా ప్రచారంలోకి వచ్చాడు పట్టాభిరామ్.

హిప్నాటిజంకి కూడా ఆకర్షణ తగ్గుతుందేమో అనిపించిన సమయంలో క్రమంగా వ్యక్తిత్వ వికాసం వైపు అడుగులు వేశాడు. అడుగులు వేశాడు అనే కన్నా దానిలోతులు అధ్యయనం చేస్తూ, విద్యార్థుల నుంచీ వృద్ధ దంపతుల దాకా అన్ని వయసుల వారికీ సలహాలిచ్చే మార్గదర్శిగా ఎదిగాడు. ఈ రంగంలో అడుగుపెట్టాక అతనిక వెనుతిరిగి చూడలేదు. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన సలహాలిచ్చినా, క్లాసులు చెప్పినా అందులో సందర్భానుసారంగా తన ఇంద్రజాల చమత్కారాలను చొప్పించేవాడు. అవి తన దగ్గరకు కౌన్సెలింగ్ కోసం వచ్చినవాళ్లని మరింతగా ఆకట్టుకునేవి. అధికారులు, రాజకీయ నాయకులు, డాక్టర్లు, విద్యార్థులు, కొత్తగా పెళ్ళయినవాళ్లు, పెళ్లి చేసుకోబోయే వాళ్లు, లాయర్లు సహా పట్టాభిరామ్ కౌన్సెలింగ్ కోసం తహతహలాడేవాళ్లు.

బి.వి. పట్టాభిరామ్

ఎంత ఎదిగినా నా లాంటి మిత్రులతో గడిపేటప్పుడు ఎంతో నిష్కల్మషంగా, నిరాడంబరంగా మెసలేవాడు. కల్మషం లేని మనసు.

అతనిలో ఒక ఔన్నత్యం ఎలాంటిదంటే... 1980 దశకంలో హైదరాబాద్ రవీంద్రభారతి లో పట్టాభిరామ్ ఒక ఇంద్రజాల ప్రదర్శన చేస్తున్నాడు.

అందులో ఒక మంచి ఇంద్రజాల ట్రిక్ విఫలమైంది. స్టేజీమీద ఏదో మేనేజ్ చేశాడు కానీ, ఆ ప్రయోగం విఫలమయిందని నాకర్థమయింది.

నేను ప్రదర్శన అయ్యాక వెళ్లి కలిశాను. అతనిలో నిర్వేదం గమనించి అడిగాను:

''ఏమైంది?''

'ఆ ప్రయోగం విఫలమవుతుందని ఊహించలేకపోయాను. అదే మనసులో వెంటాడుతోంది...''

నేను వెంటనే పట్టాభిరామ్ భుజం మీద ప్రేమగా తట్టాను.

'ఈ ప్రయోగం ఎన్నోసారి చేయటం?''

''మొదటిసారి.''

''అంతేనా, అయితే దీనికి అసలు విచారించనక్కరలేదు మనం. మొదటిసారి చేసినప్పుడు ఎందుకు విఫలమయ్యామో నీకు తెలిసింది. మరెప్పుడూ ఇది జరగనివ్వవు. జీవితంలో ఇలాంటివి మనం ఎన్ని చూడలేదు?... ఆలోచించు...''

నేనిలా చెబుతుంటే పట్టాభిరామ్ సాలోచనగా తలూపుతున్నాడు. కొద్ది క్షణాలు నిశ్శబ్దం. వెంటనే తేరుకొన్నాడు. ఒక నవ్వు నవ్వేశాడు. నేనూ నవ్వాను. ఇద్దరం హాయిగా నవ్వుకున్నాం. నాకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్పాడు.

ఎలాంటి అహంభావానికీ లోనుకాకుండా ఆత్మావలోకనం చేసుకునే, మిత్రుల సలహాలను అర్థం చేసుకునే ఔన్నత్యం అది.

పట్టాభిరామ్! నా జ్ఞాపకాల్లో నువ్వు చిరంజీవివి.

- యండమూరి వీరేంద్రనాథ్

శ్రీలక్ష్మి సంగీతం పిచ్చి పట్టాభిరామ్ కౌన్సెలింగ్

సినీ దర్శకులు జంధ్యాల, మల్లాది వెంకట కృష్ణమూర్తి, బి.వి.పట్టాభిరామ్... వీరంతా మంచి మిత్రులు. మల్లాది రాసిన 'రెండు రెళ్లు ఆరు' నవలను సినిమాగా తీస్తున్నప్పుడు అందులో హిప్నాటిస్ట్ పాత్రను పట్టాభిరామ్ చేత చేయించారు జంధ్యాల. కథానుసారం సుత్తి వీరభద్రరావు భార్య అయిన శ్రీలక్ష్మికి సంగీతం పిచ్చి. కాని ఆమెకు సంగీతం రాదు. భర్తకు శాస్త్రీయ సంగీతం అంటే ప్రాణం అని తెలుసుకుని అతణ్ణి ఇంప్రెస్ చేయడానికి సంగీతం నేర్చుకునేందుకు హార్మోనియం పెట్టి



పనిపడుతుంటుంది– వంట కూడా మానేసి. దాంతో సుత్తి వీరభద్రరావు వంట చేస్తుంటాడు... ఆ ఏరియా యాచకుడు అతని భోజనాన్ని మెచ్చి ఆ విషయాన్ని ఊరంతా ప్రమోట్ చేస్తుంటాడు. గ్రైండర్ కంపెనీ వాళ్లు వీరభద్రరావును తమ కంపెనీ మోడల్‌గా ఉండమని ఫోను చేస్తుంటారు. ఆ బాధలన్నీ పడలేని సుత్తి వీరభద్రరావు శ్రీలక్ష్మిని పట్టాభిరామ్ దగ్గరకు తీసుకెళ్లి హిప్నాటిజమ్ ద్వారా సజెషన్స్ ఇప్పిస్తాడు. 'మీకు సంగీతం ఇష్టం లేదు... సంగీతం ఇష్టం లేదు.. సంగీతం ఇష్టం లేదు'... అనేసరికి శ్రీలక్ష్మి కి సంగీతం పిచ్చి పోతుంది. అయితే సుత్తి వీరభద్రరావు పట్టాభిరామ్‌కు ఇవ్వాల్సిన ఫీజు ఎగ్గొడతాడు. ఆ ఫీజు కోసం పదే పదే తిరిగిన పట్టాభిరామ్ క్లయిమాక్స్ సమయానికి మళ్లీ శ్రీలక్ష్మిని సంగీతం శ్రీలక్ష్మి గా మార్చడంతో ప్రేక్షకులు నవ్వుకుంటూ ఇంటి దారి పడతారు. ఈ సినిమాకు, ఈ సన్నివేశాలకు ఇప్పటికీ ఫ్యాన్స్ ఉన్నారు.



● ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్

పెళ్లి పరీక్షకు ప్రిపేర్ అవ్వాలి

పెళ్లంటే పందిళ్లు, సందళ్లు, తప్పెట్లు, తాళాలు, తలంబ్రాలే కాదు.. పరస్పర ప్రేమాభిమానాలు, గౌరవ, నమ్మకాలు కూడా! వీటిల్లో ఏది లోపించినా విడాకుల దారే కనిపిస్తోంది ఈ తరానికి! కారణం... ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ లేకపోవడమే అంటున్నారు నిపుణులు. దాని అవసరం గురించే ఈ కథనం..

పెళ్లి అంటే సినిమాల్లో చూపించినట్లో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ఫొటోలు, వీడియోల్లాగానో ఉండదు! రిలేషన్ షిప్స్‌లో ఎన్ని కొత్తట్రెండ్స్ కనిపిస్తున్నా పెళ్లంటే మన దగ్గర రెండు కుటుంబాలకు సంబంధించిన వ్యవహారమే ఇంకా! పెట్టుపోతల దగ్గర్నుంచి అప్పగింతల దాకా పెళ్లిలో ఉన్న తంతే దానికి నిదర్శనం! సంప్రదాయ వివాహ వ్యవస్థలో ఇమడాలనుకుంటున్న యూత్.. తమ నేపథ్యాల నుంచి జీవన శైలులు, విలువల దాకా రెండు కుటుంబాల మధ్య ఉన్న భిన్నత్వాన్ని అర్థం చేసుకోవాలి, యాక్సెప్ట్ చేయాలి. ఇదివరకైతే ఉమ్మడి కుటుంబాలుండేవి. ఆ వాతావరణం, పెద్దవాళ్ల సుద్దుల ద్వారా అలాంటివన్నీ తెలిసేవి.

ఇప్పుడు అన్నీ చిన్న కుటుంబాలే! అబ్బాయితోపాటు అమ్మాయీ ఆర్థికంగా స్వతంత్రురాలైంది. జెండర్ రోల్స్, కుటుంబ విలువలూ మారాయి. దాంతో సాంస్కృతిక సర్దుబాట్ల నుంచి ఆర్థిక వ్యవహారాలు, కంపాటబులిటీ దాకా అన్నీ సవాళ్లుగా పరిణమిస్తున్నాయి. విడాకుల సంఖ్యను పెంచుతున్నాయి. అది మన సంప్రదాయ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ క్రమంలో పెళ్లికి ముందే వాటన్నిటి గురించి ముఖ్యంగా కాపురంలో ఉండాల్సిన సర్దుబాట్లు, సమ్మతి, పరస్పర గౌరవం, బాధ్యత, నమ్మకం .. ఒక్కమాటలో చెప్పాలంటే వైవాహిక జీవితం మీద పూర్తి అవగాహనను కల్పించే ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ అవసరమని చెపుతున్నారు నిపుణులు.

క్రాష్ కోర్స్..

ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ అనేది పెళ్లి బంధానికి క్రాష్ కోర్స్ లాంటిదంటున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్స్. అన్నిరకాలుగా చూసి పెళ్లికి సిద్ధపడ్డా.. ఆ ప్రయాణం నల్లేరు మీద నడకేమీకాదు. కానీ సంసారం ఒడిదుడుకులకు లోనైనప్పుడు జాగ్రత్తగా ఎలా ప్రయాణించాలో ఈ ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ నేర్పుతుంది అంటున్నారు మానసిక విశ్లేషకులు. అందుకే ఈడు –జోడు, సంపాదన, ఆస్తి–పాస్తులు ఒక్కటే సరిపోవు. జీవిత భాగస్వామి బలాబలాల నుంచి పర్సనల్–ప్రొఫెషనల్ లక్ష్యాలు, క్లిష్టపరిస్థితులను, భావోద్వేగపరమైన విభేదాలను హ్యాండిల్ చేసే తీరు దాకా, దైనందిన జీవితంలోని పనులు, ఆర్థిక బాధ్యతలు, జీవితభాగస్వామికున్న అంచనాల దాకా అన్నిటినీ పరిశీలించాలి. దానికి ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ దోహదపడుతుంది. భేదాభిప్రాయాలుంటే సర్దుబాట్లకున్న మార్గాలను చర్చించేలా చేస్తుంది. బలహీనతలు సహా భాగస్వామిని అంగీకరించగలమా లేదా అనే స్టేబులిటీని పరీక్షించుకునే అవకాశాన్నిస్తుంది. మొత్తమ్మీద పెళ్లిలోని ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ మీద అవగాహన కల్పిస్తుంది. దీనివల్ల పెళ్లి తర్వాత వచ్చే సమస్యలను వాగ్వాదాలతో కాకుండా చర్చలతో పరిష్కరించుకునే సహనం అలవడుతుందంటున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్స్. ఈ కౌన్సెలింగ్‌లో కంపాటబులిటీ లేదని తేలితే ఆ సంబంధం పెళ్లిదాకా వెళ్లకుండా ఆగిపోతుంది. కాబోయే భాగస్వామిలో ఏమి చూడాలి, ఎలాంటి ఆలోచనా తీరున్న వ్యక్తి అయితే తనకు కుదురుతుంది లాంటివన్నీ తెలిసి భాగస్వామి ఎంపిక ఈజీ అవుతుంది.

> పరస్పర గౌరవం లేకపోవడం, ఇరుకుటుంబ పెద్దల జోక్యం, ఆధిపత్య పోరు, అనుమానాలు, ఆర్థిక ఇబ్బందులు, వరకట్నం, గృహహింస వంటివి సగానికి పైగా విడాకుల కేసుల్లో సాధారణ కారణాలు. శృంగార సమస్యలు, సెక్స్ ఎడ్యుకేషన్ లేకపోవటం కూడా ఈ మధ్య ఎన్నో విడాకులకు కారణాలుగా చూస్తున్నాం. ఇలాంటి ఎన్నో అంశాలను ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ ద్వారా సమస్యలుగా మారకుండా చూడొచ్చు. అయితే ఈ కౌన్సెలింగ్‌లోనే చట్టాలపైనా అవగాహన కల్పిస్తే హక్కుల గురించి తెలిసి, హక్కులు – వ్యక్తిగత స్వేచ్ఛ మధ్య ఒక బ్యాలెన్స్ క్రియేట్ అయ్యి.. కలహాలు, కలతల్లేకుండా కాపురాలు సజావుగా సాగే అవకాశం ఉంటుంది.
>
> **- సుధేష్ణ మామిడి, హైకోర్ట్ న్యాయవాది**

యువతా మొగ్గుచూపుతోంది..

సామాజిక కట్టుబాటు కంటే కూడా మానసిక, భావోద్వేగ సరిజోడీని కోరుకుంటున్న ఈ తరం ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ వైపు మొగ్గు చూపుతోంది. అవతలి వ్యక్తి గురించి సరైన అవగాహన లేకుండా పెళ్లిలోకి దిగి.. జోడీ కుదరక పరస్పర ఆరోపణలతో విడాకులకు వెళ్లే బదులు ఈ కౌన్సెలింగ్ ద్వారా పెళ్లి బంధాన్ని కాపాడుకునే ఎబిలిటీని పెంచుకోవడం మంచిది కదా అని అభిప్రాయ పడుతోంది. పరస్పర గౌరవం, నమ్మకంతో కూడిన బలమైన బంధాన్ని ఏర్పరచుకునే వీలును ప్రీమ్యారిటల్ కౌన్సెలింగ్ కల్పిస్తుందని సామాజిక విశ్లేషకులూ చెబుతున్నారు.

- సరస్వతి రమ

● బ్యూటిప్స్

నెయిల్ పాలిష్ వేసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

● నచ్చిన నెయిల్ పాలిష్‌ని వేసుకునేటప్పుడు అప్పటికే గోళ్లకు ఉన్న పాత రంగును పూర్తిగా తొలగించాలి. ● గోళ్లపైన వైట్ నెయిల్ పెన్సిల్‌తో కావల్సినంతమేర అవుట్ లైన్ గీసుకుంటే సరైన షేప్‌లో కత్తిరించుకోవచ్చు



●గోళ్లను మురికి లేకుండా శుభ్రం చేసుకున్న తర్వాతే నెయిల్ పాలిష్ వేసుకోవాలి. ●ఒక దాని కంటే మూడు నాలుగు కోటింగ్‌లు నెయిల్‌పాలిష్ వేసుకుంటేనే బ్రైట్‌గా కనిపిస్తుంది. అయితే కోట్‌కి కోట్‌కి మధ్యలో ఆరడానికి కొంత గ్యాప్ ఇవ్వడం మంచిది. దీని వల్ల నెయిల్‌పాలిష్ ఎక్కువ రోజులు ఉంటుంది.

● సమ్‌థింగ్ స్పెషల్



ఈ శునకం పేరు: మంకీ బొమ్మలు చక్కగా గీస్తుంది

'మంకీ' అనే పేరుతో పిలిచే ఈ శునకం వేసే బొమ్మలు నెటిజనులను 'ఆహా' అనిపిస్తుంటాయి. ప్రొఫెషనల్ యానిమల్ ట్రైనర్ ఒమర్ ముల్లర్ ఈ 'మంకీ'కి గురువు. ఈ బెల్జియం శునకం వేసే బొమ్మలను ఎప్పటికప్పుడూ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తుంటాడు ఒమర్.

తాజాగా షేర్ చేసిన వీడియో 'వావ్' అనిపిస్తోంది. ఈ వీడియోలో నోట్లో బ్రష్‌తో గుర్రం బొమ్మ గీస్తున్న 'మంకీ' కనిపిస్తుంది. అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్‌లోనూ 'ఆహా' అనిపించుకుంది మంకీ. ఈ ఆర్టిస్ట్ శునకాన్ని 'ఇంటర్నెట్ స్టార్' 'హాలీవుడ్ స్టార్' అని పిలుస్తారు. కొన్ని హాలీవుడ్ సినిమాల్లో 'మంకీ'ఆర్టిస్ట్‌గా కనిపించింది. ఒమర్ బొమ్మలు నేర్పించిన మరో శునకం ఆస్కార్ గెలుచుకున్న 'ది ఆర్టిస్ట్'లో సినిమాలో కనిపించడం విశేషం.

● లీగల్

అలాంటి సమస్యలపై మీరు పిల్ వేయచ్చు

మా ఊరిలో చాలా సమస్యలు ఉన్నాయి. రోడ్ల మరమ్మతు దగ్గర నుంచి శ్మశాన వాటికను ఆక్రమించే వరకు ఎన్నో సమస్యలపై సంబంధిత అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేశాము. కానీ ప్రయోజనం లేదు. పిల్ దాఖలు చేస్తే బాగుంటుంది అని తెలిసిన వాళ్ళు సలహా ఇచ్చారు. ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడానికి ఏం చేయాలి? తగిన సలహా ఇవ్వగలరు.

– రాఘవులు, అనకాపల్లి

సమాజంలో జరిగే వివిధ అన్యాయాలపై, అక్రమాలపై, ప్రభుత్వానికి – ప్రభుత్వ ఆస్తులకు, ప్రజాధనానికి, పర్యావరణానికి నష్టం కలిగించేటటువంటి అంశాలపై ప్రతి పౌరుడు హైకోర్టును, అలాగే సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించగలిగే హక్కు ప్రజాప్రయోజన వ్యాజ్యం ద్వారా కల్పించింది అత్యున్నత న్యాయస్థానం. సాధారణ కేసులలో అయితే మీకు, మీ కేసుకు సంబంధం ఏమిటి అని కోర్టుకు చెప్పవలసి ఉంటుంది. అలా చెప్పని పక్షంలో మీ కేసును కోర్టు పరిగణించవలసిన అవసరం లేదు. కానీ మీకు నేరుగా వ్యక్తిగత సంబంధం – లబ్ధి లేని అంశాలపై – ప్రజాప్రయోజనం ఉన్నది అని చూపించగలిగిన అంశాలపై పిల్ దాఖలు చేయచ్చు. నిజానికి మీకు నేరుగా ఎటువంటి లబ్ధి లేదు అని కూడా కోర్టుకు అఫిడవిట్ సమర్పించ వలసి ఉంటుంది. అంతేకాక కేసు దాఖలు చేసే ముందు మీరు పూర్తిగా అధ్యయనం చేసిన విషయాన్ని నిర్ధారిస్తూ ఎలాంటి పరిణామాల మధ్య మీరు ఆ కేసు వేయవలసిన అవసరం వచ్చిందీ, అలాగే కేసుకు అయ్యే ఖర్చు మీరు భరిస్తున్నట్లు చెప్తూ మీ పాన్‌కార్డు నకలు కూడా సమర్పించవలసి ఉంటుంది. వీటన్నిటి వెనుక గల ఉద్దేశం: వ్యక్తిగత కారణాలవల్ల కాకుండా నిజమైన ప్రజాప్రయోజనం కోసం మాత్రమే మీరు కోర్టును ఆశ్రయించారు అని కోర్టు పరిశీలిస్తుంది.

పనిచేసే ప్రదేశాలలో స్త్రీలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 రావడానికి కారణమైన 'విశాఖ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్', రోడ్డు ప్రమాదాలు /ప్రాణాపాయం వంటి అత్యవసర సమయాలలో పోలీసు వారి కోసం వేచి చూడకుండా హాస్పిటల్ వారు చికిత్స అందించాలి అని చెప్పిన 'పరమానంద కట్టారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' వంటి ఎన్నో కేసులు కూడా ప్రజా ప్రయోజన వ్యాజ్యాల ద్వారా వచ్చినవే! ఇది ఒక బలమైన హక్కుగా మనకు రాజ్యాంగం – సుప్రీం కోర్టు కల్పించినవి.

ఇక మీ కేసుకి వస్తే. మీ సమస్యలన్నీ మీ గ్రామానికి సంబంధించినవి. అందులో మీకు నేరుగా లబ్ధి ఏమైనా ఉందా అనే విషయం చూడవలసిన అవసరం ఉంది. అయితే సరైన రోడ్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లయితే, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములలో /మీ ఊరి శ్మశాన వాటికలో ఆక్రమణలు జరుగుతున్నట్లు రుజువులు సేకరించినట్లయితే మీరు కూడా ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయవచ్చు. ప్రతి అంశానికి వేరు వేరు వ్యాజ్యాలు వేయాలా లేక కొన్ని అంశాలను కలిపి కోరవచ్చా అనేది కేసు పరిశీలించిన తర్వాత మాత్రమే చెప్పగలము. మీకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి హైకోర్టు లాయరును సంప్రదించి వారి ద్వారా వ్యాజ్యం వేయడం లేదా మీరే సొంతంగా వ్యాజ్యాన్ని వాదించుకుంటాను అని ప్రత్యేక దరఖాస్తు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం. మీరు ఇదివరకే ప్రభుత్వ అధికారులకు సమర్పించిన అర్జీలను, మీ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లను, వీలైతే ఫోటోలు వీడియోలు తదితర కీలక పత్రాలను హైకోర్టుకు సమర్పించవలసి ఉంటుంది. హైకోర్టు మీ కేసును పరిశీలించిన తర్వాత సరైన న్యాయాన్ని కచ్చితంగా అందిస్తుంది.



- శ్రీకాంత్ చింతల, హైకోర్టు న్యాయవాది

మీకున్న న్యాయపరమైన సమస్యలు, సందేహాలకోసం sakshifamily3@gmail.comకు మెయిల్ చేయవచ్చు.

బులియన్ జూలై 1న ముగింపు
(బంగారం 10 గ్రా.; వెండి కేజీ) రూ.లలో

హైదరాబాద్	
బంగారం (24 క్యారెట్లు)	97,610
బంగారం (22 క్యారెట్లు)	90,470
వెండి	1,08,200
విజయవాడ	
బంగారం (24 క్యారెట్లు)	99,790
బంగారం (22 క్యారెట్లు)	90,200
వెండి	1,08,900
విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	98,400
బంగారం (22 క్యారెట్లు)	90,200
వెండి	1,20,000
రాజమండ్రి	
బంగారం (24 క్యారెట్లు)	99,790
బంగారం (22 క్యారెట్లు)	92,910
వెండి	1,08,900
ప్రొద్దుటూరు	
బంగారం (24 క్యారెట్లు)	97,300
బంగారం (22 క్యారెట్లు)	89,520
వెండి	1,07,000
చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	98,400
బంగారం (22 క్యారెట్లు)	90,200
వెండి	1,20,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

● సేవాపథం

35 మంది ఆడబిడ్డల తండ్రి



'మీకు ఎంతమంది పిల్లలు?' అని ఎవరైనా అడిగితే... '35 మంది ఆడపిల్లలు' అని చెబుతాడు హరే రామ్ పాండే. నిజానికి వారు ఆయన సొంతబిడ్డలు కాదు. సొంత బిడ్డల కంటే ఎక్కువగా వారికి తండ్రి ప్రేమను పంచుతున్నాడు హరే రామ్ పాండే. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌కు చెందిన పాండే అనాథ అమ్మాయిల కోసం ఆశ్రమాన్ని నడుపుతున్నాడు...

కొన్ని సంవత్సరాల క్రితం....

ఒక అడవిలో చిన్న పాప ఏడుస్తూ పాండేకు కనిపించింది. పాపను చీమలు కుడుతున్నాయి. దయనీయస్థితిలో ఉన్న పాపను ఆసుపత్రికి తీసుకువెళ్లాడు.

21 రోజుల పాటు చికిత్స జరిగింది. ఆ బిడ్డ ప్రాణాపాయం నుంచి బయటపడింది. 'తాప్సీ' అని పేరు పెట్టాడు. ఇలాంటి ఎంతోమంది తాప్సీల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు హరే రామ్ పాండే.

భార్య భావని కుమారితో కలిసి దేవ్‌ఘర్‌లో 'నారాయణ్ సేవా ఆశ్రమం' నడుపుతున్నాడు పాండే.

చెత్త కుండీలో, అడవుల్లో, ముళ్ల పొదల్లో దీనస్థితిలో కనిపించిన ఎంతో మంది పసిబిడ్డలను రక్షించి వారికి తన ఆశ్రమంలో ఆశ్రయం కనిపిస్తున్నాడు పాండే.

'నేను తాప్సీని మొదట చూసినప్పుడు ఏడుపు ఆగలేదు. ఈ పసిబిడ్డను అడవిలో వదిలి వెళ్లడానికి వారికి మనసు ఎలా వచ్చింది అని కోపం వచ్చింది. అయితే దుఃఖంతో, కోపంతో సమస్యకు పరిష్కారం దొరకదు. నేను చేయాల్సింది ఉంది అనుకున్నాను. చేశాను' గతాన్ని గుర్తుకు తెచ్చుకున్నాడు పాండే. కొన్ని సంవత్సరాలుగా రైల్వేపోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రభుత్వ అధికారుల నుంచి పాండేకు ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయి. వారి నుంచి సమాచారం అందుకున్న వెంటనే దీనస్థితిలో ఉన్న బిడ్డను ఆశ్రమానికి తీసుకువచ్చి అన్ని వసతులు కల్పిస్తుంటాడు పాండే.

సహాయం మాట ఎలా ఉన్నా మొదట్లో ఇరుగు పొరుగు వారి నుంచి అసహనం ఎదురయ్యేది.

'ఎక్కడెక్కడో నుంచి పిల్లలను తీసుకువస్తున్నారు. వారు ఏ కులం, ఏ మతం అనేది తెలియదు. వారి తల్లిదండ్రులకు లేని ప్రేమ మీకెందుకు?'... ఇలాంటి మాటలు ఎన్నో వినిపించేవి. అయినప్పటికీ కోపం తెచ్చుకోకుండా... 'వారు నా బిడ్డలు. చివరి శ్వాస వరకు నా పిల్లలను నేను కాపాడుకుంటాను' అనే మాట పాండే నోటి నుంచి వచ్చేది.

ఆశ్రమంలో పెరిగిన తాప్సీ, ఖుషీలు ఇంటర్మీడియెట్ పూర్తి చేశారు. డాక్టర్ కావాలనేది వారి లక్ష్యం.

ఆశ్రమాన్ని నడిపించడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాండే సంపన్నుడు కాదు. అయితే ఎన్ని ఆర్థిక కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గకుండా దాతల సహాయ సహకారాలతో ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నాడు పాండే.

> **దయాగుణ శక్తి**
>
> చేసే పని మంచిదైతే ఎన్ని అడ్డంకులు ఎదురైనా అవి తొలగిపోతాయి. నా పనికి అయిదు మంది అడ్డు పడితే పదిమంది సహాయం చేయడానికి ముందుకు వచ్చేవారు. ఇది నా ఘనత కాదు. దయాగుణానికి ఉన్న శక్తి. మనకు ఎదురైన అనుభవాలను చూసి 'అయ్యో!' అని బాధ పడడం మాత్రమే కాకుండా 'నా వంతుగా ఏం చేయగలను' అని ఆలోచిస్తే ఎన్నో మంచి పనులు జరుగుతాయి.
>
> **- హరే రామ్ పాండే**





దివ్యాంశి ధమాకా...

ఆసియా యూత్ టేబుల్ టెన్నిస్ (టీటీ) చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారిణి దివ్యాంశి భౌమిక్ సంచలన ప్రదర్శన చేసింది. తాష్కెంట్‌లో జరిగిన ఈ టోర్నీలో దివ్యాంశి అండర్–15 బాలికల సింగిల్స్ విభాగంలో చాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో దివ్యాంశి 13–11, 8–11, 11–8, 12–10, 9–11, 11–8తో కిహుయ్ జు (చైనా)పై గెలుపొందింది. టైటిల్ గెలిచిన క్రమంలో దివ్యాంశి ముగ్గురు చైనా క్రీడాకారిణులను, ఇద్దరు జపాన్ క్రీడాకారిణులను ఓడించడం విశేషం.

నిఖత్ జరీన్‌కు రజతం

జాతీయ సీనియర్ మహిళల ఎలైట్ బాక్సింగ్ టోర్నీలో భారత స్టార్, తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ (51 కేజీలు) రజత పతకం సాధించింది. హైదరాబాద్‌లో మంగళవారం ముగిసిన ఈ టోర్నీలో గాయం కారణంగా నిఖత్ ఫైనల్ బౌట్‌లో బరిలోకి దిగలేదు. దాంతో నిఖత్ ప్రత్యర్థి జ్యోతి (రైల్వేస్) రింగ్‌లోకి దిగకుండానే స్వర్ణ పతకాన్ని ఖరారు చేసుకుంది. రైల్వేస్ బాక్సర్లు మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్యాలతో కలిపి మొత్తం 9 పతకాలను గెల్చుకున్నారు.



భారత సంతతి ఆటగాళ్లకు అవకాశం

'ఖేలో భారత్ నీతి'కి ఆమోద ముద్ర ● కొత్త క్రీడా పాలసీని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రీడల్లో భారత్‌ను మరింత ఉన్నత స్థితికి చేర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త క్రీడా విధానానికి ఆమోద ముద్ర పడింది. 'ఖేలో భారత్ నీతి' పేరుతో తయారు చేసిన ఈ పాలసీని తాజా కేబినెట్ సమావేశంలో ఆమోదించారు. క్రీడల్లో ప్రపంచ టాప్–5లో నిలిచేందుకు అవసరమైన రోడ్ మ్యాప్‌తో ఇది సిద్ధమైందని ప్రభుత్వం ప్రకటించింది. భారత్‌లో తొలిసారి 1984లో క్రీడా పాలసీ అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత 2001లో దీనికి మార్పులు చేశారు. అప్పటి నుంచి అదే విధానం కొనసాగుతుండగా.. 2001లో పాలసీని సవరిస్తూ కొత్త అంశాలు చేర్చారు. విశ్వ వేదికపై చక్కటి ప్రదర్శన, ఆర్థికాభివృద్ధికి క్రీడలు, సామాజిక వృద్ధికి క్రీడలు, ప్రజల్లో క్రీడల ద్వారా చైతన్యం, జాతీయ విద్యావిధానంతో కలిసి క్రీడాభివృద్ధి అనే ఐదు అంశాలతో 'ఖేలో భారత్ నీతి'ని ముందుకు తీసుకొచ్చామని, ఇది కొత్త మార్పుకు శ్రీకారం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.

మరోవైపు భారత సంతతికి చెంది విదేశాల్లో స్థిరపడిన ఆటగాళ్లు కూడా ఇకపై భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు మార్గం సుగమమైంది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం భారతీయ పాస్‌పోర్ట్ ఉన్న వారే దేశం తరఫున ఆడేందుకు అవకాశం ఉంది. భారత ఆటగాళ్లకే ఎక్కువ అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో 2008లో ఈ నిబంధనను తీసుకొచ్చారు. అయితే ఇప్పుడు మారిన పరిస్థితుల నేపథ్యంలో విదేశాల్లో ఉంటున్న ఏ ప్లేయర్ అయినా భారత్ తరఫున ఆడితే అతనికి వ్యక్తిగతంగా ఉపకరించడంతో పాటు ఇక్కడి వర్ధమాన, యువ ఆటగాళ్లకు కూడా సరైన మార్గనిర్దేశనం లభిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావించింది. ఇకపై విదేశాల్లో స్థిరపడినా, అక్కడే శిక్షణ పొందుతున్నా... టోర్నీల్లో మాత్రం మన దేశం తరఫున బరిలోకి దిగవచ్చు. ఉదాహరణకు టెన్నిస్‌లో దిగ్గజ ఆటగాడు ఆనంద్ అమృత్‌రాజ్ కుమారుడు ప్రకాశ్ అమృత్‌రాజ్‌కు అమెరికా పౌరసత్వం ఉంది. అతను 2003–08 మధ్య డేవిస్‌కప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించినా... ఆ తర్వాత తప్పుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు అతను మళ్లీ సొంత దేశం తరఫున ఆడేందుకు అవకాశం ఉంది.

'రెండో' సవాల్‌కు సిద్ధం!

నేటి నుంచి భారత్, ఇంగ్లండ్ రెండో టెస్టు

- సిరీస్ సమం చేయాలనే లక్ష్యంతో టీమిండియా
- ఆధిపత్యం కోసం ఆతిథ్య జట్టు ప్రయత్నం ● బుమ్రా ఆడటంపై సందేహాలు!
- మధ్యాహ్నం గం.3:30 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు మరో సవాల్‌కు సై అంటోంది. తొలి పోరులో భారీ స్కోర్లు, ఐదు సెంచరీల తర్వాత కూడా పరాజయాన్ని ఎదుర్కొన్న జట్టు ఈ సారి తప్పులు దిద్దుకొని లెక్క సరి చేయాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో తమ స్థాయికి తగ్గ ప్రదర్శన ఇస్తే సిరీస్‌లో కోలుకునేందుకు అవకాశం ఉంటుంది. మరోవైపు గత మ్యాచ్ ఇచ్చిన ఉత్సాహంతో ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఆతిథ్య జట్టు పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ బుమ్రా ఆడతాడా లేదా అనేదే చివరి నిమిషం వరకు సస్పెన్స్‌గా ఉండవచ్చు!

బర్మింగ్‌హామ్: సీనియర్ల రిటైర్మెంట్ తర్వాత బరిలోకి దిగిన తొలి సిరీస్‌లో భారత జట్టుకు సరైన ఆరంభం లభించలేదు. కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌కు నిరాశే ఎదురైంది. బ్యాటర్‌గా అతను సెంచరీ సాధించినా... ఫలితం మాత్రం సానుకూలంగా రాలేదు. ఇప్పుడు నాయకుడిగా తన సమర్థతను నిరూపించుకునేందుకు అతను సిద్ధమయ్యాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నేటి నుంచి ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో రెండో టెస్టు జరుగుతుంది. తొలి మ్యాచ్ నెగ్గిన ఇంగ్లండ్ 1–0తో ఆధిక్యంలో ఉంది. ఈ మైదానంలో మన జట్టు రికార్డు పేలవంగా ఉంది. 8 టెస్టులు ఆడితే 7 మ్యాచ్‌లు ఓడిన టీమిండియా మరో టెస్టును 'డ్రా' చేసుకోగలిగింది.



కుల్దీప్‌కు చాన్స్!

గత టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు ప్రదర్శన చూస్తే తుది జట్టులో మార్పులు కచ్చితంగా ఉంటాయి. టీమ్ మేనేజ్‌మెంట్ పదే పదే చెబుతున్నట్లుగా టాప్ బౌలర్ బుమ్రా మిగిలిన నాలుగు టెస్టుల్లో రెండు మాత్రమే ఆడతాడు. తొలి, రెండో టెస్టుకు మధ్యలో తగినంత విశ్రాంతి లభించింది కాబట్టి అతను ఈ టెస్టు ఆడతాడా అనేది ఆసక్తికరంగా మారింది. లార్డ్స్‌లో జరిగే మూడో టెస్టులో అతను ఆడాలని భావిస్తే ఇక్కడ తప్పుకోవచ్చు. అదే జరిగితే మన బౌలింగ్ మరింత బలహీనంగా కనిపించడం ఖాయం. గత టెస్టులో విఫలమైన శార్దుల్‌కు బదులు స్పిన్నర్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. అయితే జడేజాకు తోడుగా ఎవరనే విషయంలోనే కాస్త సందిగ్ధత ఉంది. బ్యాటింగ్ బలహీనంగా మారవద్దని భావిస్తే సుందర్‌కు అవకాశం లభించవచ్చు. అయితే ప్రత్యర్థిని కట్టిపడేయగల పదునైన స్పిన్నర్ కావాలంటే మాత్రం కుల్దీప్‌కు చాన్స్ ఇవ్వాలి. మరోవైపు బ్యాటింగ్‌లో టాప్–6కు సంబంధించి ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు.

మార్పుల్లేకుండా...

తొలి టెస్టు విజయం ఇచ్చిన ఉత్సాహంతో ఈ పోరుకు సిద్ధమైన ఇంగ్లండ్ రెండు రోజుల ముందే తుది జట్టును ప్రకటించింది. ఫాస్ట్ బౌలర్ ఆర్చర్ వస్తే కూర్పులో మార్పు ఉండవచ్చని అనిపించినా... అతడిని తీసుకోకుండా గత మ్యాచ్ గెలిపించిన టీమ్‌నే ఎంపిక చేసింది. మరోసారి ఇంగ్లండ్ తమ బ్యాటింగ్ బలాన్ని నమ్ముకుంది. ఓపెనర్లు క్రాలీ, డకెట్‌తో పాటు ఓలీ పోప్ కూడా తొలి టెస్టులో చెలరేగిపోయారు. ఫామ్‌లో ఉన్న రూట్‌ను నిలువరించడం భారత్‌కు అంత సులువు కాదు. బ్రూక్, స్టోక్స్‌లతో పాటు జేమీ స్మిత్ బ్యాటింగ్ పదును ఏమిటో గత మ్యాచ్‌లో కనిపించింది. తొలి టెస్టులో విఫలమైన వోక్స్ తన సొంత మైదానంలో సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నాడు. కార్స్, టంగ్ అతడికి అండగా నిలవాల్సి ఉంది. ఏకైక స్పిన్నర్ షోయబ్ బషీర్ ఏమాత్రం ప్రభావం చూపిస్తాడో చూడాలి.


హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్

పిచ్, వాతావరణం ఎడ్జ్‌బాస్టన్ మైదానం కూడా ఛేదనకే అనుకూలం. గత సిరీస్‌లో ఇక్కడే ఇంగ్లండ్ రికార్డు స్థాయిలో భారత్‌పై 378 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ సందర్భంగా అక్కడక్కడా వర్షంతో అంతరాయం కలగవచ్చు.

సంచలనాల మోత

తొలి రౌండ్‌లోనే ఓడిన మూడో సీడ్ పెగూలా, ఐదో సీడ్ కిన్‌వెన్ జెంగ్


పెగూలా

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో రెండో రోజు సంచలన ఫలితాలు వచ్చాయి. మహిళల సింగిల్స్‌లో మూడో సీడ్ జెస్సికా పెగూలా (అమెరికా), ఐదో సీడ్ కిన్‌వెన్ జెంగ్ (చైనా)... పురుషుల సింగిల్స్‌లో మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ), ఏడో సీడ్ ముసెట్టి (ఇటలీ) తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. పెగూలా 2–6, 3–6తో 116వ ర్యాంకర్ కొచియారెటో (ఇటలీ) చేతిలో, కిన్‌వెన్ జెంగ్ 5–7, 6–4, 1–6తో 81వ ర్యాంకర్ సినియకోవా (చెక్ రిపబ్లిక్) చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రపంచ 72వ ర్యాంకర్ ఆర్థర్ రిండెర్‌నీచ్ (ఫ్రాన్స్) 4 గంటల 40 నిమిషాల్లో 7–6 (7/3), 6–7 (8/10), 6–3, 6–7 (5/7), 6–4తో మూడో ర్యాంకర్ జ్వెరెవ్‌పై, 126వ ర్యాంకర్ బాసిలాష్‌విలి (జార్జియా) 6–2, 4–6, 7–5, 6–1తో ముసెట్టిపై గెలిచి రెండో రౌండ్‌కు చేరుకున్నారు.

రాణించిన జెమీమా



బ్రిస్టల్: బ్యాటర్లు జెమీమా రోడ్రిగ్స్ (41 బంతుల్లో 63; 9 ఫోర్లు, 1 సిక్స్), అమన్‌జోత్ కౌర్ (40 బంతుల్లో 63 నాటౌట్; 9 ఫోర్లు) అర్ధ సెంచరీలతో అదరగొట్టారు. ఫలితంగా ఇంగ్లండ్‌తో రెండో టి20లో భారత మహిళల క్రికెట్ జట్టు మెరుగైన ప్రదర్శన చేసింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భాగంగా మంగళవారం రెండో మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసింది. రిచా ఘోష్ (20 బంతుల్లో 32 నాటౌట్; 6 ఫోర్లు) ధాటిగా ఆడింది. గత మ్యాచ్‌లో సెంచరీతో విజృంభించిన స్మృతి మంధాన (13; 2 ఫోర్లు), షఫాలీ వర్మ (3), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (1) విఫలమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో లౌరెన్‌బెల్ 2 వికెట్లు పడగొట్టింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో


● సంక్రాంతికి వస్తున్నాం


● కన్నప్ప


● కుబేర


● డాకు మహారాజ్

రత్న కోసం గుర్రపు స్వారీ నేర్చుకున్నా!


● సప్తమీ గౌడ

''కాంతార' సినిమా తర్వాత శ్రీరామ్ వేణుగారి దగ్గర నుంచి 'తమ్ముడు' మూవీ కోసం ఫోన్ వచ్చింది. హైదరాబాద్‌కి వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను... ఓకే అయ్యాక డైలాగ్ వెర్షన్ చెప్పి, రత్న పాత్ర కోసం గుర్రపు స్వారీ నేర్చుకోమన్నారు'' అని హీరోయిన్ సప్తమీ గౌడ అన్నారు. నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన చిత్రం 'తమ్ముడు'. వర్ష బొల్లమ్మ, సప్తమీ గౌడ కీలక పాత్రలు పోషించారు. 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 4న విడుదల కానుంది. ఈ సినిమాలో రత్న పాత్ర చేసిన సప్తమీ గౌడ మాట్లాడుతూ– ''తమ్ముడు' సినిమాలో అంబరగొడుగు అనే ఊరిలో ఉండే రత్న అనే అమ్మాయి పాత్ర చేశాను. లయ, నితిన్‌గార్లు కొన్ని పరిస్థితుల్లో అంబరగొడుగుకి వస్తారు. వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమా నటిగా నాకు తెలుగులో తప్పకుండా మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ సినిమాలో నేను, లయ, దిత్య, వర్ష, స్వసిక.. ఇలా మహిళా పాత్రలను బలంగా తెరకెక్కించారు. అందుకే 'తమ్ముడు' చూసే మహిళా ప్రేక్షకులు చాలా సంతోషపడతారు. ప్రస్తుతం తెలుగులో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో సినిమాలు చేస్తున్నాను'' అని తెలిపారు.


అరెరె ప్రేమిస్తున్నా...


● ప్రీతి, సాత్విక్ వర్మ

సాత్విక్ వర్మ, ప్రీతి నేహా జంటగా భాను దర్శకత్వం వహించిన చిత్రం 'ప్రేమిస్తున్నా'. వరలక్ష్మీ పప్పుల సమర్పణలో కనకదుర్గారావు పప్పుల నిర్మించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్, తొలి పాట(అరెరె...) విడుదల వేడుకకి సంగీత దర్శకుడు భీమ్స్, దర్శకులు అశోక్.జి, అనుదీప్ కె.వి, భాను భోగవరపు, పాటల రచయిత కాసర్ల శ్యామ్ అతిథులుగా హాజరయ్యారు. సిద్ధార్థ్ సాలూరి సంగీతం అందించిన 'అరెరె...' పాటని సుద్దాల అశోక్ తేజ రాయగా, అనురాగ్ కులకర్ణి పాడారు. కనక దుర్గారావు పప్పుల మాట్లాడుతూ– ''అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది. కానీ, మా ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ, అనంతమైన ప్రేమ ఉంటుంది'' అన్నారు. ''అందమైన ప్రేమ కథతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం'' అని భాను చెప్పారు.

బడ్జెట్ కాదు... సబ్జెక్ట్ ముఖ్యం గురూ

● వంద సినిమాలు.... పది విజయాలు ● 2025 ప్రథమార్థం సినిమా ఇండస్ట్రీకి నిరాశ


● తండేల్


● హిట్: ది థర్డ్ కేస్

కొత్త సంవత్సరం వచ్చి ఆరు నెలలు పూర్తయింది. చూసిన వాళ్లకు చూసినన్ని అన్నట్లుగా ఈ ఆరు నెలల్లో స్ట్రయిట్ మూవీస్100కి పైగా రిలీజ్ అయ్యాయి. కానీ వందలో హిట్ అంటే పది శాతమే. కోట్లు బడ్జెట్ పెట్టి గ్రాండ్‌గా తీసినంత మాత్రాన వసూళ్లు కూడా గ్రాండ్‌గా ఉంటాయనుకుంటే బాక్సాఫీస్ దగ్గర చతికిలపడ్డట్టే. 'బడ్జెట్ కాదు... సబ్జెక్ట్ ముఖ్యం' అనే పంథాలో సినిమా పరిశ్రమ వెళ్లాల్సిన అవసరం ఉంది. 2025లో హిట్ అయిన చిత్రాలతో పాటు భారీ అంచనాల మధ్య థియేటర్‌కి వచ్చి, నిరాశపరిచిన పెద్ద చిత్రాల గురించి ఓ రౌండప్.

● 2025 సినిమా బాక్సాఫీస్ బోలెడన్ని అంచనాలతో మొదలైంది. జనవరిలో దాదాపు పదిహేను చిత్రాలు విడుదల కాగా... రెండంటే రెండే హిట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సంక్రాంతి పండగకి ముందుగా వచ్చిన చిత్రం రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్'. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో అనిత సమర్పణలో 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలై, అంచనాలను అందుకోలేకపోయింది. ఇక ఆ వెంటనే వచ్చిన బాలకృష్ణ 'డాకు మహారాజ్' సినిమా ఎబౌ యావరేజ్ హిట్‌గా నిలిచింది. బాబీ కొల్లి దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. సంక్రాంతికి మంచి హిట్ అంటే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమానే. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మీనాక్షీ చౌదరి, ఐశ్వర్యా రాజేష్ హీరోయిన్లుగా నటించారు. 'దిల్' రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు. కాగా ఈ సీజన్‌లో 'గేమ్ చేంజర్' రూపంలో నష్టాలు చవి చూసిన 'దిల్' రాజుకి 'సంక్రాంతికి వస్తున్నాం' కాస్త ఊరటనిచ్చింది.

● ఫిబ్రవరిలో దాదాపు పదిహేను సినిమాలు విడుదలైతే, 'తండేల్' సినిమా రూపంలో ఒకే ఒక్క హిట్ దక్కింది. అక్కినేని నాగచైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. శ్రీకాకుళం మత్స్యకారుల్లోని కొందరి జీవితాల్లో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రంతో నాగచైతన్య తొలిసారి వంద కోట్ల క్లబ్‌లో చేరారు.

● మార్చిలో దాదాపు 20 సినిమాలు విడుదల కాగా, రెండు శాతం హిట్ దక్కింది. ఈ హిట్టయిన రెండు సినిమాలూ భారీ బడ్జెట్ కాదు... భారీ స్టార్స్ కూడా లేరు. నూతన తారలు రోషన్, శ్రీదేవి జంటగా, ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన చిత్రం 'కోర్ట్'. హీరో నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పణలో ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిన్న సినిమాగా రిలీజై, సక్సెస్‌పరంగా పెద్ద సినిమా అనిపించుకుంది. కంటెంట్ ఉంటే స్టార్స్, భారీ బడ్జెట్ అవసరం లేదనడానికి 'కోర్ట్' ఓ తాజా ఉదాహరణ. అలాగే హిట్ మూవీ 'మ్యాడ్'కి సీక్వెల్‌గా విడుదలైన 'మ్యాడ్ స్క్వేర్' అంచనాలు అందుకుంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ హీరోలుగా కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ సమర్పణలో హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు.


● మ్యాడ్ స్క్వేర్


● సింగిల్

● ఈ ఏడాది వేసవికి టాలీవుడ్ బాక్సాఫీస్ చల్లబడింది. ఏప్రిల్‌లో రిలీజైన ఏ సినిమా ఆడియన్స్‌తో క్లాప్ కొట్టించలేకపోయింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా 'బొమ్మరిల్లు' భాస్కర్ డైరెక్షన్‌లో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన స్పై యాక్షన్ ఫిల్మ్ 'జాక్' ఫ్లాప్‌గా నిలిచింది. అలాగే ప్రదీప్ మాచిరాజు హీరోగా మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించిన 'అక్కడ అమ్మాయి... ఇక్కడ అబ్బాయి' చిత్రం మెప్పించలేకపోయింది. ఈ చిత్రానికి నితిన్–భరత్ దర్శకులు. ఇదే నెలలో వచ్చిన సూపర్ నేచురల్ హారర్ మూవీ 'ఓదెల 2', కల్యాణ్‌రామ్–విజయశాంతి యాక్షన్ చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఆశించిన ఫలితాన్నివ్వలేదు. దర్శకుడు సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్‌తేజ్ దర్శకత్వంలో డి. మధు, సంపత్ నంది నిర్మించిన చిత్రం 'ఓదెల 2. ఇక ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' చిత్రాన్ని నిర్మించారు. 'కోర్ట్' వంటి సూపర్‌హిట్ తర్వాత ప్రియదర్శి హీరోగా 'సారంగపాణి జాతకం' సినిమా వచ్చింది. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం హిట్ కాలేదు. ఇలా ఏప్రిల్ పూర్తిగా నిరాశపరిచింది.

● మే నెల తొలి రోజే 'హిట్: ది థర్డ్ కేస్'తో ప్రేక్షకులను పలకరించారు నాని. శైలేష్ కొలను దర్శకత్వంలో ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా టైటిల్‌కి తగ్గట్టే హిట్ అయింది. ఇక శ్రీవిష్ణుకి 'సింగిల్' సినిమా రూపంలో మరో సూపర్ హిట్ లభించింది. కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో 'వెన్నెల' కిశోర్ కీలక పాత్రలో మెప్పించారు. అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించారు. హీరోయిన్ సమంత నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. నూతన తారలు నటించిన ఈ చిత్రంలో సమంత అతిథి పాత్ర చేశారు. 'శుభం' ఓ మంచి ప్రయత్నంగా నిలిచిపోయింది. ఇక నవీన్‌చంద్ర 'లెవన్', రాజేంద్రప్రసాద్–అర్చన–రూపేష్–ఆకాంక్షా సింగ్ లీడ్ రోల్‌లో చేసిన 'షష్టిపూర్తి', తమిళ హిట్ ఫిల్మ్ 'గరుడన్' రీమేక్‌గా బెల్లంకొండ సాయిశ్రీనివాస్–నారా రోహిత్– మంచు మనోజ్ నటించిన 'భైరవం' సినిమాలు ప్రేక్షకులను పూర్తిగా మెప్పించే ప్రయత్నంలో తడబడ్డాయి. 'లెవన్' సినిమాకు లోకేశ్ అజ్ల్స్, 'భైరవం'కు విజయ్ కనకమేడల, 'షష్టిపూర్తి'కి పవన్‌ప్రభ దర్శకత్వం వహించారు.

● నార్నే నితిన్ హీరోగా రూపొందిన 'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' జూన్ తొలి వారంలో వచ్చి ఫ్లాప్‌గా నిలిచింది. సతీష్ వేగేశ్న దర్శకత్వంలో చింతపల్లి రామారావు ఈ సినిమాను నిర్మించారు. ఇక జూన్ మూడో వారంలో ధనుష్–నాగార్జున–రష్మికా మందన్నా లీడ్ రోల్స్‌లో నటించిన 'కుబేర' సినిమా భారీ అంచనాల మధ్య థియేటర్స్‌కు వచ్చింది. తెలుగు, తమిళ భాషల్లో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఈ సినిమాను పుస్కూర్ రామ్మోహన్ రావు, సునీల్ నారంగ్ నిర్మించారు. అయితే 'కుబేర' సినిమా తెలుగులో హిట్ టాక్ తెచ్చుకుంది. కానీ తమిళంలో ఆదరణ దక్కలేదు. ఈ చిత్రం విడుదలైన రోజే అనంతిక సనీల్‌కుమార్–హను రెడ్డి–రవితేజ దుగ్గిరాల లీడ్ రోల్స్‌లో నటించిన మీడియమ్ రేంజ్ సినిమా '8 వసంతాలు' అలరించలేకపోయింది. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన చిత్రం ఇది. జూన్ చివర్లో విష్ణు మంచు కలల ప్రాజెక్ట్ 'కన్నప్ప' విడుదలైంది. ప్రభాస్, మోహన్‌బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్, అక్షయ్‌కుమార్, ఆర్. శరత్ కుమార్ వంటి స్టార్స్ ఈ సినిమాలో నటించడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. చాలా గ్యాప్ తర్వాత 'కన్నప్ప' రూపంలో విష్ణు చెంత ఓ మంచి హిట్ చేరింది. ముఖేష్ కుమార్ దర్శకత్వంలో ఎమ్. మోహన్‌బాబు 'కన్నప్ప'ను నిర్మించారు.


● కోర్ట్

ఇలా ఈ ఏడాది ప్రథమార్థం తొమ్మిది హిట్స్‌తో సరిపెట్టుకుంది. 'మంచిని ఆశిద్దాం' అంటారు కాబట్టి ద్వితీయార్థం హిట్స్‌తో కళకళలాడాలని కోరుకుందాం.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
91	24
83,697	25,542

విదేశీ సూచీలు

నాస్‌డాక్	20,246	▲	123
డోజోన్స్	44,548	▲	448
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,785	▲	24
డాక్స్	23,673	▼	236
షాంఘై	3,458	▲	13
నికాయ్	39,986	▼	501

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	85.20	86.22
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	116.30	119.24
€	యూరో	ఎస్‌బీఐ	96.66	102.41
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	58.86	60.40
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	53.79	58.69
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	64.87	69.59
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.91	23.91
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	22.39	24.18
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.06	12.89

జూన్‌లో రూ.1.84 లక్షల కోట్లు
6.2% వృద్ధి

జీఎస్‌టీ వసూళ్లు భళా!

న్యూఢిల్లీ: స్థూల వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు జూన్‌లో రూ. 1.84 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది జూన్‌లో నమోదైన రూ. 1,73,813 కోట్లతో పోలిస్తే ఇది 6.2 శాతం అధికం. ఈ ఏడాది మే నెలలో జీఎస్‌టీ వసూళ్లు రూ. 2.01 లక్షల కోట్లు. ఏప్రిల్‌లో ఇవి రికార్డు స్థాయి గరిష్టమైన రూ. 2.37 లక్షల కోట్లకు ఎగిశాయి. 'నిబంధనల భారాన్ని తగ్గించి, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా సంస్థలకు వ్యాపారాల నిర్వహణను గణనీయంగా మెరుగుపరచేందుకు జీఎస్‌టీ దోహదపడింది. ఈ ప్రస్థానంలో సమాఖ్య స్ఫూర్తిని పెంపొందించేలా రాష్ట్రాలను కూడా సమాన భాగస్వాములుగా చేయడంతో పాటు ఆర్థిక వృద్ధికి శక్తివంతమైన చోదకంగా మారింది' అని జీఎస్‌టీని ప్రవేశపెట్టి ఎనిమిదేళ్లయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ మైక్రో బ్లాగింగ్ సైట్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

జూన్ గణాంకాల ప్రకారం ..

- జూన్‌లో దేశీయ లావాదేవీలపై జీఎస్‌టీ వసూళ్లు 4.6 శాతం పెరిగి రూ. 1.38 లక్షల కోట్లకు, దిగుమతులపై రూ. 11.4 శాతం పెరిగి రూ. 45,690 కోట్లకు చేరాయి.
- స్థూల కేంద్ర జీఎస్‌టీ ఆదాయాలు రూ. 34,558 కోట్లుగా, రాష్ట్ర జీఎస్‌టీ ఆదాయాలు రూ. 43,268 కోట్లుగా, ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ రూ. 93,280 కోట్లుగా, సెస్సుల నుంచి ఆదాయం రూ.13,491 కోట్లుగా నమోదయ్యాయి.
- జూన్‌లో మొత్తం రిఫండ్‌లు 28 శాతం పెరిగి రూ. 25,491 కోట్లకు, నికర జీఎస్‌టీ వసూళ్లు 3.3 శాతం పెరిగి రూ. 1.59 లక్షల కోట్లకు చేరాయి.



ఐదేళ్లలో డబుల్...

- 2024–25లో రూ.22.08 లక్షల కోట్లు
- 2020–21లో ఇవి రూ.11.37 లక్షల కోట్లే
- 150 శాతం పెరిగిన పన్ను చెల్లింపుదారులు

వస్తు సేవల పన్ను రూపంలో (జీఎస్‌టీ) ఆదాయం గత ఐదు ఆర్థిక సంవత్సరాల కాలంలో రెట్టింపైనట్టు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2024–25 ఆర్థిక సంవత్సరం మొత్తం మీద జీఎస్‌టీ రూపంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023–24)లో ఆదాయం రూ.20.18 లక్షల కోట్లతో పోల్చితే 9.4 శాతం పెరిగింది. కాగా, 2017 జూలై 1న తొలిసారిగా ప్రవేశపెట్టినప్పుడు ఆ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల వ్యవధిలో జీఎస్‌టీ వసూళ్లు రూ.7.40 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2020–21 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌టీ ఆదాయం రూ.11.37 లక్షల కోటత్లో పోల్చితే రెట్టింపైంది. 2022–23 సంవత్సరంలో రూ.18.08 లక్షల కోట్లు, 2021–22లో రూ.14.83 లక్షల కోట్ల ఆదాయం వసూలైంది. 2024–25 సంవత్సరంలో నెలవారీ సగటు ఆదాయం రూ.1.84 లక్షల కోట్ల చొప్పున ఉంది. 2023–24లో ఇది 1.68 లక్షల కోట్లుగా ఉంది. 2017 జూలై 1 నుంచి జీఎస్‌టీ అమల్లోకి రాగా, 8 వసంతాలను పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిదేళ్లలో జీఎస్‌టీ కింద పన్ను చెల్లింపుదారులు 65 లక్షల నుంచి 1.51 కోట్లకు పెరిగారు. 17 రకాల స్థానిక పన్నులు, 13 రకాల సెస్సుల స్థానంలో 5 రకాల పన్ను శ్లాబులతో జీఎస్‌టీని తీసుకురావడం తెలిసిందే. 2025 ఏప్రిల్ నెలకు వసూలైన రూ.2.37 లక్షల కోట్లు నెలవారీ అత్యధిక రికార్డుగా ఉంది.

ఆటో 'జోరు'కు బ్రేక్

జూన్‌లో నెమ్మదించిన డిమాండ్

- మారుతీ, హ్యుందాయ్ అమ్మకాల్లో రెండింతల క్షీణత



ముంబై: దేశీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడంతో జూన్‌లో వాహన విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. దిగ్గజ కంపెనీలైన మారుతీ సుజుకీ, హ్యుందాయ్ మోటార్స్, టాటా మోటార్స్ అమ్మకాల్లో రెండంకెల క్షీణత నమోదైంది. అయితే డీలర్లకు సరఫరా పెరగడంతో మహీంద్రా–మహీంద్రా అమ్మకాలు ఏకంగా 18% పెరిగాయి. మారుతీ సుజుకీ దేశీయంగా జూన్‌లో 1,18,906 ప్యాసింజర్ వాహనాలు విక్రయించింది. గత ఏడాది జూన్‌లో అమ్ముడైన 1,37,160 వాహనాలతో పోలిస్తే 13% తక్కువ. ''చిన్న కార్ల విభాగంలో అమ్మకాలు అనూహ్యంగా తగ్గడంతో మొత్తం ప్యాసింజర్ వాహన విక్రయాల్లో క్షీణత నమోదైంది. చరిత్రాత్మకంగా జీడీపీ వృద్ధికి కార్ల అమ్మకాలు 1.5% అధికంగా ఉంటాయి. ఇప్పుడు జీడీపీ 6.5% నమోదైనప్పటికీ.. కార్ల అమ్మకాలు నెమ్మదించాయి. చిన్న కార్ల అమ్మకాల్లో వృద్ధి లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. కొనుగోలు సామర్థ్యం సన్నగిల్లింది అనేందుకు ఇది సంకేతం'' అని మారుతీ సుజుకీ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతీ తెలిపారు.

జూన్‌లో వాహన కంపెనీల దేశీ విక్రయాలు

కంపెనీ	2025	2024	వృద్ధి/క్షీణత
మారుతీ	1,18,906	1,37,160	(–)13%
హ్యుందాయ్	44,024	50,103	(–)12%
ఎంఅండ్‌ఎం	47,306	40,022	18%
టాటా మోటార్స్	37,083	43,524	(–)15%
టయోటా కిర్లోస్కర్	26,453	23,959	10%
ఎంజీ మోటార్స్	5,829	4,816	21%
హోండా కార్స్	5,124	4,618	11%
ద్విచక్ర వాహనాలు			
హీరోమోటోకార్ప్	5,25,136	4,91,416	7%
హెచ్ఎంఎస్ఐ	3,88,812	4,82,597	(–)19%
బజాజ్ ఆటో	1,88,460	2,16,451	(–)13%
టీవీఎస్ మోటార్స్	2,81,012	2,55,734	10%
రాయల్ ఎన్‌ఫీల్డ్	76,957	66,117	16%

పసిడికి కొనుగోళ్ల కళ

- ఒకే రోజు రూ.1,200 పెరుగుదల
- ఢిల్లీలో 10 గ్రాములకు రూ.98,600
- రూ.2,000 ఎగసిన వెండి



న్యూఢిల్లీ: పసిడి ధరల్లో ఏడు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ నుంచి బలమైన సానుకూలతల అండతో స్టాకిస్టులు కొనుగోళ్లకు దిగడంతో పసిడి మంగళవారం ఒక్క రోజే రూ.1,200 లాభపడింది. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం రూ.98,670కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత బంగారం సైతం 10 గ్రాములకు రూ.1,100 పెరిగి రూ.98,150 స్థాయిని తాకింది. వెండి సైతం కిలోకి రూ.2,000 లాభపడి రూ.1,04,800కు చేరుకుంది. డాలర్ బలహీనత కొనసాగుతుందన్న అంచనాల నేపథ్యంలో సురక్షిత సాధనమైన బంగారానికి డిమాండ్ ఏర్పడినట్టు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది తెలిపారు. అమెరికా ఆర్థిక గణాంకాలపై అంచనాలతో ఈ వారం పసిడి పట్ల సెంటిమెంట్ సానుకూలంగా ఉండొచ్చని అంచనా వేశారు. మరోవైపు అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం 3,362 డాలర్ల స్థాయికి పుంజుకుంది. ''డాలర్ బలహీనపడడం, అమెరికా ద్రవ్యలోటు విస్తరణపై ఆందోళనలతో.. ట్రంప్ ప్రతిపాదిత పన్ను తగ్గింపుల బిల్లుపై మార్కెట్లు దృష్టిపెట్టాయి. దీంతో బంగారం ఆకర్షణీయంగా మారింది''అని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు.

సూచీలకు స్వల్ప లాభాలు

- రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్ల దన్ను
- పరిమిత శ్రేణిలో ట్రేడింగ్



ముంబై: పరిమిత శ్రేణిలో కదలాడిన స్టాక్ సూచీలు మంగళవారం స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. అధిక వెయిటేజీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు(0.50%), రిలయన్స్ ఇండస్ట్రీస్(2%) రాణించి సూచీలకు అండగా నిలిచాయి. సెన్సెక్స్ 91 పాయింట్లు పెరిగి 83,697 వద్ద, నిఫ్టీ 24 పాయింట్లు బలపడి 25,542 వద్ద నిలిచింది. ఉదయం ఫ్లాటుగా మొదలైన సూచీలు ట్రేడింగ్ ప్రారంభంలోనే ఓ మోస్తారు లాభాలు ఆర్జించాయి. సెన్సెక్స్ 268 పాయింట్లు పెరిగి 83,874 వద్ద, నిఫ్టీ 76 పాయింట్లు బలపడి 25,593 వద్ద ఇంట్రాడే గరిష్టాలు తాకాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాలపై విధించిన 90 రోజుల టారిఫ్ గడువు దగ్గర పడుతుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. డాలర్ మారకంలో రూపాయి విలువ 17 పైసలు బలపడి 85.59 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. రంగాలవారీగా బీఎస్‌ఈ ఇండెక్సుల్లో టెలికమ్యూనికేషన్ 0.5%, ఇంధన 0.5%, కన్జూమర్ డ్యూరబుల్స్ 0.4%, మెటల్ సూచీ 0.3% పెరిగాయి.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

ఎస్‌బీఐ కస్టమర్లకు డిజిటల్ దన్ను!	లిస్టింగ్ స్ట్రీట్.. 3 ఓకే.. 1 డీలా

14 నెలల గరిష్టానికి 'తయారీ'

- జూన్‌లో పీఎంఐ 58.4గా నమోదు



న్యూఢిల్లీ: తయారీ రంగం జూన్‌లో బలమైన పనితీరు చూపించింది. ఈ రంగంలో పనితీరును తెలియజేసే హెచ్ఎస్‌బీసీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) జూన్ నెలలో 58.4 పాయింట్లుగా నమోదైంది. మే నెలలో ఇది 57.6గా ఉంది. డిమాండ్ బలంగా ఉండడంతోపాటు కొత్త ఎగుమతి ఆర్డర్లు రావడం ఉత్పత్తి విస్తరణకు, ఉపాధి కల్పనకు దారితీసినట్టు హెచ్ఎస్‌బీసీ భారత ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. తయారీ రంగంలో విస్తరణ ఏడాది కాలంలోనే గరిష్టంగా ఉన్నట్టు చెప్పారు. కంపెనీల నిల్వలు తగ్గుతున్నట్టు పేర్కొన్నారు. మార్కెటింగ్ చర్యలకుతోడు, ఎగుమతులు పెరగడం ఇందుకు అనుకూలించినట్టు హెచ్ఎస్‌బీసీ ఇండియా ప్యానెల్ సభ్యులు అభిప్రాయపడ్డారు. బలమైన అమ్మకాలు తయారీ కంపెనీల్లో నియామకాల పెరుగుదలకు దారితీసినట్టు, రికార్డు స్థాయిలో ఉపాధి కల్పనకు దోహదపడినట్టు పేర్కొన్నారు. పీఎంఐ సూచీ 50 పాయింట్లకు పైన ఉంటే విస్తరణగాను, ఆ దిగువన నమోదైతే తగ్గినట్టుగాను పరిగణిస్తారు.

పింఛన్ కోసం వెళ్లి గాయపడిన వృద్ధుడు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బరాయుడు

రొద్దం: ప్రభుత్వం అందజేసే సామాజిక భద్రత పింఛన్ కోసం వెళ్లిన శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండల కేంద్రానికి చెందిన సుబ్బరాయుడు కిందపడి గాయపడ్డాడు. ఇతను రొద్దంలోని కెనరా బ్యాంకు వెనుక భాగంలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఇంటి వద్దకు పింఛన్ పంపిణీ సిబ్బంది రాలేదు. దీంతో ప్రభుత్వాస్పత్రి మార్గంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నారని తెలుసుకుని అక్కడికి నడుచుకుంటూ బయలుదేరాడు. మార్గం మధ్యలో అదుపుతప్పి సిమెంటు రోడ్డుపై కింద పడ్డాడు. తలకు లోతైన గాయమైంది. కుటుంబ సభ్యులు స్థానిక పీహెచ్‌సీకి తీసుకెళ్లి చికిత్స చేయించారు.



విశాఖలో తన ఇంటి వద్ద పింఛన్లు అందిస్తున్న జనసేన వార్డు అధ్యక్షుడు



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ విద్యాధరపురంలో పెన్షన్ల కోసం అవ్వల పడిగాపులు



అనకాపల్లి జిల్లా ఉగ్గినపాలెం వీధిలో ఇస్తున్న పింఛన్లు

'అవ్వ'స్థలపాలు..!

పింఛన్ల కోసం అవ్వాతాతలు అవస్థలపాలవుతున్నారు. గత ప్రభుత్వంలో వేకువనే ఇంటి వద్దకే వచ్చి వలంటీర్లు పెన్షన్ సొమ్ములు అందిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వృద్ధులను సచివాలయ సిబ్బంది నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఫలితంగా లబ్ధిదారులు పెన్షన్ల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. మంగళవారం జోరువానలోనూ అవ్వాతాతలు పెన్షన్ కోసం పడిగాపులు పడ్డారు. విశాఖపట్నంలోని జీవీఎంసీ 61వ వార్డులో జనసేన వార్డు అధ్యక్షుడు దుంగ దేవన్‌రాజ్ తన ఇంటి వద్దకే వృద్ధులను రప్పించుకుని పింఛన్లు ఇచ్చారు. వర్షం పడుతున్నా.. వృద్ధులని కూడా జాలి చూపలేదు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ ఇవే దృశ్యాలు దర్శనమిచ్చాయి. – మల్కాపురం(విశాఖ జిల్లా)/సాక్షి నెట్‌వర్క్



కర్నూలు బుధవారపేటలో ఒకచోటకు పిలిపించి పింఛన్లు అందిస్తున్న ఉద్యోగిని



విజయవాడలో పెన్షన్ల కోసం రోడ్డు పక్కన వృద్ధుల ఎదురుచూపులు

'ప్రతి నెలా 1న జీతాలు' మూన్నాళ్ల ముచ్చటే..!

మంగళవారం ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పింఛన్ పడలేదు

సాక్షి, అమరావతి: ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ ఠంచనుగా ప్రతి నెలా 1వ తేదీన ఇస్తామన్న కూటమి ప్రభుత్వ హామీ ఒక్క నెల ముచ్చటగానే మిగిలిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలి నెల మాత్రమే 1వ తేదీన జీతాలు, పింఛన్లు ఇచ్చింది. ఆ తరువాత నుంచి ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. మంగళవారం రాష్ట్ర సచివాలయ ఉద్యోగులతో సహా ఏ ప్రభుత్వ ఉద్యోగికి జీతాలు, పెన్షనర్లకు పింఛను పడలేదని ఉద్యోగ వర్గాలు తెలిపాయి. తక్కువ జీతాలతో పనిచేసే హోంగార్డులు, వీఆర్‌ఏలకు కూడా 1న జీతాలు ఇవ్వడం లేదు. ఒక్కో నెలలో 5, 6 తేదీలు వచ్చినా జీతాలు ఇవ్వడం లేదని, కూటమి హామీ ఒక నెలకే పరిమితమైందని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఏడుగురు నిందితులకు రిమాండ్ పొడిగింపు

సాక్షి, అమరావతి: మద్యం అక్రమ కేసులో ఏడుగురి రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఈ నెల 15 వరకు పొడిగించింది. విజయవాడ జిల్లా జైలులో ఉన్న ఏడుగురు నిందితులను వర్చువల్ విధానంలో న్యాయస్థానంలో మంగళవారం ప్రవేశపెట్టగా రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

వైఎస్ జగన్ భద్రతకు ▸ ప్రభుత్వం తిలోదకాలు

జెడ్‌ప్లస్ భద్రత ఉన్నా తగిన రక్షణ ఏర్పాట్లు చేయడం లేదు

- ప్రభుత్వ నిర్లక్ష్యంతో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి
- ప్రజలను నియంత్రించేందుకు రోప్ పార్టీని ఏర్పాటు చేయడం లేదు
- జెడ్‌ప్లస్ ఉన్నవారికి కల్పించే భద్రతా ఏర్పాట్లను చేసేలా ఆదేశాలివ్వండి
- నెల్లూరులో తాత్కాలిక హెలిప్యాడ్ ఏర్పాటుకు సైతం ఆదేశించండి
- హైకోర్టుకు నివేదించిన సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్య శ్రీరామ్
- తాత్కాలిక హెలిప్యాడ్‌కు అభ్యంతరం లేదు.. వైఎస్ జగన్‌కు జెడ్‌ప్లస్ భద్రత ఇస్తున్నాం
- ప్రత్యేకంగా రోప్ పార్టీ అవసరం లేదు.. అన్ని వివరాలను కోర్టు ముందుంచుతాం
- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది యతీంద్రదేవ్
- తదుపరి విచారణ నేటికి వాయిదా



సాక్షి, అమరావతి: మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జెడ్ ప్లస్ భద్రత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తగిన రక్షణ ఏర్పాట్లు చేయడం లేదని సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్య శ్రీరామ్ హైకోర్టుకు నివేదించారు. నిర్దేశిత విధి విధానాలు వేటినీ పోలీసులు పాటించడం లేదని పేర్కొన్నారు. ప్రజలను నియంత్రించేందుకు రోప్ పార్టీని ఏర్పాటు చేయడం లేదన్నారు. వైఎస్ జగన్ పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా అవాంఛనీయ ఘటనలకు ప్రభుత్వం, పోలీసులే ఆస్కారం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3న వైఎస్ జగన్ నెల్లూరు వెళ్తున్నారని, అక్కడ తగిన భద్రత ఏర్పాట్లు చేసేలా ఆదేశాలివ్వాలని కోర్టును కోరారు. హెలిప్యాడ్ విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని వివరించారు. కాగా, ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు... నెల్లూరు పర్యటన సందర్భంగా వైఎస్ జగన్‌కు కల్పించనున్న భద్రతకు సంబంధించిన వివరాలను తమ ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అత్యవసర పిటిషన్ దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ

వైఎస్ జగన్ ఈ నెల 3న నెల్లూరు పర్యటనకు వస్తున్న సందర్భంగా తాత్కాలిక హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి హైకోర్టులో మంగళవారం అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ హరినాథ్ విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపించారు. నెల్లూరు జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించేందుకు వైఎస్ జగన్ వెళ్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో హెలిప్యాడ్‌ల కోసం రెండు స్థలాలను సూచిస్తూ జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) యతీంద్రదేవ్ వాదనలు వినిపిస్తూ, నెల్లూరు జిల్లా జైలు సమీపంలో హెలిప్యాడ్ సిద్ధం చేసుకునేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ విషయాన్ని పిటిషనర్లకు చెప్పామన్నారు. వైఎస్ జగన్‌కు జెడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. కాబట్టి ప్రత్యేకంగా రోప్ పార్టీ అవసరం లేదన్నారు. న్యాయమూర్తి స్పందిస్తూ, ప్రజలను నియంత్రించేందుకు రోప్ పార్టీ ఏర్పాటు చేస్తే నష్టం ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్ ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల సందర్భంగా రోప్ పార్టీని తాను చూశానని తెలిపారు. యతీంద్రదేవ్ స్పందిస్తూ, వైఎస్ జగన్‌కు కల్పిస్తున్న భద్రత విషయంలో పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచుతామని.. విచారణను బుధవారానికి వాయిదా వేయాలని కోరారు.

వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన తాత్కాలికంగా వాయిదా

- చివరి నిమిషం వరకు అనుమతి ఇవ్వకుండా నాన్చిన ప్రభుత్వం
- కూటమి కుట్రల అమలులో పోలీసులు, అధికారులు
- మండిపడిన వైఎస్సార్‌సీపీ నాయకులు

వెంకటాచలం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన తాత్కాలికంగా వాయిదా పడిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే... వాటిని పోలీసులు, అధికారులు అమలు చేస్తున్నారని ఆరోపించారు. వెంకటాచలం మండలం చెముడుగుంటలోని నెల్లూరు సెంట్రల్ జైలు సమీపంలో పోలీసులు సూచించిన హెలిప్యాడ్ స్థలాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు రూరల్, ఉదయగిరి సమన్వయకర్తలు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత తదితరులు మంగళవారం పరిశీలించారు. కూటమి ప్రభుత్వం మోపిన అక్రమ కేసుల్లో.. కాకాణి గోవర్ధన్‌రెడ్డి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో ములాఖత్ కోసం వైఎస్ జగన్ పర్యటనను ఖరారు చేస్తే పది రోజుల నుంచి కూటమి ప్రభుత్వం, పోలీసులు అంగీకరించడం లేదని తెలిపారు. చివరగా సెంట్రల్ జైలు సమీపంలో ముళ్ల పొదలు, హైటెన్షన్ విద్యుత్తు వైర్లు ఉన్న ప్రాంతంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం సరికాదన్నారు. అక్కడ రోడ్డు వేయాలన్నా, రెండు, మూడు రోజులు పడుతుందని, హెలికాప్టర్‌కు తిరిగి ఇంధనం నింపాలన్నా రేణిగుంట వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. వేలాదిగా తరలివచ్చే వైఎస్ జగన్ అభిమానులను దృష్టిలో ఉంచుకుని అధికారులు భద్రత కల్పించడం లేదని తెలిపారు. ప్రాంతం, సాంకేతికంగా సమస్యలు ఉన్నట్లు పార్టీ నాయకత్వానికి తెలియజేశామని చెప్పారు. దీంతో తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన తేదీని మళ్లీ నిర్ణయిస్తామని తెలిపారు.

మంగళ వారం.. అప్పు వారం



తాజాగా మరో రూ.2 వేల కోట్లు

సుపరిపాలనలో కాదు... అప్పుల పాలనలో తొలి అడుగు

- చంద్రబాబు రుణ ప్రగతి ఇప్పటికి రూ.1.70 లక్షల కోట్లు
- ఏడాదిలోనే ఇంత భారీఎత్తున అప్పు చేయడంలో రికార్డు
- సంవత్సరంలోనే బడ్జెట్ రుణాలు రూ.1,20,102 కోట్లు
- బడ్జెట్ బయట చేసినవి మరో రూ.50,410 కోట్లు
- మొత్తం కలిపి రూ.1,70,512 కోట్లు
- ఇంత చేసినా సూపర్ సిక్స్ అమలు లేదు, మూల ధన వ్యయం లేదు
- అప్పు చేయకుండా సంపద సృష్టిస్తానంటూ ఎన్నికల ముందు గొప్పలు
- నేడు కేవలం రుణాలు తేవడమే లక్ష్యంగా పరిపాలన

తొలి అడుగు" అంటూ ఇటీవల తమ ప్రభుత్వానికి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి పెద్దలు సంబరాలు నిర్వహించారు. కానీ, దీనికి విరుద్ధంగా 'అప్పుల పాలనలో తొలి అడుగు' అన్నట్లుగా సాగుతోంది చంద్రబాబు సర్కారు తీరు. మంగళవారం మరో రూ.2 వేల కోట్లు అప్పు చేసింది. ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేయడం ద్వారా ఆర్‌బీఐ... 6.80 శాతం నుంచి 7 శాతం వడ్డీకి ఈ మొత్తం రుణం సమీకరించింది. ఈ అప్పుతో బడ్జెట్ అప్పులే ఏకంగా రూ.1,20,102 కోట్లకు చేరాయి. అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే ఏ ప్రభుత్వమూ చేయనన్ని అప్పులు తెచ్చి చరిత్రలోకి ఎక్కింది. రికార్డులు సృష్టించింది. తాజా రుణంతో చంద్రబాబు ప్రభుత్వం బడ్జెట్ లోపల, బడ్జెట్ బయట చేసిన అప్పులు రూ.1,70,512 కోట్లకు చేరాయి. సాక్షి, అమరావతి

▲ బడ్జెట్ లోపలే కాకుండా బడ్జెట్ బయట ఎడాపెడా అప్పులు చేయడంలో చంద్రబాబు ఆరితేరిపోయారు. వివిధ కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వ గ్యారెంటీతో రూ.19,410 కోట్లు తెచ్చారు. మరోపక్క రాజధాని అమరావతి పేరిట ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, జర్మనీ సంస్థ, హడ్కో నుంచి ఏకంగా రూ.31 వేల కోట్లు అప్పు చేస్తోంది. రాజధాని అప్పులకు చంద్రబాబు సర్కారు ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

▲ ఇంత పెద్దఎత్తున అప్పు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలపై భారం మోపారు తప్ప... ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీలు, ఇతర హామీలను మాత్రం అమలు చేయలేదు. ఆస్తుల కల్పనకు గాని సంక్షేమానికి గాని పైసా వ్యయం చేయలేదు.

▲ సంపద సృష్టించడం దేవుడెరుగు...! అదనంగా ప్రజలపై అప్పులు మోపుతున్నారు. ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ఏమైనా చేసిందీ అంటే భారీగా అప్పులు తప్ప ఏమీ లేవని స్పష్టమవుతోంది.

▲ ఏపీఎండీసీకి చెందిన 436 గనుల లీజు విలువను రూ.1.91 లక్షల కోట్లుగా చూపించి ప్రైవేట్ బాండ్లు జారీ ద్వారా రూ.9 వేల కోట్లు అప్పు చేసింది. ఇందుకోసం ప్రైవేట్ వ్యక్తులకు ఖజానాను తాకట్టు పెట్టి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడింది.

▲ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం, ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడి అప్పులు చేసినప్పటికీ ఎల్లో మీడియాతో పాటు చంద్రబాబు బృందం గగ్గోలు పెట్టారు. ఎక్కువ అప్పులు చేస్తున్నారని, రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని దుష్ప్రచారం సాగించారు. ఇప్పుడు బడ్జెట్ లోపల, బడ్జెట్ బయట చంద్రబాబు భారీగా అప్పులు చేస్తున్నా ప్రజలకు ఎల్లో మీడియా వాస్తవాలను తెలియజేయడం లేదు.

బడ్జెట్ అప్పు	రూ.కోట్లలో
ఈ ఏడాది మార్చి వరకు కాగ్ గణాంకాల మేరకు అప్పు	81,597
ఏప్రిల్, మే	22,505
జూన్	14,000
జూలై 1వ తేదీ వరకు	2,000
మొత్తం	1,20,102

బడ్జెటేతర రుణం	రూ.కోట్లలో
పౌరసరఫరాల సంస్థ	2000
మార్క్‌ఫెడ్	6,700
ఏపీఐఐసీ	1000
ఏపీఎండీసీ	9,000
ఏపీ.పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్	710
మొత్తం	19,410

రాజధాని అప్పులు	రూ.కోట్లలో
ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు	15,000
హడ్కో	11,000
జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యు సంస్థ	5,000
మొత్తం	31,000

క్లుప్తంగా...

ఎండీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (ఎండీఎస్) 2025-26 కన్వీనర్ కోటా ప్రవేశాల కోసం మంగళవారం ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ (ఎండీఎస్)-2025 అర్హత సాధించిన అభ్యర్థులు బుధవారం నుంచి ఈ నెల 6వ తేదీ రాత్రి తొమ్మిది గంటల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఆలస్య రుసుముతో 7, 8వ తేదీల్లో దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించారు. వివరాల కోసం అభ్యర్థులు https:// drntr.uhsap.in ను సందర్శించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లైతే 9000780707, 8008250842 నంబర్‌లలో సంప్రదించాలని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు.

సీపెట్ కోర్సుల్లో దరఖాస్తులకు ఆహ్వానం

గన్నవరం రూరల్: కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలో ఉన్న సీపెట్ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ టెక్నాలజీ) డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ సీహెచ్. శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన వారికి మూడేళ్ల వ్యవధి గల డిప్లొమా ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సుల్లో అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రాంగణంలోనే విద్యార్థినీ, విద్యార్థులకు హాస్టల్ వసతి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కలదని, జూలై 10లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9398535697లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు ఎస్ఏ ఫిజిక్స్, సోషల్ స్టడీస్ 'కీ' విడుదల



సాక్షి, అమరావతి: గత నెల 9న నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, 16, 17 తేదీల్లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ సబ్జెక్టుల 'ప్రాథమిక కీ' బుధవారం https:// apdsc.apcfss.in వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నట్లు డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే, రెస్పాన్స్ షీట్లు అభ్యర్థుల లాగిన్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు 'ప్రాథమిక కీ'పై తమ అభ్యంతరాలను డీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 8వ తేదీలోగా తెలియజేయాలని సూచించారు.

4 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

షెడ్యూల్ విడుదల చేసిన సాంకేతిక విద్యా మండలి డైరెక్టర్ గణేష్ కుమార్

సాక్షి, అమరావతి: ఏపీ ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను మంగళవారం సాంకేతిక విద్యా మండలి డైరెక్టర్, కౌన్సెలింగ్ కన్వీనర్ గణేష్ కుమార్ విడుదల చేశారు. ఈ నెల 4 నుంచి 8 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు అవకాశం కల్పించారు. 4 నుంచి 9 వరకు ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాల తనిఖీ,, 7 నుంచి 10 వరకు ఐచ్ఛికాల ఎంపిక, 11న ఐచ్ఛికాల్లో మార్పు చేసుకోవచ్చని సూచించారు. 13న సీట్లను కేటాయించనున్నట్లు వివరించారు. సీట్లు పొందిన విద్యార్థులు 14 నుంచి 17వ తేదీలోగా కళాశాలల్లో స్వయంగా రిపోర్టు చేయాలన్నారు. 14 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. ఈసెట్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

10 న పేరెంట్-టీచర్స్ సమావేశం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో ఈనెల 10వ తేదీన 'మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం 2.0' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 5న నిర్వహించాలని తలపెట్టినా చాలామంది విద్యార్థులకు తల్లికి వందనం అందకపోవడం, వారు ప్రశ్నించే అవకాశం ఉండడంతో వాయిదా వేశారు.

రాష్ట్రంలో 2 లక్షలకుపైగా ఇంజినీరింగ్ సీట్లు

ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 1,85,734 సీట్లు

- 11 గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లో మరో 13వేల సీట్లు
- ఐదు డీమ్డ్ వర్సిటీల్లో మరో 10వేలకుపైగా..
- 225 ప్రైవేటు, 18 ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు
- వీటిలో కంప్యూటర్ సైన్స్ సీట్లు 1,02,614
- ఆ తర్వాత అత్యధికంగా ఈసీఈలో 32,330 సీట్లు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఇంజినీరింగ్ డిగ్రీ సీట్లు గణనీయంగా పెరిగాయి. రికార్డు స్థాయిలో 2 లక్షలకు పైగా ఇంజినీరింగ్ కోర్సుల సీట్లు అందుబాటులోకి వచ్చాయి. గత నెల 30 నాటికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు ప్రైవేటు, డీమ్డ్ వర్సిటీల్లో కోర్సుల సీట్ల అనుమతులు ప్రక్రియను పూర్తి చేసింది. మంగళవారం ఏపీ సాంకేతిక విద్యామండలి (2025-26 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ అనుమతించిన సీట్ల వివరాలను) వెల్లడించింది. వీటిలో 243 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో మొత్తం 1,85,734 సీట్లు అందుబాటులో ఉండగా.. ఒక్క కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లోనే 1,02,614 సీట్లు ఉండటం విశేషం. ఆ తర్వాత ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్‌లో 32,330 సీట్లు ఉన్నాయి. ఇక 11 గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ వంటి ప్రైవేటు వర్సిటీల్లో 13 వేల సీట్లు, డీమ్డ్ వర్సిటీల్లో మరో 10 వేలకుపైగా సీట్లు ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే రెండు ప్రభుత్వ కళాశాలలు పెరగ్గా.. ఐదు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు తగ్గాయి. మొత్తం 2024-25లో 245 కళాశాలలు ఉంటే ఇప్పుడు 243 కళాశాలలు మాత్రం ఇంజినీరింగ్ కోర్సులను అందించనున్నాయి.

కన్వీనర్ కోటాలో 70 శాతం భర్తీ

1,85,734 సీట్లలో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో ప్రభుత్వం భర్తీ చేయనుంది. గ్రీన్, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 70 శాతం, 35శాతం ప్రాతిపదికన సీట్లను కన్వీనర్ కోటాలో కేటాయిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఆచార్య నాగార్జున వర్సిటీలో కొత్తగా సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్ కోర్సుల్లో 60 సీట్ల చొప్పున 180 సీట్లు, ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో వీఎల్ఎస్ఐ ఇంజినీరింగ్, క్వాంటం కంప్యూటింగ్‌లో 60 సీట్ల చొప్పున 120 సీట్లు, కృష్ణా యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్ కోర్సుల్లో 60 సీట్లు కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా రెండు కళాశాలలు ఇంజినీరింగ్ విద్యను అందించేందుకు అనుమతులు పొందాయి. ఇందులో ప్రకాశం జిల్లాలోని ఏడుగుండ్లపాడులో శ్రీహర్షిణి ఇంజినీరింగ్ కాలేజీలో 360 సీట్లు, కృష్ణా జిల్లాలోని అక్కినేని నాగేశ్వరరావు ఇంజినీరింగ్ కాలేజీలో 240 సీట్లు కొత్తగా చేరాయి. మొత్తంగా ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీల్లో 360 సీట్లు, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 19,974 సీట్లు పెరిగాయి.

ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో కోర్సుల వారీగా సీట్లు సంఖ్య ఇలా..

కోర్సు	ప్రభుత్వ	ప్రైవేటు
కంప్యూటర్ సైన్స్	1,340	1,01,274
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ	180	6,180
సివిల్ ఇంజినీరింగ్	740	7,440
మెకానికల్ ఇంజినీరింగ్	920	8,895
ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్	740	10,155
ఎలక్ట్రానిక్స్, కమ్యునికేషన్ ఇంజినీరింగ్	1,130	31,200
ఇతర కోర్సులు	1,350	14,190
మొత్తం	6,400	1,79,334

కళాశాలల వారీగా సీట్ల సంఖ్య ఇలా..

కళాశాలల సంఖ్య	సీట్ల	సంఖ్య
ప్రభుత్వ కళాశాలలు	18	6,400
ప్రైవేటు కళాశాలలు	225	1,79,334
గ్రీన్, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీలు	11	13,062

ఉమ్మడి జిల్లాల వారీగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ఇంజినీరింగ్ సీట్లు ఇలా..


జిల్లా	ప్రభుత్వ సీట్లు (కళాశాలలు)	ప్రైవేటు సీట్లు (కళాశాలలు)
అనంతపురం	960 (2)	6,780 (11)
చిత్తూరు	1,080 (3)	22,635 (21)
తూర్పు గోదావరి	520 (2)	16,140 (24)
గుంటూరు	780 (2)	29,460 (34)
కృష్ణా	240 (1)	21,045 (29)
కర్నూలు	360 (1)	9,870 (12)
నెల్లూరు	0	12,804 (13)
ప్రకాశం	0	10,680 (15)
శ్రీకాకుళం	180 (1)	3,690 (4)
విశాఖపట్నం	1,020 (2)	19,440 (22)
విజయనగరం	360 (1)	6,420 (9)
పశ్చిమ గోదావరి	0	12,990 (14)
వైఎస్సార్ కడప	900 (3)	7,380 (17)



మరోసారి రాజధానికి భూ సమీకరణ

- 11 గ్రామాల్లో 44,676.64 ఎకరాల సమీకరణ
- గతంలోనే 29 గ్రామాల్లో 29,442 మంది రైతుల నుంచి 34,823.12 ఎకరాలు సమీకరించిన టీడీపీ సర్కారు
- రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వగా ప్రభుత్వానికి 8,250 ఎకరాలు మిగులుతుందంటూ 2016 నుంచి చెబుతూ వచ్చిన సీఎం చంద్రబాబు
- తాజాగా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం పది వేల ఎకరాల భూమి అవసరమని కూటమి సర్కారు వెల్లడి

ల్యాండ్ పూలింగ్ స్కీం 2025 నోటిఫికేషన్ జారీ



సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో మరోసారి భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఈమేరకు ల్యాండ్ పూలింగ్ స్కీం 2025 విధి విధానాలను జారీ చేస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ల్యాండ్ పూలింగ్ స్కీం 2025 కింద రాజధానికి సమీపంలో ఉన్న 11 గ్రామాల్లో సుమారు 44,676.64 ఎకరాలను సమీకరిస్తుంది. ఇప్పటికే రాజధాని కోసం 2015లో తుళ్లూరు, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధిలోని 29 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్(భూసమీకరణ) ద్వారా 29,442 మంది రైతుల నుంచి 34,823.12 ఎకరాలు సమీకరించిన విషయం తెలిసిందే. మరో 18,924.88 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములు కలిపి మొత్తం 53,748 ఎకరాల్లో (217చదరపు కిలోమీటర్లు) రాజధాని నిర్మాణం

చేపట్టనున్నట్లు గతంలో పేర్కొంది. మౌలిక సదుపాయాల కల్పన, రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వగా ప్రభుత్వానికి 8,250 ఎకరాల భూమి మిగులుందని.. దాన్ని విక్రయించగా వచ్చే ఆదాయంతోనే రాజధానిని నిర్మించుకోవచ్చని.. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అమరావతి అంటూ సీఎం చంద్రబాబు, పురపాలక శాఖ మంత్రి నారాయణ 2015 నుంచి పదే పదే చెబుతూ వచ్చారు. ఇప్పుడు స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే రాజధానిలో భూముల విలువ పెరుగుతుందని.. కానీ ఆ ప్రాజెక్టులు రావాలంటే ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిపోర్టు, స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని వారు చెబుతున్నారు. వాటి కోసం పది వేల ఎకరాలు అవసరమని, అంత భూమి ప్రభుత్వానికి అందుబాటులోకి రావాలంటే 44,676.64 ఎకరాలు సమీకరించాలని అంటున్నారు. 2015లో భూములిచ్చిన తమకే ఇంతవరకూ అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వకుండా మళ్లీ భూ సమీకరణకు ప్రభుత్వం సిద్ధం కావడంపై రైతులు మండిపడుతున్నారు.

రైతులకు ఆశ చూపుతున్న వివీ..

▲ భూములిచ్చిన రైతులకు తొలి ఏడాది మెట్ట భూమికి ఎకరానికి రూ.30 వేలు, మాగాణి భూమికి ఎకరానికి రూ.50 వేలు కౌలు ఇస్తారు. ఏటా కౌలు ఎకరానికి మెట్టకు రూ.3 వేలు, మాగాణికి రూ.5 వేల చొప్పున పెంచుతారు.

▲ నిమ్మ, సపోటా, జామ తదితర ఉద్యానపంటల రైతులకు అదనంగా రూ.లక్ష ఇస్తారు.

▲ పదేళ్లపాటు రైతు కూలీలకు నెలకు రూ.5 వేల చొప్పున పెన్షన్‌గా ఇస్తారు.

▲ ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల చొప్పున రుణమాఫీ చేస్తారు.

▲ పూలింగ్ కింద భూమి ఇచ్చే రైతులకు..పట్టా భూమి, మెట్ట భూమి ఎకరానికిగానూ అభివృద్ధి చేసిన వెయ్యి గజాల ఇంటి స్థలం, 250 గజాల వాణిజ్య స్థలాలను ప్లాట్లుగా ఇస్తారు. మాగాణి భూమికైతే ఎకరానికిగానూ అభివృద్ధి చేసిన వెయ్యి గజాల ఇంటి స్థలం, 450 గజాల వాణిజ్య స్థలాలను ప్లాట్లుగా ఇస్తారు. అసైన్డ్ భూమికి కూడా ఇదే తరహాలో ప్రయోజనాలు కల్పిస్తారు.

ఏపీ పీసెట్ ఫలితాలు విడుదల



ఏపీ పీసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఆచార్య కె. గంగాధరరావు, ఆచార్య పీపీఎస్ పాల్ కుమార్


ఏఎన్‌యూ: రాష్ట్రవ్యాప్తంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఇటీవల నిర్వహించిన ఏపీపీసెట్ (ఆంధ్ర ప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలను మంగళవారం పీ-సెట్ ఛైర్మన్, ఏఎన్‌యూ వీసీ ఆచార్య కె.గంగాధరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా పీ-సెట్ కన్వీనర్ ఆచార్య పీపీఎస్. పాల్ కుమార్ మాట్లాడుతూ పీసెట్‌కు అన్ని రీజియన్ల నుంచి 1,419 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత శాతం 94.47గా నమోదైందన్నారు. ఫలితాలను https://cets.apsche.ap.gov.in ద్వారా పొందవచ్చన్నారు. పీసెట్‌లో మొదటి ర్యాంకు భీమవరానికి చెందిన ఎం.గణేశ్ సాధించారని తెలిపారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీల్లో 1,749 సీట్ల భర్తీ

నూజివీడు/వేంపల్లె: ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ, ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం రెండు రోజులుగా నిర్వహిస్తున్న తొలి విడత కౌన్సెలింగ్ మంగళవారం ముగిసింది. రెండు ట్రిపుల్ ఐటీల్లో కలిపి 1,749 సీట్లు భర్తీ అయ్యాయి. నూజివీడు ట్రిపుల్ ఐటీలోని 1,010 సీట్లకు గాను మెరిట్ జాబితా ప్రకారం కాల్‌లెటర్లు పంపగా, రెండు రోజులపాటు నిర్వహించిన కౌన్సెలింగ్‌లో 871 మంది హాజరయ్యారు. ధ్రువీకరణపత్రాల పరిశీలన అనంతరం వారికి అడ్మిషన్లు ఖరారు చేశారు. అదేవిధంగా ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలోని 1,010 సీట్లకు ఎంపికైన విద్యార్థులకు కాల్‌లెటర్లు పంపగా, 878 మంది కౌన్సెలింగ్‌కు హాజరై సీట్లు పొందారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అధికారులు గుర్తింపు కార్డులను, ప్రవేశ ధ్రువీకరణపత్రాలను అందజేశారు. మిగిలిన సీట్లను వెయిటింగ్ లిస్టులో ఉంచిన అభ్యర్థులతో రెండో విడత కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను నూజివీడు ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి డైరెక్టర్, అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్, ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పర్యవేక్షించారు.

రాజకీయాల్లోకి రౌడీలొచ్చారు

- వాళ్లే నాయకులుగా తయారవుతున్నారు
- ప్రజల కోసమే నేరస్తులతో రాజకీయం చేయాల్సి వస్తోంది
- వివేకా హత్య విషయంలో నన్నే ఏమార్చారు
- ప్రజావేదికలో సీఎం చంద్రబాబు




సాక్షి, రాజమహేంద్రవరం/తాళ్లపూడి/చాగల్లు: 'ఒకప్పుడు రాజకీయాల్లో రౌడీలు ఉండేవారు కాదు. ఇప్పుడు నేరుగా వస్తున్నారు. వారే నాయకులుగా తయారవుతున్నారు. తప్పుచేస్తే ఎవర్నీ వదలిపెట్టం. నేను ప్రతి అడుగూ ఆచితూచి వేస్తాను. వివేకా హత్య విషయంలో నన్నే ఏమార్చారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని చెబితే అందరిలాగే నేనూ నమ్మాను. అది గుండెపోటు కాదు గొడ్డలిపోటని పోస్టుమార్టంలో తేలింది. ఒక ముఖ్యమంత్రి అయినా ఆనాడు నేను నిస్సహాయుడినయ్యాను. తెనాలిలో రౌడీషీటర్లను పలకరించారు. ఇరుకు సందుల్లో మీటింగ్ వద్దంటే వినడం లేదు. కారు కింద వ్యక్తి పడితే తొక్కించి ఈడ్చి పక్కన పడేశారు. జగన్ కారు కిందే సింగయ్య పడ్డాడని పూర్తి ఆధారాలు లభించాయి. నేను ఎలాంటి వారితో రాజకీయాలు చేస్తున్నాను?. నా జీవితంలో ఒక వ్యక్తిని కొట్టింది కూడా లేదు. ప్రజల కోసమే నేరస్తులతో రాజకీయం చేయాల్సి వస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని మలకపల్లిలో 'పేదల సేవలో..' పేరిట మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

దళిత మహిళా సర్పంచ్‌కు అవమానం

చంద్రబాబు పర్యటనలో మలకపల్లి సర్పంచ్, దళితురాలైన రాపాక రాజేశ్వరికి అవమానం జరిగింది. నాయకులు, గ్రామస్తులతో కూర్చున్న ఆమెను సీఎం ప్రొటోకాల్ ప్రోగ్రాం షీటులో పేరు లేదని చెప్పి బలవంతంగా బయటకు పంపించేశారు. తాళ్లపూడి మండలం మొత్తంలో మలకపల్లిలో మాత్రమే టీడీపీకి చెందిన రాజేశ్వరి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అటువంటి తమ గ్రామంలోనే సీఎం కార్యక్రమం జరుగుతుంటే తనకు స్థానం కల్పించకపోవటంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

నేరమయ రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు

- వంగవీటి రంగా, మల్లెల బాబ్జి వంటి వారెందరినో హత్య చేయించిన ఘనచరిత్ర ఆయనదే
- అత్యంత దుర్మార్గపు రాజకీయాలు నడిపే దగుల్బాజీ నేత ఆయనే
- సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై మాజీ మంత్రి పేర్ని నాని మండిపాటు



సాక్షి, అమరావతి:నేరమయ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మంగళవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. వంగవీటి మోహనరంగా, మల్లెల బాబ్జి వంటి వారెందరినో హత్య చేయించిన ఘనచరిత్ర చంద్రబాబుదని గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నో హత్యా రాజకీయాలు నడిపిన చంద్రబాబు ఇప్పుడు నీతులు చెబుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారని, ఆయన పేరు చెబితేనే అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. అబద్ధాలు, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని.. వెన్నుపోటు అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్ని నాని విరుచుకుపడ్డారు.

అలాంటి దగుల్బాజీ రాజకీయవేత్తను చూడలేదు

చంద్రబాబు తప్పులు చేసి.. వాటిని ఎదుటి వారికి ఆపాదిస్తారని.. తను చేయలేని మంచిని ఎదుటి వాళ్లు చేస్తే మాత్రం తనకు ఆపాదించుకుని సొంత ఖాతాలో వేసేసుకుంటారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అత్యంత దుర్మార్గపు రాజకీయాలు నడిపే దగుల్బాజీ రాజకీయవేత్తను దేశ రాజకీయ చరిత్రలో ఎవరినీ చూడలేదని స్పష్టం చేశారు. ప్రజల్ని ఇంతగా వంచించి.. మోసం చేసే పరమనీచుడు చంద్రబాబు అని.. ఇలాంటి నాయకుడు ఎక్కడా కనిపించడని వ్యాఖ్యానించారు. ఎల్లో మీడియా సాయంతో ఇన్నేళ్లు మేనేజ్ చేసుకుంటూ వచ్చారని.. ఇప్పుడు కూడా అలాగే గడిపేస్తున్నారని ధ్వజమెత్తారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.



సింహగిరి.. పచ్చందాల ఝరి

గిరి శిఖరంతో దోబూచులాడుతున్న మబ్బులు.. కనుచూపుమేర అలముకున్న పచ్చదనంతో సింహగిరి చూపుతిప్పుకోలేనంత సుందరంగా కనిపిస్తోంది. ప్రముఖ నారసింహ క్షేత్రమైన సింహాచలంలోని ప్రకృతి సౌందర్యం భక్తులను ఆకట్టుకుంటోంది. – సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం



నిర్లక్ష్యానికి పచ్చదనం బలి

విజయవాడ కృష్ణలంకలో హైవే నుంచి వెటర్నరీ హాస్పిటల్‌కు వెళ్లే మార్గంలో కాలువపై ఉన్న వంతెనకు గత ప్రభుత్వం ఇరువైపులా మొక్కలతో సుందరంగా అలంకరించింది. దీంతో అక్కడ ఎంతో ఆహ్లాదకరంగా ఉండేది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం నిర్లక్ష్యంగా దాన్ని వదిలేయడంతో ఆ మొక్కలు ఎండిపోయాయి. సమీపంలోనివారు అక్కడ చెత్తాచెదారం పడేస్తున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



సిద్ధమవుతున్న స్వర్ణాల చెరువు

ప్రతిష్టాత్మక రొట్టెల పండుగకు నెల్లురులోని స్వర్ణాల చెరువు సిద్ధమవుతోంది. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను సిబ్బంది అత్యాధునిక యంత్రాన్ని ఉపయోగించి తొలగిస్తున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

క్లుప్తంగా...

అవినీతి అధికారికి నాలుగేళ్ల జైలు శిక్ష

సాక్షి, అమరావతి: అవినీతి కేసులో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పూర్వ డెవలప్‌మెంట్ అధికారి కోలా రామ నర్సింహానికి సీబీఐ న్యాయస్థానం నాలుగేళ్ల జైలు శిక్షతోపాటు రూ.2 వేలు జరిమానా విధించింది. 2017లో నమోదైన కేసులో ఈ మేరకు న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది.

గిరిజన గురుకులాల్లో ఔట్‌సోర్సింగ్ టీచర్లకు వేతనాలు పెంపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గిరిజన గురుకులాల(ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్)లో పని చేస్తున్న 1,659 మంది ఔట్ సోర్సింగ్ టీచర్లకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వారికి 2022 పే స్కేల్ ప్రకారం వేతనాలు ఇవ్వనున్నట్టు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్/కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో 40మంది జేఎల్స్‌కు ప్రస్తుతం రూ.25 వేల నుంచి రూ.40 వేల వేతనం వస్తోంది. వారికి రూ.31,250 నుంచి రూ.65 వేలకు పెంచారు. 18 మంది పీజీటీలకు రూ.25 వేల నుంచి రూ.31,250కి పెంచారు. అరకు వ్యాలీ స్పోర్ట్స్ స్కూల్‌లో ఒక కోచ్‌కు రూ.25 వేల నుంచి రూ.31,250కి, నలుగురు అసిస్టెంట్ కోచ్‌లకు రూ.22 వేల నుంచి రూ.27,500కు వేతనం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

సాంస్కృతిక వ్యవహారాల విభాగం పరిధిలోకి అంబేడ్కర్ ప్రాంగణం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: విజయవాడ స్వరాజ్ మైదానంలోని సామాజిక న్యాయ మహాశిల్పం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణాన్ని ప్రభుత్వం ఏపీ సాంస్కృతిక వ్యవహారాల విభాగానికి అప్పగించింది. ఇటీవల మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంతో మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజయవాడ స్వరాజ్ మైదానంలో 125 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రాంగణం అభివృద్ధికి సంబంధించిన పనులు, నిధులు, పర్యవేక్షణకు సాంఘిక సంక్షేమ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించింది.

బాబు సర్కారులో మరో సలహాదారు

సాక్షి, అమరావతి: చంద్రబాబు సర్కారులో మరో సలహాదారు నియమితులయ్యారు. అటవీశాఖలో (ఐటీ ప్రాజెక్టు) సలహాదారునిగా పి.నాగేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇగ్నో రీజనల్ డైరెక్టర్‌గా డాక్టర్ సుమలత


వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్‌గా డాక్టర్ కె.సుమలత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డీఆర్ శర్మ సోమవారం పదవి విరమణ చేశారు.

పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు

ఇబ్రహీంపట్నం: మాయమాటలతో బాలికను మోసగించి గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.15 వేలు జరిమానా విధిస్తూ విజయవాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి వి.భవానీ మంగళవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి..ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మహిళ భర్త చనిపోవడంతో కుమారుడు, మైనర్ కుమార్తెతో కలిసి ఉంటోంది. కొండపల్లికి చెందిన చెందిన యడవల్లి కార్తీక్ ఆటోడ్రైవర్‌గా పని చేస్తూ టెన్త్ క్లాస్ చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.

జీవితాన్ని 'షార్ట్' చేసుకోవద్దు..!

వైరింగ్ సరిగ్గా లేకపోవడం వల్లనే విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు



- ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మొదలైన విద్యుత్ భద్రత వారోత్సవాలు
- ఈ ఏడాది కొత్తగా విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్లకు భద్రత ప్రమాణాలు విడుదల
- సౌరఫలకాల నిర్మాణంలో పాటించాల్సిన జాగ్రత్తలపైనా ప్రత్యేక సూచనలు

సాక్షి, అమరావతి: వెలుగులను పంచే విద్యుత్ ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా తీవ్ర విషాదాన్ని మిగులుస్తుంది. ఇంటా బయట షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలతో వందల మంది ప్రాణాలు కరెంటు హరిస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యుత్ ఉపకరణాలను తయారు చేస్తున్నప్పటికీ వాటిని వినియోగించడం తెలియక అనర్థం జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'స్మార్ట్ ఎనర్జీ సేఫ్ నేషన్' నినాదంతో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు దేశ వ్యాప్తంగా గత నెల 26 నుంచి జూలై 2 మధ్య నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్లో పాటించాల్సిన భద్రత ప్రమాణాలు, సౌరఫలకాల నిర్మాణంలో పాటించాల్సిన జాగ్రత్తలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆ వివరాలతో 'సాక్షి' ప్రత్యేక కథనం.

విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్లో విద్యుత్ భద్రతా ప్రమాణాలు:



ఈవీ చార్జింగ్ స్టేషన్లలో ఓవర్లోడ్ నుండి ప్రత్యేక రక్షణ ఉండాలి. సాకెట్ అవుట్లెట్లు భూమి మీద నుంచి, కనీసం 800 మిమీ ఎత్తులో ఉండాలి. కార్డ్ ఎక్స్‌టెన్షన్ సెట్, రెండవ సరఫరా లీడ్లను ఉపయోగించకూడదు. వాహన కనెక్టర్‌ను వాహన ఇన్లెట్కు కనెక్ట్ చేయడానికి ఎటువంటి అడాప్టర్ను వాడకూడదు. ఛార్జింగ్ పాయింట్, కనెక్షన్ ఇన్లెట్ మధ్య దూరం 5 మీటర్ల కంటే ఎక్కువ ఉండకూడదు. పోర్టబుల్ సాకెట్ అవుట్లెట్లను ఉపయోగించకూడదు. ఛార్జింగ్ స్టేషన్లకు ఉరుములు మెరుపుల నుంచి రక్షణ కల్పించాలి. ఛార్జింగ్ కోసం నాలుగు కోర్ కేబుల్‌ను వాడాలి. కేబుల్స్ వాడకూడదు. అన్ని ఛార్జింగ్ స్టేషన్లలో ఎర్త్ కంటిన్యుటీ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి.

సౌరఫలకాల నిర్మాణంలో పాటించ వలసిన విద్యుత్ భద్రతా ప్రమాణాలు:

సోలార్ ఫోటోవోల్టాయిక్ కోసం ఇన్వర్టర్ యూనిట్లను భవనం అంచున, సోలార్ ప్యానెల్ దగ్గరగా ఏర్పాటు చేయాలి. వ్యవస్థను గ్రిడ్ నుంచి వేరుచేయడానికి మాన్యువల్ డిస్కనెక్షన్ స్విచ్ ఉండాలి. సాధారణంగా ప్యానెల్స్ విక్రేతలు ఈ రక్షణను అందించరు. వినియోగదారులే అడిగి తీసుకోవాలి. ఓవర్ లోడ్, సర్జ్ కరెంట్, సర్జ్ వోల్టేజ్, షార్ట్ సర్క్యూట్, అధిక ఉష్ణోగ్రత, ఓవర్ వోల్టేజ్, అండర్ వోల్టేజ్, ఓవర్ ఫ్రీక్వెన్సీ, అండర్ ఫ్రీక్వెన్సీ, రివర్స్ పోలారిటీ వంటి వాటి నుంచి రక్షణ ఏర్పాటు చేయాలి. ఫోటోవోల్టాయిక్ శ్రేణులు, ఇన్వర్టర్లకు ఎర్త్ ఫాల్ట్ రక్షణ, ఇన్సులేషన్ పర్యవేక్షణ అందించాలి.

విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు:

ఎల్లప్పుడూ ఎలక్ట్రికెట్ కేబుల్స్ ఎలక్ట్రికల్ ఉపకరణాలు ఐఎస్ఐ గుర్తు ఉన్న పరికరాలు, స్టార్ రేటెడ్‌తో వాణ్యతగలవి కొనాలి. ప్లగ్ సాకెట్ చిన్న పిల్లలకు అందుబాటులో లేకుండా చూసుకోవాలి. స్టాండర్డ్ ఎర్తింగ్ ప్రాక్టీస్ ప్రకారం ఎలక్ట్రికల్ ఇన్ స్టాలేషను ఎఫెక్టివ్ ఎర్త్ మేయండి. ప్రభుత్వ లైసెన్స్ పొందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చేతనే ఎలక్ట్రికల్ వర్క్స్ వేయంచండి. ధృవీకరించిన ఎలక్ట్రిషియన్‌తోనే మరమ్మత్తులు చేయించండి. ఎలక్ట్రికల్ పరికరాలపై పనిచేసేటప్పుడు రబ్బరు చేతి తొడుగులు ఉపయోగించాలి. అండర్ గ్రౌండ్ కేబుల్స్, గార్డెన్ లైటింగ్ గట్ రైటింగ్ కేబుల్స్‌ను బహిరంగంగా వేయవద్దు. విరిగిన స్విచ్‌లు ప్లగ్ లను ఉపయోగించకూడదు. నీటి పైపులు, విద్యుత్ వైర్లను ఒక దానికి ఒకటి సమీపంలో తీసుకురావద్దు. ఎర్త్ కనక్షన్ లేకుండా వాటర్ హీటర్లు, ఎలక్ట్రిక్ ఐరన్ మొదలైన వాటిని తడి చేతితో తాకవద్దు. గ్రైండర్, ఎ.సి, రిఫ్రిజరేటర్లో అసాధారణ శబ్దాలు వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా వెంటనే మెకానిక్ చేత పరీక్షించాలి. ఇళ్లలో వినియోగించే ఇన్వర్టర్లకు గాలి, వెలుతురు ప్రవరించే విధంగా ఉంచాలి. ప్రమాదవశాత్తు విద్యుత్ సాకు గురియైన వ్యక్తిని చేతులతో తాకకుండా ఎండు కర్రలతో విద్యుత్ తీగలను ప్రమాదానికి గురియైన వ్యక్తి నుండి వేరు చేయాలి. వాహనాలపై ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు జారిపడినా లేదా వాటికి మనం ప్రయాణించే వాహనం తగిలినా, వాహనంలో నుంచి బయట పడేందుకు హోపింగ్ (గెంతుట లేదా దుముకుట) విధానం అనుసరించాలి. టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.



నాలుగు పోస్టులకు ఒక్కరే దిక్కు!

- ఏపీపీసీసీ కన్వీనర్‌గా కీర్తికి బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ శాఖలో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. అప్పటికే ఉన్న పదిమంది డైరెక్టర్ల చేత రాజీనామా చేయించి మళ్లీ కొత్త వారికి ఆ పోస్టులు కట్టబెట్టారు. వారితో పాటు పాత వారికి కూడా మళ్లీ పోస్టింగ్‌లు ఇచ్చారు. దీని వెనుక దాగి ఉన్న దురుద్దేశమేంటనేది అందరికీ అర్థమైనా పాలకులు నిస్సిగ్గుగా దండుకున్నారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్‌కో) విజిలెన్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్(జేఎండీ) మల్లారెడ్డి చేత కూడా రాజీనామా చేయించారు. ఏడాది గడిచినా ఈ పోస్టులో కొత్త వారిని నియమించలేదు. అయితే కొంత కాలం క్రితం హెచ్ఆర్, అడ్మిన్ జేఎండీగా వచ్చిన కీర్తి చేకూరికే తాజాగా విజిలెన్స్, సెక్యూరిటీ జేఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇదిగాక ఆంధ్రప్రదేశ్ పవర్ కో–ఆర్డినేషన్ కమిటీ(ఏపీపీసీసీ) మెంబర్ కన్వీనర్‌గానూ కీర్తికి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఒకే అధికారిని నాలుగు కీలక పోస్టుల్లో నియమించినట్లయింది.

15న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల చలో విజయవాడ

సాక్షి, అమరావతి : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్టు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆసుల రంగనాయకులు, పోరుమామిళ్ల సుబ్బరాయుడు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఇంజినీరింగ్ విభాగ కార్మికులైన వాటర్ వర్కర్స్, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్, ప్లంబర్లు, ఆఫీస్ సిబ్బంది, పార్క్ కూలీలు, స్కూల్ స్వీపర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని గత ప్రభుత్వంలో నియమించిన తొమ్మిది మంది ఐఏఎస్ అధికారులు నివేదిక సమర్పించారన్నారు. దీని ఆధారంగా కార్మికుల వేతనాలు పెంచాలని అడుగుతున్నా ఏడాది కాలంగా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ నాన్చుడు ధోరణికి నిరసనగా సమ్మె చేపట్టినా పట్టించుకోలేదన్నారు. దీంతో కార్మికులతో ఈనెల 15న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని వారు మంగళవారం ఓ ప్రకటలో పేర్కొన్నారు.

సీఎం దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలు

మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల సమ్మె అంశాన్ని మంత్రి నారాయణ సీఎం దృష్టికి తీసుకెళ్లారని సీడీఎంఏ సంపత్‌కుమార్ తెలిపారు. వర్కర్ల డిమాండ్లపై మంత్రివర్గ ఉప సంఘంలో చర్చించాలని సీఎం ఆదేశించారని, ఆప్కాస్‌పై నియమించిన కేబినెట్ సబ్ కమిటీ వర్కర్ల డిమాండ్లపై దృష్టి పెట్టామన్నారు. సాధ్యమైనంత వరకు వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని, సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు వెంటనే విధుల్లో చేరాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

నిందితులకు 35(3) నోటీసులిచ్చి వివరణ తీసుకుంటాం

సాక్షి, అమరావతి: ఇటీవల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలు పెద్ద సంఖ్యలో గుమికూడి ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి, రాకపోకలను స్తంభింపచేశారంటూ సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు పలువురిపై అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్, అన్నాబత్తుని శివకుమార్, పార్టీ అధికార ప్రతినిధి యనమల సాయి నాగార్జున తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి విచారణ జరిపారు. పిటిషనర్ల తరపు న్యాయవాది వేలూరి భరత్ సురేందర్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్లపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసు నమోదు చేశారన్నారు. పోలీసుల తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) నిలోత్పల్ వాదించారు. నిందితులకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసు ఇచ్చి వివరణ తీసుకుంటామని పోలీసులు హైకోర్టుకి నివేదించారు. ఏపీపీ చెప్పిన వివరాలను రికార్డ్ చేసిన న్యాయమూర్తి తదుపరి విచారణ అవసరం లేదంటూ పిటిషన్‌ను మూసి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మధుసూదన్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వ్

సాక్షి, అమరావతి: గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై నమోదైన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ క్యామ్‌సైన్ సంస్థ డైరెక్టర్ పమిడికాల్వ మధుసూధన్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగియగా, తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మధు తరపున సీనియర్ న్యాయవాది వైవీ రవి ప్రసాద్ వాదనలు వినిపించారు. గ్రూప్–1 జవాబు పత్రాల మూల్యాంకనాన్ని క్యామ్‌సైన్ సంస్థ పర్యవేక్షించిందన్నారు. కీలక నిర్ణయాలు తీసుకున్న అప్పటి ఏపీపీఎస్సీ అదనపు కార్యదర్శి పీఎస్సార్ ఆంజనేయులు మెడికల్ బెయిల్ పొంది బయట ఉన్నారన్నారు. గత 56 రోజులుగా జైల్లో ఉన్న పిటిషనర్ మధు కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ) మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ.. మధుకు అనారోగ్య సమస్యలు సాధారణమైనవేనన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

నా భారత్.. బంగారం..!

దేశ జీడీపీలో 55 శాతం



తాకట్టుకూ ఇష్టపడటం లేదు...

భారతీయుల సంప్రదాయం ప్రకారం బంగారంతో విడదీయరాని ఆధ్యాత్మిక అనుబంధం కూడా ఉంది. దీనితో వాటిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడానికి కూడా చాలా మంది ఇష్టపడటం లేదు. భారతీయులు తమ వద్ద ఉన్న బంగారంలో రెండు శాతం మాత్రమే తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన గోల్డ్ మోనటైజేషన్ స్కీం, సావరిన్ గోల్డ్ బాండ్ పథకాలు కూడా విఫలమయ్యాయి. భౌతిక కొనుగోళ్లనే ఇష్టపడ్డం, పసిడి విక్రయాలకు ససేమిరా అనడం దీనికి ప్రధాన కారణం.

భారతీయుల వద్ద రూ.204 లక్షల కోట్ల విలువైన బంగారం

ఇటలీ ఆర్థిక వ్యవస్థకు సమానం

పాకిస్థాన్ కంటే ఆరు రెట్లు ఎక్కువ

మొత్తం ప్రపంచవ్యాప్త బంగారం నిల్వల్లో భారత్ వద్ద 14 శాతం

యూబీఎస్ నివేదిక వెల్లడి

సాక్షి, అమరావతి: అంతర్జాతీయంగా పరుగులు తీస్తున్న బంగారం ధరలతో భారతీయుల సంపద విలువ అంతే వేగంతో పెరుగుతోంది. ప్రస్తుత ధరల ప్రకారం భారతీయుల వద్ద దాదాపు రూ.204 లక్షల కోట్ల (2.4 ట్రిలియన్ డాలర్లు) విలువైన బంగారం ఉందని స్విస్ ఆర్థిక సేవల సంస్థ–యూబీఎస్ అంచనా వేసింది. ఆది నుంచి బంగారంపై విపరీతమైన మక్కువ కలిగిన భారతీయుల వద్ద 25,000 టన్నులకుపైగా (దేవాలయాలతో కలిపి) ఉన్నట్లు యూబీఎస్ పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లో 2020 నుంచి బంగారం విలువ రెండు రెట్లు పైగా పెరిగితే ఒక్క 2025 సంవత్సరంలోనే 25 శాతం పెరగడంతో భారతీయుల వద్ద ఉన్న బంగారం విలువ భారీగా పెరిగిందని, ఇది దేశ జీడీపీలో 56 శాతానికి సమానమని పేర్కొంది. అంతేకాదు అభివృద్ధి చెందిన దేశాలు ఇటలీ (2.4 ట్రిలియన్ డాలర్లు), కెనడా (2.33 ట్రిలియన్ డాలర్ల) జీడీపీకి సమానంగా భారతీయులు బంగారాన్ని కలిగి ఉన్నారని తెలిపింది. అదే మన పక్క దేశం పాకిస్థాన్ జీడీపీ కంటే మన దగ్గర ఉన్న బంగారం విలువ ఆరు రెట్లు అధికం కావడం గమనార్హం. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ప్రైవేటు వ్యక్తుల వద్ద బంగారంలో అత్యధికంగా 14 శాతం వాటాతో ఇండియా అగ్రస్థానంలో ఉందని యూబీఎస్ తన నివేదికలో పేర్కొంది. నివేదికలోని మరికొన్ని అంశాలు...

- అంతర్జాతీయంగా యుద్ధభయాలు , ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో భారతీయుల సంపద మరింత పెరగనుంది.
- బంగారంలో పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి.
- బంగారం ధరలు భారీగా పెరుగుతున్నా, భారతీయులకు బంగారంపై మక్కువ తీరడం లేదు. కొనుగోళ్లకు వెనుకడుగు వేయడం లేదు.
- 2025లో 782 టన్నుల బంగారాన్ని భారత్ కొనుగోలు చేస్తుందని అంచనా. అయితే ఇప్పుడు ఆభరణాల కంటే పెట్టుబడుల రూపంలో అంటే నాణేలు, బంగారు కడ్డీల రూపంలో అధికంగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. బంగారం ఆభరణాల కొనుగోళ్లలో స్వల్ప క్షీణత నమోదవుతున్నప్పటికీ, నాణేలు, బంగారు కడ్డీల కొనుగోళ్లలో వార్షికంగా 25 శాతం పెరుగుదల నమోదవుతోంది.
- గతేడాది కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీ 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గడంతో బంగారంలో పెట్టుబడి గణనీయంగా పెరుగుతోంది.
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన కమిషన్ అమలు చేయనుండటంతో బంగారం కొనుగోళ్లు మరింత పెరుగుతాయని అంచనా.

సాక్షి ప్లస్
బుధవారం । 2-7-2025





శాసనంలోని వివరాలు

బయ్యారం చెరువు.. చరిత్రకు సాక్ష్యం

కాకతీయుల వంశవృక్షాన్ని తెలిపే బయ్యారం శాసనం

పొడవాటిరాయిపై నాలుగు వైపులా తెలుగు, కన్నడ, సంస్కృత లిపిలో వంశవృక్షం

బయ్యారం: ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పాలించిన కాకతీయరాజుల వంశవృక్షం .. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెద్దచెరువు కట్టపై లిఖించిన శిలాశాసనం ద్వారా అందుబాటులో ఉంది. పొడవాటిరాయిపై తెలుగు, కన్నడ, సంస్కృత లిపిలో ఉన్న కాకతీయరాజుల వంశవృక్షం, నాటి రాజుల పరిపాలనాదక్షతను తెలియజేస్తోంది.

శాసనంలో ఏముందంటే..

వెన్నురాజు కాకతీయ రాజ్యాన్ని ఏలుతుండగా మొదటి గుండు, రెండో గుండు, మూడో గుండురాజులు జన్మించారు. వీరు రాజ్యాన్ని పాలించగా.. ఆ తర్వాత కుమారులు, మనుమలు, మనుమడి కుమారులు పాలన సాగించారు. వారి తర్వాత ఎర్రమరాజు కాకతీయ రాజ్యాన్ని పాలించగా.. ఆ తర్వాత పిండిగుండమ రాజు అనుమ, కొండ ప్రాంతాలను ఏలుతున్న రాజులను సంహరించి అనుమకొండ పేరున రాజధానిని ఏర్పాటు చేశాడు. అతనికి ప్రోలరాజు జన్మించాడు. అతను ప్రజల్లో దేవునిగా పేరు తెచ్చుకున్నాడు. ప్రోలరాజుకు త్రిభువన మల్లరాజు జన్మించగా.. అతను శత్రువులు భయభ్రాంతులయ్యేలా పాలనను కొనసాగించాడు. త్రిభువన మల్లరాజుకు రుద్రదేవుడు, మహాదేవుడు సంతానం. వీరిలో రుద్రదేవుడు శక్తిమంతుడు. మహదేవుడు దానధర్మాల్లో దేవేంద్రుడు. ఇతని భార్య బయ్యమాంబ.. శివునికి పార్వతిలా వ్యవహరించింది. వీరికి మైలమాంబ, గణపతిదేవుడు సంతానం. వీరిలో గణపతిదేవునికి 1105 సంవత్సరంలో కుమార్తె జన్మించింది. ఆమెకు శ్రీశైల మల్లికార్జునుడి పేరిట ధర్మకీర్తిగా ధర్మానికి ప్రతిగా పేరు పెట్టారు. మహదేవుడు తన కుమార్తె మైలమాంబకు తగిన సంబంధం చూడాలని మంత్రులను ఆదేశించాడు. మంత్రులు నటవాడి వంశీయుడైన రుద్రరాజును మైలమాంబకు తగిన వ్యక్తిగా ఎంపిక చేశారు. రుద్రదేవునికి మైలమాంబను ఇచ్చి వివాహం చేయగా.. వారు పార్వతీ పరమేశ్వరులుగా విలసిల్లారు.. ఇవీ శాసనంలో పేర్కొన్న వివరాలు. మైలమాంబ తన తల్లి బయ్యమాంబ పేరున ప్రజా క్షేమాన్ని కోరి జలనిధి (చెరువు)ని ఏర్పాటు చేసినట్లు ఈ శాసనం తెలుపుతోంది.



బయ్యారం పెద్దచెరువుపై శాసనం

నీటి సామర్థ్యం 0.4 టీఎంసీలు..

కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు 0.4 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగి ఉంది. రెండుగుట్టలను కట్టలుగా చేసుకొని నిర్మించిన చెరువుకట్ట 2.37 కిలోమీటర్ల మేర ఉండగా.. 987 ఎకరాల్లో నీరు నిల్వ ఉంటుంది. చెరువు పైభాగంలో సుమారు 100 కిలోమీటర్ల దూరంలో వర్షం కురిసినా.. చెరువులోకి పందిపంపుల, మసివాగుల ద్వారా వరద నీరు వస్తుంది. ఏటా రాష్ట్రంలో ఉన్న మీడియం ప్రాజెక్టుల్లో మొదట నీరు నిండి అలుగు పోసేది బయ్యారం పెద్ద చెరువుగా రికార్డులో ఉంది. చెరువు కింద 7,200 ఎకరాలు అధికారికంగా సాగవుతున్నట్లు తెలుపుతున్నప్పటికీ.. అనధికారికంగా మరో 7,200 ఎకరాల భూమి సాగవుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

నాడే గొలుసుకట్టుకు అంకురార్పణ..

కాకతీయుల కాలంలోనే.. ముందుచూపుతో వరద నీరు వృథాగా పోకుండా గొలుసుకట్టు చెరువులను నిర్మించారనడానికి బయ్యారం పెద్దచెరువే ఉదాహరణ. బయ్యారం పెద్దచెరువు నిండిన తరువాత అలుగునీరు వృథాగా పోకుండా.. అలుగునీటిపై కొత్తపేట సమీపంలోని కమలాయకట్టును నిర్మించారు. ఈ కట్టుద్వారా కాల్వను మళ్లించి గార్ల పెద్ద చెరువును నింపడంతో పాటు.. ఆ చెరువు అలుగు నీటిని పలు కుంటలకు సరఫరా చేశారు. కాకతీయరాజులు గొలుసుకట్టు చెరువుల ద్వారా భూములకు సాగునీరందించారు.

శిలా శాసనాన్ని కాపాడాలి



కాకతీయ రాజుల పాలనపై బయ్యారం పెద్దచెరువు కట్టపై ఏర్పాటు చేసిన శిలా శాసనాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. ఈ శాసనం ద్వారా భావితరాలకు కాకతీయరాజుల పాలన తెలిసే అవకాశం ఉంది. శాసనం చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేయాలి.

– గంగావత్ గోపాల్, సింగారం

మరో మూడు నెలలు.. ఆఖరి అవకాశం

నిధులుండి ఖర్చు చేయని స్మార్ట్ సిటీలకు మరో చాన్స్

- మార్చి 31తో ముగిసిన 'స్మార్ట్ సిటీ మిషన్'
- అసంపూర్తిగా ఉన్న పనులను కొనసాగించేందుకు అనుమతి
- 25 స్మార్ట్ సిటీలకు అవకాశం.. అందులో గ్రేటర్ వరంగల్, కరీంనగర్
- స్మార్ట్ సిటీ లక్ష్యాలు చేరని నగరాలకు కూడా..

రూ. కోట్లలో

100	స్మార్ట్‌సిటీ మిషన్ నగరాలు
8,067	చేపట్టిన మొత్తం ప్రాజెక్టులు
1,64,400	ప్రాజెక్టుల ఖర్చు అంచనా
7,549	2025, మార్చి 31 వరకు పూర్తయిన ప్రాజెక్టులు
1,51,258	పూర్తయిన ప్రాజెక్టుల ఖర్చు
518	అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు
13,142	అసంపూర్తి ప్రాజెక్టుల అంచనా



సాక్షి ప్రతినిధి, వరంగల్: స్మార్ట్ సిటీ మిషన్ (ఎస్‌సీఎం) నిధులుండీ.. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మూడు నెలల్లోగా ఆ పనులను పూర్తి చేయాల్సి ఉంటుందని, అయితే ఈ పథకం కొనసాగింపు, నిధుల కేటాయింపు ఉండదని సూచించినట్లు తెలిసింది. ఈ మేరకు పురపాలక శాఖ స్మార్ట్ సిటీ మిషన్ ఇన్‌చార్జ్‌లకు సమాచారం అందించింది. గడువు పూర్తయినా అసంపూర్తి పనులున్న గ్రేటర్ వరంగల్, కరీంనగర్‌లతోపాటు స్మార్ట్‌సిటీల జాబితాలో ఉన్న 25 నగరాలకు ఈ అవకాశం ఉంది.

మార్చి 31న ముగిసిన గడువు..

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 100 నగరాలను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం.. 2015, ఆగస్టు 27న ఈ పథకాన్ని ప్రారంభించింది. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఆర్థిక వృద్ధిని పెంచడం.. తద్వారా సుందర నగరాలుగా తీర్చిదిద్దడం ఈ పథకం లక్ష్యం. నిధుల వెసులుబాటు లేక ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్ల రెండుసార్లు గడువు పొడిగించిన ప్రభుత్వం.. ఈ ఏడాది మార్చి 31 వరకు మిషన్ పూర్తవుతుందని పేర్కొంది. అయినప్పటికీ 100 నగరాల్లో 25 మాత్రమే నూరు శాతం పూర్తి చేయగా, 50 నగరాల్లో 95 నుంచి 99 శాతంలో ఉన్నాయి. 25 నగరాల్లో ప్రాజెక్టులు వివిధ స్థాయిల్లో ఉండగా, మరోసారి పొడిగిస్తారని భావించినా స్పష్టమైన ప్రకటన చేయలేదు. నిధులుండీ అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఇవ్వడంతో 'మిషన్'నూరుశాతం లక్ష్యం నెరవేరనుంది.

గ్రేటర్ వరంగల్‌లో పనుల పూర్తికి చాన్స్..

స్మార్ట్ సిటీ మిషన్ ముగింపు నాటికి తెలంగాణలో 87.2 శాతం పనులు పూర్తయ్యాయి. వరంగల్, కరీంనగర్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లలో ఎస్‌సీఎం కింద రూ.2,918 కోట్ల వ్యయం కాగల 169 ప్రాజెక్టులు 87.2 శాతమే పూర్తయినట్లు పేర్కొన్నారు. ఇందులో వరంగల్ కార్పొరేషన్‌లో రూ.1,800 కోట్లతో చేపట్టిన 119 ప్రాజెక్టుల్లో 84.9 శాతం, కరీంనగర్‌లో రూ.1,117 కోట్లతో చేపట్టిన 50 ప్రాజెక్టులు 89 శాతం పూర్తయ్యాయి. మార్చి 31 తర్వాత నిధులుండీ.. పనులు అసంపూర్తిగా ఉండటంతో స్మార్ట్ సిటీ మిషన్ గడువు పెంచాలని తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శితో పాటు వెనుకబడిన ఇతర రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు ఏప్రిల్ 11న కేంద్రానికి లేఖ రాశారు. ఆ రోజు నాటికి దేశంలోని నగరాల్లో నిధులు, పనుల వివరాలను కూడా నివేదించారు. ఈ నేపథ్యంలో నిధులుండీ, అసంపూర్తిగా పనులు పూర్తి చేసేందుకు అనుమతిచ్చిందని, పనులు కూడా సాగుతున్నాయని ఎస్‌సీఎంకు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. తెలంగాణలో వరంగల్, కరీంనగర్‌లతో పాటు దేశంలోని మరో 25 నగరాలకు ఈ అవకాశం కలిగిందని చెప్పారు.



రాపర్తినగర్ రైల్వే బ్రిడ్జిపై వస్తున్న భారీ వాహనం

బాహుబలి కంటైనర్

ఖమ్మం మీదుగా భారీ కంటైనర్లు ప్రయాణించినప్పుడల్లా గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఖమ్మంలోని కరుణగిరి వద్ద మున్నేరు బ్రిడ్జి, రాపర్తినగర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జీలు చిన్నగా ఉండడంతో ఈ ఇబ్బంది ఎదురవుతోంది. మంగళవారం భారీ మెషినరీని తీసుకెళ్తున్న 74 టైర్లతో కూడిన కంటైనర్ లారీ ఈ రహదారిలో ప్రయాణించింది. దీంతో మున్నేరు, ఆర్‌ఓబీల వద్దకు కంటైనర్ వస్తుండగానే.. అధికారులు ఇతర వాహనాలు బ్రిడ్జీలపైకి రాకుండా నిలిపివేశారు. భారీ వాహనం వెళ్లే వరకు వాహనాలను నిలిపివేయడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఖమ్మం.



ఆరు నెలల్లో 126 అవినీతి కేసులు..

- 80 ట్రాప్ కేసులు.. ఎనిమిది ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు
- 125 మంది అవినీతిపరుల అరెస్టు
- వెల్లడించిన ఏసీబీ అధికారులు

సాక్షి, హైదరాబాద్: లంచగొండి అధికారులపై అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) కొరడా ఝుళిపిస్తోంది. వరుస దాడులు, ఆకస్మిక తనిఖీలు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, వలపన్ని ట్రాప్ చేయడం సహా అన్ని మార్గాల్లోనూ అవినీతి అధికారులపై కేసులు నమోదు చేస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ 30 వరకు మొదటి ఆరు నెలల్లో మొత్తం 126 కేసులు నమోదు చేసినట్టు ఏసీబీ డీజీ కార్యాలయం వెల్లడించింది. ఇందులో 80 ట్రాప్ కేసులు, ఎనిమిది ఆదాయానికి మించి ఆస్తుల కేసులు, 14 క్రిమినల్ మిస్ కండక్ట్ కేసులు, పది రెగ్యులర్ ఎంక్వైరీలు, 11 సర్‌ప్రైజ్ చెక్‌లు, మూడు డిస్క్రీట్ ఎంక్వైరీస్ ఉన్నట్టు తెలిపారు. ఆరు నెలల్లో మొత్తం 8 మంది ప్రైవేటు వ్యక్తులు, లంచగొండి అధికారులు కలిపి 125 మందిని అరెస్టు చేసినట్టు అధికారులు వెల్లడించారు. నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్టు పేర్కొన్నారు. ట్రాప్ కేసులలో ఆరు నెలల్లో మొత్తం రూ.24,57,000 స్వాధీనం చేసుకున్నట్టు, ఆదాయానికి మించిన కేసులలో రూ.27,66,60,526 విలువైన ఆస్తులు సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. ఈ ఆరు నెలల్లో మొత్తం 129 కేసులలో తుది నివేదికలను ప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. కాగా, జూన్ 1 నుంచి 30 వరకు మొత్తం 31 కేసులు నమోదు చేయగా..ఇందులో రెండు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 ట్రాప్ కేసులు, మూడు క్రిమినల్ మిస్‌కండక్ట్, నాలుగు రెగ్యులర్ ఎంక్వైరీలు, ఏడు సర్‌ప్రైజ్ చెక్‌లు ఉన్నట్టు తెలిపారు. ఆర్టీఏ కార్యాలయాలపై ఇటీవల ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రూ.2,72,030 నగదు పట్టుబడినట్టు పేర్కొన్నారు. ఆర్టీఏ కార్యాలయాలపై సోదాలకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. అదేవిధంగా జూన్ నెలలో మొత్తం 11 కేసులలో తుది నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్టు వెల్లడించారు.

శ్రీలంక రండి.. టూరిజం ఆస్వాదించండి

- డెస్టినేషన్ వెడ్డింగ్స్, మెడికల్, స్పోర్ట్స్ టూరిజానికి ప్రాధాన్యం ఇస్తున్నాం
- శ్రీలంక కన్వెన్షన్ బ్యూరో సమావేశంలో చైర్మన్ ధీర హెట్టియారాచ్చి

సాక్షి, హైదరాబాద్: ప్రకృతి అందాలతోపాటు ఎన్నో చారిత్రక ప్రదేశాలకు నెలవైన శ్రీలంక దేశంలో పర్యటించి.. అక్కడి టూరిజాన్ని ఆస్వాదించాలని శ్రీలంక కన్వెన్షన్ బ్యూరో భారతీయ పర్యాటకులను ఆహ్వానించింది. భౌగోళికంగా, చరిత్రాత్మకంగా భారత్–శ్రీలంక మధ్య వందల ఏళ్ల నుంచి అనుబంధం ఉందని, ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడేందుకు టూరిజం ఉపయోగపడుతుందని శ్రీలంక కన్వెన్షన్ బ్యూరో చైర్మన్ ధీర హెట్టియారాచ్చి అన్నారు. శ్రీలంక పర్యాటక ప్రదేశాల పర్యాటకుల్లో విస్తృత ప్రచారం కల్పించే లక్ష్యంతో శ్రీలంక టూరిజం ప్రమోషన్ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్లో మైస్ రోడ్ షో పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఇందులో భాగంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో చెన్నైలోని శ్రీలంక డిప్యూటీ హైకమిషన్‌లో యాక్టింగ్ డిప్యూటీ హైకమిషనర్ హర్ష రూపరత్నే, శ్రీలంక ఎయిర్‌లైన్స్ ఇండియా రీజినల్ మేనేజర్ ఫన్జాన్ ఫరీద్, శ్రీలంక కన్వెన్షన్ బ్యూరో మార్కెటింగ్ మేనేజర్ మల్కంతి వెలికలతో కలిసి ధీర పెట్టియారాచ్చి మాట్లాడారు. శ్రీలంక దేశానికి పర్యాటకుల సంఖ్యను పెంచే లక్ష్యంతో తాము వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ప్రధానంగా డెస్టినేషన్ వెడ్డింగ్, అడ్వెంచరల్ ఈవెంట్స్, స్పోర్ట్స్, మెడికల్ టూరిజం వంటి ప్రత్యేక అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. శ్రీలంకకు వచ్చే టూరిస్టుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని.. గతేడాది 2.4 మిలియన్ల మంది పర్యాటకులు రాగా..ఈ ఏడాది జూన్ వరకు మొత్తం 1.1 మిలియన్ల టూరిస్టులు శ్రీలంకను సందర్శించినట్టు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి 3 మిలియన్ల మంది పర్యాటకులే లక్ష్యంగా తాము వివిధ ప్యాకేజీలు, వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్‌తోపాటు బెంగళూరులోనూ ఈనెల 3న శ్రీలంక కన్వెన్షన్ బ్యూరో ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హర్ష రూపరత్నే మాట్లాడుతూ, శ్రీలంకను సందర్శించటానికి తాము భారత ప్రయాణికులను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

9 మంది న్యాయవాదుల ఎన్‌రోల్‌మెంట్ రద్దు

తప్పుడు పత్రాలు సమర్పించినందుకు బార్ కౌన్సిల్ చర్యలు

సాక్షి, హైదరాబాద్: తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించి న్యాయవాదులుగా ఎన్‌రోల్ అయిన 9 మంది పేర్లను బార్ కౌన్సిల్ తొలగించింది. ఈ మేరకు ఆ వివరాలను మంగళవారం ఒక ప్రకటనలో మీడియాకు వెల్లడించింది. సదరు న్యాయవాదులు సమర్పించిన విశ్వవిద్యాలయాల సర్టిఫికెట్లు నకిలీవని, ఏ వర్సిటీ వాటిని జారీ చేయలేదని కౌన్సిల్‌కు నివేదికలు అందాయని పేర్కొంది. దీనిపై సదరు న్యాయవాదులకు నోటీసులు జారీ చేసి, సమగ్ర విచారణ చేపట్టామని తెలిపింది. తెలంగాణ బార్ కౌన్సిల్ రూల్ 42 మేరకు ఆ 9 మందిపై కమిటీ చర్యలు చేపట్టిందని వెల్లడించింది. వారి పేర్లను వెంటనే రాష్ట్ర బార్ కౌన్సిల్ జాబితా నుంచి తొలగించాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఈ మేరకు కార్యదర్శి నకిలీ ధ్రువీకరణ పత్రాలతో న్యాయవాదులుగా నమోదైన వారి పేర్లు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

న్యాయవాదులు వీరే...

అజర్ శ్రావణ్ కుమార్ (టీఎస్/1359/2008)
ఎం.సురేఖా రమణి (టీఎస్/1206/2014)
ఎస్.విద్యాసాగర్ (టీఎస్/2892/2016)
పిసిసిల్ లివింగ్‌స్టన్ (టీఎస్/2896/2016)
సతీశ్ కనకట్ల (టీఎస్/728/2017)
నరేశ్ సుంకర (టీఎస్/1214/2017)
రాజశేఖర్ చిలక (టీఎస్/1354/2019)
శ్రీశైలం.కె (టీఎస్/1565/2019)
ఎ.ఉదయ్ కిరణ్ (టీఎస్/3626/2018)

ఫ్యాక్టరీ మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి: నారాయణ

సాక్షి, న్యూఢిల్లీ: పాశమైలారంలోని కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడులో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సీపీఐ తరఫున ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. సంస్థ యాజమాని కార్మికుల భద్రతను విస్మరించి కేవలం లాభాలు చూసుకుంటారు కానీ.. ఫ్యాక్టరీలో పరిస్థితి చూడటం లేదన్నారు. పేలుడు ఘటన యాజమాన్యం చేసిన హత్యగా భావించాల్సి ఉంటుందని నారాయణ తెలిపారు. కంపెనీలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, రాష్ట్రంలోని అన్ని కెమికల్ ఫ్యాక్టరీలపై నిఘా ఉండాలని సూచించారు.

సాగుబడి

ఆరుద్ర కార్తె: 6 వరకు
పునర్వసు కార్తె: 7 నుంచి



వరి సేద్యంలో... బాతుల సేన!

వరి సాగులో బాతుల వాడకం ఇటీవలి ఆవిష్కరణ కాదు. భారత్, థాయిలాండ్ సహా అనేక ఆసియా దేశాల్లో ఇది అనాదిగా సాగుతున్న ఒక సాంప్రదాయ పద్ధతి. బాతులు తమ పొలాల్లో తిరుగుతూ ఉండటం వల్ల కలిగే బహుముఖ ప్రయోజనాలను రైతులు గ్రహించారు. సాధారణంగా వరి పంట కోసిన తర్వాత పొలాల్లో బాతులను వదులుతారు. పంట మోళ్లు, కీటకాలు, కలుపు మొక్కలన్నిటినీ బాతులు తినేస్తాయి. పురుగులు, కలుపు మొక్కలను తినడం ద్వారా ఆ తర్వాత వేసే పంటకు చీడపీడల బెడద చాలా వరకు తగ్గించడానికి బాతులు సహాయపడుతున్నట్లు కేరళతో పాటు థాయిలాండ్, వియత్నాం తదితర దేశాల్లో జరిగిన పరిశోధనల్లో వెల్లడైంది. ఆ విషయాలను కొంచెం విపులంగా తెలుసుకుందాం..!

వరి సాగు చేసే రైతులు, బాతులను పెంచే రైతులకు మధ్య పరస్పరాధారిత అనుబంధానికి బాతులు దోహదం చేస్తున్నాయి. సాంప్రదాయ వ్యవసాయంలో బాతులకు ప్రాధాన్యం ఉంది. పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతిలో వరి పొలాల్లో ముఖ్యంగా వరి కోతల తర్వాత బాతులు తిరుగాడుతుంటాయి. ఇలా అనేక వారాల పాటు తిరుగుతూ పురుగూ పుట్ర, కలుపు, పురుగులను తింటాయి. ఇది తదుపరి వేసే వరి పంటకు బలాన్నిస్తాయి. అంతేకాదు, జీవవైవిధ్యం ఇనుమడించడానికీ ప్రయోజనం చేకూరుస్తుంది. బాతులు తెగుళ్ళు, కలుపు మొక్కలను అదుపు చేయటడంలో సహాయపడతాయి. బాతులు పొలాల్లో తిరిగే సమయాల్లో అవి విసర్జించే రెట్ట నేలను నత్రజని తదితర సహజ పోషకాలతో సారవంతం చేస్తుంది. ఈ పద్ధతి ముఖ్యంగా కేరళలోని త్రిస్సూర్ లోతట్టు ప్రాంత చిత్తడి భూముల్లో కనువిందు చేస్తూ ఉంటుంది. వలస పక్షుల ఆవాసాలుగా కూడా దోహదపడే ఈ చిత్తడి నేలలు వరి వ్యవసాయానికి ప్రసిద్ధి చెందటమే కాకుండా పరిరక్షించదగిన చిత్తడి నేలలుగా రామ్సర్ అంతర్జాతీయ ఒడంబడిక గుర్తింపు పొందాయి కూడా.

వరి పొలాల్లో బాతులతో కూడిన సుస్థిరమైన వ్యవసాయ పద్ధతి ఇన్ని రకాలుగా ఉపయోగపడుతోంది:

తెగుళ్లు- కలుపు నియంత్రణ: వరి పొలాల్లో కోతల తర్వాత రాలిపోయిన ధాన్యాలు, కలుపు మొక్కలు, కీటకాలను బాతులు తింటాయి. సహజంగా వీటిని అదుపు చేయటం వల్ల రసాయన పురుగుమందులు, కలుపు మందుల అవసరం తగ్గుతుంది. అదేవిధంగా, ఆ తర్వాత సీజన్‌లో వరి నాట్లు వేసిన తర్వాత కూడా కొద్ది కాలం పాటు బాతులు లేత వరి పొలంలోకి ప్రవేశపెడతారు. కలుపు మొక్కల్ని తినెయ్యటంతో పాటు నేలను గోళ్లతో తిరగేస్తాయి. పురుగూ పుట్ర దొరుకుతాయోమోనని వెదికే క్రమంలో ఇది జరుగుతుంది. అది కూడా పంట మొక్కల వేర్లకు గాలి తగిలేలా చేసి వాటి పెరుగుదలకు తోడ్పడతాయి. దాంతో పాటు రైతులు చల్లిన సేంద్రియ ఎరువును మట్టిలో కలపటానికి కూడా వీటి పనులు ఉపయోగపడతాయి.

ఎరువు: బాతుల రెట్ట సహజ ఎరువుగా పనిచేస్తుంది. రెట్టలోని నత్రజని నేలను సుసంపన్నం చేస్తుంది.

జీవవైవిధ్యం: పొలాల్లో జీవవైవిధ్యం పెరుగుతుంది. ముఖ్యంగా త్రిస్సూర్ చిత్తడి భూముల్లో వలస పక్షుల సందడికి బాతుల ప్రభావం ఉంది. ఈ విధంగా విభిన్న పర్యావరణ వ్యవస్థ విరాజిల్లుతూ ఉంటుంది.

సమాజ సహకారం: బాతులు.. వరి వ్యవసాయ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తాయి.

సాంప్రదాయ పద్ధతి: సమగ్ర వరి సాగు – బాతుల పెంపకం పద్ధతి కేరళలో చాలా కాలంగా కొనసాగుతున్న సంప్రదాయం. ఇది వ్యవసాయానికి పర్యావరణపరంగా సుస్థిరతను చేకూర్చి ప్రకృతికి చేరువ చేస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా సేంద్రియ / ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ దశలో బాతులను అనుసంధానం చేయటం వల్ల వ్యవసాయం ఎలా సంపన్నమవుతుందో అందర్నూ గుర్తిస్తున్నారు.

థాయిలాండ్ పొలాల్లోనూ బాతుల సేనలు

థాయిలాండ్‌లో ఒక ప్రత్యేకమైన, సుస్థిర వ్యవసాయ పద్ధతి దృష్టిని ఆకర్షిస్తోంది. రైతులు తమ వరి పొలాలను సమర్థవంతంగా నిర్వహించడానికి బాతుల సైన్యాన్ని ఉపయోగిస్తున్నారు. వరి కోసిన తర్వాత, ఈ రెక్కలుగల కార్మికులను పొలాల్లోకి విడుదల చేస్తారు. అక్కడ మిగిలిపోయిన పురుగులు, కలుపు మొక్కలు, కుళ్ళిపోతున్న మొక్కల పదార్థాలను తింటాయి. ఈ పద్ధతి రసాయన పురుగుమందుల అవసరాన్ని తగ్గించడమే కాకుండా నేల సారాన్ని, పంట దిగుబడిని పెంచడానికి కూడా దోహదం చేస్తోందని అక్కడి రైతులు చెబుతున్నారు.

వరి సాగులో బాతుల వాడకం పద్ధతి యొక్క అత్యంత ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి పర్యావరణంపై దాని సానుకూల ప్రభావం. రసాయన పురుగుమందులు, కలుపు మందులతో చేసే పనులను బాతులతో భర్తీ చేయడం ద్వారా రైతులు అటువంటి రసాయనాల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తున్నారు. బాతులు సర్వభక్షకులు కావడంతో, హానికరమైన పురుగులను తినడమే కాకుండా, పొలాల్లో జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ వ్యవస్థ మెరుగుదలకు కూడా దోహదం చేస్తాయి. అదనంగా, వాటి విసర్జితాలు సహజ ఎరువుగా పనిచేస్తుంది, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలను చూపే కృత్రిమ ఎరువుల అవసరం లేకుండా నేలను సుసంపన్నం చేస్తుంది.

బాతులను వరి పొలాల్లోకి ప్రవేశపెట్టడం వల్ల అధిక దిగుబడి వస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. నేలను కదిలించటం వల్ల నేలలోకి గాలి ప్రసరణ పెరిగి వరి మొక్కల వేర్లు అభివృద్ధిని పెంచుతుంది. ఇంకా, బాతుల ఉనికి పర్యావరణ వ్యవస్థ యొక్క మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, ఇది పంటల మెరుగైన పెరుగుదలకు తోడ్పడుతుంది. కొన్ని సందర్భాల్లో, ఈ పద్ధతి ఫలితంగా రసాయన ఎరువులు లేదా పురుగుమందులు వంటి అదనపు ఉత్పాదకాల అవసరం తగ్గింది. తగ్గిన ఖర్చులు, పెరిగిన దిగుబడితో బాతుల సహాయక వ్యవసాయం చాలా మంది రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా మారుతోందని థాయ్‌లాండ్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

సుస్థిరమైన వ్యవసాయ పద్ధతుల పర్యావరణ ప్రయోజనాల గురించి అవగాహన పెరుగుతూనే ఉండటంతో, థాయిలాండ్‌లో ఎక్కువ మంది రైతులు బాతుల పద్ధతి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించదగిన ఇటువంటి పర్యావరణ హితమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి స్థానిక సమాజం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే సంస్థలు ఆసక్తి చూపుతుండటం విశేషం. థాయ్ రైతులు తమ పొలాల్లో బాతులను చేర్చడం ద్వారా వ్యవసాయం, సహజ పర్యావరణం మధ్య సున్నితమైన సమతుల్యతను కొనసాగించడంలో సహాయపడుతున్నారు.

ఇండోనేషియాలోనూ...

ఇండోనేషియాలోని దక్షిణ సులవేసిలో సంచార బాతుల మందల పెంపకం కోసం వరి పొలాలను ఉపయోగిస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారు. దక్షిణ సులవేసి ప్రావిన్స్‌లోని వరి పొలాల్లో బాతులను మేపే 3 ప్రాంతాల్లో పరిశోధన చేశారు. నేల భౌతిక, రసాయన లక్షణాలు, బాతుల మేత, ప్రోటీన్ కంటెంట్ మొత్తాన్ని లెక్కించడం, బాతుల సంఖ్య తదితర అంశాలను విశ్లేషించి సానుకూల ఫలితాలు ఉన్నట్లు తేల్చారు.





డాక్టర్ మోరింగ!

● మహిళా శాస్త్రవేత్త చూపిన దారిలో
ఎకరానికి రూ. లక్ష సంపాయిస్తున్న ఉత్తరప్రదేశ్ రైతులు





ఒక శాస్త్రవేత్త వ్యాపారవేత్తగా మారి దృఢ చిత్తంతో కృషి చేసి గ్రామీణ రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచటం ఎంత వరకూ సాధ్యమనే ప్రశ్నకు కామినీ సింగ్ అనుభవాలే చక్కని జవాబు. సేంద్రియ మునగ సాగు ప్రాధాన్యతను గుర్తింపజేయటం ద్వారా ఉత్తరప్రదేశ్‌లోని వెయ్యికి పైగా రైతులను కార్యోన్ముఖులను చేసిన ఆమె ఏకంగా రూ. 1.75 కోట్ల మేరకు వారికి ఆర్థిక ప్రయోజనం కలిగించగలిగారు. ఈ క్రమంలో కామినీ సింగ్ కేంద్రీయ ఉప ఉష్ణమండల ఉద్యాన పంటల పరిశోధనా సంస్థ (సిఐఎస్‌హెచ్), సిఎస్ఐఆర్- కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల పరిశోధనా సంస్థ (సీమాప్) వంటి సంస్థల తోడ్పాటు తీసుకున్నారు.

ఆమె ఉద్యాన పంటల సాగులో ఏళ్ల తరబడి అనుభవం ఉన్న శాస్త్రవేత్త. సేంద్రియ వ్యవసాయంలో కూడా ఆమెకు గాఢమైన ప్రవేశం ఉంది. తన పరిశోధనా ఫలితాలను చూపుతూ వ్యవసాయంపై మనకున్న సాధారణ అభిప్రాయాన్ని సైతం మార్చేయగల సత్తా గల కార్యశీలి ఆమె. పిహెచ్‌డి విద్యార్థిగా ఆమె గుర్తించిన విషయం ఏమిటంటే.. పరిశోధనా ఫలితాలు గ్రామీణ స్థాయిలోని సాధారణ రైతులకు అతి తక్కువగా/అరుదుగా చేరుతున్నాయని. అంతే. 17 ఏళ్లుగా పరిశోధన శాలల్లో పరిశోధనలకే పరిమితమైన ఆమె లాబ్‌లను వదిలి పొలాల్లోకి దారితీశారు. పరిశోధనకు వాస్తవికతకు మధ్య వారధిగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఆ విధంగా 2016–17లో కామినీ సింగ్ ఉత్తరప్రదేశ్ రైతులకు సేంద్రియ వ్యవసాయంలో శిక్షణ ఇవ్వటం ప్రారంభించారు. నేల రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా సేంద్రియ వ్యవసాయంలో తిరిగి జీవాన్ని సంతరించుకోవటానికి 2–3 ఏళ్ల సమయం పడుతుంది అంటారామె. అయితే, సేంద్రియ సేద్యం అనగానే ఆకర్షితులైన రైతుల్లో కూడా చాలా మంది నిజాయితీగా సేంద్రియ పద్ధతులను పాటించకపోవటం, ఫలితాలు నాసిగా రావటం ఆమె గుర్తించారు. సేంద్రియ సేద్యం వైపు రైతులను నడిపించాలన్న ఆమె సంకల్పం మాత్రం సడలలేదు.

అయితే, తక్కువ ఉత్పాదకాల ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చే పంటను గనక చెబితే రైతులు మరింత ఉత్సాహంగా ముందుకు వచ్చి చెయ్యగలుగుతారని భావించి మునగ వైపు దృష్టి సారించారు. పోషకాల గని కావటం, అనాదిగా మనకు తెలిసిన పంట కావటం, ఎరువులేవీ పెద్దగా వేయకపోయినా మంచి దిగుబడులిచ్చే పంట కావటంతో సేంద్రియ సేద్యానికి ఇది అనువైన పంటగా గుర్తించానంటారామె. దీంతో, శాస్త్రవేత్తగా ఉండటం కన్నా రైతులకు కూడా ఉపయోగపడే వ్యాపారవేత్తగా మారటం మేలని ఆమె నిర్ణయాన్నికొచ్చారు.

గట్లపైనే శ్రీకారం

2017లో లక్నోలో ఏడెకరాల భూమిలో ఆమె స్వయంగా సేంద్రియ మునగ సాగు ప్రారంభించారు. ఫలితాలు అనుకున్నదాని కన్నా బాగా వచ్చాయి. తక్కువ నీరు ఇచ్చినా స్థానిక వాతావరణానికి మునగ మంచి దిగుబడి వచ్చింది. ఈ విజయంతో ఒక వినూత్న ఉపాయాన్ని ఆమె అమల్లోకి తెచ్చారు. రైతులు తమ పొలాల్లో ఏ పంటైనా పండించండి. అయితే, గట్లపై మాత్రం మునగ మొక్కలు వెయ్యాలని సూచించారు. దీంతో చాలా మంది రైతులు ముందుకొచ్చారు. ప్రధాన పంటకు ఇబ్బంది లేకుండా చేసిన ఈ పని వల్ల ఏడాదికి రూ. 30 వేల వరకు ఆదాయం రావటంతో రైతులు సంతోషించి, మునగ సాగు చేపట్టారు. 'నా పొలం చుట్టూతా గట్లపై 400 మునగ మొక్కలు మొదట నాటా. ఆదాయం బాగుంది. అందుకని ఇప్పుడు పది ఎకరాల్లో మునగ పంటను సాగు చేస్తున్నా' అన్నారు లక్నో ప్రాంతానికి చెందిన రైతు షాలిగ్రామ్ యాదవ్. మొదట్లో నాకు చాలా భయాలుండేవి. అయితే, కామినీ సింగ్ ప్రోత్సాహంతో ముందుకు నడిచా. ఏ రైతుకైనా పండించిన పంటను అమ్ముకోవటమే పెద్ద సమస్య. తానే స్వయంగా మునగ ఆకులను కిలో రూ. 60కి కొంటుండటంతో నాకు మార్కెటింగ్ సమస్య లేకుండా పోయింది. ఈ సీజన్‌లో వాతావరణం అనుకూలించలేదు. 5 క్వింటాళ్ల మునగాకు పండించా. అయినా నాకు నష్టం లేదు. సేంద్రియ మునగ సాగు ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది అన్నారాయన.

ఆమె కృషి ఫలించటం ప్రారంభించింది. మునగాకును రైతుల నుంచి కొని అనేక ఉత్పత్తులుగా మార్చి విక్రయించటం ఆమె ప్రారంభించారు. నెమ్మదిగా సేంద్రియ మునగాకు సాగు చేసే రైతుల సంఖ్య పెరిగింది. చిన్న బృందం కాస్తా పెద్ద నెట్‌వర్క్‌గా మారింది. రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు వెయ్యి ఏభై మంది రైతులు చేరారు. వారంతా మునగ సాగు చేయటం మాత్రమే కాదు, స్థిరమైన ఆదాయాన్ని, ఆరోగ్యాన్నిచ్చే పంటను స్థిమితంగా సాగు చేయటం నేర్చుకున్నారు.

డాక్టర్ మోరింగ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రూ. 9 లక్షల పెట్టుబడితో ఆమె స్థాపించిన కంపెనీ మునగ ఆకులతో 22 రకాల ఉత్పత్తులను తయారు చేసి అమ్ముతోంది. సబ్బులు, గ్రీన్ టీ, బిస్కెట్లు, పొడితో గొట్టాలు, నూనెలు, ముఖ సౌందర్యం కోసం రాసుకునే పొడులు.. వంటివెన్నిటినో తయారు చేస్తున్నారు. ఎఫ్‌పివో తరఫున అనేక చోట్ల విక్రయాలు ప్రారంభించటంతో ఆదాయం పెరిగింది. రూ. 9 లక్షల రుణంతో ప్రారంభించిన కంపెనీ వార్షిక టర్నోవర్ ఇప్పుడు రూ. కోటి 75 లక్షలకు చేరింది. ఖర్చులు పోగా 30% నికరాదాయం వస్తోంది.

డాక్టర్ కామిని శాస్త్రీయ దృష్టికి రైతులను చైతన్యవంతులను చేసి ఆర్థికంగా తోడ్పాటునందించాలన్న సంకల్పం తోడు కావటంతో విజయం చేకూరింది. మొలక శాతం, చీడపీడల నియంత్రణ, నాణ్యత, పంటకు రక్షణ వంటి అంశాలన్నిటినీ ఆమె సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నారు. తన క్షేత్రంలో ఆమె అనుసరించే సేంద్రియ పద్ధతులను చూసి రైతులు సులువుగా నేర్చుకొని అనుసరిస్తున్నారు.

మంచి ఆదాయం ఉండటంతో, ఇతర పంటలు పండించే రైతులు సైతం సేంద్రియ మునగ సాగు వైపు ఆకర్షితులవుతున్నారు. కుమార్ సింగ్ అనే రైతు మలిహాబాద్ ప్రాంతంలో మామిడి సాగుకు ప్రసిద్ధి పొందారు. ఆయన కూడా 17 ఎకరాల్లో మునగాకు సాగు ప్రారంభించారు. మొదట్లో ఒక ఎకరం మునగ వేశా. శాస్త్రవేత్తే స్వయంగా సలహాలు ఇస్తూ ఉండటం, మంచి ఆదాయం వస్తుండడంతో 17 ఎకరాలకు విస్తరించా అన్నారు అనిల్ కుమార్ సింగ్. గతంలో వరి, గోధుమ సాగు చేస్తే నాకు రూ. 40 వేలు వచ్చేవి. ఇప్పుడు అదే భూమిలో మునగ ఆకు, కాయల సాగుతో రూ. 1.5 లక్షల ఆదాయం వస్తోంది. పెట్టిన పెట్టుబడి రూ. 30 వేలు తొలి ఏడాదే వచ్చేసింది. ఇది చూసి మిగతా రైతులు కూడా మునగ సాగులోకి వస్తున్నారు అని ఆయన వివరించారు.

'సాధారణ పంటలు పండిస్తే ఎకరానికి రూ. పాతిక వేలు సంపాయించే రైతులు మునగ సాగు చేసి, విలువ జోడించి అమ్మటం వల్ల రూ. లక్ష వరకు సంపాయిస్తున్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులతో కొత్త విధంగా పంటలు పండించటం నేర్చుకుంటే ఇంత ప్రయోజనం ఉంటుంది అంటున్నారు డాక్టర్ కామినీ సింగ్.

ఆమె శాస్త్రవేత్తగా కెరియర్‌ను వదిలేసి వ్యాపారవేత్తగా మారాలనుకున్నప్పుడు కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. అయితే, ఆమె కృషి ఫలించి, ఆమె స్థాపించిన కంపెనీ చక్కటి ఫలితాలనిస్తూ రైతులకు కూడా మంచి లాభాలు వస్తుండటం, మునగ సాగు 15 గ్రామాలకు విస్తరించటంతో ఆమె కుటుంబం ఇప్పుడు సంతోషిస్తున్నారు. కేవలం ఒక శాస్త్రవేత్తగా మాటలు చెప్పేలానే ఉండిపోకుండా, ధైర్యంగా ముందడుగు వేసి, రైతులకు మార్గదర్శకురాలిగా మారిన ఆమె కృషి నిజంగా ప్రశంసించదగినది.

సాక్షి ప్లస్
బుధవారం। 2-7-2025

బిజినెస్ రీల్

హెచ్‌పీవీ9 టీకా కోసం బీఈ-రెక్‌బయో జట్టు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హెచ్‌పీవీ9 టీకా తయారీ కోసం చైనా బయోఫార్మా సంస్థ జియాంగ్సు రెక్‌బయో టెక్నాలజీ కంపెనీతో దేశీ దిగ్గజం బయోలాజికల్-ఈ (బీఈ) లైసెన్సింగ్ కో-ఆపరేషన్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం రెక్‌బయో తమ హెచ్‌పీవీ0 టీకా ఆర్‌ఈసీ603కి సంబంధించిన నిర్దిష్ట సాంకేతికతను బీఈకి బదలాయించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వేక్సిన్‌ను భారత్‌లో, యూనిసెఫ్, పీఏహెచ్‌వో టెండర్ మార్కెట్ల కోసం బీఈ తయారు చేయనుంది. తొమ్మిది రకాల హ్యూమన్ పాపిలోమావైరస్‌ల నుంచి ఈ టీకా రక్షణ కల్పిస్తుంది. కీలకమైన, ప్రాణాధారమైన టీకాలను అందరికీ అందుబాటులోకి తేవాలన్న తమ లక్ష్యానికి అనుగుణంగా రెక్‌బయోతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బీఈ ఎండీ మహిమా దాట్ల తెలిపారు. సాంకేతిక బదలాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత నుంచి పెద్ద ఎత్తున టీకాల ఉత్పత్తి చేపట్టనున్నట్లు వివరించారు.

ఎస్‌బీఐ జనరల్ హాస్పిటల్ డైలీక్యాష్ ప్లాన్

స్టార్‌ఫిన్ భాగస్వామ్యంతో విడుదల



న్యూఢిల్లీ: బీఎల్ఎస్ ఈ సర్వీసెస్ సబ్సిడరీ అయిన స్టార్‌ఫిన్ ఇండియాతో కలసి ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్.. హాస్పిటల్ డైలీ క్యాష్ బెనిఫిట్ ప్లాన్‌ను విడుదల చేసింది. తక్కువ ఆదాయ వర్గాల వారి కోసం దీన్ని తీసుకొచ్చినట్లు ప్రకటించింది. అనారోగ్యం, ప్రమాదాల కారణంగా ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకునే కాలంలో ఈ పాలసీ కింద రోజువారీ నగదు ప్రయోజనం లభిస్తుంది. సవాళ్లతో కూడిన సమయంలో ఈ ప్లాన్ ఒత్తిడిని తగ్గిస్తుందని రెండు సంస్థలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ప్రమాద మరణం లేదా ప్రమాదం కారణంగా వైకల్యం ఏర్పడినా ఈ ప్లాన్ కింద పరిహారం లభిస్తుంది. ఎస్‌బీఐ జనరల్ తరఫున స్టార్‌ఫిన్ ఇండియా ఈ పాలసీలను జారీ చేయడంతోపాటు క్లెయిమ్ ప్రక్రియల్లోనూ సాయం అందించనుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

2-7-2025

విశాఖ	585-00
చిత్తూరు	633-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	570-00
విజయవాడ	590-00
రిటైల్ ధర (డజను)	78.00
హైదరాబాద్	575-00
వరంగల్	577-00
రిటైల్ ధర	6.35

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
APOLLOHOSP	7,505.00	3.63
BEL	432.9	2.7
RELIANCE	1,526.80	1.75
ASIANPAINT	2,370.10	1.24
SBILIFE	1,860.10	1.19

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
NESTLEIND	2,410.50	-2.22
AXISBANK	1,173.50	-2.14
SHRIRAMFIN	696.05	-1.53
TRENT	6,137.00	-1.29
ETERNAL	260.85	-1.25

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	8,504
ఎన్ఎస్ఈ	1,00,838
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,22,876
ఎఫ్ఐఐ	- 1,970
డీఐఐ	+ 771

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	65.34 (రాత్రి 11.30కు)	$ 65.11 (క్రితం ముగింపు)
బ్రెంట్	67.04 (రాత్రి 11.30కు)	$ 66.74 (క్రితం ముగింపు)

ఎస్‌బీఐ కస్టమర్లకు డిజిటల్ దన్ను!

ప్రజాసాధికారత, వికసిత్ భారత్‌కు చేయూత

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: ఎస్‌బీఐ గత దశాబ్ద కాలంలో చేపట్టిన డిజిటల్ అభివృద్ధి (పూర్తి స్థాయిలో డిజిటల్ టెక్నాలజీలను అందిపుచ్చుకోవడం) కస్టమర్లకు ఎంతో ప్రయోజనం చేకూర్చినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశానికి ఎస్‌బీఐ సేవలు అందించడం ప్రారంభించి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా చేసే ప్రయాణంలో ఎస్‌బీఐ ఇకముందూ కొత్త ఆవిష్కరణలతో ప్రజా సాధికారతకు చేయూతనిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. "23,000కు పైగా శాఖలు, 78,000 కస్టమర్ సర్వీస్ పాయింట్లు (సీఎస్‌పీలు), 64,000 ఏటీఎంలతో ఎస్‌బీఐ ఎంతో బలమైన స్థానంలో నిలిచింది. ప్రతి భారతీయుడికి అచ్చమైన బ్యాంక్'అని ఎక్స్ ప్లాట్‌ఫామ్‌పై సీతారామన్ పోస్ట్ చేశారు. 1.5 కోట్ల మంది రైతులను ఆదుకోవడంలో, 1.3 కోట్ల మంది మహిళా స్వయం సహాయక గ్రూపులకు, పీఎం స్వనిధి కింద 32 లక్షల మంది వీధి వర్తకులకు, 23 లక్షల మంది ఎంఎస్ఎంఈలకు, చేతివృత్తుల వారికి వివిధ పథకాల కింద సహకారం అందించడంలో ఎస్‌బీఐ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. 15 కోట్ల జన్‌ధన్ ఖాతాలు, 14.65 కోట్ల పీఎం సురక్షా బీమా యోజన, 1.73 కోట్ల అటల్ పెన్షన్ యోజన, 7 కోట్ల పీఎం జీవన్‌జ్యోతి బీమా యోజన లబ్ధిదారులకు ఎస్‌బీఐ సేవలు అందిస్తున్నట్టు చెప్పారు.

40 లక్షల ఇళ్లకు సౌర కాంతులు

2027 మార్చి నాటికి 40 లక్షల గృహాలకు సౌర వెలుగులు అందించనున్నట్టు 70వ వార్షికోత్సవం సందర్భంగా ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి ప్రకటించారు. సిబ్బంది, టెక్నాలజీ, సదుపాయాలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని తెలియజేస్తూ.. తద్వారా కోట్లాది మంది కస్టమర్లకు వేగవంతమైన, బాధ్యతాయుతమైన సేవలు అందించనున్నట్టు చెప్పారు. కేవలం విస్తరణ దృష్టితో కాకుండా దీర్ఘకాలంలో ప్రతి ఒక్క భాగస్వామికి విలువ చేకూర్చేందుకు, మరింత సమానత్వంతో కూడిన, బలమైన భవిష్యత్ దిశగా దేశం సాధికారత సాధించేందుకు ఎస్‌బీఐ కృషి చేస్తుందని ప్రకటించారు. రూ.66 లక్షల కోట్ల బ్యాలెన్స్‌షీటు, 52 కోట్లకు పైగా కస్టమర్లతో ఎస్‌బీఐ.. సుస్థిరత, డిజిటల్ ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధిపై దృష్టితో ఎనిమిదో దశాబ్దంలోకి అడుగుపెడుతున్నట్టు తెలిపారు. ఎస్‌బీఐ 1955 జూలై 1న సేవలు ప్రారంభించడం గమనార్హం.

జేఎస్‌డబ్ల్యూ నిధుల సమీకరణ

అక్జో నోబెల్ ఇండియా కొనుగోలుకి రెడీ • ప్రమోటర్లు, పీఈ సంస్థల పెట్టుబడులు, రుణాలు



ముంబై: డ్యూలక్స్ బ్రాండ్ పెయింట్ల దిగ్గజం అక్జో నోబెల్ ఇండియా కొనుగోలుకి జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ నిధుల సమీకరణకు తెరతీసింది. దీనిలో భాగంగా కంపెనీ ప్రమోటర్లతోపాటు.. పీఈ దిగ్గజాలు పెట్టుబడులు సమకూర్చనున్నట్లు వెల్లడించింది. మరికొన్ని నిధులను రుణాల ద్వారా సమకూర్చుకోనున్నట్లు కంపెనీ ఎండీ పార్థ్ జిందాల్ తెలియజేశారు. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ గ్రూప్ కంపెనీ అంతర్గత వనరులు, ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా రూ. 7,000 కోట్లు సమకూర్చుకోనున్నట్లు వెల్లడించారు. మిగిలిన నిధులను పీఈ సంస్థలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితమే ప్రస్థానం ప్రారంభించిన జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ తాజాగా డచ్ దిగ్గజం అక్జో నోబెల్.. ఇండియా బిజినెస్‌ను కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు రూ. 13,000 కోట్లు వెచ్చించనుంది. డీల్ పూర్తయితే జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ దేశీయంగా డెకొరేటివ్ పెయింట్ల విభాగంలో మూడో పెద్ద కంపెనీగా అవతరించనుంది. రానున్న మూడేళ్లలో టర్నోవర్ రూ. 7,500 కోట్లకు చేరనున్నట్లు అంచనా. కాగా.. భారత్ నుంచి పూర్తిగా వైదొలగడంలేదని అక్జో నోబెల్ సీఈవో గ్రెగ్ పాక్స్ గిలామీ తెలియజేశారు. పౌడర్ కోటింగ్స్ బిజినెస్, ఆర్అండ్‌డీ కంపెనీ చేతిలోనే కొనసాగనున్నట్లు వెల్లడించారు. అయితే జేఎస్‌డబ్ల్యూకి సాంకేతిక భాగస్వామిగా కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. లైసెన్సింగ్, రాయల్టీ ఒప్పందం కింద 4.5 శాతం అందుకోనున్నట్లు తెలియజేశారు.

ఓరిక్స్ కార్ప్‌లో గ్రీన్‌కోకు వాటా

- 17.5 శాతం కొనుగోలుకి రెడీ
- డీల్ విలువ రూ. 11,000 కోట్లు



న్యూఢిల్లీ: క్లీన్ ఎనర్జీ ఉత్పాదక సంస్థ గ్రీన్‌కో ఎనర్జీ హోల్డింగ్స్‌లో ఫైనాన్షియల్ సర్వీసుల జపనీస్ సంస్థ ఓరిక్స్ కార్ప్‌నకు గల 17.5 శాతం వాటాను ఏఎం గ్రీన్ బీవీ కొనుగోలు చేయనుంది. ఇందుకు 1.28 బిలియన్ డాలర్లు(రూ. 11,000 కోట్లు) చెల్లించనుంది. గ్రీన్‌కో వ్యవస్థాపకులు అనిల్ చలమలశెట్టి, మహేష్ కొల్లి ఏర్పాటు చేసిన సంస్థే ఏఎం గ్రీన్ బీవీ. కాగా.. తాజా లావాదేవీ తదుపరి గ్రీన్‌కోలో ఏఎం గ్రీన్ వాటా 25 శాతానికి చేరనుంది. గ్రీన్‌కోలో సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జీఐసీకి అత్యధికంగా 58 శాతం వాటా ఉంది. గ్రీన్‌కోలో 17.5 శాతం వాటాను ఏఎం గ్రీన్ పవర్ బీవీ(ఏఎం గ్రీన్ అనుబంధ సంస్థ)కు ఓరిక్స్ బదిలీ చేయనుంది. ప్రస్తుతం ఓరిక్స్ వాటా 20 శాతంగా నమోదైంది. అంతేకాకుండా మాతృ సంస్థ ఏఎం గ్రీన్(లక్సెమ్‌బర్గ్) సాల్(ఏఎంజీ లక్స్) జారీ చేయనున్న మార్పిడికివీలయ్యే నోట్‌లో జపనీస్ సంస్థ 73.1 కోట్ల డాలర్లు(రూ. 6,270 కోట్లు) ఇన్వెస్ట్ చేయనుంది. ఈ అంశాలను రెండు సంస్థలు వెల్లడించాయి. దేశీయంగా 10 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో ఏర్పాటైన పలు పునరుత్పాదక ఇంధన ప్లాంట్లను గ్రీన్‌కో కలిగి ఉంది. సౌర, పవన, జలవిద్యుత్ విభాగాలలో విద్యుదుత్పత్తి ప్లాంట్లను నిర్వహిస్తోంది. వీటికి జతగా భారీస్థాయిలో పంప్‌డ్ స్టోరేజీ విద్యుదుత్పత్తిని సైతం అభివృద్ధి చేస్తోంది. 2021 మార్చిలో పెట్టుబడులు చేపట్టినప్పటి నుంచీ గ్రీన్‌కో బిజినెస్ వృద్ధికి ఓరిక్స్ మద్దతుగా నిలుస్తోంది. అయితే తాగాజా గ్రీన్‌కోలోగల 20 శాతం వాటా నుంచి 17.5 శాతాన్ని విక్రయించడం ద్వారా ఏఎంజీ లక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తోంది. క్యాపిటల్ రీసైక్లింగ్ వ్యూహంలో భాగంగా తాజా లావాదేవీకి తెరతీసినట్లు ఓరిక్స్ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఏటీఎఫ్ రేటు 7.5 శాతం అప్..

వాణిజ్య ఎల్‌పీజీ రేటు రూ.58.5 తగ్గింపు



న్యూఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడితో అంతర్జాతీయంగా ముడి చమురు రేట్లు పెరిగిన నేపథ్యంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరను ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు 7.5 శాతం పెంచాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరు ఏటీఎఫ్ ధర రూ. 6,271.5 పెరిగి రూ. 89,344.05కి చేరింది. అటు ముంబైలో రూ. 77,602.73 నుంచి రూ. 83,549.23కి పెరిగింది. చెన్నై, కోల్‌కతాలో కిలో లీటరు ఏటీఎఫ్ ధర వరుసగా రూ. 92,526.09, రూ. 92,705.74కి చేరింది. వివిధ రకాల స్థానిక పన్నుల కారణంగా నగరాన్ని బట్టి ఏటీఎఫ్ రేటు మారుతుంది. మూడు సార్లు ధరను తగ్గించిన ఆయిల్ సంస్థలు తాజాగా తగ్గించిన మొత్తంలో సుమారు సగం మేర పెంచాయి. ఏప్రిల్ 1న రూ. 5,870.54, మే 1న రూ. 3,954.38, జూన్ 1న రూ. 2,414.25 మేర తగ్గించాయి. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో ఇంధనం వాటా దాదాపు 40 శాతం ఉంటుంది. రేట్లు పెరగడం వల్ల ఎయిర్‌లైన్స్‌పై భారం పడుతుంది. వ్యాపార సంస్థలు ఉపయోగించే ఎల్‌పీజీ సిలిండర్ రేటును రూ. 58.50 మేర తగ్గించాయి.

ఐపీవో బాటలో హీరో మోటార్స్

- సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు
- రూ. 1,200 కోట్లపై కన్ను



న్యూఢిల్లీ: ఆటో విడిభాగాల తయారీ కంపెనీ హీరో మోటార్స్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఇష్యూలో భాగంగా రూ. 800 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 400 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ఐపీవో ద్వారా రూ. 1,200 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 285 కోట్లు రుణ చెల్లింపులకు, రూ. 237 కోట్లు ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ ప్లాంటు విస్తరణకు అవసరమైన మెషీనరీ, పరికరాల కొనుగోళ్లకు వెచ్చించనుంది. మరికొన్ని నిధులను ఇతర సంస్థల కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. ఇంతక్రితం కంపెనీ 2024 ఆగస్ట్‌లోనూ పబ్లిక్ ఇష్యూకి సిద్ధపడింది. రూ. 900 కోట్ల సమీకరణకు ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. అయితే అక్టోబర్‌లో ప్రాస్పెక్టస్‌ను వెనక్కి తీసుకుంది. కంపెనీ ప్రధానంగా అత్యున్నత ఇంజినీర్డ్ పవర్‌ట్రెయిన్ సొల్యూషన్లు రూపొందిస్తోంది. దేశ, విదేశీ ఆటోమోటివ్ టెక్నాలజీ దిగ్గజాలకు కంపెనీ ప్రొడక్టులు సమకూర్చుతోంది. క్లయింట్లలో భారత్‌సహా యూఎస్, యూరప్, దక్షిణాసియా ప్రాంత దిగ్గజాలున్నాయి. వీటిలో బీఎండబ్ల్యూ ఏజీ, డుకాటి మోటార్ హోల్డింగ్ ఎస్‌పీఏ, హమ్మింగ్‌బర్డ్ ఈవీ, ఎన్వియోలో ఇంటర్నేషనల్ ఇంక్, ఫార్ములా మోటార్‌స్పోర్ట్ తదితరాలు చేరాయి. భారత్, యూకే, థాయ్‌లాండ్‌లలో ఆరు తయారీ ప్లాంట్లను కలిగి ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 1,064 కోట్లను అధిగమించింది. నికర లాభం రూ. 17 కోట్లుగా నమోదైంది.

లిస్టింగ్‌కు స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్

సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు

వైమానిక రవాణా ఫార్వార్డింగ్, లాజిస్టిక్స్ కంపెనీ స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్‌కు అనుమతించమంటూ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఇష్యూలో భాగంగా 32.92 మిలియన్ ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో 13.33 మిలియన్ షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 217 కోట్లు రుణ చెల్లింపులకు, రూ. 130 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, మరికొన్ని నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. 1984లో ఏర్పాటైన కంపెనీ కస్టమ్ హౌస్ ఏజెంట్‌గా కార్యకలాపాలు ప్రారంభించి తదుపరి సర్వీసులను విస్తరించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,289 కోట్ల ఆదాయం, రూ. 34.5 కోట్ల నికర లాభం ఆర్జించింది.

లిస్టింగ్ స్ట్రీట్...

ఎలెన్‌బరీ ఇండస్ట్రియల్ గ్యాసెస్ జూమ్



గత వారమే పబ్లిక్ ఇష్యూ పూర్తి చేసుకున్న ఎలెన్‌బరీ ఇండస్ట్రియల్ గ్యాసెస్ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యింది. తొలి రోజు బీఎస్ఈలో ఇష్యూ ధర రూ. 400తో పోలిస్తే 23 శాతం ప్రీమియంతో రూ. 492 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. తదుపరి 35 శాతంపైగా దూసుకెళ్లింది. రూ. 541 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకి నిలిచింది. ఎన్ఎస్ఈలోనూ 22 శాతం లాభంతో రూ. 486 వద్ద లిస్టయ్యింది. చివరికి 34 శాతం జంప్‌చేసి రూ. 535 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 7,627 కోట్లను అధిగమించింది. రూ. 852 కోట్ల సమీకరణకు చేపట్టిన ఐపీవోకు 22 రెట్లు అధికంగా స్పందన లభించింది.

కల్పతరు లిమిటెడ్ ఓకే



రియల్టీ రంగ కంపెనీ కల్పతరు లిమిటెడ్ ఇష్యూ ధర రూ. 414 వద్దే బీఎస్ఈలో లిస్టయ్యింది. తదుపరి 9.5 శాతం ఎగసి రూ. 453 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 5 శాతం లాభంతో రూ. 434 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈలోనూ రూ. 414 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఆపై 9.4 శాతం బలపడి గరిష్టంగా రూ. 453కు చేరింది. చివరికి 4.6 శాతం పుంజుకుని రూ. 433 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 8,933 కోట్లకు చేరింది.

గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ హైజంప్



లిస్టింగ్ తొలి రోజు సివిల్ కన్‌స్ట్రక్షన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కంపెనీ గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ భారీ లాభాలతో మెరిసింది. ఇష్యూ ధర రూ. 71తో పోలిస్తే బీఎస్ఈలో 28 శాతం ప్రీమియంతో రూ. 91 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 34 శాతం జంప్‌చేసి రూ. 95 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి రూ. 95 వద్దే ముగిసింది. ఎన్ఎస్ఈలోనూ 27 శాతం అధికంగా రూ. 90 వద్ద ట్రేడింగ్ మొదలైంది. చివరికి 33 శాతం ఎగసి రూ. 94 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 566 కోట్లకు చేరింది. రూ. 119 కోట్ల సమీకరణకు వచ్చిన కంపెనీ ఐపీవోకు 86 రెట్లు అధికంగా బిడ్స్ దాఖలుకావడం గమనార్హం!

రేమండ్ రియల్టీ డీలా



ఇప్పటికే లైఫ్‌స్టైల్ విభాగాన్ని ప్రత్యేక కంపెనీగా విడదీసి లిస్ట్ చేసిన డైవర్సిఫైడ్ దిగ్గజం రేమండ్ గ్రూప్ తాజాగా రియల్టీ విభాగాన్నీ లిస్ట్ చేసింది. వెరసి రేమండ్ గ్రూప్ నుంచి 2024లో విడివడిన రేమండ్ రియల్టీ లిమిటెడ్ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యింది. బీఎస్ఈలో రూ. 1,005 ధర వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 5 శాతం ఎగసి రూ. 1,055ను అధిగమించింది. చివరికి 4.2 శాతం క్షీణించి రూ. 963 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈలోనూ. 1,000 వద్ద లిస్టయ్యింది. తదుపరి 5 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకి రూ. 1,050 వద్ద ఫ్రీజయ్యింది. ఆపై అమ్మకాలు పెరగడంతో చివరికి 3 శాతం నష్టపోయింది. రూ. 963 సమీపంలో ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 6,408 కోట్లకు చేరింది.

ఏషియన్ పెయింట్స్‌పై విచారణకు సీసీఐ ఆదేశం



న్యూఢిల్లీ: డెకొరేటివ్ పెయింట్ల తయారీ, విక్రయ మార్కెట్లో ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ ఏషియన్ పెయింట్స్‌పై వస్తున్న ఆరోపణలపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విచారణకు ఆదేశించింది. 90 రోజుల వ్యవధిలో నివేదికను సమర్పించాలని డైరెక్టర్ జనరల్‌కు సూచించింది. డెకొరేటివ్ పెయింట్స్ విభాగంలో కొత్త సంస్థల రాకుండా అడ్డుకుంటూ, పరిశ్రమ వృద్ధి అవరోధాలు సృష్టించే విధానాలు పాటిస్తోందంటూ ఏషియన్ పెయింట్స్‌పై గ్రాసిం ఇండస్ట్రీస్ (బిర్లా పెయింట్స్ డివిజన్) చేసిన ఫిర్యాదు మేరకు సీసీఐ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. గ్రాసింలాంటి పోటీ సంస్థలతో లావాదేవీలు జరపకుండా డీలర్లకు ఆంక్షలు విధించడం, ముడి సరుకులు.. సేవలు అందించకుండా నిరోధించడంలాంటి అంశాలు చూస్తే కొత్త సంస్థలను మార్కెట్లోకి రాకుండా ఆటంకాలు కల్పించడంతో పాటు మార్కెట్లో పోటీపై ఏషియన్ పెయింట్స్ ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోందని సీసీఐ పేర్కొంది. ఆదిత్య బిర్లా గ్రూప్‌లో భాగమైన గ్రాసిం గతేడాది ఫిబ్రవరిలో 'బిర్లా ఓపస్ పెయింట్స్' పేరిట డెకొరేటివ్ పెయింట్స్ విభాగంలోకి ప్రవేశించింది.

ఐటీలో వృద్ధి అంతంతే

2025-26లో 2-3 శాతం

- అమెరికా టారిఫ్‌లలో అనిశ్చితులు
- రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా



న్యూఢిల్లీ: భారత ఐటీ రంగం ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2-3 శాతం వృద్ధికి (డాలర్ మారకంలో) పరిమితం అవుతుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ఐటీ సేవల రంగానికి స్థిరమైన అవుట్‌లుక్‌ను కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. పరిశ్రమలో 60 శాతం ఆదాయం వాటా కలిగిన 15 ప్రముఖ ఐటీ కంపెనీలను విశ్లేషించి ఇక్రా ఈ వివరాలు విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఐటీ రంగం ఆదాయంలో 2.9 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. అమెరికా టారిఫ్‌ల విధింపుతో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు కీలక మార్కెట్లలో కంపెనీల ఐటీ బడ్జెట్‌లపై ప్రభావం చూపిస్తాయని ఇక్రా తెలిపింది. ఇటీవలి త్రైమాసికాల్లో కంపెనీల నిర్వహణ ఆదాయం కొంత కోలుకున్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చెప్పుకోతగ్గ స్థాయిలో పుంజుకోకపోవచ్చని పేర్కొంది. అమెరికా టారిఫ్‌లనే ప్రధానంగా ప్రస్తావించింది. "భారత ఐటీ సేవల ఆదాయంలో 80-90 శాతం వాటాతో యూఎస్, యూరప్ కీలక మార్కెట్లుగా ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో వృద్ధి 2024-25లో మోస్తరుగా మారింది. తుది త్రైమాసికంలో కొంత క్షీణత కనిపించింది. 2025-26 మొదటి త్రైమాసికం అంచనాలపై అప్రమత్తత నెలకొంది. అమెరికా టారిఫ్‌లపై ఏర్పడిన అనిశ్చితులు ఐటీ వ్యయాలను నియంత్రిస్తున్నాయి. ఇది పరిశ్రమ పనితీరుపై ప్రభావం చూపించనుంది"అని ఇక్రా వివరించింది.

నియామకాలూ తక్కువే..

డిమాండ్ మెరుగుపడేంత వరకు ఐటీ రంగంలో నియామకాలు తక్కువగానే ఉంటాయని ఇక్రా అంచనా వేసింది. ఏఐ, జెనరేటివ్ ఏఐ వంటి అత్యాధునిక టెక్నాలజీలను కంపెనీలు అందిపుచ్చుకుంటున్న నేపథ్యంలో.. నైపుణ్యాలు కలిగిన మానవ వనరుల అవసరం భవిష్యత్ నియామకాలను ప్రభావితం చేస్తుందని తెలిపింది. యూకేతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో భారత ఐటీ సేవల రంగానికి వచ్చే ప్రయోజనాలను ప్రస్తావించింది. ఇందులో బ్రిటన్‌లో పనిచేసే తాత్కాలిక భారత ఐటీ ఉద్యోగులకు మూడేళ్ల పాటు సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించే నిబంధన ఉండడాన్ని సానుకూలంగా పేర్కొంది.



ప్రజ్ఞానంద, గుకేశ్, అర్జున్

భారత నంబర్‌వన్‌గా ప్రజ్ఞానంద

'ఫిడే' తాజా ర్యాంకింగ్స్‌లో తమిళనాడు గ్రాండ్‌మాస్టర్ ఘనత

- ఉజ్‌కప్ చెస్ టోర్నీలో టైటిల్ సాధించడంతో ర్యాంక్ మెరుగు
- టాప్-6లో ముగ్గురు భారత గ్రాండ్‌మాస్టర్లకు చోటు

లుసానే (స్విట్జర్లాండ్): ఈ ఏడాది నిలకడగా రాణిస్తున్న తమిళనాడు చెస్ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద... ఓపెన్ విభాగంలో భారత కొత్త నంబర్‌వన్ ప్లేయర్‌గా అవతరించాడు. ప్రపంచ చెస్ సమాఖ్య (ఫిడే) మంగళవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో 19 ఏళ్ల ప్రజ్ఞానంద 2779 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. గతవారం ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో జరిగిన ఉజ్‌కప్ చెస్ టోర్నీలో ప్రజ్ఞానంద విజేతగా నిలవడంతో అతని ర్యాంక్ మెరుగైంది. ఇదే టోర్నీలో నాలుగో స్థానంలో నిలిచిన తెలంగాణ గ్రాండ్‌మాస్టర్, కొన్నాళ్లుగా భారత నంబర్‌వన్‌గా ఉన్న ఇరిగేశి అర్జున్ 2776 పాయింట్లతో నాలుగు నుంచి ఐదో ర్యాంక్‌కు పడిపోయాడు. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రపంచ చాంపియన్, భారత్‌కే చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ 2776 పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. వెరసి టాప్-6లో ముగ్గురు భారత గ్రాండ్‌మాస్టర్లు ఉండటం విశేషం. ఓవరాల్‌గా టాప్-100లో భారత్ నుంచి విశ్వనాథన్ ఆనంద్ (13వ స్థానం), అరవింద్ చిదంబరం (24), విదిత్ సంతోష్ గుజరాతి (26), పెంటేల హరికృష్ణ (30), నిహాల్ సరీన్ (37), రౌనక్ సాధ్వాని (44), మురళీ కార్తికేయన్ (75), అభిమన్యు పురాణిక్ (93) ఉన్నారు. మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే; 2839 పాయింట్లు) 'టాప్' ర్యాంక్‌లో కొనసాగుతుండగా... హికారు నకమురా (అమెరికా; 2807 పాయింట్లు) రెండో స్థానంలో, ఫాబియానో కరువానా (అమెరికా; 2784 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచారు.

ఐదో ర్యాంక్‌లో హంపి

మహిళల క్లాసికల్ ఫార్మాట్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్, భారత స్టార్ కోనేరు హంపి ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుంది. గత నెలలో ఆరో స్థానంలో ఉన్న హంపి తాజా ర్యాంకింగ్స్‌లో 2536 పాయింట్లతో ఐదో ర్యాంక్‌కు చేరుకుంది. హైదరాబాద్‌కు చెందిన గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక కూడా ఒక స్థానం పురోగతి సాధించి 2488 పాయింట్లతో 12వ ర్యాంక్‌ను అందుకుంది. 2478 పాయింట్లతో వైశాలి 15వ ర్యాంక్‌లో, 2463 పాయింట్లతో దివ్య దేశ్‌ముఖ్ 18వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.



మూడో స్థానంలో స్మృతి మంధాన

ఐసీసీ మహిళల టి20 ర్యాంకింగ్స్

దుబాయ్: భారత మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన... అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపర్చుకొని మూడో స్థానానికి చేరింది. ఇంగ్లండ్‌తో తొలి టి20లో సెంచరీతో విజృంభించిన స్మృతి... మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో 771 పాయింట్లతో నాలుగు నుంచి మూడో ర్యాంక్‌ను అందుకుంది. మంధాన కెరీర్‌లో ఇవే అత్యధిక రేటింగ్ పాయింట్లు కావడం విశేషం. హర్మన్‌ప్రీత్ కౌర్ అందుబాటులో లేకపోవడంతో ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్‌లో కెప్టెన్‌గానూ వ్యవహరించిన మంధాన... ఈ ఫార్మాట్‌లో తొలి శతకం తన పేరిట లిఖించుకుంది. తద్వారా మూడు ఫార్మాట్ల (టెస్టు, వన్డే, టి20)లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇప్పటికే వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న స్మృతి... టి20ల్లో సైతం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఆస్ట్రేలియా ప్లేయర్ బెత్ మూనీ (794 పాయింట్లు), వెస్టిండీస్ ప్లేయర్ హీలీ మాథ్యూస్ (774 పాయింట్లు) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి హర్మన్‌ప్రీత్ కౌర్ (12వ ర్యాంక్), షఫాలీ వర్మ (13వ ర్యాంక్), జెమీమా రోడ్రిగ్స్ (15వ ర్యాంక్) టాప్-20లో చోటు దక్కించుకున్నారు. బౌలింగ్ విభాగంలో భారత్ నుంచి దీప్తి శర్మ (735 పాయింట్లు) మూడో ర్యాంక్‌లో ఉండగా... రేణుక సింగ్ (721 పాయింట్లు) ఆరో ర్యాంక్‌లో ఉంది.

మరో స్టార్ అవుట్

నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌కు ప్రపంచ మాజీ చాంపియన్ అండర్సన్ పీటర్స్ దూరం



బెంగళూరు: భారత్‌లో జరగనున్న తొలి అంతర్జాతీయ జావెలిన్ త్రో ఈవెంట్... 'నీరజ్ చోప్రా క్లాసిక్' నుంచి రెండుసార్లు ప్రపంచ చాంపియన్ అండర్సన్ పీటర్స్ (గ్రెనడా) తప్పుకున్నాడు. మడమ గాయం కారణంగా 27 ఏళ్ల పీటర్స్ ఈ ప్రతిష్టాత్మక టోర్నీ నుంచి తప్పుకున్నాడు. ఇప్పటికే పలువురు జావెలిన్ త్రోయర్లు ఈ ఈవెంట్‌కు దూరం కాగా... ఇప్పుడు ఆ జాబితాలో పీటర్స్ కూడా చేరాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గిన పీటర్స్ స్థానాన్ని పోలాండ్‌కు చెందిన సిప్రియన్ మ్రిగ్లాడ్ భర్తీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 'పీటర్స్ గాయం కారణంగా 'నీరజ్ చోప్రా క్లాసిక్' ఈవెంట్‌కు దూరమయ్యాడు. అతడి స్థానాన్ని పోలాండ్‌కు చెందిన అథ్లెట్ సిప్రియన్ భర్తీ చేస్తాడు' అని వెల్లడించారు. అండర్ 23 యూరోపియన్ మాజీ చాంపియన్ అయిన సిప్రియన్ అత్యుత్తమ ప్రదర్శన 84.97 మీటర్లు. శనివారం బెంగళూరు వేదికగా జరగనున్న నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌కు అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య 'ఎ' కేటగిరీ గుర్తింపునిచ్చింది. మొత్తం 12 మంది జావెలిన్ త్రోయర్లు పాల్గొంటున్న ఈ ఈవెంట్‌లో భారత్ నుంచి ఐదుగురు అథ్లెట్లు పోటీలో ఉన్నారు. అయితే వేర్వేరు కారణాల వల్ల ఇప్పటికే ముగ్గురు ప్లేయర్లు టోర్నీకి దూరం కాగా... వారి స్థానాల్లో ఇతరులను ఎంపిక చేశారు. భారత త్రోయర్ కిషోర్ జెనా గాయం కారణంగా ఈ ఈవెంట్‌కు దూరం కావడంతో అతడి స్థానంలో యశ్‌వీర్‌సింగ్ బరిలోకి దిగనున్నాడు. జెన్కీ డీన్ (జపాన్) స్థానాన్ని మార్టిన్ కొనెస్నీ (పోలాండ్)తో భర్తీ చేశారు. ఈ టోర్నీలో నీరజ్ చోప్రాతో పాటు అంతర్జాతీయ స్టార్‌లు జూలియస్ యెగో (కెన్యా), థామస్ రోహ్లర్ (జర్మనీ), సిప్రియన్ మ్రిగ్లాడ్, మార్టిన్ కొనెస్నీ, కర్టిస్ థాంప్సన్ (అమెరికా), లూయిస్ మౌరిసియో డా సిల్వా (బ్రెజిల్), రమేశ్ పతిరగె (శ్రీలంక) పాల్గొననున్నారు. భారత్ నుంచి నీరజ్‌తోపాటు సచిన్ యాదవ్, రోహిత్ యాదవ్, సాహిల్, యశ్‌వీర్ సింగ్ బరిలోకి దిగనున్నారు.



హ్యాట్రిక్‌పై భారత్ గురి

నేడు ఇరాక్‌తో మ్యాచ్

ఆసియా కప్-2026 మహిళల ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నీ

చియాంగ్ మాయ్ (థాయ్‌లాండ్): ఆసియా కప్-2026 మహిళల ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నీలో భారత జట్టు 'హ్యాట్రిక్'పై కన్నేసింది. గత రెండు మ్యాచ్‌ల్లో అద్వితీయ విజయాలు సాధించిన భారత్... బుధవారం మూడో మ్యాచ్‌లో ఇరాక్‌తో పోటీపడనుంది. గ్రూప్ 'బి'లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన టీమిండియా ప్రస్తుతం 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్లేయర్ గుగులోత్ సౌమ్య గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమైంది. తిమోర్ లెస్టెతో జరిగిన గత పోరులో సౌమ్య ముక్కుకు బలమైన గాయమైంది. తొలి మ్యాచ్‌లో మంగోలియాపై 13-0 గోల్స్ తేడాతో గెలిచిన మన అమ్మాయిలు... రెండో మ్యాచ్‌లో తిమోర్ లెస్టెపై 4-0 గోల్స్‌తో నెగ్గారు. ఈ మ్యాచ్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ మరో భారీ విజయం ఖాతాలో వేసుకోవాలని కృతనిశ్చయంతో ఉన్నారు. గ్రూప్‌లో భాగంగా శనివారం ఆతిథ్య థాయ్‌లాండ్‌తో భారత్ చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. అంతకుముందే అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవడమే లక్ష్యంగా టీమిండియా బరిలోకి దిగనుంది. 'థాయ్‌లాండ్‌తో చివరి మ్యాచ్ ఆడనున్నాం. అయితే ప్రస్తుతానికి మా దృష్టి ఇరాక్‌తో పోరుపైనే ఉంది. మంగోలియాపై థాయ్‌లాండ్ ఎన్ని గోల్స్ సాధిస్తుంది... మేము ఇరాక్‌పై ఎన్ని సాధించాలనే లెక్కలు పక్కన పెట్టి సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతాం. గత మ్యాచ్ ప్రదర్శనను దృష్టిలో పెట్టుకొని మెరుగవ్వాల్సిన విషయాల్లో మరింత సాధన చేశాం. ఒక్కో ప్లేయర్‌కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించాం. ఇరాక్‌తో మ్యాచ్‌ను తేలికగా తీసుకోవడం లేదు. అందరికీ అవకాశం ఇస్తూ... చివరి మ్యాచ్ వరకు తాజాగా ఉంచాలనుకుంటున్నాం. రొటేషన్ పద్ధతిని సరిగ్గా వినియోగించుకుంటాం' అని భారత కోచ్ క్రిస్పన్ ఛెత్రీ పేర్కొన్నాడు. ఈ టోర్నీ కోసం భారత జట్టు 23 మంది ప్లేయర్లను ఎంపిక చేయగా... గత రెండు మ్యాచ్‌ల్లో 22 మందికి మ్యాచ్ ఆడే అవకాశం దక్కింది. సరైన సమయంలో ప్లేయర్లకు విశ్రాంతినిస్తూ... సబ్‌స్టిట్యూట్‌లను సమర్థవంతంగా వినియోగించుకోవడంతోనే ఇది సాధ్యమైంది. మరోవైపు టోర్నీలో మూడు మ్యాచ్‌లాడిన ఇరాక్... ఒక విజయం, ఒక ఓటమి, ఒక 'డ్రా'తో 4 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక మూడో స్థానంలో ఉంది. ప్రపంచ 173వ ర్యాంకర్ ఇరాక్... ఇదే టోర్నీలో తమ తొలి అంతర్జాతీయ విజయం (మంగోలియాపై 5-2 గోల్స్‌తో) నమోదు చేసుకుంది.

జూనియర్ వరల్డ్ నంబర్‌వన్‌గా తన్వీ శర్మ



కౌలాలంపూర్: యూఎస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన భారత యువతార తన్వీ శర్మ కెరీర్‌లో గొప్ప ఘనత సాధించింది. మంగళవారం విడుదల చేసిన ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) జూనియర్ ర్యాంకింగ్స్‌లో 16 ఏళ్ల తన్వీ శర్మ వరల్డ్ నంబర్‌వన్‌గా అవతరించింది. జూనియర్ మహిళల సింగిల్స్ విభాగంలో పంజాబ్‌కు చెందిన తన్వీ శర్మ ఒక స్థానం మెరుగుపర్చుకొని 19,730 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను అందుకుంది. నంబర్‌వన్‌గా ఉన్న థాయ్‌లాండ్ ప్లేయర్ అన్యాపాత్ 17,925 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయింది. జూనియర్ పురుషుల సింగిల్స్‌లో హైదరాబాద్ ప్లేయర్ తీగల సాయి ప్రసాద్ 10,520 పాయింట్లతో 11వ స్థానంలో నిలిచాడు. జూనియర్ పురుషుల డబుల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గొబ్బూరు విశ్వతేజ్-అరిగెల భార్గవ్ రామ్ జోడీ 13,610 పాయింట్లతో నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతోంది.

చాంపియన్ ఇమ్రాన్

కేపీఆర్ స్మారక ఆలిండియా రేటింగ్ చెస్ టోర్నీ



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా చెస్ సంఘం (హెచ్‌డీసీఏ) ఆధ్వర్యంలో జరిగిన కోనేరు పూర్ణచంద్రరావు (కేపీఆర్) స్మారక ఆలిండియా ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ ఇమ్రాన్ చాంపియన్‌గా నిలిచాడు. లాల్‌బహదూర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ టోర్నీలో మొత్తం 556 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. స్విస్ ఫార్మాట్‌లో తొమ్మిది రౌండ్లపాటు టోర్నీని నిర్వహించారు. నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత అంతర్జాతీయ మాస్టర్ (ఐఎం) ఇమ్రాన్ 8.5 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ఎనిమిది గేముల్లో గెలిచిన ఇమ్రాన్, మరో గేమ్‌ను 'డ్రా' చేసుకున్నాడు. రాఘవ్ శ్రీవత్సవ్ (తెలంగాణ), టీఎం అభిషేక్ (కేరళ), జేపీ కరణ్ (కేరళ) 8 పాయింట్లతో ఉమ్మడిగా రెండో స్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్స్‌ను వర్గీకరించారు. రాఘవ్‌కు రెండో స్థానం ఖరారు కాగా, అభిషేక్‌కు మూడో స్థానం, కరణ్‌కు నాలుగో స్థానం లభించాయి. విజేతగా నిలిచిన ఇమ్రాన్‌కు విన్నర్స్ ట్రోఫీతోపాటు రూ. 75 వేలు నగదు పురస్కారం అందజేశారు. బహుమతి ప్రదానోత్సవానికి కోనేరు పూర్ణచంద్రరావు కుమారుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, కోనేరు హంపి తండ్రి అయిన కోనేరు అశోక్‌తోపాటు తెలంగాణ ఒలింపిక్ సంఘం జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, హెచ్‌డీసీఏ అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

సంజయ్ సారథ్యంలో...

యూరప్ టూర్‌కు భారత పురుషుల హాకీ 'ఎ' జట్టు



న్యూఢిల్లీ: ప్రొ హాకీ లీగ్ యూరప్ అంచె పోటీల్లో భారత జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో... హాకీ ఇండియా (హెచ్ఐ) దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. యువ ఆటగాళ్లకు యూరప్‌లో మ్యాచ్ ప్రాక్టీస్ దక్కాలనే ఉద్దేశంతో... భారత 'ఎ' జట్టును యూరప్ పర్యటనకు పంపుతోంది. దీని కోసం మంగళవారం 20 మంది యువ ఆటగాళ్లతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఈ పర్యటనలో భాగంగా ఈ నెల 8 నుంచి 20 మధ్య ఫ్రాన్స్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడనున్న భారత 'ఎ' జట్టు... ఇంగ్లండ్, బెల్జియంతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. 'నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ టూర్ ఉపయోగపడుతుంది. ప్రతిభగల ప్లేయర్లను గుర్తించడంతో పాటు వారికి అంతర్జాతీయ స్థాయి మ్యాచ్ పరిస్థితులు కల్పించేందుకు ఇది తోడ్పడుతుంది' అని హాకీ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. భారత 'ఎ' జట్టుకు సంజయ్ సారథ్యం వహిస్తుండగా... రబిచంద్రసింగ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. భారత జాతీయ జట్టుకు సహాయక కోచ్‌గా పనిచేస్తున్న శివేంద్ర సింగ్... ఈ టీమ్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. 'యూరప్ ఆటగాళ్ల శైలిని అర్థం చేసుకునేందుకు మన యువ ఆటగాళ్లకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుంది. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడానికి ముందే అంతర్జాతీయ అనుభవం గడించడం ఆటగాళ్లకు ఎంతో తోడ్పడుతుంది' అని శివేంద్ర సింగ్ అన్నాడు. దీంతో జాతీయ జట్టు భవిష్యత్తుకు భరోసా పెరుగుతుందని వెల్లడించాడు.

భారత 'ఎ' హాకీ జట్టు: **గోల్ కీపర్స్:** పవన్, మోహిత్. **డిఫెండర్స్:** ప్రతాప్ లాక్రా, వరుణ్ కుమార్, అమన్‌దీప్ లాక్రా, ప్రమోద్, సంజయ్ (కెప్టెన్). **మిడ్‌ఫీల్డర్స్:** పూవన్న చందూర బాబీ, మొహమ్మద్ రాహీల్, రబిచంద్ర సింగ్, విష్ణుకాంత్ సింగ్, ప్రదీప్ సింగ్, రాజిందర్ సింగ్. **ఫార్వర్డ్స్:** అంగద్‌బీర్ సింగ్, బాబీ సింగ్ ధామి, మణీందర్ సింగ్, వెంకటేశ్ కెంచె, ఆదిత్య అర్జున్ లాథె, సెల్వమ్ కార్తీ, ఉత్తమ్ సింగ్. **స్టాండ్‌బై:** అంకిత్ (గోల్‌కీపర్), సునీల్ (డిఫెండర్), సుదీప్ (ఫార్వర్డ్).

దక్షిణాఫ్రికా ఘనవిజయం

తొలి టెస్టులో 328 పరుగుల తేడాతో జింబాబ్వే చిత్తు




బులవాయో: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన దక్షిణాఫ్రికా జట్టు... జింబాబ్వేతో తొలి టెస్టులో ఘనవిజయం సాధించింది. 537 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే రెండో ఇన్నింగ్స్‌లో 66.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌటైంది. వెల్లింగ్టన్ మసకద్జా (92 బంతుల్లో 57; 9 ఫోర్లు), కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (77 బంతుల్లో 49; 7 ఫోర్లు) కాస్త పోరాడారు. ఓవర్‌నైట్ స్కోరు 32/1తో మంగళవారం నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన జింబాబ్వే జట్టు... సఫారీ బౌలర్ల ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. నిక్ వెల్చ్ (0), వెస్లీ మధెవెరె (0), తఫద్జా ట్సిగా (0) డకౌట్ కాగా... మిగిలినవాళ్లు కూడా ప్రభావం చూపలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బాష్ 5, యూసుఫ్ 3 వికెట్లు పడగొట్టారు. బాష్‌కు ఇదే తొలి ఐదు వికెట్ల ప్రదర్శన. అంతకుముందు దక్షిణాఫ్రికా 418/9 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేయగా... జింబాబ్వే 251 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో 369 పరుగులు చేసిన సఫారీ జట్టు జింబాబ్వే ముందు కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. దక్షిణాఫ్రికా ప్లేయర్ లువాన్ డ్రె ప్రిటోరియస్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆదివారం నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది.

దుబాయ్‌లో ప్రపంచ కబడ్డీ లీగ్

వచ్చే ఏడాది నుంచే శ్రీకారం

న్యూఢిల్లీ: మనదేశంలో విశేషాదరణ చూరగొన్న ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) త్వరలో విశ్వవ్యాప్తంగా కూత పెట్టేందుకు ముస్తాబైంది. ప్రపంచ సూపర్ కబడ్డీ లీగ్ (డబ్ల్యూఎస్‌కేఎల్)కు వచ్చే ఏడాది నుంచి శ్రీకారం చుట్టనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ప్రారంభ ప్రపంచ లీగ్ దుబాయ్‌లో వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య (ఐకేఎఫ్) భాగస్వామ్యంతో ఫ్రాంచైజీ లీగ్ నిర్వహిస్తామని డబ్ల్యూఎస్‌కేఎల్ వర్గాలు తెలిపాయి. మొత్తం ఎనిమిది ఫ్రాంచైజీల్లో పటిష్టమైన భారత బలగం ప్రధాన భూమిక పోషించనుంది. 'ఒక్క భారత్‌లోనే కాదు... ప్రపంచస్థాయిలోనే కబడ్డీ క్రీడా ఎంతో ఎదిగింది. అంతర్జాతీయ క్రీడల్లో మన గ్రామీణ ఆట ప్రముఖ స్థానం సంపాదించుకుంది. పీకేఎల్ ద్వారా దేశంలో సంపాదించుకున్న అభిమాన దళాన్ని ఇక మీదట ప్రపంచ వ్యాప్తంగా సంపాదించుకునేందుకు వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ దోహదం చేస్తుంది. తద్వారా భవిష్యత్తులో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) గుర్తింపు కూడా పొందాలన్నదే మా ప్రధాన లక్ష్యం' అని ఎస్‌జే కబడ్డీ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు శాంభవ్ జైన్ తెలిపారు. ఈ సంస్థ ఆధ్వర్యంలోనే డబ్ల్యూఎస్‌కేఎల్ టోర్నీ జరగనుంది. అంతర్జాతీయ కబడ్డీలో రాణిస్తున్న దక్షిణ కొరియా, ఇరాన్, థాయ్‌లాండ్, పాకిస్తాన్, మలేసియా, జపాన్, కెనడా, అమెరికా దేశాల కబడ్డీ సమాఖ్యలు ఈ లీగ్‌పై ఆసక్తి కనబరుస్తున్నాయని ఆయన చెప్పారు. ఒక్కో ఫ్రాంచైజీ ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ. 48 కోట్ల పర్సు కలిగి ఉంటుంది. ముందుగా ఎనిమిది ఫ్రాంచైజీల ఎంపిక అనంతరం పూర్తిస్థాయి వివరాలు వెల్లడవుతాయని ఆయన పేర్కొన్నారు.



శ్రీలంక X బంగ్లాదేశ్

కొలంబో: శ్రీలంక, బంగ్లాదేశ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ నేడు మొదలుకానుంది. ఈ రెండు జట్ల మధ్య బుధవారం తొలి వన్డే జరగనుంది. లంక జట్టుకు అసలంక... బంగ్లాదేశ్ జట్టుకు మెహదీ హసన్ మిరాజ్ కెప్టెన్‌లుగా వ్యవహరిస్తున్నారు. ఈ రెండు జట్ల మధ్య ఇప్పటి వరకు 57 వన్డేలు జరిగాయి. 43 వన్డేల్లో శ్రీలంక జట్టు గెలుపొందగా... 12 వన్డేల్లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. రెండు వన్డేల్లో ఫలితం రాలేదు.

మండుతున్న ఎండలు

బార్సిలోనాలో వందేళ్ల రికార్డు బద్దలు
- తుర్కియేలో భీకర కార్చిచ్చు
- ఇటలీలో వడగాడ్పులకు ఇద్దరు మృతి
- పారిస్‌లో ఈఫిల్ టవర్ మూసివేత


బెల్జియంలో ఫౌంటెయిన్ వద్ద వేసవి తాపం తీర్చుకుంటున్న వ్యక్తి

పారిస్: భానుడి భగభగలతో యూరప్ ప్రజలు తల్లడిల్లుతున్నారు. అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు రికార్డులు బద్దలు కొడుతున్నాయి. మొట్టమొదటి వడగాడ్పుల తీవ్రతకు పలు చోట్ల కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తూ నివాస ప్రాంతాలను దహించి వేస్తోంది. ప్రభుత్వాలు ప్రజలకు వేడి నుంచి ఉపశమనం కలిగించే చర్యలను అమలు చేస్తున్నాయి. స్పెయిన్ రాజధాని బార్సిలోనాలో ఎండల తీవ్రత వందేళ్ల రికార్డును చెరిపేసింది. 1914లో ఈ నగరంలో జూన్‌లో నమోదైన సరాసరి ఉష్ణోగ్రత 26 డిగ్రీలు. తాజాగా, జూన్ 30న 37.9 డిగ్రీలతో ఈ రికార్డు బద్దలైంది. కొండప్రాంతం, మధ్యధరా సముద్రం మధ్యలో ఉండే బార్సిలోనాలో సాధారణంగా అంతగా ఎండలుండవు. ఈ సీజన్‌లో ఈ పరిస్థితి తలకిందులైంది. స్పెయిన్‌లోని మిగతా ప్రాంతాల్లో సైతం ఎండలు మండిపోతున్నాయి. ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్స్‌లోనూ ఇవే పరిస్థితులు కొనసాగుతున్నాయి. పారిస్‌లో మంగళవారం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మంగళవారం సుమారు 1,300 స్కూళ్లను మూసివేశారు. పారిస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక ఈఫిల్ టవర్‌ను గురువారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇటలీలోని 27 ప్రధాన నగరాలకు గాను 17 చోట్ల వడగాడ్పులు వీస్తున్నాయి. వడగాడ్పులతో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. యూకేలోని కెంట్‌లో అత్యధికంగా 33.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ ఏడాదిలో ఇదే అత్యధికం కావడం గమనార్హం. అత్యధికంగా 35 డిగ్రీల వరకు పెరిగే ప్రమాదముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అదేసమయంలో తుర్కియేలో మొదలైన కార్చిచ్చు నివాసప్రాంతాల్లోకి వేగంగా వ్యాపిస్తోంది. ప్రభుత్వం బిలెసిక్, హటాయ్, ఇజ్మిర్ నగరాల నుంచి ముందు జాగ్రత్తగా 50 వేల మందిని ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు తరలించింది. కొన్ని ప్రాంతాల్లో మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ విద్యుత్, నీటి సరఫరా వ్యవస్థలు పనిచేయడం లేదు. గ్రీస్‌లోనూ అత్యధిక ఉష్ణోగ్రతలు జనాన్ని ఠారెత్తిస్తున్నాయి. వీటికి తోడు కార్చిచ్చు ప్రమాదం పొంచి ఉందని అధికారులు చియోస్, సమోస్, ఇకారియా, కితిరా, లకోనియా అట్టికా తదితర ప్రాంతాల్లో ప్రమాదహెచ్చరికలు జారీ చేశారు.


ఇటలీ, ఫ్రాన్స్ సరిహద్దులోని అర్జెంటెరాలో భారీవర్షాలతో కొండచరియలు విరిగిపడటంతో ఎస్ఎస్ 21 రహదారి మీదుగా దిగువకు ప్రవహిస్తున్న బురద. ఇటలీ పోలీసులు ఈ ఫొటో విడుదల చేశారు.

కేరళలో 'ఆరోగ్య' రగడ

- డాక్టర్ ఫేస్‌బుక్ పోస్ట్‌తో దుమారం
- దర్యాప్తునకు ఆదేశించిన ప్రభుత్వం

తిరువనంతపురం: కేరళ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉందా? ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే చర్చ! తిరువనంతపురంలోని అతి పురాతన ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో పరికరాల కొరతను బయట పెడుతూ ఒక సీనియర్ వైద్యుడు చేసిన ఫేస్‌బుక్ పోస్ట్ రాజకీయ దుమారం రేపుతోంది. రాష్ట్రంలో ప్రజారోగ్యం వెంటిలేటర్‌పై ఉందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దాంతో సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఈ ఉదంతంపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. ఆస్పత్రిలో శస్త్రచికిత్స పరికరాల నిరంతర కొరతపై ఆవేదన వ్యక్తం చేస్తూ డాక్టర్ హారిస్ చిరక్కల్ శుక్రవారం ఫేస్‌బుక్‌లో పోస్టు చేయడంతో తుఫాను మొదలైంది. "వైద్య కళాశాలలో ప్రతి విభాగంలోనూ సమస్యలే! తక్షణం జరగాల్సిన క్లిష్టమైన ఆపరేషన్లను కూడా పరికరాల కొరతతో వాయిదా వేయాల్సి వస్తోంది. కొనుగోలు చేసిన పలు పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఆగస్టు 4 దాకా రోగులు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు. పరిస్థితి సమస్యాత్మకంగా ఉంది. రోగులే శస్త్రచికిత్స పరికరాలను కొనుగోలు చేయవలసి వస్తుంది"అని పోస్టులో పేర్కొన్నారు. "విజిలెన్స్ దర్యాప్తు జరిగితే, అది తీవ్ర సమస్యగా మారుతుంది. వైద్యులు లంచాలు తీసుకున్నట్లు చిత్రిస్తారు. నాకైతే ఉద్యోగం మానేయాలనే ఆలోచన ఉంది. అధికారులకు విజ్ఞప్తి చేసీ చేసీ అలసిపోయా. అందుకే ఈ పోస్ట్ చేస్తున్నా. 'నిజాన్ని కప్పిపెట్టకూడదు. నా స్నేహితులు చాలా మంది ప్రైవేట్ ఆసుపత్రులలో చేరి కోటీశ్వరులయ్యారు. సమాజానికి తిరిగివ్వాలనే నేను ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్నా"అని చిరక్కల్ జోడించారు. సమస్యను పరిష్కరిస్తామని ఆరోగ్య మంత్రి కార్యాలయం నుంచి హామీ రావడంతో పోస్టును తొలగించారు. చిరక్కల్‌కు కేరళ ప్రభుత్వ వైద్య కళాశాల ఉపాధ్యాయుల సంఘం మద్దతు ఇచ్చింది. అధికారులు ఆయనపై ప్రతీకార చర్యలకు పాల్పడితే ఊరుకోబోమని హెచ్చరించింది. చిరక్కల్‌ను నిజాయితీగల వైద్యుడిగా ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ అభివర్ణించారు.

విపక్షాల విమర్శలు

ప్రజారోగ్య దుస్థితిపై విపక్ష కాంగ్రెస్, బీజేపీ విరుచుకుపడ్డాయి. కేరళ ప్రజారోగ్య రంగం వెంటిలేటర్ సహాయంతో చికిత్స పొందుతోందని విపక్ష నాయకుడు వి.డి.సతీశన్ విమర్శించారు. ఆరోగ్య రంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటోందని బీజేపీ విమర్శించింది. సీపీఎం ప్రభుత్వ అవినీతి, దుర్వినియోగమే ఇందుకు కారణమని ఆరోపించింది.

నివసించే చోటే నమోదు చేసుకోండి

- స్వస్థలాల్లో ఓటు నమోదుపై ఈసీ విముఖత

న్యూఢిల్లీ: స్వస్థలాల్లో కంటే పౌరులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గాల పరిధిలోనే ఓటరుగా పేరు నమోదుచేసుకుంటే మంచిదని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ మంగళవారం వ్యాఖ్యానించారు. త్వరలో బిహార్‌లో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికీ వెళ్లి అధికారులు ఓటర్ల జాబితాను తనిఖీ చేసి సవరించనున్న నేపథ్యంలో సీఈసీ ఓటర్ నమోదు అంశంపై మాట్లాడటం గమనార్హం. మంగళవారం ఢిల్లీలో బూత్ లెవ్ ఆఫీసర్(బీఎల్ఓ)లనుద్దేశిస్తూ జ్ఞానేశ్ మాట్లాడారు. "వాస్తవానికి ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారమైతే ఏ శాసనసభ నియోజకవర్గంలో అయితే ఓటరు నివసిస్తాడో అక్కడే అతనికి ఓటు హక్కు వినియోగించుకునే హక్కు ఉంటుంది. ఉదాహరణకు మీరు ఢిల్లీలో నివసిస్తున్నారు. సొంతిల్లు బిహార్‌లోని పట్నాలో ఉంది. అయినాసరే మీరు ఢిల్లీలోనే ఓటర్‌గా పేరును నమోదుచేసుకోవాల్సి ఉంటుంది"అని ఆయన అన్నారు. "కొందరు గతంలో ఉన్న ప్రాంతంలో సంపాదించిన ఓటరు కార్డును అలాగే అట్టిపెట్టుకుని, కొత్త ప్రాంతంలో మరో ఓటర్ కార్డును సాధిస్తున్నారు. పోలింగ్ వేళ పాత ప్రాంతంలో ఓటు హక్కును ఉపయోగించుకుంటున్నారు. ఇది నేరం"అని సమావేశంలో పాల్గొన్న కొందరు అధికారులు గుర్తుచేశారు.

మోనోజిత్ నన్నూ వేధించాడు

- కోల్‌కతా లా కాలేజీలో గ్యాంగ్ రేప్ ఘటనలో ప్రధాన నిందితుడిపై మరో యువతి ఆరోపణ
- అతడికి ఎమ్మెల్యే అశోక్ అండ ఉందని వెల్లడి

కోల్‌కతా: సౌత్ కలకత్తా లా కాలేజీలో విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ కేసు మరో మలుపు తిరిగింది. ఈ దారుణానికి పాల్పడిన ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా గతంలో తనపైనా లైంగిక దాడికి పాల్పడ్డాడని మరో విద్యార్థిని తెలిపింది. రెండేళ్ల క్రితం కాలేజీలో ఈ ఘటన చోటుచేసుకుందని వివరించింది. అతడికి రాజకీయ పలుకుబడి, ముఖ్యంగా కాలేజీ బోర్డు అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్ కుమార్ దేబ్ అండ ఉందని వివరించింది. బయటకు వెల్లడిస్తే తీవ్ర పరిణామాలుంటాయని తల్లిదండ్రులను, సోదరిని చంపేస్తానంటూ అతడు బెదిరించాడని తెలిపింది. భయపడి ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయినట్లు తెలిపింది. తన మాదిరిగా మోనోజిత్ సుమారు 15 మంది విద్యార్థినులను వేధించాడని ఆరోపించింది. మోనోజిత్‌పై కొందరు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని తెలిపింది. ఇలా ఉండగా, రెండు నెలల క్రితం మోనోజిత్ పోలీసు అధికారిపై దాడి చేయడంతోపాటు పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసినట్లు తాజాగా వెల్లడైంది. కస్బా ప్రాంతంలోని లా కాలేజీకి సమీపంలో హెచ్‌డీఎఫ్‌సీ కియోస్క్ వద్ద ఏప్రిల్ 13న ఈ ఘటన చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. జూన్ 28వ తేదీన లా కాలేజీలో జరిగిన గ్యాంగ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడు మోనోజిత్‌ను కాంట్రాక్టు ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పించారు. అదే విధంగా, ఇద్దరు సహనిందితుడు ప్రమిత్ ముఖర్జీ, జయీబ్ అహ్మద్‌లను కాలేజీ నుంచి బహిష్కరించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే అశోక్ కుమార్ దేబ్ సారథ్యంలో జరిగిన కాలేజీ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం వీరు ముగ్గురూ పోలీస్ కస్టడీలో ఉన్నారు.

ముఖ్యమంత్రి మార్పు లేదు

- దానిపై ఎవరూ మాట్లాడొద్దు
- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ స్పష్టీకరణ

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్ మంగళవారం కొట్టిపారేశారు. ప్రస్తుతం అలాంటి చర్చే లేదని అన్నారు. అవాస్తవ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సీఎం మార్పుపై ఎవరూ మాట్లాడొద్దని కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, నేతలను ఆదేశించారు. డి.కె.శివకుమార్ త్వరలో ముఖ్యమంత్రి కాబోతున్నారంటూ వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే హెచ్.ఎ.ఇక్బాల్ హుస్సేన్‌కు నోటీసు ఇస్తామని, ఆయన వివరణ కోరుతామని వెల్లడించారు. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించారు. పార్టీ నియామావళికి అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంచేశారు. సీఎం మార్పును ఇప్పుడు ఎవరూ కోరుకోవడం లేదని, తమ దృష్టి మొత్తం 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలపైనే ఉందని శివకుమార్ తేల్చిచెప్పారు. తన గురించి ఇతరులు మాట్లాడడం తనకు ఇష్టం లేదన్నారు. అలాంటి అంశాలపై ఎవరూ మీడియాతో మాట్లాడొద్దని పేర్కొన్నారు.

ఖైదీల జాబితా మార్చుకున్న భారత్, పాక్

ఇస్లామాబాద్: భారత్, పాకిస్తాన్ అధికారులు కస్టడీలో ఉన్న ఖైదీల జాబితాను పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు. భారతీయులుగా భావిస్తున్న 246 మంది ఖైదీల పేర్లను పాకిస్తాన్ అప్పగించింది. వీరిలో 53 మంది పౌరులు, 193 మంది మత్స్యకారులు ఉన్నారు. ఈ విషయాన్ని ఇస్లామాబాద్‌లోని భారత హై కమిషన్ కార్యాలయం మంగళవారం తెలిపింది. అదే విధంగా, భారత్ తమ దేశంలోని జైళ్లలో ఉన్న పాకిస్తానీయులుగా భావిస్తున్న 463 మందితో కూడిన జాబితాను ఢిల్లీలోని పాక్ హై కమిషన్ కార్యాలయం అధికారికి అందజేసింది. వీరిలో 382 మంది పౌరులు, 81 మంది జాలర్లు ఉన్నారు. 2008లో కుదిరిన అంగీకారం ప్రకారం..ఇరు దేశాలు ఏటా జనవరి 1న, తిరిగి జూలై ఒకటో తేదీన తమ వద్ద ఖైదీలుగా ఉన్న వారి జాబితాను పరస్పరం మార్చుకుంటాయి.

ఇరాక్‌లో విమానాశ్రయంపై రాకెట్ దాడి

బాగ్దాద్: ఇరాక్‌పై సోమవారం అర్ధరాత్రి రాకెట్ దాడులు జరిగాయి. కిర్కుక్ విమానాశ్రయంలోని సైనిక విభాగంపై రెండు రాకెట్లు పడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు. మూడో రాకెట్ నగరంలో ఓ ఇంటిని తాకింది. దాడులకు ఏ సంస్థా బాధ్యత వహించలేదు. విమానాశ్రయానికి ఎలాంటి నష్టమూ జరగలేదని, కార్యకలాపాలు యథావిధిగా నడుస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఇరాక్‌లో గతంలోనూ అనేక రాకెట్, డ్రోన్ దాడులు జరిగాయి. ఏళ్ల తరబడి యుద్ధం, అస్థిరత తర్వాత దేశం ఇటీవలే కాస్త ప్రశాంతంగా ఉంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి 12 రోజుల యుద్ధం ముగిసే కొద్ది గంటల ముందు గుర్తు తెలియని డ్రోన్లు బాగ్దాద్, దక్షిణ ఇరాక్‌లోని సైనిక స్థావరాల వద్ద రాడార్ వ్యవస్థలను ఢీకొట్టాయి.

పోలీసులంటే దేవుళ్లు కాదు

- బెంగళూరులో తొక్కిసలాటకు ఆర్సీబీదే బాధ్యత
- కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ స్పష్టీకరణ

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో గత నెల 4న జరిగిన తొక్కిసలాటకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) క్రికెట్ జట్టు బాధ్యత వహించాలని కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్(క్యాట్) పేర్కొంది. ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ఐపీఎస్ అధికారి వికాశ్ కుమార్‌తోపాటు పలువురు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తనను సస్పెండ్ చేయడాన్ని సవాలు చేస్తూ వికాశ్ కుమార్ 'క్యాట్'ను ఆశ్రయించారు. సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. ఆయన విజ్ఞప్తిపై క్యాట్ విచారణ జరిపింది. విజయోత్సవాలకు దాదాపు 5 లక్షల మంది తరలివచ్చారని, ఇందుకు ఆర్సీబీదే బాధ్యత అని స్పష్టంచేసింది. పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోలేదని తప్పుపట్టింది. ఐపీఎల్‌లో ఆర్సీబీ గెలిచిన తర్వాత బెంగళూరులో విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జట్టు యాజమాన్యం హఠాత్తుగా సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో లక్షల మంది తరలివచ్చారని, వారిని అదుపులో చేయడం పోలీసులకు సాధ్యం కాలేదని వెల్లడించింది. తగినంత సమయం లేకపోవడంతో వారు ఏర్పాట్లు చేయలేకపోయారని తెలిపింది. 'పోలీసులు కూడా మామూలు మనుషులే. వారు దేవుళ్లు కాదు. ఇంద్రజాలికులు కూడా కాదు. వారు మాయలు మహిమలు ప్రదర్శించలేరు. పోలీసుల వద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదు"అని క్యాట్ తేల్చిచెప్పింది. వికాశ్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ కర్ణాటక ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేసింది.

మోషే, ప్రవక్తపై కార్టూన్లు

- తుర్కియేలో ఇద్దరు కార్టూనిస్టుల అరెస్టు

అంకారా: మోషే, మహమ్మద్ ప్రవక్త కరచాలనం చేస్తున్నట్లు క్యారికేచర్ వేసిన ఇద్దరు కార్టూనిస్టులను తుర్కియే పోలీసులు అరెస్టు చేశారు. లెమాన్ వారపత్రిక ప్రచురించిన ఆ క్యారికేచర్‌లో వారిద్దరూ ఆకాశంలో కరచాలనం చేసుకుంటుండగా కింద యుద్ధ వాతావరణంలో క్షిపణులు ఎగురుతున్నట్టుగా చిత్రించారు. ఇది మతపరమైన భావాలను దెబ్బతీసేలా ఉందంటూ ప్రభుత్వం ఖండించింది. దాంతో లెమాన్ క్షమాపణలు తెలిపింది. సంఘర్షణల నేపథ్యంలో మత సామరస్యాన్ని ప్రోత్సహించే సందేశంగా ఆ క్యారికేచర్ ఉంటుందని భావించినట్టు వెల్లడించింది. అయినప్పటికీ కార్టూనిస్ట్ డోగన్ పెహ్లెవాన్‌తో పాటు పత్రిక ఎడిటర్-ఇన్-చీఫ్, ఇన్‌స్టిట్యూషనల్ డైరెక్టర్, గ్రాఫిక్ డిజైనర్లను కూడా అరెస్టు చేసినట్లు మంత్రి అలీ తెలిపారు.

తగ్గిన వాణిజ్య ఎల్పీజీ ధర

- 19 కిలోల సిలిండర్‌పై రూ.58.50 తగ్గుదల
- హైదరాబాద్‌లో రూ.1,798, ఢిల్లీలో రూ.1,665

సాక్షి, న్యూఢిల్లీ: వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరను చమురు మార్కెటింగ్ కంపెనీలు మరోసారి తగ్గించాయి. తాజాగా రూ.58.50 మేర తగ్గించడంతో దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,665కు చేరింది. జూలై 1 నుంచి ఈ ధర అమల్లోకి వచ్చింది. చిన్న, మధ్య తరహా హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్స్ షాపులు, తదితర వ్యాపార సంస్థలకు ఇది ఉపశమనం కలిగించనుంది. కాగా, వాణిజ్య ఎల్పీజీ ధర తగ్గడం ఈ ఏడాదిలో ఇది ఐదోసారి కావడం గమనార్హం. హైదరాబాద్‌లో 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1,798.50కు తగ్గింది. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వరంగ చమురు సంస్థలు ప్రతీ నెలా ఒకటో తేదీన ఎల్పీజీ ధరలను అంతర్జాతీయ గ్యాస్ ధరల ఆధారంగా సవరిస్తుంటాయి.

ప్రధాన నగరాల్లో తాజా ఎల్పీజీ సిలిండర్ ధరలు	
ఢిల్లీ:	రూ.1,665
హైదరాబాద్:	రూ.1,798
చెన్నై:	రూ.1,881
బెంగళూరు:	రూ.1,796
కోల్‌కతా:	రూ.1,769
ముంబై:	రూ.1,616

కావాలంటే చెక్ చేసుకోండి

- అర్మేనియా చర్చిల మతాధిపతికి సవాల్ విసిరిన ఆ దేశ ప్రధాని

యెరవాన్(అర్మేనియా): అజర్‌బైజాన్‌తో జరిగిన యుద్ధంలో ఓడి నాగోర్నో-కారాబాఖ్ ప్రాంతాన్ని కోల్పోయిన ఉదంతంలో ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌పై చర్చి సభ్యుల ఆరోపణలు పెరగడంతో నికోల్ అనూహ్య సవాల్ విసిరారు. అజర్‌బైజాన్ ముస్లింలకు తలొగ్గిన నికోల్ సున్తీ చేయించుకున్నాడంటూ చర్చి వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ప్రధాని నికోల్.. అపోస్టోలిక్ చర్చిల అత్యున్నత మతాధికారి క్యాథలికోస్ కరేకిన్-2కు ఒక సవాల్ విసిరారు. "నేను వందశాతం క్రైస్తవుడినే. కావాలంటే మీ ముందు ప్యాంట్ విప్పుతాను. చూసి చెక్ చేసుకోండి"అని ప్రకటించారు. ఇప్పుడు ఈ అంశం తీవ్ర వివాదమైంది. ప్రభుత్వాన్ని కూలదోసేందుకు చర్చి వర్గాలు భారీ కుట్ర పన్నారంటూ, తిరుగుబాటు లేవదీసేందుకు వ్యూహరచన చేశారని ప్రధాని నికోల్ ప్రకటించారు. ఆర్చ్‌బిషప్ బగ్రాట్ గాస్టాన్‌యాన్ సహా 16 మందిని ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షం చేపట్టిన 'పవిత్ర ఘర్షణ'ఉద్యమానికి బగ్రాట్ గాస్టాన్‌యాన్ నేతృత్వంవహిస్తున్నందుకే ఆయనను అరెస్ట్ చేశారని చర్చి అంటోంది.

ఆవులను పూజించే భారతీయులే దొంగలు

యూకే వ్లోగర్ తీవ్ర ఆరోపణలు

లండన్: బ్రిటిష్ యూట్యూబర్ మైల్స్ రౌలెట్జ్ అలియాస్ లార్డ్ మైల్స్ మరోసారి భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కాడు. దుబాయ్‌లో ఉండగా ఇతడు యాపిల్ కంపెనీకి చెందిన ఎయిర్ పాడ్స్‌ను పోగొట్టుకున్నాడు. ఏడాది తర్వాత అవి పాకిస్తాన్‌లో దొరికాయి. వీటిని దుబాయ్‌లో తన దగ్గర్నుంచి ఓ భారతీయుడు కొట్టేసి, పాక్ వాసికి అమ్మేశాడని ఆరోపించాడు. అంతటితో ఆగక హిందువుల విశ్వాసాలను తప్పుబడుతూ.. 'ఆవులను పూజించే భారతీయులే దొంగలు. చాలా మంది భారతీయులు అవినీతికి పాల్పడతారు. ఆవును దేవుడంటూ పూజిస్తారు. వాళ్లసలు నిజంగా మనుషులే కాదు. నా రూం క్లీన్ చేయాలని వాళ్లకి అప్పగిస్తే ఎయిర్ పాడ్స్‌ను కొట్టేశారు. పాకిస్తాన్‌లో ఉండే వ్యక్తికి అమ్ముకున్నారు. నిండా 140 కోట్ల సమస్యలున్న దేశమది'అంటూ పాక్ మీడియాతో వ్యాఖ్యానించాడు. ఎయిర్‌పాడ్స్‌లో ఉన్న 'లాస్ట్ మోడ్'జీపీఎస్ సాయంతో తన ఎయిర్‌పాడ్స్ ఆచూకీని కనిపెట్టాడు మైల్స్. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని జీలమ్‌లోని కాలా గుజ్రాన్‌లో ఉన్నట్లు తెల్సుకుని, పోలీసులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇల్లిల్లూ తిరిగి ఎయిర్‌పాడ్స్ పెట్టుకున్న వ్యక్తిని పట్టుకున్నారు. దుబాయ్‌లో ఓ భారతీయుడు తనకు వాటిని అమ్మినట్లు అతడు విచారణలో వెల్లడించాడని పోలీసులు తెలిపారు. అది దొంగ సొత్తని తనకు తెలియదని చెప్పుకున్నాడు. జీలమ్ పోలీసులిచ్చిన సమాచారంతో అతడు జీలమ్ చేరుకోగా పోలీసులు అతడికి ఎయిర్‌పాడ్స్ అందజేశారు. స్కాట్లాండ్ యార్డు పోలీసులు సైతం తనవంటి బ్రిటిష్ పౌరుడికి ఈ స్థాయిలో స్పందించరు అంటూ వారిపై ప్రశంసలు కురిపించాడు. తన ఫిర్యాదు మేరకు దుబాయ్ పోలీసులు కూడా ఎయిర్‌పాడ్స్‌ను దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశారన్నారు. దొంగలంటే తనకిష్టముండదని వ్యాఖ్యానించాడు. గతేడాది కూడా ఇతడు భారతీయులే లక్ష్యంగా జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడు.

మణిపూర్‌ను వదిలేసి విదేశీ ప్రయాణాలా?

- ప్రధాని మోదీపై కాంగ్రెస్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: దేశం ఎదుర్కొంటున్న అతిముఖ్యమైన విషయాలను వదిలేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరచూ విదేశీ పర్యటనలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మణిపూర్‌లో కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నా పట్టించుకోవడం లేదని, అక్కడికి ఒక్కసారి కూడా వెళ్లలేదని విమర్శించింది. అదేవిధంగా, భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు తానే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటనలు చేస్తున్నా మోదీ మౌనంగా ఉంటున్నారంటూ మంగళవారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో పలు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నిర్ణయాల కారణంగానే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో మనకు నష్టాలు మిగిలాయని రక్షణ శాఖ అధికారులు చేస్తున్న ఆరోపణలకు ఆయన సమాధానమివ్వడం లేదన్నారు. పహల్గాంలో దారుణానికి పాల్పడిన ఉగ్రవాదులను 70 రోజుల తర్వాత కూడా పట్టుకోలేకపోయారని విమర్శించారు. ఇది ప్రధాని తీవ్ర వైఫల్యంగా ఆయన పేర్కొన్నారు. 'విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎవరైనా వాటిని ఎదుర్కొని నిలబడతారు. మన ప్రధాని మాత్రం విదేశాలకు పయనమవుతారు'అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ నెల 2 నుంచి 8 రోజులపాటు ప్రధాని మోదీ 5 దేశాల పర్యటించనుండటం తెల్సిందే.


యాంటార్ షిప్‌యార్డులో తమాల్ వద్ద భారత, రష్యా నేవీ అధికారులు

రష్యాలో ఐఎన్ఎస్ తమాల్ జల ప్రవేశం

న్యూఢిల్లీ: రష్యా తయారీ గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తమాల్ మంగళవారం భారత నావికా దళంలో చేరింది. అత్యాధునిక ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలు, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణి, వివిధ రకాల శతఘ్ని వ్యవస్థలు దీని ప్రత్యేకత. 125 మీటర్ల పొడవు, 3,900 టన్నుల బరువుండే ఈ యుద్ధ నౌక భారత్, రష్యాల అత్యాధునిక సాంకేతికతలు, అత్యుత్తమ వ్యవస్థలను ఉపయోగించి రూపొందించారు. రష్యాలోని తీరప్రాంత నగరం కలినిన్‌గ్రాడ్ సమీపంలోని యాంటార్ షిప్‌యార్డులో రష్యా, భారత నేవీ అధికారుల సమక్షంలో దీనిని జలప్రవేశం చేయించారు. గత రెండు దశాబ్దాల కాలంలో రష్యా అందజేసిన 8వ క్రివాక్ తరగతి ఫ్రిగేట్ ఇది. అదేవిధంగా, తుషిల్ క్లాస్‌కు చెందిన రెండో నౌక కూడా. కలినిన్‌గ్రాడ్‌లో మకాం వేసిన భారత నిపుణులు దీని నిర్మాణాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. నిట్టనిలువుగా ప్రయోగించే సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్లు, నవీకరించిన 100మిమీ శతఘ్నులు, యాంటీ సబ్‌మెరీన్ రాకెట్లు, ఫైర్ కంట్రోల్ రాడార్లు, వ్యవస్థలు దీని సొంతం. కఠిన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా తమాల్‌ను రూపొందించారు. సుమారు 250 మంది సిబ్బంది ఇందులో ఉంటారు. ఇంద్ర దేవుని కరవాలం పేరే తమాల్. అదేవిధంగా, ఈ యుద్ధ నౌక చిహ్నం జాంబవంత.

ప్రయోగాలు మొదలెట్టిన శుభాంశు

- మయోజెనిసిస్ పరిశోధనలో నిమగ్నం

న్యూఢిల్లీ: కోట్లాది భారతీయుల అంతరిక్ష స్వప్నాన్ని సాకారం చేస్తూ యాగ్జియం-4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)కు చేరుకున్న భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా తన శాస్త్రీయ ప్రయోగాల పర్వానికి శ్రీకారం చుట్టారు. శూన్యస్థితిలో మనిషి కండర క్షీణతపై శుక్లా అధ్యయనంమొదలెట్టారు. కండరాల క్షీణతకు గురుత్వాకర్షణ ఏ మేరకు కారణమవుతుంది? ఈ రెంటి మధ్య సంబంధాలేంటి? అంశాలపై ఆయన పరిశోధనలు సాగుతున్నాయని యాగ్జియం స్పేస్ సంస్థ పేర్కొంది. చాలా రోజులపాటు అంతరిక్షయాత్రల్లో గడిపే వ్యోమగాములను కండరాల క్షీణత పెద్దసమస్యగా తయారైంది. దీనికి పరిష్కారం కనుగొనేందుకు శుక్లా ప్రయత్నిస్తున్నారు. పరిశోధనలో భాగంగా త్రిమితీయ అస్థిపంజర కండరం నుంచి సూక్ష్మస్థాయిలో కణజాలాన్ని అత్యంత స్వల్పస్థాయి గురుత్వాకర్షణకు గురిచేసి మార్పులను గమనించారు. మయోడీ1, మయోజీ కణ నియంత్రకాల పనితీరు సూక్ష్మ గురుత్వాకర్షణ స్థితిలో ఎలా ఉందో శుక్లా పరిశీలించారు.

అభివృద్ధి చెందిన తమిళనాడులో కస్టోడియల్ హత్యా?

- విద్యా రంగంలో ప్రగతి సాధించిన రాష్ట్రంలో ఇలా జరగడం ప్రమాదకరమే
- పోలీసుల తీరుపై మద్రాసు హైకోర్టు ఆగ్రహం
- అజిత్ కుమార్ మృతిపై సీబీఐ విచారణ జరిపించాలని ఆదేశం

చెన్నై: ఆలయంలో బంగారు ఆభరణాలు చోరీ చేశాడన్న ఆరోపణలతో ఆలయ సెక్యూరిటీ గార్డును పోలీసులు చిత్రహింసలు పెట్టడం, కస్టడీలో అతడు మరణించడం తమిళనాడులో సంచలనం సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తమిళనాడు పోలీసుల తీరుపై మద్రాసుహైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆభరణాలు దొంగతనం చేసినట్లు ఫిర్యాదు రావడంతో సెక్యూరిటీ గార్డు అజిత్ కుమార్(29)ను గత నెల 27న శివగంగ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత తిరుప్పువనం పోలీసు కస్టడీలో అజిత్ కుమార్ శవమై కనిపించాడు. ఈ ఉదంతంపై బాధితుడి తల్లి తొలుత పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు పట్టించుకోలేదు. దాంతో హైకోర్టులో ఫిర్యాదు చేశారు. ఆమె పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఎం సుబ్రమణియం తాజాగా విచారణ చేపట్టారు. రాజ్యం(ప్రభుత్వం) తన సొంత పౌరుడినే బలి తీసుకుందని అన్నారు. అజిత్‌కుమార్ మృతదేహంపై 44 గాయాలు ఉన్నాయని, పోలీసులు అన్ని అవయవాలపై దాడి చేశారని ఆక్షేపించారు. బాధితుడి నోరు, చెవుల్లో కారంపొడి చల్లి దారుణంగా హింసించారని, పోస్టుమార్టం నివేదిక దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. పోలీసులది ముమ్మాటికీ రాక్షస చర్య అని దుయ్యబట్టారు.

హత్యకు ఏ చట్టం అనుమతిస్తోంది?

"అక్షరాస్యత రేటు తక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఘోరం జరిగి ఉండదు. అన్ని రంగాల్లో గొప్ప అభివృద్ధి సాధించామని ప్రభుత్వం స్వయంగా చెప్పుకుంటున్న తమిళనాడులో ఇలా జరగడం నివ్వెరపరుస్తోంది. విద్యాపరంగా ప్రగతి సాధించిన తమిళనాడులో ఈ దారుణం చోటుచేసుకోవడం నిజంగా ప్రమాదకరమే. పోలీసు స్టేషన్లలో నిందితులను కొట్టిచంపడం తగదు. ఇలాంటివి పునరావృతం కావడానికి వీల్లేదు. అజిత్ కుమార్‌ను దారుణంగా కొట్టారు. శరీరంపై ఏ ఒక్క భాగాన్నీ వదల్లేదు. అందుకే కస్టడీలోనే వెంటనే మరణించాడు. సాధారణ హత్యలో ఇన్ని రకాల గాయాలు ఉండవు. బాధితుడికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదు. అలాంటి యువకుడిని కస్టడీలో రాక్షసంగా చంపడం ఏమిటి?. ఏ చట్టం ఇందుకు అనుమతిస్తోంది?"అని జస్టిస్ సుబ్రమణియన్ నిలదీశారు. అజిత్ కుమార్ తల్లి ఫిర్యాదు చేసినా సంబంధిత పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. యువకుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, అతడి సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామంటూ ఎందుకు బేరసారాలు సాగించారని అడిగారు. ఈ వ్యవహారంలో సాక్ష్యాధారాలు పరిరక్షించాలని, సీసీటీవీ ఫుటేజీని కోర్టుకు అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ హత్యాకాండపై సీబీఐతో విచారణ జరిపించాలని, సంబంధిత పోలీసులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఈ ఉదంతంపై రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని, ఈ నెల 8లోగా నివేదిక ఇవ్వాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించారు.

సీబీఐకి అజిత్ కుమార్ కేసు..

అజిత్ కుమార్ మృతి కేసును సీబీఐకి అప్పగించాలని ఆదేశిస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురు పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పోలీసులపై హత్య కేసు నమోదయ్యింది. వారిలో ఐదుగురు అరెస్టయ్యారు. అజిత్ కుమార్ మృతిపై పారదర్శకంగా విచారణ జరగాలన్నదే తమ ఉద్దేశమని సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. సీబీఐకి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు.

'చతుర్వర్ణ వ్యవస్థ' ఎక్కడ పేర్కొన్నారు?

భారతదేశంలో ఒక ప్రత్యేక రకమైన సామాజిక స్తరీకరణ (Social Stratification) కనిపిస్తుంది. దీన్ని 'కుల వ్యవస్థ'గా పేర్కొంటారు. ప్రపంచం మొత్తం మీద పరిశీలిస్తే కొన్ని ప్రాంతాల్లో కులం లక్షణాలు కనిపిస్తున్నప్పటికీ భారత్‌లోని కులవ్యవస్థ విశిష్టమైంది. హిందూ సామాజిక వ్యవస్థ కుల విధానంపై ఆధారపడి ఉంది. కులం అనేది ఏ మాత్రం సరళత లేని అంశంగా పరిణమించింది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

సోషియాలజీ

కులం - కులతత్వం

కులం అనే పదం 'Caste' అనే పోర్చుగీస్ పదం నుంచి ఉద్భవించింది. కాస్ట్ అంటే..

1) వారసత్వం
2) వంశ పారంపర్యంగా కలిగేది

అనే అర్థాలున్నాయి.

కుల వ్యవస్థ భారతీయ సామాజిక వ్యవస్థకు ఒక 'మూలస్తంభం'గా ఉంది. హిందూ సమాజం మినహాయించి మరే ఇతర సమాజంలోనూ కులాలు కనిపించవు. వివిధ పరిశోధకులు కులానికి సంబంధించి భిన్న రకాల నిర్వచనాలు ఇచ్చారు.

'కొన్ని సమూహాలు లేదా కుటుంబాలు కలిసి ఒకే పేరుతో, ఒకే విధమైన వంశానుక్రమంతో ఉండి వంశపారంపర్యంగా ఒకే విధమైన పేరుతో గుర్తింపు పొందడాన్ని కులం అంటారు' - **హెర్బర్ట్ రిస్లీ**

'కులం అంటే ఒక పరధీకృతమైన సమూహం (Closed Group)'

- **టి.ఎస్. మదన్, డి.ఎన్. మజుందార్**

'ఒక వర్గం (Single Group) కచ్చితంగా వారసత్వాన్ని పాటించినప్పుడు దాన్ని కులంగా పేర్కొనవచ్చు' - **సి.హెచ్. కూలే**

ఎమ్.ఎన్. శ్రీనివాసన్, హట్టన్ కులం ఆవిర్భావం గురించి పేర్కొన్నారు.

కులం ఆవిర్భావం

భారతదేశంలో సాహిత్య రచన ఆర్యుల కాలంలో (క్రీ.పూ. 1500 నుంచి క్రీ.పూ. 500 మధ్య) జరిగింది. ఈ సాహిత్యాన్ని ప్రధానంగా 8 రకాలుగా గుర్తించవచ్చు.

అవి:

1) వేదాలు
2) బ్రాహ్మణాలు
3) అరణ్యకాలు
4) ఉపనిషత్తులు

- వేదాంగాలు
- పురాణాలు
- ఉపవేదాలు
- ఇతిహాసాలు

వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులను 'శృతి సాహిత్యం' అంటారు. అంటే 'అతి పవిత్రమైనవి' అని అర్థం. వీటినే 'అపౌరుషేయాలు'గా పేర్కొంటారు. అంటే దేవతలు రాసి ప్రజలకు ఇచ్చారు అని అర్థం.

వేదం అంటే 'నాలెడ్జ్' అని అర్థం. వేదాలు నాలుగు. **అవి:**

1) రుగ్వేదం
2) యజుర్వేదం
3) సామవేదం
4) అధర్వణ వేదం

రుగ్వేదంలో పదో అధ్యాయంలో 1028 శ్లోకాలు ఉన్నాయి. ఈ అధ్యాయంలోనే 'పురుష సూక్తం' గురించి ఉంది. సమాజాన్ని వర్ణం ఆధారంగా బ్రహ్మ నాలుగు రకాలుగా సృష్టించాడని 'పురుష సూక్తం'లో పేర్కొన్నారు.

వర్ణం అంటే రంగు అని అర్థం. వర్ణం ఆధారంగా బ్రహ్మ కింద పేర్కొన్న సామాజిక వర్గాలను సృష్టించాడని రుగ్వేదంలో తెలిపారు.

1) బ్రాహ్మణులు (తెలుపు)
2) క్షత్రియులు (ఎరుపు)
3) వైశ్యులు (పసుపు)
4) శూద్రులు (నలుపు)

ఈ వర్గీకరణలో మొదటి 3 వర్ణాలకు చెందినవారిని 'ద్విజులు' అంటారు. అంటే రెండు సార్లు (తల్లి గర్భం నుంచి, ఉపనయనం నుంచి) జన్మించినవారని అర్థం. శూద్రులకు ఉపనయనం లేదు. వీరికి కర్మకాండలు చేసే అర్హత కూడా లేదు.

ఆర్యుల సాహిత్యంలోని వేదాంగాలను ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు.

అవి:
1) శిక్ష,
2) నిరుక్త,
3) వ్యాకరణం,
4) జ్యోతిషం,
5) ఛందస్సు,
6) కల్ప

'కల్ప' అనేది యజ్ఞయాగాదుల గురించి తెలుపుతుంది. ఇందులో మూడు రకాల సూత్రాలు ఉన్నాయి. వీటిలో గృహ సూత్రం ప్రధానమైంది.

గృహ సూత్రం: రాజు మోక్షం సాధించడానికి చేయాల్సిన 16 పౌరుశ కర్మల గురించి పేర్కొంటుంది. వీటిలో 11వ కర్మ 'ఉపనయనం' గురించి వివరిస్తుంది. ఈ కర్మ నిర్వహిస్తే మోక్షం పొందొచ్చని భావిస్తారు.

- శూద్రులతో పాటు స్త్రీలకు కూడా ఉపనయనం లేదు.

వర్ణ వ్యవస్థ నిర్మితి, ఆచరణ, వివరణ అంతా సమాజంలో సామరస్యం సాధించడానికే ఏర్పాటైంది. కానీ చాతుర్వర్ణ వ్యవస్థలో పైవర్ణంవారు కింది వర్ణం అయిన శూద్రులను 'దాసులు'గా చూడటం ప్రారంభించారు. ఆ తర్వాత క్రమంగా వివిధ వృత్తులు ఏర్పడ్డాయి.

కాలక్రమేణా బౌద్ధ, జైన మతాల ఆవిర్భావంతో సమాజంలో అనేక మార్పులు సంభవించాయి. అంతర్వర్ణ వివాహాలను అంగీకరించారు. అనులోమ, ప్రతిలోమ వివాహాలు కూడా జరిగాయి.

ఉన్నత వర్ణాలకు చెందిన పురుషుడు తక్కువ వర్ణాలకు చెందిన యువతిని వివాహం చేసుకోవడం 'అనులోమ వివాహం'. తక్కువ వర్ణంలోని పురుషుడు ఉన్నత వర్ణానికి చెందిన స్త్రీని వివాహం చేసుకోవడం 'ప్రతిలోమ (విలోమ) వివాహం'. ఈ విధంగా జరిగిన వివిధ రకాల వివాహాల కారణంగా 'వర్ణ సంకరం' ఏర్పడింది.

వర్ణ వ్యవస్థ పరివర్తన చెంది విస్తృతమవడం వల్ల జాతులు ఆవిర్భవించాయి. కాలక్రమేణా ఇవి కులాలుగా ఏర్పడ్డాయి. ఇలా ఏర్పడ్డ కులం తదనంతర కాలంలో అనేక ఉపకులాలుగా విభజితమైంది. ఈ విధంగా 'వర్ణ వ్యవస్థ' నుంచి 'కుల వ్యవస్థ' ఏర్పడింది.

కులం ఆవిర్భావ సిద్ధాంతాలు

హిందూ సమాజంలో కుల వ్యవస్థ ఒక ప్రత్యేక లక్షణం. ఇది ఎప్పుడు, ఏవిధంగా ప్రారంభమైందో స్పష్టంగా చెప్పలేనప్పటికీ కొంత మంది సామాజిక



శాస్త్రవేత్తలు దీని పుట్టుక గురించి కొన్ని సిద్ధాంతాలు ప్రతిపాదించారు.

దైవాంశ సంభూత సిద్ధాంతం: దీని ప్రకారం కులవ్యవస్థ దైవాంశమైంది. హిందువులకు ప్రమాణం 'వేదం'. రుగ్వేదంలోని పురుష సూక్తంలో బ్రహ్మదేవుడు నాలుగు వర్ణాలను సృష్టించాడని పేర్కొన్నారు. భగవద్గీత కూడా అత్యంత ప్రాచీన గ్రంథం. హిందువులకు ప్రామాణికం. ఇందులో కృష్ణుడు తన వల్లే నాలుగు వర్ణాలు ఉద్భవించాయని చెప్పినట్లు పేర్కొన్నారు. విష్ణు పురాణం, వేదాల్లోనూ ఈ సిద్ధాంతం ప్రస్తావన ఉంది. దీన్ని శాస్త్రీయంగా అంగీకరించడానికి ఆధారాలు లేవు.

జాతి సిద్ధాంతం: ఈ సిద్ధాంతాన్ని హెర్బర్ట్ రిస్లీ అభివృద్ధి చేశాడు. ఇతడి ప్రకారం.. ఆర్యులు, ద్రావిడులు, మంగోలియన్ లాంటి వివిధ తెగల మధ్య సంఘర్షణలు తలెత్తినప్పుడు ప్రతి తెగ ప్రత్యేక లక్షణాలను కాపాడుకునే ఉద్దేశంతో ఒక సమూహంగా ఏర్పడి తర్వాత ఆ సమూహం 'కులం'గా మారింది. తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడానికి సమూహంలోని సభ్యులందరూ కట్టుబడి ఉండాల్సిన కొన్ని నియమాలను ఏర్పరచుకున్నారు. ఈ విధంగా అనేక కులాలు ఆవిర్భవించాయి.

వృత్తి సిద్ధాంతం: ఈ సిద్ధాంతాన్ని నెస్‌ఫీల్డ్ తెలిపాడు. ఇతడు కులం ఆవిర్భావానికి కారణం వృత్తి అని పేర్కొన్నాడు. వ్యవసాయం, పరిశ్రమల వల్ల జీవన క్రమంలో వచ్చిన మార్పుల ఆధారంగా కులాలు ఏర్పడ్డాయని ఈ సిద్ధాంతం వివరిస్తోంది. వ్యక్తులు నిర్వహించే వృత్తి ఆధారంగా ఒక స్థితి, ఒక ప్రత్యేకత ఏర్పడ్డాయి. లోహాల వినియోగం కంటే ముందు ఉన్న కులాలకు తక్కువ స్థాయి; లోహాలు, పరిశ్రమల ఆవిర్భావం తర్వాత ఉన్న వృత్తులకు 'ఉన్నత స్థాయి' ఉందని ఇతడు పేర్కొన్నాడు.

సంస్కార సిద్ధాంతం: దీన్ని ఎ.ఎం. హోకర్ట్ ప్రతిపాదించాడు. 'భారతదేశంలో మత సంస్కారాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఇందులో భాగంగా మంత్రాలు చదవడం, ప్రదేశాన్ని శుభ్రం చేయడం, అలంకరించడం, మేళతాళాలు వాయించడం మొదలైన వాటి వల్ల కులాలు ఏర్పడ్డాయి' అని ఇతడు వివరించాడు.

భౌగోళిక సిద్ధాంతం: ఈ సిద్ధాంతాన్ని గిల్బర్ట్ ప్రతిపాదించాడు. దీని ప్రకారం.. భారతదేశం సువిశాలమైంది. వివిధ రకాల వాతావరణ పరిస్థితులు, వనరులను, సముద్ర తీర ప్రాంతాలు, నదీ మైదానాలు, మెట్ట ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు లాంటివి ఉన్నాయి. ఇక్కడ నివసించే ప్రజలు ఆయా ప్రదేశాల్లోని పరిస్థితులకు అనుగుణంగా తమ జీవన విధానాన్ని సర్దుబాటు చేసుకొని జీవిస్తారు. వ్యవసాయం, పశుపోషణ, చేపలు పట్టడం ఈ విధంగానే ఏర్పడ్డాయి. ఇలాంటి జన సమూహాలే 'కులాలు'గా ఆవిర్భవించాయి.

సాంస్కృతిక సిద్ధాంతం: దీన్ని ఎస్.పి. రాయ్, అతడి అనుచరులు ప్రతిపాదించారు. దీని ప్రకారం సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి ఒక సమూహంలోని ప్రజలు ఆ సమూహాన్ని 'కులం'గా రూపొందించుకున్నారు.

మాదిరి ప్రశ్నలు

1. 'కులం' అనేది ఏ భాషా పదం నుంచి ఆవిర్భవించింది?
   ఎ) ఫ్రెంచ్ బి) లాటిన్
   సి) పోర్చుగీస్ డి) అరబిక్
2. 'కులవ్యవస్థ' దేని నుంచి ఉద్భవించింది?
   ఎ) వర్ణ వ్యవస్థ బి) వర్గ వ్యవస్థ
   సి) వృత్తి వ్యవస్థ డి) ఏదీకాదు
3. జతపరచండి.
   1. జాతి సిద్ధాంతం ఎ) హెర్బర్ట్ రిస్లీ
   2. వృత్తి సిద్ధాంతం బి) నెస్ ఫీల్డ్
   3. సంస్కార సిద్ధాంతం సి) ఎ.ఎం. హోకర్ట్
   4. భౌగోళిక సిద్ధాంతం డి) గిల్బర్ట్
   ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   బి) 4-ఎ, 3-బి, 2-సి, 1-డి
   సి) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి
   డి) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4. వర్ణ వ్యవస్థ ప్రస్తావన ఏ 'వేదం'లో కనిపిస్తుంది?
   ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
   సి) సామవేదం డి) అధర్వణ వేదం
5. 'ఉపనయనం' ఏ వర్ణం వారికి వర్తించదు?
   ఎ) తెలుపు బి) నలుపు
   సి) ఎరుపు డి) పసుపు
6. 'చతుర్వర్ణ వ్యవస్థ' ఎక్కడ పేర్కొన్నారు?
   ఎ) వేదాలు బి) అరణ్యకాలు
   సి) బ్రాహ్మణాలు డి) ఉపనిషత్తులు
7. కింద పేర్కొన్నవారిలో 'ద్విజులు' కానివారు?
   ఎ) బ్రాహ్మణులు బి) క్షత్రియులు
   సి) వైశ్యులు డి) శూద్రులు
8. 'చాతుర్వర్ణ వ్యవస్థ'లో పై స్థాయి వారు?
   ఎ) శూద్రులు బి) క్షత్రియులు
   సి) బ్రాహ్మణులు
   డి) వైశ్యులు
9. 'ఉపనయనం' గురించి ఎందులో పేర్కొన్నారు?
   ఎ) గృహ సూక్తం బి) శ్రేత సూక్తం
   సి) సుకువ సూక్తం
   డి) ఏదీకాదు
10. 'కులవ్యవస్థ' ఎప్పుడు ఆవిర్భవించింది?
    ఎ) 400 బి.సి. బి) 200 ఎ.డి.
    సి) 1000 ఎ.డి.
    డి) కచ్చితంగా చెప్పలేం

సమాధానాలు

1) సి; 2) ఎ; 3) ఎ; 4) ఎ; 5) బి; 6) ఎ; 7) డి; 8) సి; 9) ఎ; 10) డి.

జీవవైవిధ్యానికి నిలయాలు.. ప్రవాళ భిత్తికలు

ఆయనరేఖా ప్రాంతంలోని సముద్ర భూతలాలపై కనిపించే విశేష భూస్వరూపాలే ప్రవాళ భిత్తికలు. సాధారణంగా సముద్రాల్లో తక్కువ లోతు ప్రదేశాల్లో కొన్ని ప్రవాళ జీవులు నివసిస్తుంటాయి. వీటి శరీరాలు కాల్షియం కార్బొనేట్ పదార్థంతో నిర్మితమై ఉంటాయి. ప్రత్యేక తరగతికి చెందిన ఈ జీవులను 'పాలిప్స్'గా వ్యవహరిస్తారు. స్టొమాటోపొరాయిడ్స్, మెలస్కస్ తదితర జాతుల జీవులు పాలిప్స్‌కు చెందుతాయి. వీటి శరీర భాగాలే కాకుండా కవచాలు, స్రావాలు కూడా కాల్షియం కార్బొనేటుతో కూడి ఉంటాయి.

ఈ ప్రవాళ జీవులు అనువైన ప్రాంతాల్లో సహనివేశాలుగా ఏర్పడతాయి. ఈ ప్రాంతాల్లో ప్రవాళ జీవుల శరీర భాగాలు, స్రావాలు, కవచాలు పెద్ద దిబ్బల మాదిరిగా ఉండి ప్రవాళ భిత్తికలుగా ఏర్పడతాయి. ఈ ప్రవాళ భిత్తికలు లంబదిశలో విస్తరించి, సముద్ర మట్టంపైకి తేలినప్పుడు ప్రవాళ జీవులుగా ఏర్పడతాయి. ప్రవాళ భిత్తికలు.. జ్యూప్లాంక్టన్, ఫైటో ప్లాంకన్లకు ఆలవాలంగా ఉంటాయి.

ప్రవాళ జీవులకు అనువైన పరిస్థితులు

- 21°C సగటు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత
- తక్కువ లోతు ఉన్న సముద్ర భాగాలు
- పారదర్శకంగా ఉండే సముద్ర భాగాలు
- శిథిల శిలా పదార్థం లేని సముద్ర భాగాలు
- సముద్ర అంతర్గత వేదికలు

ఈ అనువైన పరిస్థితులు 30° ఉత్తర-దక్షిణ అక్షాంశ ప్రాంతాల్లోని తక్కువ లోతు ఉన్న సముద్ర భాగాల్లో ఉంటాయి. అందువల్ల ప్రవాళ భిత్తికలు ప్రధానంగా ఆయనరేఖా, ఉప ఆయనరేఖా ప్రాంతాల్లోని హిందూ మహాసముద్రం, కరేబియన్ సముద్రం, నైరుతి పసిఫిక్ సముద్ర ప్రాంతాలు, నైరుతి అట్లాంటిక్ సముద్ర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. లక్షదీవులు, ఫిజీ, టాంగా, కరేబియన్ దీవులు, తూర్పు ఆస్ట్రేలియా తీరాల్లో ప్రవాళ దీవులు విస్తరించి ఉన్నాయి. నదీ ముఖద్వారాల వద్ద సముద్ర జలాలు శిలాపదార్థ నిక్షేపణం వల్ల పారదర్శకంగా ఉండవు. కాబట్టి అక్కడ భిత్తికలు ఏర్పడవు.

ప్రవాళ భిత్తికలు ప్రధానంగా మూడు రకాలు. అవి.. 1) తీరాంచల భిత్తికలు, 2)అవరోధ భిత్తికలు, 3) అటాల్స్.

ఈ మూడు రకాల భిత్తికలు మూడు అభివృద్ధి దశలను సూచిస్తాయని నిపుణుల అభిప్రాయం. ఈ మూడు రకాలు వరుసగా వాటి పరిణామక్రమంలో ఏర్పడతాయని 'డార్విన్-డానా'లు సూత్రీకరించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ప్రవాళ భిత్తికలు ప్రాథమిక దశలో అగ్నిపర్వత దీవుల తీరాల్లో తీరాంచల భిత్తికల రూపంలో ఏర్పడతాయి. దీవి క్రమంగా కుంగిపోవడంతో తీరానికి, ప్రవాళ భిత్తికకు మధ్య 'కయ్య' ఏర్పడుతుంది. ఈ రకంగా తీరాంచల భిత్తిక, అవరోధ భిత్తికగా మారుతుంది. అగ్నిపర్వత దీవి పూర్తిగా కుంగిపోవటంతో మధ్య



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

భూగోళశాస్త్రం

భాగంలో విశాలమైన కయ్య రూపొందుతుంది. ఈ రకంగా కయ్యను పరివేష్టించి ఉన్న వృత్తాకార ప్రవాళ భిత్తికను 'అటాల్'గా పిలుస్తారు. అయితే అగ్నిపర్వత దీవుల ప్రాంతాల్లో 'భూ అభినతి' సంభవించడానికి కారణాలను డార్విన్ సిద్ధాంతం వివరించలేకపోయింది.

ప్లీస్టోసిన్ హిమనీ నదాలు కరగటం వల్ల క్రమంగా తీరాంచల భిత్తికలు అటాల్స్‌గా మారాయని రీస్-ముర్రే సూత్రీకరించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ప్లీస్టోసిన్ హిమనీ నదాలతో మూసుకుపోయిన ఖండాల తీరాల్లో మొదటగా తీరాంచల భిత్తికలు ఏర్పడ్డాయి. కవోష్ణ యుగంలో హిమానీ నదాలు క్రమంగా కరగడంతో భిత్తికలకు, తీరానికి మధ్య కయ్య ఏర్పడుతుంది. దీంతో తీరాంచల భిత్తికలు అవరోధ భిత్తికలుగా, క్రమంగా అటాల్‌గా రూపొందుతాయి. తీరాంచల భిత్తికల్లోని కాల్షియం కార్బొనేటు ద్రావణీకరణం చెందడంతో క్రమక్షయం చెంది, ఆ ప్రాంతంలో కయ్య ఏర్పడుతుంది. తద్వార అవరోధ భిత్తికలు ఏర్పడతాయని ద్రవణీకరణ సిద్ధాంతం తెలుపుతోంది.

అటాల్స్.. అంతటా ఒకే రీతి

అటాల్స్‌లోని కయ్యల లోతు ప్రపంచవ్యాప్తంగా ఒకే రీతిలో ఉండటాన్ని హిమనీనద నియంత్రణ సిద్ధాంతం వివరిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా హిమనీనదాల కరిగే రేటు ఒకేరకంగా ఉంటుంది. దీంతో వాటివల్ల ఏర్పడిన కయ్యల లోతు ఒకేరీతిగా ఉంటుంది.

ప్రవాళ క్షీణత

1870ల నుంచి ప్రపంచంలోని దాదాపు అన్ని ప్రవాళ భిత్తికా మండలాల్లో ప్రవాళ క్షీణత జరిగినట్లు ఆధారాలున్నాయి. అయితే 1970 నుంచి ప్రవాళ క్షీణత తీవ్రత అధికంగా ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. మొత్తం 105కి పైగా సామూహిక ప్రవాళ క్షీణత సంఘటనలు జరిగినట్లు సమాచారం. అందులో 60 సంఘటనలు 1979-1990 మధ్యలోనే సంభవించాయి. 1980లకు పూర్వం ప్రవాళ క్షీణత ప్రధానంగా చక్రవాతాలు, వేలా తరంగాల వల్ల సంభవించింది. కానీ 1980ల తర్వాత సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా పెరగటం వల్ల ప్రవాళ క్షీణత జరిగినట్లు శాస్త్రజ్ఞులు నిర్ధారించారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 2°C నుంచి 3°C అధికంగాపెరిగితే ప్రవాళ క్షీణత ప్రారంభమవుతుంది.

ప్రవాళం క్షీణించినప్పటికీ క్షీణత చాలావరకు తాత్కాలికంగా ఉంటుంది. కానీ 1998, 2002లలో సంభవించిన ప్రవాళ క్షీణత శాశ్వతమని శాస్త్రజ్ఞులు నిర్ధారించారు. 1998, 2002లలో ఆస్ట్రేలియా తూర్పు తీరంలోని గ్రేట్ బారియర్ రీఫ్‌లో 40 శాతం క్షీణత సంభవించింది. లక్షదీవులు, మాల్దీవులు, శ్రీలంక, కెన్యా, టాంజానియా, సెబెల్స్ ప్రాంతాల్లోని ప్రవాళ భిత్తికలలో కూడా భారీ స్థాయిలో క్షీణత జరిగింది. మధ్యధరా సముద్రంలో 'విబ్రియో షిలోయి' అనే సూక్ష్మజీవి 'ఓక్యులినా పటగోనికా' తరగతికి చెందిన ప్రవాళ భిత్తికలను క్షీణింపజేస్తున్నట్లు నిపుణులు తెలిపారు. భారతదేశం, శ్రీలంకల మధ్య ఉన్న మన్నార్ సింధు శాఖ, పాక్ అఖాతం ప్రాంతాల్లో రామేశ్వరం దీవి నుంచి వేధాలయి వరకు 25 కిలోమీటర్ల ప్రాంతంలో 66 జాతులకు చెందిన ప్రవాళ జీవులు నివసిస్తున్నాయి. పోరైట్స్ జాతికి చెందిన ప్రవాళాల్లో క్షీణత కనిష్ఠంగా 29 శాతం ఉంది. గ్రేట్ బారియర్ రీఫ్ మెరైన్ పార్క్ అథారిటీ ప్రవాళ క్షీణతను అరికట్టడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను నిరంతరం గమనించడం.. క్షీణతను ముందుగానే పసిగట్టడం.. క్షీణతా తీవ్రతను అంచనా వేయడం.. క్షీణత వల్ల సంభవించే ఆవరణ సమస్యలను మదింపు చేయడం. స్థానికులను ప్రవాళ పరిరక్షణలో భాగస్వాములను చేయడం మొదలైనవి ప్రణాళిక ముఖ్యాంశాలు.

ప్రపంచ వర్షపాతం.. విస్తరణ!

బాష్పీభవన ప్రక్రియ ద్వారా భూ ఉపరితల జలరాశుల నుంచి వాతావరణంలోకి చేరిన నీటి ఆవిరి సంతృప్తం చెందినప్పుడు చల్లారి, ద్రవీభవించి.. వర్షపాతం రూపంలో తిరిగి భూ ఉపరితలంపైకి చేరుతుంది.

ప్రపంచ వర్షపాత విస్తరణల్లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. ఆవిర్భావ ప్రక్రియను అనుసరించి.. మూడు రకాల వర్షపాతాన్ని గుర్తించొచ్చు..

1) పర్వతీయ వర్షపాతం,
2) సంవహన వర్షపాతం,
3) చక్రవాత వర్షపాతం.

పర్వతీయ వర్షపాతం: పెద్ద మొత్తాల్లో నీటిఆవిరితో కూడిన ఆర్ద్ర పవనాలు.. సముద్రాల నుంచి ఖండ భాగాల పైకి వీచినపుడు ఎత్తయిన పర్వత శ్రేణులు వాటిని అడ్డగించడం వల్ల పర్వతాల పవనాభిముఖ దిశలో సంభవించే వర్షపాతాన్ని 'పర్వతీయ వర్షపాతం' అంటారు. ఆర్ద్రతతో కూడిన పవనాలు పర్వతాలను దాటే ప్రయత్నంలో పైకి లేస్తాయి. ఈ ప్రక్రియలో అవి వ్యాకోచం చెందడంతో వాటిలోని నీటిఆవిరి చల్లారి, ద్రవీభవించి వర్షిస్తాయి. ఈ పవనాలు పర్వతాలను దాటాకా పవన పరాన్ముఖ దిశలో వర్షాన్నివ్వవు. అందువల్ల పవన పరాన్ముఖదిశలో వర్షచ్ఛాయ ప్రాంతాలు ఏర్పడతాయి. ఉదాహరణకు రుతుపవనాలు భారతదేశ పశ్చిమ తీరాన్ని తాకినప్పుడు సహ్యాద్రి కొండలు వాటిని అడ్డగిస్తాయి.

వర్షచ్ఛాయ ప్రాంతాలు: అరేబియా సముద్రం నుంచి వీచే ఆర్ద్ర నైరుతి రుతుపవనాలు సహ్యాద్రి కొండలను దాటే ప్రయత్నంలో వ్యాకోచించి, చల్లారి, ద్రవీభవించి పశ్చిమ తీరమైదానంలో విస్తారంగా వర్షాన్నిస్తాయి. సహ్యాద్రి కొండల పవన పరాన్ముఖ దిశలోని దక్కన్ పీఠభూమికి చెందిన ఉత్తర కర్ణాటక, రాయలసీమ, పశ్చిమ తెలంగాణ, మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాలు వర్షచ్ఛాయ ప్రాంతాలుగా మారాయి. ఈ ప్రాంతాలు కేవలం 40-60 సెం.మీ.ల వార్షిక సగటు వర్షపాతంతో పాక్షిక శుష్క మండలాలుగా మారాయి.

సంవహన వర్షపాతం: భూమధ్యరేఖా ప్రాంతంలో సంభవించే వర్షపాతం 'సంవహన వర్షపాతం' తరగతికి చెందుతుంది. భూమధ్యరేఖకు ఇరువైపులా ఉన్న 5° దక్షిణ - 10° ఉత్తర అక్షాంశాల మధ్య ప్రాంతంలో ఏడాది పొడవునా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీనివల్ల ఈ ప్రాంతంలో భూ ఉపరితలాన్ని ఆనుకొని ఉన్న వాయువులు వేడెక్కి సంవహన ప్రక్రియ వల్ల ఉత్థానం చెందుతాయి. ఎత్తుకు చేరిన తర్వాత ఈ సంవహన వాయువులు వ్యాకోచించి, చల్లారి ద్రవీభవించి వర్షాన్నిస్తాయి.

బ్రెజిల్‌లోని అమెజాన్, ఆఫ్రికాలోని కాంగో (జైర్) బేసిన్‌లలో సంవహన వర్షపాతం ఉంటుంది. దీని వల్ల ఏడాది పొడవునా ప్రతి రోజు మధ్యాహ్న సమయంలో వర్షం కురుస్తుంది. దేశంలో నైరుతి రుతుపవనాల ప్రవేశానికి ముందు మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గాలిదుమ్ములతోపాటుగా కురిసే జల్లులు కూడా సంవహన వర్షపాత రకానికే చెందుతాయి. ఆయనరేఖా, మధ్య అక్షాంశ ప్రాంతాల్లోని చక్రవాత మండలాల్లో కురిసే వర్షపాతం.. చక్రవాత వర్షపాత రకానికి చెందుతుంది. ఆయన రేఖా సముద్రాల్లో ఏర్పడే అల్పపీడనా ద్రోణులు బలపడి, క్రమంగా వాయుగుండాలుగా, తుపాన్లుగా మారి ఖండాల తీరాన్ని తాకినప్పుడు విస్తారంగా వర్షం కురుస్తుంది. మధ్య అక్షాంశాల్లోని సమశీతోష్ణ మండల ప్రాంతాల్లో కవోష్ణ పశ్చిమ పవనాలు, ధ్రువప్రాంత తూర్పు పవనాలు అభిసరణం చెందినప్పుడు ఏర్పడే వాతాగ్ర మండలంలో చక్రవాతాలేర్పడి, విస్తారంగా వర్షం కురుస్తుంది. చక్రవాత వర్షపాతం, బలమైన గాలులు, ఉరుములు, మెరుపులతో కూడి ఉంటుంది.

వర్షపాత విస్తరణ: ప్రపంచ వర్షపాత విస్తరణలో అసమానతలు స్పష్టంగా కనిపిస్తాయి. భారతదేశంలోని మాసిన్‌రాం, చిరపుంజీ లాంటి ప్రాంతాల్లో అత్యధికంగా సుమారు 1000 సెంటీమీటర్ల వార్షిక సగటు వర్షపాతం నమోదవుతోంది. అటకామా ఎడారిలోని సాలెరస్ ప్రాంతంలో కొన్ని సందర్భాల్లో వరుసగా అయిదేళ్లపాటు కనీసం ఒక చుక్క వర్షం కూడా కురవలేదు.

వార్షిక సగటు వర్షపాతం ప్రాతిపదికన ప్రపంచాన్ని 3 అవపాత మండలాలుగా విభజించొచ్చు.

1. అధిక వర్షపాత మండలం (100 సెం.మీ.ల కంటే అధిక వార్షిక సగటు వర్షపాతం)
2. మధ్యస్థ వర్షపాత మండలం (30 నుంచి 100 సెం.మీ. వార్షిక సగటు వర్షపాతం)
3. అల్ప వర్షపాత మండలం (30 సెం.మీ.ల కంటే తక్కువ వార్షిక సగటు వర్షపాతం).

భూమధ్యరేఖా ప్రాంతంలో: భూమధ్యరేఖా ప్రాంతంలో ఏడాది పొడవునా అధిక ఉష్ణోగ్రతలు ఉండటం వల్ల సంవత్సరమంతా సంవహన వర్షపాతం ఉంటుంది. దక్షిణ అమెరికాలోని బ్రెజిల్‌కు చెందిన అమెజాన్, ఆఫ్రికాలోని కాంగో(జైర్) బేసిన్లు ఈ మండలానికి చెందుతాయి. ఈ మండలంలో వార్షిక సగటు వర్షపాతం 250 సెం.మీ.కు పైగా ఉంటుంది. ప్రతి నెలా కనీసం 6 సెం.మీ. సగటు వర్షపాతం నమోదవుతుంది. ఈ మండలంలో ఆయనరేఖా సతతహరిత అరణ్యాలు పెరుగుతాయి. ఆయనరేఖ, ఉప ఆయనరేఖా ప్రాంతాల్లో ఈశాన్య, ఆగ్నేయ వ్యాపార పవనాలు సముద్రాల నుంచి వీస్తూ, మొదటగా ఖండాల తూర్పుభాగాల్లో ప్రవేశిస్తాయి. వీటి ప్రభావంతో ఆయా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తూర్పు బ్రెజిల్, కరేబియన్ దీవులు, మధ్య అమెరికా, ఆగ్నేయ అమెరికా, మడగాస్కర్ తూర్పు తీరం, తూర్పు ఆఫ్రికా తీరం ఈ మండలానికి చెందుతాయి. దక్షిణ, ఆగ్నేయాసియాల్లో రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షం కురుస్తుంది.

భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక, థాయిలాండ్, మయన్మార్, వియత్నాం, కంబోడియా తదితర దేశాలు రుతుపవన మండలం కిందకు వస్తాయి. అధిక వర్షపాతం కారణంగా ఈ మండలంలో దట్టమైన రుతుపవన అరణ్యాలు పెరుగుతున్నాయి. 40°-60° అక్షాంశ ప్రాంతాల్లో ఖండాల పశ్చిమ భాగాల్లో పశ్చిమ పవనాల ప్రభావం వల్ల విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పశ్చిమ పవనాలు ఈ ప్రాంతాల్లోకి వాతాగ్ర(కవోష్ణ) చక్రవాతాలను చోదితం చేయడం కూడా అధిక వర్షపాతానికి కారణం. వాయవ్య అమెరికా, వాయవ్య ఐరోపాలు ఈ మండలం కిందకు వస్తాయి. ఆయనరేఖ, ఉప ఆయనరేఖా అక్షాంశాల్లోని ఖండాల పశ్చిమ భాగాల్లో ఉష్ణమండల ఎడారులు ఏర్పడ్డాయి. ఉదాహరణకు సహారా, అరేబియా, మొజావే, పశ్చిమ ఆస్ట్రేలియా, థార్, అటకామా ఎడారులు. అదేవిధంగా మధ్య అక్షాంశాల్లోని ఖండాంతర్భాగాల్లో కూడా శీతల ఎడారులు ఏర్పడ్డాయి. ఉదాహరణకు గోబీ, పెటగోనియా ఎడారులు. శీతల, ఉష్ణమండల ఎడారులతోపాటు ధ్రువ, ఉప ధ్రువ ప్రాంతాల్లో అత్యల్ప వర్షపాతం సంభవిస్తుంది. ఖండాంతర్భాగాలు సముద్రాలకు దూరంగా ఉండటం వల్ల ఇక్కడ వీచే పవనాలు శుష్కంగా ఉంటాయి. అందువల్ల వర్షపాతం అత్యల్పంగా ఉంటుంది. ఆయనరేఖా ప్రాంతాల్లోని ఖండాల పశ్చిమ భాగాల్లో... ఉష్ణమండల ఎడారులు ఏర్పడటానికి వాటి తీరాల్లో ప్రవహించే శీతల సముద్ర ప్రవాహాలు కూడా కొంతవరకు కారణం.

సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టిందెవరు?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ హిస్టరీ

సిపాయిల తిరుగుబాటు సమయంలో నిజాం తీసుకున్న నిర్ణయం వల్ల ఉత్తర భారతదేశ విప్లవ జ్వాలలు దక్షిణానికి వ్యాపించకుండా నిలిచిపోయాయి. నిజాం కలసి వస్తే ప్రజలు పెద్ద సంఖ్యలో తిరుగుబాటులో పాల్గొనేవారు. ఉత్తర భారతదేశంలో నానాసాహెబ్ పీష్వా లాంటి ప్రముఖుల నాయకత్వంలో తిరుగుబాటు కొనసాగింది. ఢిల్లీలో ఉద్యమం చెలరేగిన వార్త హైదరాబాద్ చేరగానే నగర ప్రజల్లో భావోద్వేగాలు ఎక్కువయ్యాయి. మసీదు గోడలపై. ప్రముఖ కూడళ్ల వద్ద ప్రకటనలు వెలిశాయి. ఢిల్లీ పాదుషా లేదా ఇస్లాం మతం పేరు మీద తిరుగుబాటు లేవదీయాలని ప్రజలు నిజాంను కోరారు. వారు 'అల్లా. ప్రవక్త ఆశీస్సులు అఫ్జలుద్దౌలాకు ఉన్నాయి. భయపడొద్దు' అని నినదించారు.



అసఫ్‌జాహీలు

మొగల్ సామ్రాజ్యానికి జాగీర్దార్‌గా హైదరాబాద్‌లో అసఫ్ జాహీ వంశం ప్రారంభమైంది. మొదటి అసఫ్ జా మరణానంతరం ఈ రాజ్యం స్వతంత్రత కోల్పోతూ వచ్చింది. మహారాష్ట్రుల నుంచి రక్షణ కోసం ఆంగ్లేయులతో ఒప్పందం చేసుకోవడానికి నిజాం అలీ ప్రయత్నించాడు. కానీ 1763లో మూడో కర్ణాటక యుద్ధ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న బ్రిటిషర్లు నిజాం అలీ ప్రతిపాదనలను అంగీకరించలేదు.

- ఉత్తర సర్కారులన్నింటినీ బ్రిటిషర్లకు ఇచ్చేలా మొగల్ చక్రవర్తి 'షా ఆలం' నుంచి 1765లో రాబర్ట్ క్లైవ్ ఒక ఫర్మానా పొందాడు.
- భారతదేశం నుంచి ఫ్రెంచి వారిని తరిమివేసే ఉద్దేశంతో లార్డ్ వెల్లస్లీ దేశంలో సైన్య సహకార ఒప్పందం ప్రవేశపెట్టాడు. దీనిపై హైదరాబాద్ నిజాం అలీ మొదట సంతకం చేశాడు. దీని ప్రకారం నిజాం అలీ రాజ్యంలో బ్రిటిష్ సైన్యం శాశ్వతంగా ఉండే విధంగా ఒప్పందం చేసుకున్నారు. ఈ సైన్యానికి జీతాలు ఇవ్వడానికి దత్త మండలాలు ఇచ్చారు. బ్రిటిష్ ప్రతినిధి నిజాం అలీ ఆస్థానంలో నివాసం ఉన్నాడు.
- సికిందర్ జాతో 1800లో సైన్య సహకార ఒప్పందంపై మరోసారి సంతకం చేయించారు. దీంతో నిజాం అధికారాలు ఈస్టిండియా కంపెనీ పరిధిలోకి వెళ్లిపోయాయి. కంపెనీ చేతుల్లో నిజాం కీలుబొమ్మగా మారాడు.
- కంపెనీకి తెలియకుండా ఇతర పాలకులతో ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకోవడానికి నిజాంకు వీల్లేకుండా పోయింది. ఆంతరంగిక వ్యవహారాల్లోనూ నిజాం అధికారాలకు పరిమితులు విధించారు.
- తన సొంత ప్రధాని లేదా దివాన్‌ను నియమించడానికి కూడా కంపెనీ అనుమతిని పొందాల్సిన పరిస్థితి నిజాంకు ఏర్పడింది.
- రెండో ఆంగ్లో - మహారాష్ట్ర యుద్ధంలో కంపెనీకి నిజాం పూర్తి సహకారం అందించలేదు. దీన్ని తీవ్రంగా భావించిన గవర్నర్ జనరల్ వెల్లస్లీ 1803లో నిజాంతో బలవంతంగా మరో ఒప్పందం కదుర్చుకున్నాడు. ఈ ఒప్పందం ప్రకారం యుద్ధ సమయాల్లో నిజాం సైన్యాన్నంతా కంపెనీ ఆధీనంలో ఉంచాలి.

హైదరాబాద్‌లోని బ్రిటిష్ ప్రతినిధి 'మీర్ ఆలం'ను దివాన్‌గా నియమించాల్సిందిగా నిజాంకు వెల్లస్లీ సిఫార్సు చేశాడు. దీంతో కంపెనీకి నమ్మకస్థుడైన మీర్ ఆలంను నిజాం అయిష్టంగానే దివాన్‌గా నియమించాడు. మీర్ ఆలం పెత్తనాన్ని అదుపు చేయడానికి సికిందర్ జా తన స్నేహితుడైన మహిపతి రామ్‌ను పేష్కారు (డిప్యూటీ దివాన్)గా నియమించడానికి ప్రయత్నించాడు. బ్రిటిష్ ప్రతినిధి కెప్టెన్ సైడన్ హాం 'మహిపతి రామ్'ను కాకుండా రాజా చందులాల్‌ను పేష్కారుగా నియమించాడు. 1810లో సైడన్ హాం పదవీ విరమణ చేసిన తర్వాత చందూలాల్‌ను దెబ్బతీయాలని నిజాం ప్రయత్నించాడు. పదవి స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వ లెక్కలను చూపమని 1806లో నిజాం చందూలాల్‌ను అడిగాడు. ఈస్టిండియా కంపెనీ చందూలాల్‌ను ఆదుకోవడానికి ముందుకు వచ్చింది. బ్రిటిష్ నూతన ప్రతినిధి హెన్రీ రస్సెల్ 1811లో నిజాంను కలిసి చందూలాల్ పట్ల నిరాదరణకు తన నిరసన తెలిపాడు. తన పరిస్థితిని గుర్తించిన నిజాం సికిందర్ జా ప్రభుత్వ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనడం మానేశాడు. దీంతో 1811 నుంచి బ్రిటిష్ ప్రతినిధి నిజమైన పాలకుడయ్యాడు.

నిజాం రాజ్యంలో అరాచక పరిస్థితులను చక్కదిద్దడానికి బ్రిటిష్ ప్రభుత్వ అనుమతితో హెన్రీ రస్సెల్ హైదరాబాద్‌లో నూతన సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. దీన్నే రస్సెల్ బ్రిగేడ్ లేదా రస్సెల్ సైన్యం అంటారు. ఇదే తర్వాతి కాలంలో హైదరాబాద్ 'కాంటిజెంట్' సైన్యంగా మారింది. స్థానిక పిండారీలు, బిల్లులు, జమీందార్ల ఆగడాలను అణచివేసి రాజ్యంలో శాంతి భద్రతలు కాపాడారు. 1860, 1867లో మొదటి సాలార్జంగ్‌ను పదవి నుంచి తొలగించడానికి నిజాం యత్నించాడు. కానీ హైదరాబాద్‌లోని బ్రిటిష్ ప్రతినిధులు అతడి పదవిని రక్షించారు. 1860లో హైదరాబాద్‌లోని బ్రిటిష్ ప్రతినిధి కల్నల్ డేవిడ్‌సన్ జోక్యం చేసుకోవడంతో నిజాం మొదటి సాలార్జంగ్‌ను పదవి నుంచి తొలగించలేకపోయాడు. 1867లో బ్రిటిష్ ప్రతినిధి యూల్ సహాయంతో సాలార్జంగ్ తన పదవిని నిలుపుకున్నాడు.

సిపాయిల తిరుగుబాటు

1857లో చెలరేగిన సిపాయిల తిరుగుబాటు ఆంగ్ల ప్రభుత్వ పునాదులను కదిలించింది. ఉత్తర భారతదేశంలో.. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో ఈ తిరుగుబాటు తీవ్ర స్థాయిలో జరిగింది.

సిపాయిల తిరుగుబాటు ప్రభావం దక్షిణ భారతంలోని ఆంధ్ర ప్రాంతం కంటే హైదరాబాద్ సంస్థానం, ఇక్కడి ప్రజలపై ఎక్కువగా ఉంది. హైదరాబాద్ సంస్థానంలో ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. సహజంగానే వీరు ఉత్తర భారతదేశంలోని ముస్లిం తిరుగుబాటుదారుల వైపు మొగ్గు చూపారు.

హైదరాబాద్ నిజాం, అతడి ప్రధానమంత్రి సాలార్జంగ్ బ్రిటిషర్లకు విధేయులుగా ఉండేవారు. అయినప్పటికీ ముస్లింలలోని కొన్ని వర్గాలు ఉత్తర భారతదేశంలోని తిరుగుబాటుదారులకు మద్దతు పలికాయి. వాస్తవానికి హైదరాబాద్ రాజ్యంలో బ్రిటిషర్లపై వ్యతిరేకత అంతకు ముందు నుంచే ఉంది. ఈస్టిండియా కంపెనీ 1789లో నిజాంతో సైన్య సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నప్పటి నుంచే బ్రిటిషర్లపై వ్యతిరేకత మొదలైంది.

- 1839 నాటికి ఈ వ్యతిరేకత వహాబీ ఉద్యమంగా రూపొందింది. బ్రిటిష్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి తీవ్రంగా ప్రయత్నించారు.
- 1839లో ఉత్తర భారతదేశం నుంచి వహాబీలు హైదరాబాద్‌కు వచ్చి బ్రిటిషర్లపై 'జిహాద్' ప్రకటించాలని బోధించారు. ఈ ఉద్యమకారులకు హైదరాబాద్ నిజాం నసీరుద్దౌలా సోదరుడైన ముబారిజుద్దౌలా ప్రోత్సాహం, మద్దతు లభించాయి.
- 'ముబారిజుద్దౌలాకు దేశ బహిష్కారం విధించకుంటే ఇరవై వేల మంది వహాబీ ఉద్యమకారులను ఎదుర్కోవడం కష్టమవుతుంది' అని బ్రిటిష్ రెసిడెంట్ పేర్కొన్నాడు. దీని ఆధారంగా ఈ ఉద్యమ తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.
- ముబారిజుద్దౌలాను బహిష్కరించకుండా అరెస్ట్ చేసి కోటలో బంధించారు. ఇతడిని తెలంగాణలో తొలి స్వాతంత్ర్య సమరయోధుడిగా పేర్కొనవచ్చు.
- వహాబీలతో రహస్య మంతనాలు జరుపుతున్నాడనే కారణంతో కర్నూలు జాగీర్దారు గులాం రసూల్ ఖాన్‌ను తిరుచునాపల్లి జైలుకు పంపారు. కర్నూలు జాగీర్‌ను బ్రిటిష్ ఇండియాలో కలిపారు.
- వహాబీ ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటుకు స్ఫూర్తినిచ్చింది.
- హైదరాబాద్‌లో శాశ్వత నివాసం ఉన్న బ్రిటిష్ సైన్యం కోసం బీరారు, రాయచూర్, ఉస్మానాబాద్ జిల్లాలను నిజాం బలవంతంగా కంపెనీకి స్వాధీనం చేయడంతో బ్రిటిషర్లపై వ్యతిరేకత మరింత పెరిగింది.
- 1855లో బొల్లారం కంటోన్మెంట్‌లో క్రైస్తవ మతంలోకి మారిన ముస్లింలు, ఇస్లాం మతాన్ని విమర్శించడం కూడా హైదరాబాద్‌లో సిపాయిల తిరుగుబాటుకు కారణమైంది.
- 1857 మే 10న మీరట్ వద్ద సిపాయిలు తిరుగుబాటు చేసినప్పుడు బ్రిటిషర్లపై ఉన్న వ్యతిరేకత బహిర్గతమైంది.
- హైదరాబాద్ నిజాం కూడా బ్రిటిషర్లపై సాగే తిరుగుబాటులో పాల్గొనాలని ప్రజలు ఆశించారు. కానీ అది నెరవేరలేదు.
- 1857 తిరుగుబాటు ప్రారంభమైన వారంలోనే 1857 మే 16న నసీరుద్దౌలా మరణించడంతో అతడి కుమారుడు అఫ్జలుద్దౌలా నిజాం పదవిని చేపట్టాడు.
- నవాబ్ అఫ్జలుద్దౌలా, అతడి ప్రధాని మొదటి సాలార్జంగ్ బ్రిటిషర్లకు అనుకూలంగా ఉన్నారు.
- ఉద్యమాల వల్ల నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో హైదరాబాద్ సంస్థానం ప్రాముఖ్యం, నిజాం స్నేహానికి ఉన్న విలువను బ్రిటిషర్లు కూడా గుర్తించారు.
- బొంబాయి రాష్ట్ర గవర్నర్ 'ఈ తిరుగుబాటుకు నిజాం సహకరిస్తే, మనం సర్వస్వం కోల్పోయినట్లే' అని గవర్నర్ జనరల్‌కు లేఖ రాశాడు.
- బ్రిటిషర్లపై తిరుగుబాటుకు ప్రజలను ప్రోత్సహించడంలో మౌల్వీ ఇబ్రహీం ప్రముఖ పాత్ర పోషించాడు. ఈ తిరుగుబాటులో సికింద్రాబాద్, బొల్లారంలోని సైన్యం కూడా పాల్గొంటుందని ప్రజలకు తెలియజేశాడు.
- అల్లావుద్దీన్ లాంటి ముస్లిం మౌల్వీలు హైదరాబాద్ మక్కా మసీదు వద్ద ఇచ్చిన ఉపన్యాసాల్లో, బ్రిటిషర్లను ఇస్లాం మత శత్రువులుగా చిత్రించారు. వారిని దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

సంస్థాన దళాల తిరుగుబాటు

ఔరంగాబాద్ వద్ద ఉన్న హైదరాబాద్ సంస్థానానికి చెందిన ఒకటో, రెండో అశ్విక దళాలు 'మా మతం వారిపై మేం యుద్ధం చేయబోము' అని ప్రకటించాయి. సంస్థానం సరిహద్దు వెలుపలికి వెళ్లేందుకు నిరాకరించాయి. ఔరంగాబాద్‌లో ఈ అశ్విక దళాల తిరుగుబాటుకు జమేదార్ అమీర్ ఖాన్, డఫేదార్ మీర్ ఫిదా అలీ నాయకత్వం వహించారు.

- మీర్ ఫిదా అలీని అధికారులు నిర్బంధించి, సైనిక న్యాయస్థానంలో విచారించి ఉరితీశారు. అతడికి సహాయం చేసిన చాలా మందిని అరెస్టు చేశారు.
- ఒకటో అశ్విక దళం సైనికులను ఉద్యోగాల నుంచి తొలగించారు. ఔరంగాబాద్‌లో తిరుగుబాటును సులభంగా అణచివేశారు.
- బుల్డానా వద్ద ఉన్న హైదరాబాద్ కాంటిజెంట్ దళాలు కూడా ఈ తిరుగుబాటు ప్రభావానికి లోనయ్యాయి. ఈ సైన్యంలోని చాలామందిని నిర్బంధించారు.
- బుల్డానా వద్ద ఉన్న దళాల నుంచి తప్పించుకొని పారిపోయిన కొంతమంది జమేదార్ ఛీదా ఖాన్ నాయకత్వంలో హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఛీదాఖాన్‌ను పట్టుకొని అప్పగించిన వారికి హైదరాబాద్ ప్రభుత్వం రూ. 3 వేల బహుమతి ప్రకటించింది.
- ఛీదాఖాన్ సిపాయిలతో హైదరాబాద్‌లో అడుగు పెట్టగానే అరెస్ట్ చేశారు. ఇది మరింత ఉద్రిక్తతకు కారణమైంది.

తుర్రేబాజ్‌ఖాన్ పాత్ర

1857 జూలై 17న మక్కా మసీదు వద్ద ప్రజలు సమావేశమై ఛీదాఖాన్, అతడి అనుచరులను విడుదల చేయాల్సిందిగా నిజాంను అర్థించడానికి నలుగురు మౌల్వీలను పంపాలని తీర్మానించారు. ఈ సమావేశం గురించి తెలిసిన సాలార్జంగ్ అరబ్బీ అంగరక్షక దళాన్ని మక్కా మసీదు వద్దకు పంపాడు. అక్కడ ఉన్న వారిని ఈ దళాలు చెదరగొట్టాయి. తుర్రేబాజ్‌ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ నాయకత్వంలో 500 మంది రోహిల్లాలు సుల్తాన్ బజార్‌లోని బ్రిటిష్ రెసిడెంట్ భవనంపై అదే రోజు సాయంత్రం దాడి చేశారు. రెసిడెన్సీ రక్షణ బాధ్యతను మేజర్ హెచ్‌సీ బ్రిగ్స్‌కు అప్పగించారు. ఈ దాడిలో రోహిల్లాలు వీరోచితంగా తెల్లవారుజామున నాలుగు గంటల వరకు పోరాడినా ఫలితం దక్కలేదు. రెసిడెన్సీపై జరిగిన దాడికి నాయకత్వం వహించిన తుర్రేబాజ్‌ఖాన్ తప్పించుకునే ప్రయత్నంలో ఉండగా మొగల్‌గూడ వద్ద అరెస్ట్ చేశారు. రెసిడెన్సీపై దాడికి తానే పూర్తి బాధ్యుడినని అతడు ఒప్పుకున్నాడు. బ్రిటిషర్లను భారతదేశం నుంచి తరిమివేయడానికి మత విశ్వాసంతో తిరుగుబాటు చేశానని ప్రకటించాడు. తుర్రేబాజ్‌ఖాన్‌పై విచారణ జరిపి అతడికి యావజ్జీవ దేశాంతరవాస శిక్ష విధించారు.

తుర్రేబాజ్‌ఖాన్ 1859 జనవరి 18న జైలు నుంచి తప్పించుకున్నాడు. అతడిని పట్టుకోవడానికి సాయపడినవారికి రూ. 5 వేల బహుమతిని ప్రకటించారు. కుర్బాన్ అలీ అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా తూప్రాన్ గ్రామం వద్ద తుర్రేబాజ్‌ఖాన్‌ను ప్రభుత్వం అరెస్ట్ చేయడానికి ప్రయత్నించింది. తప్పించుకునే క్రమంలో బ్రిటిష్ సైనికులు జరిపిన కాల్పుల్లో తుర్రేబాజ్‌ఖాన్ మరణించాడు. అతడి శవాన్ని సుల్తాన్ బజార్‌లో వేలాడదీశారు.

- మౌల్వీ అల్లావుద్దీన్ హైదరాబాద్ నుంచి బెంగళూరుకు పారిపోయాడు. తర్వాత అతణ్ని మంగళపల్లి వద్ద అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి విచారించి అండమాన్ ద్వీపానికి పంపించారు. 1884లో అతడు అండమాన్ జైల్లోనే మరణించాడు.
- కౌలస జాగీర్దారు రాజా దీప్‌సింగ్ కొంతమంది జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు, పటేల్, పట్వారీలను కూడగట్టి కౌలస్ కోటను గెరిల్లా శిక్షణ కేంద్రంగా మార్చి బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటు చేశాడు. దీంతో బ్రిటిషర్లు అతడిని అరెస్ట్ చేసి మూడేళ్ల జైలు శిక్ష విధించారు. ఆయన జాగీర్‌ను రద్దు చేశారు. చివరికి కౌలస పట్వారీ రంగారావును అండమాన్‌కు పంపడంతో 1859 నాటికి కౌలసలో అల్లర్లు సద్దుమణిగాయి.
- 1859 మార్చి 25న గవర్నర్ జనరల్ తరఫున కల్నల్ డేవిడ్‌సన్ నిజాంకు కానుకలు ఇవ్వడానికి వెళ్లాడు. సాలార్జంగ్‌తో తిరిగి వస్తుండగా రోహిల్‌ఖండ్ పఠాన్ జహంగీర్ ఖాన్ వీరిపై దాడి చేశాడు. దాడి నుంచి వారు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. కానీ జహంగీర్ ఖాన్ ప్రాణాలు కోల్పోయాడు. బ్రిటిషర్లను ఎదిరించిన అజ్మత్‌సింగ్, మీర్జా చంద్, బాజే ఖాన్, మౌల్వీ ఇబ్రహీంను కూడా జైలుకు పంపారు.
- ఆదిలాబాద్‌లోని నిర్మల్‌లో 1860లో రాంజీ గోండ్ నాయత్వంలో 300 మంది గోండులు, 200 మంది రోహిల్లాలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. బ్రిటిష్ సైన్యం వీరందరినీ కాల్చి చంపింది.
- వైస్రాయ్ కానింగ్ 1857 తిరుగుబాటులో బ్రిటిషర్లకు సహాయం చేసిన నిజాం అఫ్జలుద్దౌలాకు 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు ఇచ్చి సత్కరించాడు.

Elections are essential for the..



BANK EXAMS
GENERAL ENGLISH

Directions (Q. 1-5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. Special programs of study (1)/ are tailored (2)/ to the needed (3)/ of specific groups. (4) No error (5)

2. Most travel agents (1)/ are prepared to (2)/ customize travel arrangements (3)/ to meet individual requirement. (4) No error (5)

3. The rise in inflation (1)/ was just one symptoms (2)/ of the poor state (3)/ of the economy. (4) No error (5)

4. Her arm was beginning (1)/ to swell up (2)/ where the bee (3)/ has stung her. (4) No error (5)

5. The next morning (1)/ the team surveyed (2)/ the damage (3)/ caused in the fire. (4) No error (5)

Directions (Q. 06-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

6. Elections are essential for the ____ of parliamentary decisions.
1) Continuous 2) monitoring
3) vital 4) approval
5) surveillance

7. Barons had to swear an oath of ____ to the king.
1) Allegiance 2) administration
3) silence 4) request
5) promiscuous

8. Always chew food well before ____ it.
1) Thrusting 2) putting
3) eating 4) swallowing
5) digesting

9. The ____ was released to await trial but had to ________ her passport.
1) Defendant, surrender
2) plaintiff, give in
3) dependant, submit
4) accused, give of
5) convict, abide

10. When you first meet her, she gives a _______ impression of warmth and friendship.
1) Supper 2) superfluous
3) superficial 4) superlative
5) superiority

11. His career was cut short when he _______ to cancer.
1) Affect 2) effect
3) diagnosed 4) succumbed
5) suffered

12. The party suffered a _______ defeat in the general election.
1) Vast 2) majority
3) devastate 4) possible
5) humiliating

13. Keep your answers as _______ as possible.
1) Success 2) verbatim
3) succinct 4) modulate
5) length

14. I agreed _______ what she said in substance, though not _____ every detail.
1) In, with 2) to, in
3) with, with 4) for, at
5) from, for

15. Climate change is still ____ much a subject ____ debate.
1) Mostly, to 2) many, from
3) much, form 4) very, for
5) pretty, from

Directions: (Q. 16 - 20): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

16. Millions <u>faces</u> starvation next year as a result of the drought.
1) Are facing 2) had faced
3) will face 4) will have faced
5) No correction required

17. Leaving him out of the team may sound the <u>alarm</u> for our chances.
1) Winning 2) ringing bell
3) death knell 4) blowing off
5) No correction required

18. The meeting ended on a <u>turn around</u> with several people walking out.
1) Happy mood
2) mixed reaction
3) sordid 4) sour note
5) No correction required

19. If you say you're sorry <u>we would</u> forgive you.
1) We might 2) we will
3) we had 4) we have
5) No correction required

20. They <u>carry up</u> research into the roles of men and women in today's society.
1) Carried away 2) carried out
3) carry forward 4) carry upon
5) No correction required

Directions (Q. 21-30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Finance minister Arun Jaitley on Saturday ______ (21) a Budget that put boosting growth before painful reforms, slowing the pace of fiscal deficit cuts and seeking to put ______ (22) and foreign capital to work. In his first full-year Budget since Prime Minister Narendra Modi's landslide election victory ______ (23) May, Jaitley said India's economy was about to take off. Modi tweeted that the Budget would "further reignite our growth engine".Billed as a test of the nationalist premier's willingness to ____ (24) a $2 trillion economy with a bloated public sector and weak private investment, the Budget was short on structural reforms and contained revenue targets some called unrealistic. It drew a__ (25) reception from economists, with some calling it a path to an investor-friendly India, but ______ (26) seeing a missed opportunity to tackle deep-seated structural problems. Jaitley promised higher investment in India's decrepit roads and railways, offered the ______ (27) of tax cuts to global companies and the stick of tighter______(28) to get Indian tycoons to invest at home rather than stash wealth abroad. Tax evaders face ______ (29) sentences of up to 10 years, he warned.The tax changes and tougher enforcement would raise $2.5 billion next year, he said. Tax receipts overall would rise 15 percent and government asset sales would raise $11 billion - goals that past experience ______ (30) may be hard to meet.

21. 1) announced 2) proclaimed
3) decree 4) stated
5) publicize

22. 1) family 2) domestic
3) familial 4) household
5) domicile

23. 1) most recent 2) very last
3) last 4) end 5) final

24. 1) improvement
2) restructuring 3) reorganization
4) reform 5) development

25. 1) uniform 2) assertive
3) minor 4) magical
5) mixed

26. 1) others 2) extra 3) further
4) supplementary 5) spare

27. 1) bribe 2) carrot 3) lure
4) candy 5) bite

28. 1) system 2) convention
3) rules 4) laws
5) policy

29. 1) penitent 2) dungeon
3) confined 4) jail
5) detaining

30. 1) showing 2) showed
3) shown 4) show 5) shows

Directions (Q. 31-35): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) We only remember learning history on war, not of other types of historical subjects.
B) History, to some degree is important, but it is typically taught in a memorization manner.
C) But the reality is that history is so universal because nearly every country is interconnected whether it is through economics, culture, business, finances, goods and services, and ecological perspectives.
D) This is where we go wrong with learning history. There is no process of looking at it from a productive perspective.
E) Furthermore, we typically only learn history of our own country.
F) Never in any educational background was a student challenged to reflect or re-evaluate how history works, but rather how much one could retain.

31. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

32. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) D 4) F 5) E

33. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) C 3) D 4) E 5) F

34. What is the FIRST sentence after rearrangement?
1) B 2) A 3) C 4) E 5) F

35. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. 36-38): Choose the word which is wrongly spelt from the five options given.

36. 1) garbage 2) delegeta 3) monitor
4) commission 5) ensconce

37. 1) courageous 2) contagios
3) commandeer 4) convulsion
5) complement

38. 1) referre 2) explicit
3) sabotage 4) supplement
5) surreptitious

Directions (Q. 39-40): Read each sentence which has four parts to find out whether there is any grammatical mistake or spelling mistake in it. Certain words are given in bold in each part to identify the error. Mark the number of that part with error as your answer.

39. **Apollo 11 is** (1) the first **manned** (2) mission **to land** (3) on **the moon.** (4)

40. The **cashere** (1) **gave** (2) me **two hundred** (3) and twenty **rupees**. (4)

Key:

1) 3	2) 4	3) 2	4) 4	5) 2
6) 5	7) 1	8) 4	9) 1	10) 2
11) 4	12) 5	13) 3	14) 3	15) 4
16) 3	17) 3	18) 4	19) 2	20) 2
21) 1	22) 2	23) 3	24) 4	25) 5
26) 1	27) 2	28) 3	29) 4	30) 5
31) 3	32) 1	33) 4	34) 1	35) 5
36) 2	37) 2	38) 1	39) 1	40) 1